23-10Pg1exHMNWJQEBPRCKLT.qxd:23-10Pg1exHMNWJQEBPRCKLT.qxd 1/1/02 7:15 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

23-10-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 265 పేజీలు: 14 వెల: 6.50

భారీ వర్షాలకు కూలిన నిర్మాణంలోని భవనం 5లో

గుర్లలో డయేరియా వ్యాప్తిపై సమగ్ర విచారణ 4లో

# డ్రోన్ రాజధాని ఏపి

●భవిష్యత్తులో గేమ్‌ఛేంజర్ కానున్న డ్రోన్ టెక్నాలజీ ●15రోజుల్లో డ్రోన్ పాలసీ వెల్లడి●రౌడీ షీటర్లపై నిఘాకు కూడా డ్రోన్‌లే ● జాతీయ స్థాయి డ్రోన్ సమ్మిట్ ప్రారంభించిన సిఎం చంద్రబాబు


మంగళవారం జ్యోతి ప్రజ్వలనతో డ్రోన్ సమ్మిట్‌ను ప్రారంభిస్తున్న సిఎం చంద్రబాబు


సమ్మిట్ ప్రారంభం సందర్భంగా సిఎం చంద్రబాబు ఆవిష్కరించిన డ్రోన్


**విజయవాడ,అక్టోబరు22, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ డ్రోన్ రాజధానిగా తీర్చి దిద్దేందుకు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. డ్రోన్ టెక్నాలజీ భవిష్యత్తులో గేమ్‌చెంజర్ కానున్నదన్నారు. అమరావతి డ్రోన్ సమ్మిట్ -2024 ప్రారంభమైంది. రెండు రోజుల పాటు జాతీయ స్థాయిలో ఈ సదస్సు జరుగుతుంది. ఈ సదస్సులో తొమ్మిది ప్యానల్ డిస్కషన్లు,50 స్టాళ్లలో డ్రోన్ల ప్రదర్శన, రాష్ట్ర ముసాయిదా డ్రోన్ పాలసీ పత్రం ఆవిష్కరణ తదితర కార్యక్రమాలున్నాయి. డ్రోన్ల రంగంలో రాష్ట్రాన్ని దేశంలోనే మొదటి స్థానానికి చేర్చేందుకు ఈ సదస్సు తొలి అడుగగా మారుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ సదస్సును సీఎం చంద్రబాబు నాయుడు ,కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడుతో కలిసి జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ ఐటీ, నాలెడ్జ్ ఎకానమీలో భారతీయులు చాలా సమర్థులన్నారు, హైదరాబాద్‌లో ఐటీ రంగం అభివృద్ధికి కృషి చేసానన్నారు. ఆ రోజుల్లోనే పీపీపీ పద్ధతిలో హైటెక్ సిటీని నిర్మించామన్నారు. అమెరికా వెళ్ళి 15 రోజుల పాటు అనేక సంస్థల ప్రతినిధులను కలిసినట్లు గుర్తు చేసుకున్నారు. విదేశాల్లో ఉన్న మనదేశ ఐటీ నిపుణుల్లో 30 శాతం తెలుగువారే ఉన్నారన్నారు. డ్రోన్ సమ్మిట్‌లో యువత, విద్యార్థులు ఎక్కువ మందిని భాగస్వాములను చేయాలన్నారు. ఈ డ్రోన్ సమ్మిట్‌లో ప్రతి ప్రదర్శన స్టాల్‌ను విద్యార్థులు ఈ రెండు రోజుల్లో ఎక్కువగా చూడాలన్నారు. సదస్సులో జరిగే చర్చలు, కీలకోపన్యాసాల సారాంశాన్ని క్రోడీకరించి రాష్ట్రాన్ని డ్రోన్ రాజధానిగా తీర్చిదిద్దేందుకు కృషి జరగాలన్నారు. ఎన్ని శాఖల్లో డ్రోన్ల వినియోగానికి అవకాశం ఉందో అంచనా సిద్ధం చేయాలన్నారు. డ్రోన్లు వినియోగించే శాఖల అధికారులతో ఒక కమిటీ ఏర్పాటు చేసే విషయాన్ని పరిశీలించాలన్నారు. కర్నూలు ఓర్వకల్లు ఇండస్ట్రియల్ పార్కుల డ్రోన్ హాబ్ కోసం 360 ఎకరాలు కేటాయిస్తామన్నారు. రాష్ట్రంలో 35వేల మంది డ్రోన్ పైలట్లకు శిక్షణ ఇవ్వాలన్నది లక్ష్యమన్నారు, 15 రోజుల్లో డ్రోన్ పాలసీ తేవాలన్నారు. వ్యవసాయ రంగంలో డ్రోన్లతో భూసార పరీక్షలు, పంట దిగుబడి అంచనాలు, తెగులు సోకిన ప్రాంతాన్ని గుర్తించి అక్కడే పురుగు మందులు >>2


మంగళవారం రష్యాలో ప్రధాని మోడీకి స్వాగతం పలుకుతున్న పుతిన్

## శాంతిబాటలోనే ఉద్రిక్తతలకు పరిష్కారం

### రష్యాలో పుతిన్‌తో భేటీలో ప్రధాని మోడీ

**కజన్(రష్యా), అక్టోబరు 22:** ఉద్రిక్తతలు, వివాదాలను శాంతియుత మార్గాల్లోనే పరిష్కరించుకోవాలన్నది భారత్ అభిమతమని రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు స్పష్టంచేసినట్లు భారత ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు. రష్యా ఉక్రెయిన్ అంశాన్నేపరోక్షంగా ఆయన ప్రస్తావించారు. బ్రిక్స్ సమావేశాల్లో పాల్గొనేందుకు రష్యా వెల్లిన ప్రధాని మోడీకి పుతిన్ సాదర స్వాగతం పలికారు. ఇరువురునేతలు పరస్పర ఆలింగనం చేసుకున్నారు. బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, దక్షిణాఫ్రికా దేశాలుఉన్నాయి. రష్యాలోని కజన్‌నగరంలో ఈసారి రష్యా అధ్యక్షతన బ్రిక్స్ సమావేశం జరుగుతోంది. బ్రిక్స్ కూటమిలో ఇపుడు అనేక ఇతరదేశాలు కూడా చేరేందుకు ఎంతో ఉత్సా >>2


మంగళవారం డ్రోన్ షోలో లేజర్ షో దృశ్యం

## డ్రోన్ షోకు 5 గిన్నెస్ రికార్డులు

### విజయవాడలో ఆకాశంలో అద్భుతం, 5,500 డ్రోన్ల ప్రదర్శన

**విజయవాడ,అక్టోబరు22,ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ పున్నమి ఘాట్ వద్ద మంగళవారం రాత్రి ఆకాశంలో అత్యంత అద్భుతంగా డ్రోన్ షోను నిర్వహించారు. సీఎం చంద్రబాబు ఈ షోను ప్రారంభించారు. జాతీయ స్థాయిలో నిర్వహించిన అమరావతి డ్రోన్ సమ్మిట్‌లో భాగంగా ఈ షో జరిగింది. ఈ ప్రదర్శన ఐదు గిన్నిస్ బుక్ రికార్డులతో చరిత్ర సృష్టించింది. దేశంలోనే తొలిసారిగ 5,500ల డ్రోన్లుతో భారీ ప్రదర్శన ఆకాశానికి అరకిలో మీటర్ల ఎత్తున అద్భుతమైన రీతిలో జరిగింది. ఈ ప్రదర్శనను తిలకించేందుకు విజయవాడ నగరవాసులు భారీగానే పున్నమి ఘాట్ తరలివచ్చారు. దీంతో నగరంలోని అన్ని ప్రాంతాల వారు చూసే విధంగా ఏర్పాట్లు చేసారు. మొత్తం అయిదు ప్రాంతాల్లో డిస్‌ప్లేలు ఏర్పాటు చేసారు. డ్రోన్ షోతో పాటు లేజర్ షోలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నారు. నతృవిద్యార్ధినీలు సంప్రదాయక నర్తనాలతో ఆలరించారు. డ్రోన్లుతో ఆకాశంలో ఆయా సంస్థల వారు రకరకాల కళాకృత్తులను ప్రదర్శించారు. క్షణాల్లో డ్రోనులు చిత్ర విచిత్ర దృశ్యాలను సృష్టించాయి, ఇండియన్ పోస్టల డ్రోనులు, జాతీయ స్థాయిలో వివిధ కట్టాడలకు సంబంధించిన అంశాలను డ్రోన్ షోల్లో చూపించారు. హ్యాకథాన్‌లో విజేతలకు >>2



## అమరావతి దాకా మెట్రో అనుసంధానం

### మంత్రి నారాయణ

**విజయవాడ అక్టోబరు 22 ప్రభాతవార్త ప్రతినిధి:** కేంద్రమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో ఏపీ మున్సిపల్‌శాఖ మంత్రి నారాయణ మంగళవారం ఢిల్లీలో భేటీ అయ్యారు. ఈ సం >>2

## రాష్ట్రంలో 72 రైల్వే స్టేషన్లకు కొత్తరూపు

**రూ.433 కోట్లతో విశాఖ, 24 కోట్లతో గుణదల స్టేషన్ల అభివృద్ధి**

**విజయవాడ,అక్టోబరు22,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో చేపట్టిన అన్ని రైల్వే ప్రాజెక్టులను నిర్దేశిత లక్ష్యంతో త్వరతగతిన పూర్తి చేయాలని ఏపీ చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్రంలో మొత్తం రూ.72వేల కోట్లతో రైల్వే ప్రాజెక్టులు చేపట్టేందుకు తాముసిద్ధంగా ఉన్నామని కేంద్ర రైల్వేమంత్రి తెలిపారన్నారు. దానికి అనుగుణంగా ప్రాజెక్టులు చేపట్టి వేగవంతంగా పనులు పూర్తి చేయాలన్నారు. రైల్వేలైన్లు పనులు, భూసేకరణ, ఆర్ధిక అవసరాలు వంటి అంశాలపై రైల్వే అధికారులు, రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ప్రతిప్రాజెక్టు పురోగతిపై ప్రత్యేకంగా చర్చించారు. >>2





మంగళవారం డ్రోన్ సమ్మిట్ స్టాల్స్‌ను పరిశీలిస్తున్న సీఎం చంద్రబాబు,కేంద్రమంత్రి రామ్మోహాన్ నాయుడు



మంగళవారం విజయవాడలో గిన్నెస్ బుక్ అవార్డులు స్వీకరిస్తున్న సీఎం చంద్రబాబు తదితరులు



మంగళవారం విజయవాడలోని పున్నమి ఘాట్ వద్ద లేజర్‌షోను తిలకిస్తున్న సిఎం చంద్రబాబు, కేంద్రమంత్రి రామ్మోహాన్ నాయుడు తదితరులు

# డ్రోన్ రాజధాని ఏపి

>> పిచికారీ చేసి తక్కువ ఖర్చులో పనిచేసు కోవచ్చునన్నారు. దోమల నివారణ, విద్యుత్తు లైన్లు, రహదారుల పర్యవేక్షణతో పాటు పలు రంగాల్లో డ్రోన్లు వినియోగానికి వెసులుబాటు ఉంటుందన్నారు. ఈ సమ్మిట్‌లో భాగంగా కృష్ణా తీరంలో మంగళవారం సాయంత్రం 5500లు డ్రోన్లతో ప్రదర్శన జరగనుంది, ఇది దేశంలోనే అతి పెద్ద డ్రోన్లు ప్రదర్శన కానుంది. డ్రోనులు సుమారు అర కిలో మీటరు ఎత్తుకు గాల్లో ఎగిరి ఏడు ఆకృతులను ఆవిష్కరిస్తాయన్నారు. కొన్ని దేశాలు యుద్ధాల్లో డ్రోనులు వాడుతున్నాయి. మేం మాత్రం అభివృద్ధికి ఉపయోగిస్తామన్నారు. శాంతి భద్రతలు పరిరక్షణకు వినియోగిస్తా మన్నారు. పోలీసు శాఖలో విస్తృతంగా ఉపయో గించేందుకు కృషి చేస్తామన్నారు. డ్రోన్లతో రౌడీ షీటర్లు కదలికలపై నిఘా ఉంచి వారికి చెక్ పెడతామన్నారు. ఏపీలో ఐటీ, నాలెడ్జ్ ఎకానమీని ఏపీలో 1995లో తొలిసారి సీఎం అయ్యాక హైదారాబాద్‌లో ఐటీ రంగం అభివృద్ధికి కృషి చేసానన్నారు, ఎవ్వరైనా ఏపీకి రావాలంటే సరైన సదుపాయాలు లేవన్నారు. దాంతో తాము ఓపెన్ స్కై పాలసీ తీసుకుని వచ్చామన్నారు. 5వేల ఎకరాల భూమిని ఆక్వైర్ చేసి గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టులు నిర్మించామ న్నారు. ఆ తరువాత, ఒక దాని తరువాత మరొకటి ముందుకు తీసుకుని వెళ్ళామన్నారు. షంషాబాద్ ఎయిర్ పోర్టు కోసం సివిల్ ఏవియేషన్ మినిస్ట్రీతో 32 సార్లు సమావేశం అయ్యామన్నారు. ఇప్పుడు చెబుతున్నా హైదారాబాద్ ఇండియాలో చాలా బెస్ట్ సీటి అని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. ఇండియా బ్రాండ్‌ను ప్రమోట్ చేసారన్నారు. డిజిటల్ కరెన్సీ విషయంలో రిపోర్టు ఇవ్వాలని ప్రధాని అడిగితే ఇచ్చామని చెప్పారు. ఇప్పుడు అత్యధికంగా డిజిటల్ కరెన్సీ వాడుతున్న దేశం ఇండియా అన్నారు. ఆ రోజుల్లోనే హైటెక్ సిటీని నిర్మించామన్నారు. ఇప్పుడు నిజమైన సంపద డేటా అని పునరుద్ఘాటించారు. భవిష్యత్తులో దేశానికైనా, కంపెనీకైనా అదే కీలకమన్నారు. డేటాకు ఏఐను అనుసంధానిస్తే అద్భుతాలు సృషించవచ్చునన్నారు. విజయవాడలో వరదల్లో డ్రోన్లు వినియోగించి ఆహారం, మంచినీరు అం దించావన్నారు. నగరాల్లో ట్రాఫిక్ నియంత్రణకు వాడొచ్చునన్నారు. భవిష్యత్తులో వైద్యరంగంలో పెనుమార్పులు రానున్నాయి. రోగులు ఇంటివద్దే ఉండి చికిత్స తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు ఎప్పటికప్పటికి కొత్త ఆలోచను చేస్తుంటారు. యువతతో పోటీ పడి ఆయన పనిచేస్తుంటారు. నూతన సాంకేతికత వినియోగంపై చర్చలు జరుపుతుం టారు. దేశాభివృద్ధికి ఎప్పుడు ఆలోచనలు చేస్తున్న వ్యక్తి ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. ప్రపంచంలోని అన్ని దేశాలు భారత్ సాధిస్తున్న అభివృద్ధిని పరిశీలిస్తున్నాయి. దేశంలో 74 ఎయిర్‌పోర్టుల నుంచి గత పదేళ్ళలో 157కు పెరిగాయి. వచ్చే 20 ఏళ్ళలో 200కుపైగా ఎయిర్‌పోర్టులు వస్తాయి. విమానాల్లో ప్రయాణికుల సంఖ్య పెరుగుతుం దన్నారు. ఈజ్ ఆఫ్ లివింగ్, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తమ ప్రభుత్వ విధానమ న్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ వివరించారు, పెరుగుతున్న డ్రోన్లు వినియోగాన్ని అందిపుచ్చుకునేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. యువ పారిశ్రామిక వేత్తలు ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాల న్నారు, విజయవాడ వరదల్లో డ్రోన్లు వినియో గించి ఆహారం, మంచినీరు అందించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా కన్వెన్షన్ సెంటర్ వద్ద ఒక డ్రోన్‌ను సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు. మంత్రులు సవిత, బీసీ జనార్ధనరెడ్డి. అచ్చెన్నాయుడు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .డ్రోన్ సమ్మిట్‌లో బాగంగా ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సీఎం చబద్రబాబు కేంద్ర మంత్రి రామ్మోహననాయుడు కలిసి చూసారు. ఏ డ్రోన్‌ను ఏ పని చేస్తుందో అడిగి తెలుసు కున్నారు.

# డ్రోన్ షోకు 5 గిన్నెస్ రికార్డులు

>> సీఎం చంద్రబాబు బహుమతులను అందచేసారు. లార్జెస్ట్ ప్లానెట్ ఫార్మేషన్, లార్జెస్ట్ ల్యాండ్ మార్క్ క్రియేషన్, లార్జెస్ట్ ప్లేన్ పార్మేషన్, డ్రోన్ల ద్వారా అతి పెద్ద జాతీయ జెండా ప్రదర్శన, ఏరియల్ లోగోతో మొత్తం అయిదు ప్రపంచ రికార్డులు ఈ డ్రోన్ షో సాధించింది. గిన్నిస్ బుక్ ప్రతినిధులు డ్రోన్‌షో రికార్డు ధృవీకరణ పత్రాలను సీఎం చంద్రబాబుకు అందించారు..సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రి కింజరపు రామ్మోహన నాయుడుతో పాటు కింజరపు అచ్చెన్నాయుడు, బిసి జనార్ధనరెడ్డి సవిత, అనిత. నారాలోకేష్, శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు, యలమంచిలి సుజనా చౌదరి. గద్దె రామ్మోనరావు తదితర రాష్ట్రమంత్రులు, శాసనసభ్యులు, పలు రంగాలకు చెందిన ప్రముఖులు హాజ రయ్యారు. ఎంతో ఆసక్తి డ్రోన్ షోను తిలకించారు.



మంగళవారం న్యూఢిల్లీలో అర్బన్‌లాండ్ రికార్డులపై అంతర్జాతీయ వర్క్‌షాప్‌కు హాజరైన కేంద్రమంత్రి పెమ్మసాని

# పలు డిస్టలరీల్లో సిఐడి తనిఖీలు

**విజయవాడ,అక్టోబరు22,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో పలు చోట్ల డిస్టలరీల్లో సీఐడీ అధికారు మూకుమ్మడి తనిఖీలు చేపట్టారు. తిరుపతి జిల్లా రేణిగుంట మబడలం కరకంబాడీ సమీపంలో ఉన్న ఎస్వీఆర్ డిస్టిలరీస్‌పై దాడులు నిర్వహించారు. అనకాపల్లి జిల్లా కాశింకోట మండలంలోని విశాఖ, జీఎస్పీ డిస్టిలరీస్‌లో తనిఖీలు చేపట్టారు. ప్రకాశంజిల్లా సింగారయకొండమండలం పాత సింగరాయకొండ పరిధిలోని పెరల్ డిస్టిలరీని అధికారులు తనిఖీలు చేసారు. ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం గండేపల్లి సెంటనీ బయోటెక్ కర్మాగారంలోని మద్యం బాటిలింగ్ యూనిట్‌లో సీఐడీ అధిరారులు సోదాలు నిర్వహించారు. నంద్యాల ఎస్పీవై అగ్రో ఇండస్ట్రీస్‌ను సీఐడీ అధికారులు పరిశీలించారు. సంస్థపై పలు ఆరోపణలు రావడంతో సీఐడీ అదనపు ఎస్పీ హుసేన్ పిరా ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. సుమారు 30 మంది అధికారులు పాల్గొన్నారు. కడప శివారులోని ఈగల్ డిస్టిలరీ కేంద్రంలో సీఐడీ సోదాలు కొనసాగిస్తుంది. తిరుపతి నుంచి వచ్చిన సీఐడీ అధికారులు తనిఖీలు చేస్తున్నారు. ఏడాది నుంచి ఈ కేంద్రంలో ఎంత మొత్తంలో మద్యం తయారు చేసారనేదానిపై రికార్డులు పరిశీలిస్తున్నారు. చిత్తూరు జిల్లా కుప్పంలోని డిస్టిలరీ పరిశ్రమలో కుడా సీఐడీ సోదాలు కొనసాగుతున్నాయి.

## నలుగురు ఐఎఎస్‌లకు హైకోర్టు వారెంట్లు, కోర్టుకు వచ్చి వివరణ ఇవ్వండి

**విజయవాడ అక్టోబరు 22 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ నలుగురు ఐఏఎస్ అధికారులకు బెయిలబుల్ వారెంట్లును ఏపీ హైకోర్టు జారీ చేసింది. హైకోర్టు ఆదేశాలను అమలు చేయకపోతే కోర్టుకు వచ్చి వివరణ ఇవ్వాలన్న ఆదేశాలు పాటించకపోవడంతో బెయిలబుల్ వారెంట్ జారీ చేసినట్టు పేర్కొంది. ఐఏఎస్ అధికారులు శశి భూషణ్, రావత్, కృతి శుక్లా, హిమాన్ష్ ఈ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. ఏపీ హైకోర్టు ఈ వారెంట్లు అమలుకు వీలుగా విచారణ నవంబరు 27వ తేదీకి వాయిదా వేసింది. ఒక ఆ నలుగురు ఐఏఎస్ అధికారులకు బెయిలబుల్ వారెంట్లు జారీ చేశారు. హైకోర్టు న్యాయ మూర్తి జస్టిస్ వెంకటేశ్వర్లు నేరుగా హాజరై వివరణ ఇవ్వాలని ఇచ్చిన ఆదేశాలను అధికారులు పాటించక పోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది హైకోర్టు. జలవనరుల శాఖ ముఖ్యకార్యదర్శి శశిభూషణ్ కుమార్, ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి ఎస్.ఎస్.రావత్, కాకినాడ జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పై బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది.

# సర్టిఫికెట్ల కష్టాలకు చెక్, వాట్సప్ ద్వారానే పౌర సేవలు: మంత్రి లోకేశ్

**విజయవాడ అక్టోబరు 22 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో పౌర సేవలు మరింత సులభతరం కానున్నాయి. ఈ మేరకు మెటా– ఏపీ ప్రభుత్వం మధ్య ఒప్పందం కుదిరింది. ఈ అంశాన్ని ఎక్స్‌వేదికగా ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పోస్టులో వివరించారు. ఢిల్లీలో పర్యటి స్తున్న నారా లోరేష్ ఈ కార్యక్రమంలో పాల్గొ న్నారు. తాను యువగళం పాదయాత్రల్లో చేసిన హామీలు నెరవేర్చడంలో మెటాతో ఎం వోయూ చారిత్రాత్మక మైలురాయిగా అభివర్ణిం చారు. విద్యార్థులు, నిరుద్యోగులువివిధ సర్టి ఫికేట్లు కోసం పడుతున్న కష్టాలు యువగళం పాదయాత్ర సందర్భంగా ప్రత్యక్షంగా చూశాను మొబైల్ ద్వారానే వివిధ రకాల సర్టిఫికెట్లు, పౌరసేవలు అందించేలా మెటాతో ఒప్పందం చేసుకున్నాం.

రానున్న రోజుల్లో మరిన్ని సేవలు ఆన్‌లైన్‌లో అతి సులువుగా పారదర్శకంగ అతి వేగంగా పొందే ఏర్పాట్లు చేస్తాం అని మంత్రి లోకేశ్ తెలిపారు. ఇక మెటాలో ఆర్టిఫిషియల్ ఇంటి లిజెన్స్ సేవలను వినియోగించుకుని వాట్సప్ ద్వారా ఏపీ ప్రజలకు పౌర సేవలు అందిం చేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకో వడం చాలా సంతోషంగా ఉందని మెటా ఇండియా వైస్ ప్రెసిడెంట్ సంధ్యా దేవనాథన్ తెలిపారు. ప్రజలు తమకు కావాల్సిన సేవలు పొందేందుకు వీలుగా ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వాట్సప్ అప్లికేషన్ ప్రొగ్రామింగ్ ఇంటర్ ఫేస్ ఉంటుందన్నారు. డిజిటల్ టెక్నాలజీని వాడుకుని ఏపీ ప్రభుత్వం ద్వారా ప్రజలకు మరిన్ని ఉత్తమ సేవలు అందించగలమని ఆశాభావం వ్యక్తం చేశారు.

దిల్లీలోని 1 జన్‌పథ్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో మెటా సంస్థ ప్రతినిధులు రవిగార్గ్ నటాషా, ఆర్టీజీఎస్ సీఈవో దినేశ్, ఐఏఎస్ అధికారి పాల్గొన్నారు.

# అమరావతి దాకా మెట్రో అనుసంధానం

>> దర్భంగా విశాఖ, విజయవాడ మెట్రో ప్రాజెక్టులపై కీలకంగా చర్చించారు. విశాఖ, విజయవాడ మెట్రోపై త్వరితగతిన నిర్ణయం తీసుకోవాలని కోరారు. విజయవాడ మెట్రోను అమరావతికి అనుసంధానం చేయాలని మంత్రి నారాయణ ప్రతిపాదించారు. ఇప్పటికే దీనికి సంబంధించి ప్రతిపాదనలు పంపినట్టు కేంద్ర మంత్రి ఖట్టర్ దృష్టికి తెచ్చారు. అమృత్ పథకం అమలుపై కూడా కీలక చర్చ జరిగింది. మెట్రో ప్రాజెక్టులపై తదుపరి చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఖట్టర్ చెప్పినట్టు సమాచారం. గత తెదేపా ప్రభుత్వంలో విజయవాడ మెట్రో ప్రాజెక్ట టెండర్ల వరకు వెళ్లింది. తర్వాత ప్రభుత్వం మారడంతో మెట్రో పక్కన పెట్టేశారు. భూసేకరణనూ గత ప్రభుత్వం ఉపసంహరించింది. తాజాగా కూటమి ప్రభుత్వ రాకతో మెట్రో ఎండీగా ఎన్‌పీ రామకృష్ణారెడ్డిని కారిడార్ ఏలూరు రోడ్డులో మరో కారిడార్ బందరు రోడ్డులో రానుంది. ప్రస్తుతం సుదీర్ఘపై వంతెన ఎన్‌హెచ్ఏఐ నిర్మించనుంది. మెట్రో లైనుకు ఆటంకం లేకుండా ఆదిలోనే చర్యలు తీసుకోవాలని ప్రతిపాదించారు.



మంగళవారం మెటా- ఏపీప్రభుత్వం మధ్య ఒప్పందం కార్యక్రమంలో నారా లోకేష్

# శాంతిబాటలోనే ఉద్రిక్తతలకు పరిష్కారం

>> వాంతో ఉన్నాయని ఈసందర్భంగా పరస్పర భేటీలో మోడీ అన్నారు. రష్యా ఉక్రెయిన్ సమస్య పరంగా పరస్పరం సంప్రదింపులు జరుపుకుంటూనే ఉన్నామని, భారత్ ఇప్పటికీ ఎప్పటికీ చర్చల ద్వారానే సమస్యకు పరిష్కారం లభిస్తుందని చెప్పారు. అంతేకాకుండా సదస్సు అనంతరం కజన్ డిక్లరేషన్ కూడా ఉంటుందని బ్రిక్స్‌సభ్యులు లాంఛనంగా బ్రిక్స్ కూటమి భేటీలో తీసుకున్న నిర్ణయాలపై డిక్లరేషన్ కూడా ఉంటుందన్నారు. ఈ ఏడాదిలోనే రష్యాలో ప్రధానిమోడీ రెండుపర్యాయాలు పర్యటించారు. జులైలోనే 22వ భారత్ రష్యా వార్షిక సదస్సులో పాల్గొనేందుకు వెళ్లారు. అసమయంలోనే రష్యా అత్యున్నతపురస్కారం ఆర్డర్ ఆఫ్ సెయింట్ ఆండ్రూ అపోస్టిల్ పురస్కారం అందుకున్నారు. భారత్ రష్యాలమధ్య ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యం ఉంటుందని అన్నారు. రష్యానుంచి చమురుకొనుగోలులో భారత్‌మొదటిస్థానంలో ఉంది. అమెరికా, ఇతర పాశ్చాత్య మిత్రులు ఉక్రెయిన్‌కు మద్దతిస్తున్న సంగతి తెలిసిందే. రష్యాను వాణిజ్యపరంగా కూడా ఏకాకినిచేసే లక్ష్యంతో ఉన్న కాలంలో భారత్ మంచిడీల్‌కుదిరిన ప్రతిచోటా చమురు కొంటుందని చెపుతూ రష్యానుంచే ఎక్కువ కొనుగోలుచేస్తోంది. బ్రిక్స్ సదస్సులో కూడా ఇదే అంశం ప్రస్తావనకు తీసుకువస్తారని అంచనా. ప్రపంచ అభివృద్ధి భద్రతకోసం బహుళపక్ష వాదాన్ని బలోపేతంచేయడం ఈ ఏడాది సదస్సు ప్రధాన నినాదంగా ఉంది. బాత్రూమ్‌లో గాయపడి జారిపడిన బ్రెజిల్ అధ్యఓఉడు లులా డి సిల్వా సదస్సుకు విడియో కాన్ఫరెన్స్‌ద్వారా హాజరవుతారు. బ్రిక్స్ కూటమిలో ఐదు దేశాల తర్వాత ఈజిప్టు, ఇథియోపియా, ఇరాన్, సౌదీ అరేబియా, యుఎఇలకు సభ్యత్వం ఇచ్చారు. కూటమి విస్తరించిన తర్వాత రష్యాలోని కజన్ సదస్సు మొదటి సదస్సు అని చెప్పాలి. ప్రధాని మోడీ ఈసందర్భంగా పలువురు దేశాధినేతలతో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు.

# రాష్ట్రంలో 72 రైల్వే స్టేషన్లకు కొత్తరూపు

>> గత ప్రభుత్వ విధానాల కారణంగా రైల్వే ప్రాజెక్టులు పూర్తిగా పడకేశాయప్పారు. తమ ప్రభుత్వం అన్ని ప్రాజెక్టులు వేగంగా పూర్తి చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వపరంగా భూసేకరణ సమస్యలు తొలిగించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రాజెక్టుల సత్వర పూర్తికి భూసేకరణ సమస్యల పరిస్కారానికి రైల్వే, రెవెన్యూ, ఆర్అండ్‌బి అధికారులతో టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. కోటిపల్లి – నర్సాపురం రైల్‌లైనుకు నాలుగు నెలల్లో భూసేకరణ పూర్తి చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. నడికుడి– శ్రీకాళహస్తి మార్గంలో 11 ఎకరాలు భూసేకరణకు రూ.20కోట్లు ఇచ్చేందుకు సీఎం చంద్రబాబు అంగీకారం తెలిపారు. సత్తుపల్లి– కొవ్వూరు లైన్‌కు భూసేకరణ పూర్తి చేసి ప్రాజెక్ట్ సనులు చేపట్టాలన్నారు. కడప– బెంగుళూరు లైన్ అలైన్మెంట్లో మార్పులు జరిగాయన్నారు. రేణిగుంట– గూడూరు 83కిమీ,.3వ లైన్ పనులు రూ.884 కోట్లతో చేపట్టాలని సీఎంకు అధికారులు తెలిపారు. ఈ ప్రాజెక్ట నాలుగు నెలల్లో భూసేకరణ పూర్తి చేసి, మూడు ఏళ్ళలో ప్రాజెక్ట పూర్తి చేయాలన్నారు. గుంటూరు–గుంతకల్ డబ్లింగ్ పనుల కింద చేసట్టిన పనులు నాలుగేళ్ళలో పూర్తి చేయాలన్నారు. అమృత్ ప్రాజెక్ట్ కింద కుప్పం రైల్వే స్టేషన్‌కు రూ.6.98 కోట్లుతో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. రూ.433 కోట్లుతో విశాఖపట్టణం స్టేషన్, రూ.24కోట్లుతో విజయవాడ గుణదల స్టేషన్ పనులు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. గుణదల స్టేషన్ పనులను మార్చి నాటికి పూర్తి చేయాలన్నారు. రూ.40కోట్లుతో జరుగుతున్న గుంటూరు స్టేషన్ అభివృద్ధి పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. మొత్తం 72 స్టేషన్లల్లో రూ.3,170 కోట్లుతో జరుగుతున్న అబివృద్ధి సనులు రెండున్నరేళ్ళలో పూర్తి చేయాలన్నారు. రాష్ట్ర మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి, రైల్వే అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## THE GOVERNMENT OF BODOLAND
Results of 22/10/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:17
1st Prize Rs.100000/- 214547
2nd Prize Rs.7000/- 97984
3rd Prize Rs.3500/-
10003 10312 12514 23149 29379
37488 41956 43380 53110 75956
4th Prize Rs.200/-
0781 1429 2188 3009 4297
5926 6736 7585 7720 9921
5th Prize Rs.100/-
1438 2448 2768 2888 4094
4735 7446 8474 8524 8664
6th Prize Rs.50/-
0031 2162 3815 5504 7271 9003
0072 2261 3918 5604 7278 9219
0316 2266 3936 5709 7321 9394
0559 2446 3973 5720 7543 9493
0571 2583 4055 5798 7661 9689
0629 2797 4138 5806 7704 9714
0716 2803 4187 5860 7753 9765
0880 2885 4306 5929 8232 9770
0975 2907 4465 5958 8236 9855
1341 3182 4814 6015 8254 9874
1526 3289 4878 6232 8318 9935
1549 3358 4900 6282 8433 9937
1570 3519 5098 6501 8444 9982
1882 3521 5161 6553 8849 9987
2041 3706 5187 6763 8883 9999
2053 3802 5297 6913 8951
2095 3813 5431 7043 8962

KUIL SERIES Dr No:17
1st Prize Rs.100000/- 369751
2nd Prize Rs.7000/- 80587
3rd Prize Rs.3500/-
34392 36350 37304 43632 46993
51515 59922 60289 73327 97346
4th Prize Rs.200/-
1924 2069 2417 2492 2678
3523 3838 5799 8536 9957
5th Prize Rs.100/-
1912 1936 2063 2186 4978
5480 5803 6781 9717 9998
6th Prize Rs.50/-
0074 1485 3288 5098 6953 8618
0077 1965 3304 5306 7000 8767
0148 1968 3329 5312 7156 8930
0228 2111 3346 5366 7255 8974
0315 2179 3378 5422 7300 9107
0356 2191 3483 5451 7354 9192
0408 2233 3515 5642 7692 9328
0428 2713 3529 5959 7770 9345
0506 2716 3723 5961 7846 9398
0759 2723 3901 6042 7865 9439
0838 2791 3946 6431 7917 9497
0914 2798 4079 6444 8007 9596
1203 2803 4155 6458 8041 9638
1220 2915 4222 6613 8114 9792
1293 3181 4465 6642 8214 9811
1421 3191 4534 6887 8419
1443 3212 5039 6931 8462

DEAR SERIES Dr No:17
1st Prize Rs.100000/- 997632
2nd Prize Rs.7000/- 35271
3rd Prize Rs.3500/-
16251 17088 34472 45493 60332
62310 66261 70697 85985 99567
4th Prize Rs.200/-
0520 0770 1371 1835 2021
2763 2883 3572 4443 8120
5th Prize Rs.100/-
1163 2792 3441 4034 4043
5344 6655 6953 7243 7351
6th Prize Rs.50/-
0003 1718 3450 5239 6876 8622
0225 1919 3517 5275 6943 8739
0334 1997 3544 5338 7031 8850
0366 2105 3661 5421 7039 8909
0397 2106 3846 5549 7044 8926
0434 2167 3948 5644 7049 9064
0479 2256 4094 5738 7136 9210
0548 2266 4232 5764 7220 9470
0566 2557 4347 5774 7224 9551
0602 2663 4600 5977 7678 9572
0636 2712 4665 5979 7918 9669
0808 2821 4786 6029 7947 9734
1285 2980 4806 6191 8054 9889
1351 3101 4971 6371 8187 9917
1498 3263 4997 6527 8367 9945
1507 3269 5127 6551 8589
1550 3342 5170 6780 8597

SINGAM SERIES Dr No:17
1st Prize Rs.100000/- 648442
2nd Prize Rs.7000/- 35976
3rd Prize Rs.3500/-
18898 25803 41569 73205 83122
84168 85832 89170 94404 97712
4th Prize Rs.200/-
0635 0736 0939 3737 4437
4692 4855 6540 6626 9701
5th Prize Rs.100/-
0584 2172 5826 6758 6884
7894 9089 9378 9567 9941
6th Prize Rs.50/-
0096 1152 3099 4789 6355 7879
0192 1395 3310 4842 6444 8293
0208 1614 3312 5026 6479 8372
0227 1704 3350 5118 6489 8382
0253 1783 3591 5174 6620 8389
0334 1785 3690 5178 6691 8747
0354 2033 3791 5249 6743 8839
0379 2071 3828 5265 6752 9149
0512 2230 3908 5321 6898 9178
0739 2272 3911 5376 7061 9220
0772 2278 3971 5398 7319 9295
0791 2311 4098 5425 7504 9666
0815 2586 4367 5450 7602 9723
0980 2739 4428 5582 7615 9847
1053 2757 4435 5627 7645 9918
1056 2854 4639 5793 7675
1057 2950 4752 5804 7687

ROSA SERIES Dr No:17
1st Prize Rs.100000/- 796874
2nd Prize Rs.7000/- 60047
3rd Prize Rs.3500/-
05693 17231 18064 26678 29719
32567 36266 75942 82098 85207
4th Prize Rs.200/-
1457 2145 3736 4097 5519
6675 6980 8189 8375 9653
5th Prize Rs.100/-
0830 1326 2626 2755 2975
4383 7477 8179 8315 8966
6th Prize Rs.50/-
0138 2348 3835 5413 7036 8647
0246 2704 3908 5426 7143 8748
0479 2802 3949 5430 7153 8755
0523 2814 4040 5645 7196 8770
0525 2859 4239 5736 7404 8774
0569 3220 4316 5778 7416 8842
0602 3266 4318 6309 7558 8977
0730 3282 4322 6402 7592 9066
0924 3414 4422 6406 7594 9277
0949 3514 4432 6573 7657 9355
1076 3545 4439 6606 7690 9379
1092 3564 4575 6643 7979 9535
1100 3622 4775 6740 8053 9604
1761 3633 4828 6762 8150 9887
1905 3740 5045 6777 8192 9923
2086 3806 5095 6840 8345
2183 3813 5333 6958 8492

THANGAM SERIES Dr No:17
1st Prize Rs.100000/- 889711
2nd Prize Rs.7000/- 24178
3rd Prize Rs.3500/-
02007 23419 26076 35399 38326
39070 42802 71152 79863 89877
4th Prize Rs.200/-
0838 1748 2713 2931 3087
4939 5531 5539 5621 9007
5th Prize Rs.100/-
1345 1632 2229 2369 3414
5129 5487 6803 7843 7886
6th Prize Rs.50/-
0300 1588 2941 5306 7241 8677
0374 1631 3277 5316 7264 8730
0487 1651 3301 5450 7288 9080
0516 1723 3381 5578 7401 9155
0704 1745 3398 5700 7477 9175
0714 1779 3560 5804 7484 9250
0737 1802 3564 6031 7573 9438
0805 1946 3616 6052 7724 9453
0841 1976 3708 6063 8140 9464
0899 2248 3736 6085 8174 9489
0931 2258 3773 6125 8309 9502
1123 2297 3843 6157 8411 9508
1262 2330 3970 6547 8425 9702
1332 2338 4382 6656 8498 9732
1352 2507 4975 6948 8524 9914
1424 2691 4999 7001 8568
1573 2697 5197 7208 8594

THE GOVERNMENT OF BODOLAND
Results of 22/10/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:17
1st Prize Rs.100000/- 834346
2nd Prize Rs.7000/- 49582
3rd Prize Rs.3500/-
01387 23241 27181 31306 44271
49881 77958 89501 93053 94083
4th Prize Rs.200/-
0207 1449 2791 3346 5518
5904 6965 7174 8797 9136
5th Prize Rs.100/-
0102 0351 0688 1120 2976
3661 4835 5437 7788 8697
6th Prize Rs.50/-
0281 2256 3746 5344 7052 8331
0342 2338 3812 5496 7076 8377
0672 2366 3818 5500 7138 8632
0822 2415 4088 5816 7146 8648
0876 2481 4196 5969 7153 8667
0927 2586 4203 6041 7286 8684
1119 2683 4211 6061 7362 9146
1203 2685 4225 6318 7368 9332
1264 2709 4425 6361 7465 9372
1354 2762 4741 6418 7824 9533
1356 2824 4850 6688 7936 9535
1413 3154 4944 6706 7977 9663
1483 3423 4946 6732 8054 9715
1529 3424 5079 6759 8073 9811
1530 3473 5162 6777 8144 9814
1845 3581 5209 6790 8281
1936 3656 5331 6963 8317

KUMARAN SERIES Dr No:17
1st Prize Rs.100000/- 462747
2nd Prize Rs.7000/- 24865
3rd Prize Rs.3500/-
00519 07031 08358 21159 25871
28947 37037 80900 91834 97098
4th Prize Rs.200/-
0021 1026 1385 3977 4415
5664 8171 8546 8694 9669
5th Prize Rs.100/-
0816 1474 1889 2963 4050
4231 4830 5153 7089 8094
6th Prize Rs.50/-
0016 1328 3562 5271 6705 8441
0105 1418 3749 5372 6737 8627
0268 1508 3827 5394 6756 8711
0272 1555 3880 5444 6788 8740
0387 1610 3925 5485 6831 8893
0431 1922 3990 5643 6852 8894
0615 1972 4105 5667 6885 8994
0778 2013 4189 5786 6920 9001
0853 2147 4286 5806 7002 9033
0907 2423 4328 5861 7117 9065
0966 2495 4362 5877 7148 9117
0996 2728 4465 5989 7184 9242
1020 2839 4466 6072 7457 9741
1021 2924 4757 6326 7611 9810
1132 3191 4987 6378 7664 9980
1172 3379 5171 6587 8115
1193 3503 5231 6684 8363

SWARNALAXMI SERIES Dr No:17
1st Prize Rs.100000/- 948899
2nd Prize Rs.7000/- 72718
3rd Prize Rs.3500/-
15646 26438 37418 48546 59586
59814 61437 72196 83655 94910
4th Prize Rs.200/-
0654 3033 3180 4299 5564
5606 5772 7556 8259 8423
5th Prize Rs.100/-
0023 0395 0850 1482 2952
5283 6207 8695 9855 9870
6th Prize Rs.50/-
0144 1589 3591 4681 6573 8839
0146 1634 3750 4882 6598 8966
0251 1775 3777 4902 6927 9029
0285 1883 3839 4917 6985 9075
0530 2159 3936 5011 7235 9124
0553 2182 4081 5098 7296 9189
0633 2241 4221 5201 7323 9372
0638 2423 4230 5224 7358 9468
0664 2436 4258 5309 7460 9502
0698 2593 4328 5311 7500 9508
0869 2830 4395 5383 7763 9643
0918 2868 4426 5859 8292 9685
1107 2896 4444 5952 8311 9776
1142 3087 4486 6328 8390 9891
1336 3194 4562 6350 8575 9941
1466 3369 4574 6405 8694
1519 3419 4635 6559 8792

NALLANERAM SERIES Dr No:17
1st Prize Rs.100000/- 226184
2nd Prize Rs.7000/- 47144
3rd Prize Rs.3500/-
05630 12696 16698 20957 44293
56351 56436 62049 91152 95061
4th Prize Rs.200/-
1995 2042 2521 2904 3015
4285 8217 8479 8824 9592
5th Prize Rs.100/-
2731 3873 4041 4319 4531
5118 6811 6940 7381 8712
6th Prize Rs.50/-
0228 2309 3903 5262 6617 8657
0342 2321 3921 5346 6654 8697
0420 2390 4025 5397 6657 8698
0499 2435 4049 5423 6923 8742
0520 2458 4073 5460 7050 8850
0551 2494 4181 5486 7210 9053
0628 2896 4353 5521 7261 9163
0756 2997 4419 5529 7452 9248
0881 3027 4635 5606 7869 9278
0972 3270 4639 5743 7943 9375
1080 3325 4656 5809 8049 9581
1149 3448 4706 5847 8193 9754
1230 3491 4708 5985 8303 9830
1345 3492 4745 6318 8436 9926
1729 3505 4859 6467 8487 9991
1905 3706 4908 6541 8551
2198 3886 5192 6562 8643

VISHNU SERIES Dr No:17
1st Prize Rs.100000/- 745691
2nd Prize Rs.7000/- 35168
3rd Prize Rs.3500/-
00903 08956 32734 33660 37338
39704 47801 80671 86162 94832
4th Prize Rs.200/-
0256 1992 3217 4260 4894
5561 6679 8032 8687 9168
5th Prize Rs.100/-
0521 0596 1179 1562 3371
6300 7094 7478 9213 9912
6th Prize Rs.50/-
0225 1404 3070 5117 6275 8373
0247 1608 3174 5151 6303 8446
0250 1623 3202 5260 6639 8587
0314 1783 3218 5337 6884 8851
0350 2124 3332 5524 7005 8931
0411 2285 3483 5525 7022 8942
0563 2338 3545 5604 7058 9097
0662 2345 3619 5621 7154 9140
0896 2456 3951 5629 7374 9167
1033 2465 4144 5711 7394 9258
1043 2539 4207 5743 7398 9284
1092 2675 4363 5872 7507 9389
1142 2765 4423 5980 7646 9479
1154 2830 4543 6064 7792 9521
1218 2881 4582 6093 7884 9814
1228 3020 4741 6121 7996
1285 3064 5004 6258 8187

LION SERIES Dr No:17
1st Prize Rs.100000/- 469772
2nd Prize Rs.7000/- 93405
3rd Prize Rs.3500/-
14101 14673 25142 25931 36639
47608 58987 69318 71494 82638
4th Prize Rs.200/-
0721 1148 4181 5383 5599
6278 7453 7662 8433 8774
5th Prize Rs.100/-
0806 1110 1705 1722 2672
4477 4686 6001 8980 9371
6th Prize Rs.50/-
0074 1830 4060 5226 7287 8222
0116 1841 4071 5294 7293 8237
0290 1907 4161 5486 7449 8238
0353 1957 4230 5633 7528 8489
0506 1973 4233 5946 7572 8707
0714 2007 4239 5978 7592 9370
0990 2151 4367 6218 7594 9557
1026 2435 4490 6298 7604 9608
1101 2533 4663 6299 7744 9624
1316 2580 4698 6380 7746 9687
1400 2635 4790 6550 7783 9821
1529 2689 4861 6604 7872 9834
1613 2909 4899 6683 8014 9862
1759 2911 5021 6856 8087 9921
1779 3236 5067 6914 8113 9969
1800 3796 5179 7003 8140
1827 3972 5197 7025 8168

## వారం - వర్జ్యం

తేది : 23-09-2024, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆశ్వయుజమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
సప్తమి రా.1.19
పునర్వసు పూర్తి
వర్జ్యం : సా.5.56–7.35
దు.11.36–12.23
శుభసమయం: ఉ.6.30–7.15
(2)సా.7.40–8.30
రాహుకాలం – మ.12.00–1.30

## వార్తాఫలం

**మేషం:** నూతన ప్రయత్నాలు సఫల మవుతాయి. పాతబాకీలు వసూలవుతాయి. వృత్తి, వ్యాపారాలు ప్రోత్సాహకరంగా వుంటాయి.

**వృషభం :** కాంట్రాక్టులు లాభిస్తాయి. రాజకీయ, కళారంగాల వారికి అనుకోని అవకాశాలు లభిస్తాయి.

**మిథునం:** అకారణంగా వివాదాలు ఏర్పడినా జీవితభాగస్వామి సలహాతో పరిష్కరించుకొంటారు.

**కర్కాటకం :** ప్రయాణాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. కీలక నిర్ణయాలలో సొంతఆలోచనలు శ్రేయస్కరం.

**సింహం:** సోదరుల నుండి కీలక సమాచారం అందుకొంటారు. కోపతాపాలకు దూరంగా ఉండండి. ప్రయాణాలుచేస్తారు.

**కన్య :** సంతానానికి నూతన విద్య, ఉద్యోగ యత్నాలు లభిస్తాయి. బంధువుల నుండి అరుదైన ఆహ్వానాలు అందుతాయి.

**తుల :** దీర్ఘకాలిక సమస్యల నుండి బయట పడతారు. కుటుంబసభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**వృశ్చికం:** ఇంతకాలం పడిన కష్టానికి ఫలితం దక్కుతుంది. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

**ధనుస్సు:** తండ్రి నుండి ఆస్తి లాభాలు పొందుతారు. ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు. శుభవార్తలువింటారు.

**మకరం:** బంధువుల నుండి కీలక సమాచారం అందుకొంటారు. నూతన విద్యా, ఉద్యోగావకాశాలు పొందుతారు.

**కుంభం:** చిరకాల కోరిక నెరవేరే సమయం. ఉద్యోగాలలో విశేష ఆదరణ పొందుతారు. వస్తు, వస్త్రా కొనుగోలు.

**మీనం:** నూతన మిత్రులు పరిచయమై కొత్త వ్యాపారాలు ప్రారంభిస్తారు. సంఘంలో గౌరవమర్యాదలు పొందుతారు.

– శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

23-10Pg3exHMNWJQEBPGOLC-f.qxd:23-10Pg3exHMNWJQEBPGOLC-f.qxd 1/1/02 7:21 AM Page 1





పోలీసుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా నివాళులర్పిస్తున్న ఆర్‌పిఎఫ్ డిఎస్‌సి మురళీకృష్ణ

# పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి

## రైల్వేలో ఘనంగా పోలీసు సంస్మరణ దినోత్సవం

**గుంతకల్లు రైల్వే,అక్టోబరు 22,ప్రభాతవార్త** విధినిర్వహణలో అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజనల్ సెక్యూరిటీ కమీషనర్ మురళీ కృష్ణ అన్నారు. స్థానిక రైల్వే డీజిల్ షెడ్ సమీపంలోని ఆర్‌పిఎఫ్ పెరేడ్ గ్రౌండ్స్ లో జరిగిన కార్యక్రమంలో డిఎస్‌సి మురళీకృష్ణ,డీజిల్ షెడ్ సీనియర్ డిఎంఇ మంగాచార్యులుతో ఆర్‌పిఎఫ్ దళం స్మృతి పెరేడ్ నిర్వహించి పుష్పగుచ్ఛాలు ఉంచి ఘనంగా పోలీసు అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిఎస్‌సి మురళీకృష్ణ మాట్లాడుతూ భారత్-చైనా సరిహద్దులో 1959అక్టోబరు 21న అక్సాయిచిన్ ప్రాంతంలో పదహారు వేల అడుగుల ఎత్తులో రక్తం గడ్డ కట్టే మంచు పర్వతాల మధ్య ఉండే లడక్ జిల్లాలోని లేహ్ ప్రాంతంలో విధి నిర్వహణలో ఉన్న భారత జవాన్లపై చైనా సైనికులు దాడి చేయడంతో మన దేశానికి చెందిన 11మంది జవాన్లు మృతి చెందారన్నారు. నాటి నుంచి వారి పోలీసుల ప్రాణ త్యాగాలకు గుర్తుగా ప్రతి ఏటా అక్టోబరు 21న పోలీసుల సంస్మరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. రైల్వే ప్రయాణికుల ఆస్తుల సంరక్షణే ధ్యేయంగా పనిచేస్తూ సమాజాభివృద్ధికి, శాంతిభద్రతల పరిరక్షణకు ఆర్‌పిఎఫ్ దళం కీలకపాత్ర పోషిస్తుందన్నారు. గత ఏడాది సెప్టెంబరు 1 నుంచి ఈ ఏడాది ఆగస్టు 31 మధ్య 14మంది ఆర్‌పిఎఫ్ దళం సిబ్బంది విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు, రేణిగుంట సహాయ కమీషనర్లు,ఆర్‌పిఎఫ్ దళం,డీజిల్ షెడ్ కార్మికులు,కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

# వంగవీటి రాధాను పరామర్శించిన మంత్రి నారా లోకేష్



**మంగళగిరి,అక్టోబర్ 22,ప్రభాతవార్త :** ఇటీవల అస్వస్థతకు గురై కోలుకుంటున్న మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణను విద్య,ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ పరామర్శించారు.ఢిల్లీ పర్యటన ముగించుకొని విజయవాడ చేరుకున్న మంత్రి ...అనంతరం తాడేపల్లి ప్రాతూరులోని వంగ వీటి రాధా ఇంటికి స్వయంగా వెళ్ళి ఆయన్ను పరామర్శించారు.ఆరోగ్య పరిస్థితిని అడిగా తెలుసుకున్నారు.వంగవీటి రాధాకృష్ణ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.



# లగేజీ కార్మికులను కార్పొరేషన్‌లో కలపండి

**- టిటిడి ఇఒ శ్యామలరావుకు నవీన్ వినతి**

**తిరుమల,అక్టోబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** కాలి నడకన తిరుమలకు అలిపిరి, శ్రీవారి మెట్టు మార్గంలో వచ్చే యాత్రికుల లగేజీబ్యాగులను సురక్షితంగా తరలించడంలో, తిరుమలలో బ్యాగులను తిరిగి అప్పగించడంలో ప్రధానంగా సేవలందిస్తున్న లగేజీ కార్మికులను కార్పొరేషన్‌లో చేర్చాలని బిజెపి నేత నవీన్ కుమార్‌రెడ్డి కోరారు. ఈ మేరకు మంగళవారం ఆయన టిటిడి ఇఒ శ్యామలరావును కలసి వినతిపత్రం సమర్పించారు. కాలినడకన నడిచొచ్చే భక్తుల లగేజీలను భద్రంగా చేర్చడంలో 350మంది కార్మికులు గత 15సంవత్సరాలుగా పనిచేస్తున్నారన్నారు. 10వేల రూపాయలు జీతంతో కాలం వెళ్లబుస్తున్నారని, వీరిని లక్ష్మీశ్రీనివాసమేన్‌పవర్‌కార్పొరేషన్‌లో విలీనం చేయాలని కోరారు.

# మూడేళ్లలో పోలవరం ప్రాజెక్టు పూర్తికి కృషి



మాట్లాడుతున్న మంత్రి నాదెండ్ల మనోహర్

**అర్హత కలిగిన ప్రతి కౌలు రైతుకీ సాగు రుణాలు అందించాలి**

**నేర రహిత జిల్లాగా ఏలూరును రూపొందించండి**

**అధికారులకు జిల్లా ఇన్‌చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్**

**ఏలూరు, అక్టోబర్ 22,ప్రభాతవార్త:** జిల్లాలో అర్హులైన ప్రతి కౌలు రైతుకి రుణ అర్హన కార్డులు అందించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మరియు జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లోని గౌతమీ సమావేశపు హాలులో మంగళవారం జిల్లాలో అమలు జరుగుతున్న పలు అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాల అమలు తీరును రాష్ట్ర గృహ నిర్మాణశాఖ సమాచార పౌర కుటుంబాల శాఖా మంత్రి కొలుసు పార్థసారధి, జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, ఎస్పీకె.ప్రతాప్ శివ కిషోర్ , జెసి.ధాత్రి రెడ్డి జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలతో కలిసి మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లాలో 18,300 మంది కౌలు రైతులకు ఋణ అర్హత కార్డులు అందించామని తెలియజేయగా ఈ విషయంపై మంత్రి నాదెండ్ల మనోహర్ స్పందిస్తూ రాష్ట్రంలో 90శాతానికి పైగా కౌలు రైతులే సాగుచేస్తున్నారని ఆరుగాళం శ్రమించి ఆహార ధాన్యాలు పండిస్తున్నారన్నారు. సాగు చేసేందుకు బ్యాంకుల నుండి ఋణాలు రాక ప్రైవేటు వడ్డీ వ్యాపారలను ఆశ్రయిస్తున్నారని ప్రకృతి వైపరిత్యాల సమయంలో పంటను పూర్తిగా కోల్పోయి భీమా సొమ్ము అందక ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు.రాష్ట్రంలో ఇటువంటి పరిస్థితిని మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కౌలు రైతు చట్టంలో మార్పు తీసుకుని వస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేశానికే ధాన్యగారమని రాష్ట్రంలో రైతులకు ఎటువంటి కష్టం రాకుండగా చూడవల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.రానున్న ఖరీఫ్ నుండి భూ యాజమాన్య హక్కులకు భంగం కలగకుండా కౌలురైతుల సంక్షేమానికి కొత్త చట్టాన్ని తీసుకువస్తున్నా మన్నారు. కొంతమది కౌలు రైతులకే ఋణ అర్హత కార్డులు అందించాలని లక్ష్యాన్ని నిర్ధేశించుకోకుండా అర్హులైన ఎంతమంది కౌలు రైతులు ఉంటే అందరికీ ఋణ అర్హత కార్డులు అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. క్షేత్ర స్థాయిలో నిజంగా సాగుచేసే కౌలు రైతులకు గుర్తింపు కార్డులు అందించి బ్యాంకుల నుండి ఋణాలు అందించడం పండిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడం ప్రకృతి వైపరిత్యాల సమయంలో పంట నష్టాలకు భీమ పరిహారం అందిస్తామన్నారు.వ్యవసాయ అనుబంధ రంగాలలో యాంత్రీకరణ విధానాన్ని ప్రోత్స హించడం ద్వారా సాగులో ఖర్చు తగ్గించడంతోపాటు సమయం ఆధా అధిక దిగుబడి సాధించవచ్చని రైతులను ఈ దిశగా ప్రోత్సహించాలన్నారు. జిల్లాలో ఫామాయిల్, కోకో పంటలకు అనువైన వాతావరణం పరిస్థితులు ఉన్నాయని వీటి సాగుకు రైతులకు మరింత ప్రోత్సహించాలన్నారు. తెలుగు ప్రజల చిరకాల కోరిక, కలఐన పోలవరం ప్రాజెక్టును రాష్ట్ర ముఖ్యమంత్రి చిత్తశుద్దితో ఉన్నారన్నారు. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి అందించాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు.జిల్లాలో ఎన్నో అపార వనరులు ఉన్నాయని వాటిని ఉపయోగించి జిల్లాని పారిశ్రామికంగా కూడా అగ్రస్థానంలో నిలపాడంతోపాటు జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధిలో ముందుస్థాయిలో నిలిపేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా కృషిచేయాలన్నారు.నూతన పారిశ్రామిక విధానం ద్వారా ఈ ప్రాంతో పరిశ్రమల ఏర్పాటుకు మెరుగైన పెట్టుబడులు తీసుకురావడంతో యువతను ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఏలూరు నగరానికి సంబంధించి ప్రభుత్వం ప్రధాన ఆసుపత్రి పారిశుధ్యం , త్రాగునీరు అవసరాలపై ప్రత్యేక దృష్టి కేంద్రికరించాలని మంత్రి అధికారులకు సూచించారు.

జిల్లా అభివృద్ధి దిశగా ప్రతి నియోజకవర్గంలో రానున్న ఐదేళ్లలో ఏటా చేపట్టవల్సిన అభివృద్ధి కార్యాక్రమాలపై ప్రణాళిక రూపొందించాలన్నారు. ప్రజాపంపిణి వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఉచిత ఇసుక ప్రభుత్వ విధానమని సొంత అవసరాలకు ఉచితంగా నూరు శాతం సరఫరా కావాలని ఉచిత ఇసుకను వ్యాపారం చేసేవారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# ఉద్యోగుల నగదు రహిత వైద్యానికి సీలింగ్ పెంపు ఏదీ?

## - ప్రముఖ ఆస్పత్రులను ఇహెచ్‌ఎఫ్‌లో చేర్చేదెప్పుడు..

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** దాదాపు 7వేల మంది వరకు శాశ్వత ఉద్యోగులు వివిధ విభాగాల్లో, వివిధ హోదాల్లో సేవలంది స్తున్నారు. రోజువారీగా 1.30లక్షల మంది వరకు వస్తున్న భక్తులకు సకల సౌకర్యాలు కల్పించి, సంతృప్తికర సేవలందిస్తున్న ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానమ్‌లో ఉద్యోగులు ఏదేని అనారోగ్యంబారిన పడితే నగదు రహిత వైద్యసేవలందడం గగనంగా మారిందని ఉద్యోగ సంఘాలనేతలు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికే వయసుమీరిన ఉద్యోగులు ,పలురకాలుగా అనారోగ్యంతో బాధపడుతున్న వాళ్ళు చిన్నచిన్న జబ్బులు బారిన పడితే వారికి తిరుపతిలోని కేంద్రీయ ఆస్పత్రి, స్విమ్స్,బర్డ్ ఆస్పత్రుల్లో వైద్యం అందుతుంది. ఆపై ఏదేని తీవ్రమైన వ్యాధుల బారినపడితే ఈ ఆస్పత్రుల్లో మెరుగైన నాణ్యమైన వైద్యం అందకపోగా తెలుగు రాష్ట్రాల్లోని కార్పొరేటర్ ఆస్పత్రులు, తమిళ నాడు, కర్నాటక రాష్ట్రాల్లోని కార్పొరేట్ ప్రముఖ ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకోవాలంటే ఉద్యోగులు సొంత డబ్బులు వెచ్చించుకోవాల్సిన పరిస్థితి వస్తోందని చెబుతున్నారు. పైగా ప్రస్తుతం టిటిడిలో నగదు రహిత వైద్యసేవలకోసం 3లక్షల రూపాయలు మాత్రమే పరిమితం ఉన్న సీలింగ్‌ను 5లక్షల రూపాయల వరకు పెంచాలని ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ విజ్ఞప్తి చేస్తోంది. ఇహెచ్‌ఎఫ్‌లో ఉన్న ఆస్పత్రుల సంఖ్యను పెంచాలని, నగదు రహిత వైద్యసేవలకు తిరుపతిలోని అమర ఆస్పత్రి, అంకుర, డిబిఆర్, మదర్ ఆస్పత్రి, సంకల్ప, రష్, కెఆర్ ,రమాదేవి తదితక ఆస్పత్రులను ఇహెచ్‌ఎఫ్‌లోకి అందుబాటులోకి తీసుకురావాలని ఉద్యోగులు కోరుతున్నారు. అంతేగాక స్విమ్స్,బర్డ్ ఆస్పత్రుల్లో నగదు రహిత వైద్యసేవలనుండి మినహాయించి గతంలోలాగా ఉచిత వైద్యసేవలందించాలని విజ్ఞప్తిచేస్తున్నారు. టిటిడి ఇఒ శ్యామలరావు ,అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి ఉద్యోగుల సంక్షేమంపై దృష్టిపెట్టాలని ఇటీవల ఉద్యోగుల సంఘాలనాయకులు కలసి విజ్ఞప్తిచేశారు. శాశ్వత ఉద్యోగులతోబాటు మరో 12వేలమంది వరకు ఔట్‌సోర్సింగ్,సొసైటీ క్రింద సేవలందిస్తున్న ఉద్యోగులకు వైద్యసేవలను స్విమ్స్,బర్డ్‌లో నగదు రహితంగా అందించాలని కూడా తెరపైకి తీసుకువస్తున్నారు. రోజురోజుకూ పెరుగుతున్న లక్షలమంది భక్తుల సంఖ్యకు తగ్గట్లు అంకితభావంతో, సేవాభావ సేవ లందిస్తున్న తిరుమల తిరుపతి దేవస్థానంలో ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యతనివ్వడం లేదని ఆవేదన వెలిబుస్తున్నారు. ఇదే విషయంగా గతంలో ఉన్న టిటిడి పాలకమండలిని ,అధికారులను కలసి పలు దఫాలుగా విన్నవించినా ఇప్పటికీ సరైన సమాధానం లేదనేది ఉద్యోగ వర్గాల ఆవేదన. శాశ్వత ఉద్యోగులు ఎవరైనా అనారోగ్యంబారిన పడితే మెరుగైన వైద్యంకోసం అత్యాధునిక వైద్య చికిత్సలకు తిరుపతి స్విమ్స్ ఆస్పత్రితోబాటు బర్డ్ ఆస్పత్రి, ఇంకా బెంగుళూరు. హైదరాబాద్, చెన్నై నగరాల్లో కార్పొరేట్ ఆస్పత్రులను రెఫరెల్ ఆస్పత్రులుగా గుర్తించారన్నారు. ఇలా గుర్తించిన ఆస్పత్రుల్లో ఉద్యోగుల నగదు రహిత వైద్యంకోసం స్లాబ్‌ను 3లక్షల రూపాయలు నుంచి ఐదులక్షల రూపాయలు పెంచాలని విజ్ఞప్తి చేస్తున్నారు. మెరుగైన వైద్యం అందించాలని కోరుతున్నారు. ఇఎచ్‌ఎఫ్‌లో అన్ని ఆస్పత్రుల్లో ఓపి సేవలు ప్రవేశ పెట్టాలని, టిటిడి ఆధ్వర్యంలోని స్విమ్స్,బర్డ్ ఆస్పత్రులతోబాటు ఆయుర్వేద ఆస్పత్రిలో ఉద్యోగుల కోసం ప్రత్యేక ఓపి విభాగాన్ని, సీనియర్ వైద్యులను, పరీక్షలకోసం ల్యాబ్‌లను, ఎక్స్ రే, స్కానింగ్ విభాగాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ ఉంది. టిటిడి కేంద్రీయ ఆస్పత్రిలో అవసరమైన మందులను, నాణ్యమైన మందులను అందుబాటులో ఉంచి మందుల కొరత లేకుండా చూడాలన్నారు.

# ఇంటర్ విద్యార్థిని కుటుంబానికి బిసి సంక్షేమ మంత్రి సవిత రూ.5 లక్షల ఆర్థిక సాయం

**విజయవాడ అక్టోబరు 22 ప్రభాతవార్త ప్రతినిధి:** కడప జిల్లాలో పెట్రోల్ పోసి నిప్పంటించిన ఘటనలో బలైన ఇంటర్ విద్యార్థిని కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచింది. బాధిత కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.5లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించినట్లు రాష్ట్ర బీసీ ఈడబ్ల్యూఎస్ సంక్షేమ చేనేత మరియు జౌళిశాఖ మంత్రి కడప జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అదిత్ సింగ్‌ను ఆదేశించాలని మంత్రి వెల్లడించారు. ఈ మేరకు మంగళవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు.ఈ నెల 19న కడప జిల్లా గోపవరం మండలంలోని సెంచరీ ప్యానెల్ ప్యాక్టరీ ఎదురుగా ఉన్న అటవీ ప్రాంతంలో ఇంటరన విద్యార్థినిపై విఘ్నేశ్ అనే యువకుడు పెట్రోల్ పోసినిప్పంటించిన ఘటనల విద్యార్థినీ మృతి చెందిన విషయం తెలిసిందే. ఘటన జరిగిన కొద్ది గంటల వ్యవధిలోనే నిందుతుడిని అరెస్టు చేశామన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా నిందుతుడిపై విచారణ కొనసాగుతోందన్నారు. రాష్ట్రంలో ఇటువంటి ఘటనలు పునారావృతం కాకుండా ఉండేలా మృగాళ్లు భయపడేలా కఠిన శిక్ష విధిస్తామని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో బాధిత విద్యారినతని కుటుంబానికి చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వంఅండగా నిలవాలని నిర్ణయించిందన్నారు. రూ.5లక్షల మేర ఎక్స్ గ్రోషియా ప్రకటించిందన్నారు. తక్షణమే బాధిత కుటుంబానికి నష్టపరిహారం అందించాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ జేసీ అదితి సింగ్‌ను ఆదేశించామని మంత్రి సవిత ఆ ప్రకటనలో తెలిపారు.

# రైల్వేకు దానా ఎఫెక్ట్

## నేటి నుంచి తూర్పు వెళ్లే అనేక రైళ్లు రద్దు

**గుంతకల్లు రైల్వే,అక్టోబరు 22,ప్రభాతవార్త** దాన తుఫాన్ ప్రభావంతో నేటి నుంచి తెలుగు రాష్ట్రాల నుండి తూర్పు వెళ్ళే అనేక రైలు సర్వీసులను రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఈ నెల 23న బుధవారం 18రైలు సర్వీసులను,24న గురువారం 37రైలు సర్వీసులను,25న శుక్రవారం 14రైలు సర్వీసులను,26న శనివారం మరో రైలు సర్వీసును,27న ఆదివారంతో కలిపి మొత్తం ఐదురోజుల్లో 71రైలు సర్వీసులను రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ప్రయాణికులు తమకు సంబంధించిన పూర్తి వివరాలను సమీప రైల్వేస్టేషన్లలోని విచారణ కేంద్రాలకు వెళ్ళి సంప్రదించాలని సంబంధిత అధికారులు తెలిపారు.

# రాజకీయ కక్షలతో యువకుడి హత్య

**టిడిపి కార్యకర్తను అంతమొందించిన వైఎస్సార్సీ శ్రేణులు, రెండు గ్రామాల మధ్య ఉద్రిక్తత, హత్య జరిగిన ప్రదేశాన్ని సందర్శించిన ఎస్పీ**

**చిల్లకూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త:**తిరుపతి జిల్లా, చిల్లకూరు మండలంలోని ముత్యాలపాడు పంచాయితీలో ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన స్వల్ప వివాదం ఘర్షణకు దారితీసింది. ఈ నేపథ్యంలో యువకుడు దారుణ హత్యకు గురైయ్యాడు. దీంతో రెండు గ్రామాల మధ్య ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు వివరాల మేరకు ముత్యాలపాడు గ్రామానికి చెందిన మతిస్థిమితం లేని ఓ మహిళను సోమవారం సాయంత్రం అదే గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు నారపరెడ్డి వెంకటకృష్ణారెడ్డి దూషించాడు. అదే సమయంలో అక్కడ ఉన్న టిడిపి నాయకుడు నారపరెడ్డి శ్రీధర్ రెడ్డి వెంకటకృష్ణారెడ్డిని మందలించడంతో ఇద్దరి మధ్య కొంత ఘర్షణ వాతావరణం నెలకొంది. అదే సమయంలో స్థానిక ఎస్సి కాలనీకి చెందిన గెద్దెల చిరంజీవి, నాగసాల సురేంద్ర ఇద్దరి మధ్య జరిగిన గొడవను తీసే ప్రయత్నం చేశారు. వెంకటకృష్ణారెడ్డి వైసిపి నేతలకు గొడవ



విషయంపై ఫోన్ ద్వారా సమాచారం అందించాడు. ఈ క్రమంలో కట్టరామిరెడ్డి, దిలీప్ కుమార్ రెడ్డి మరికొందరు వ్యక్తులు రాడ్లు, కర్రలతో అక్కడకు చేరుకుని శ్రీధర్ రెడ్డిని, చిరంజీవి, సురేంద్రలపై దాడి చేసి గాయపరిచారు. శ్రీధర్ రెడ్డి మద్దతుదారులైన టిడిపి కార్యకర్తలు మల్లవరపు హరిప్రసాద్, చెలగల కాటయ్య మరికొందరు ఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం గూడూరులోని ప్రాంతీయ వైద్య శాలకు తరలించారు. సురేంద్రను అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం నెల్లూరు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఆసుపత్రి వద్దకు వెళ్ళిన కాటయ్య, హరిప్రసాద్ తిరిగి గ్రామానికి చేరుకున్నారు. ఇంటి వద్ద నిద్రిస్తుండగా వైసిపికి చెందిన వారు వచ్చి ఇంటి కిటికీలు పగలకొట్టి నిద్రపోతున్న కాటయ్య, హరిప్రసాదులపై పెట్రోల్ పోసి నిప్పంటించారు. మంటలు చెలరేగడంతో నిద్రలోంచి తేరుకొని బయటకి వచ్చేందుకు ప్రయత్నించగా వారి ఇద్దరిపై వైసిపి మూకలు దాడికి పాల్పడ్డారు. వారిలో కాటయ్య తప్పించుకోగా, మల్లవరపు హరిప్రసాద్ కింద పడిపోవడంతో వారు తీసుకొచ్చిన రాడ్లు, కర్రలతో విచక్షణ రహితంగా కొట్టి చంపేసారు. స్థానికులు ఆత్రుతగా హరిప్రసాద్‌ను వైద్యం కోసం గూడూరు ప్రాంతీయ వైద్యశాల తరలించారు. అప్పటికే అతను మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న గూడూరు డిఎస్పి వి. రమణకుమార్, సిఐ కిషోర్ బాబు, ఎస్ఐ సురేష్ బాబులు సిబ్బందితో కలిసి సంఘలన స్థలానికి చేరుకున్నారు.

# తిరుమల సమాచారం

## సేవాభావంతో భక్తులకు మెరుగైన సేవలు

**- టిటిడి ఇఒను అభినందించిన కంచి పీఠాధిపతి**



**తిరుమల,అక్టోబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** కంచికామకోటిమఠం పీఠాధిపతి విజయేంద్రసరస్వతిస్వామిని మంగళవారం సాయంత్రం టిటిడి ఇఒ జె.శ్యామలరావు మర్యాదపూర్వకంగా కలిశారు. తిరుపతి లోని వినాయకనగర్‌క్వార్టర్స్ లో ఉన్న కంచిమఠంలో స్వామి వేంచేయడంతో ఇఒ కలిసి పండ్లు, పుష్పాలు సమర్పించుకున్నారు. టిటిడిలో లడ్డూల నాణ్యత, నాణ్యతతో నెయ్యిని సరఫరా చేసుకోవడం, భక్తులకు సౌకర్యాలు కల్పించడం వంటివాటిని విజయేంద్రసరస్వతి స్వామి తెలుసుకుని ఇఒను అభినందించారు.

## తిరుమలలో ఓ మోస్తరు వర్షం



**తిరుమల,అక్టోబర్ 22ప్రభాతవార్త ప్రతినిధి:** బంగాళా ఖాతంలో అల్ప పీడనం ప్రభావంతో మంగళవారం సాయంత్రం తిరుమలలోమోస్తరగూ వర్షం కురిసింది. గత రెండురోజులుగా వాతావరణంలో మార్పుతో చల్లటి గాలులు వీయడంతో సోమవారం తెల్లవారుజాము వర్షంకురిసింది. మంగళవారం సాయంత్రం చిరు జల్లు లతో మొదలైన వర్షం ఓమోస్తరుగా కురిసింది. ఈ వర్షానికి భక్తులు ఎక్కడికక్కడే ఆగిపోయారు. తిరుమలలో కురిసిన వర్షం నీటికి ఆలయం పరిసరాలు,ఘాట్‌రోడ్లు జలమయంగా మారాయి. వర్షం కురుస్తుండటంతో బలమైన చలిగాలులు వీస్తున్నాయి. కొండను పూర్తిగా పొగమంచు కప్పేసింది. మంచుతో తిరుమలను, ఘాట్‌రోడ్లను కప్పేయడంతో వాహనాలు,భక్తులు దగ్గరగా వస్తేగానీ కనిపించేపరిస్థితి లేదు.




ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ద్వారా అవార్డు అందుకుంటున్న తిరుపతి ఐఐటి ప్రతినిధి బృందం

# డ్రోన్ టెక్నాలజీ నాలెడ్జ్ పార్టనర్‌గా తిరుపతి ఐఐటి

## - రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 22 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఏర్పేడు మండల కేంద్రంలో నిర్వహిస్తున్న తిరుపతి ఐఐటి సేవలను అందించుటకు ఆ సంస్థ ప్రతినిధులుసుముఖత చూపగా సద్వినియోగం చేసుకోనుటకు ప్రభుత్వం ముందుకు వచ్చి స్వాగతించింది. ఆమోదించింది ఒప్పందం కుదుర్చుకుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న డ్రోన్ టెక్నాలజీ నాలెడ్జ్ కార్యక్రమాల్లో పార్టనర్‌గా తిరుపతి ఐఐటిని తీసుకొనుటకు ఒప్పందం కుదిరినట్లు డైరెక్టర్ ప్రొఫేసర్ సత్యనారాయణ వివరించారు. ఇది శుభ సూచకమని తిరుపతి ఐఐటి సేవా రంగంలో గుర్తింపుకు నిదర్శనం అని వివరించారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇండియన్ ఇన్సిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ తిరుపతి దాని టెక్నాలజీ ఇన్నోవేషన్ హాబ్ మరియు ఎపి డ్రోన్ కార్పొరేషన్ ప్రభుత్వంతో వ్యూహాత్మక భాగస్వామ్యంలోకి ప్రవేశించిందని సత్యనారాయణ వివరించారు.ఈ సహాకారంనావిక్ ఇంటిగ్రేషన్, డిజిటల్ ట్విన్ టెక్నాలజీ,స్టార్టప్ సపోర్ట్ ఎంటర్ ప్రెన్యూర్‌షిప్‌ను ప్రోత్సహించటం వంటి కీలక రంగాల్లో సాంకేతిక అభివృద్ధికి దృష్టి పెడుతుందని వివరించారు. ఈ ఒప్పందం ఉమ్మడి పరిశోధనల కార్యక్రమాల్లో ఽకూడా ఉపయోగపడుతుందని వివరించారు.పరిశ్రమల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని బలోపేతం చేయటానికి ఎంతో దోహద పడుతుందని తెలిపారు.తిరుపతి ఐఐటి సాంకేతిక పురోగతులతో పాటు ఆవిష్కరణలకు లక్ష్యంగా పని చేస్తుందని వివరించారు. అమరావతిలో మంగళవారం జరిగిన 'డ్రోన్ కాన్ఫరెన్సులో' తిరుపతి ఐఐటికి చెందిన సుమారు 15 మంది విద్యార్థులు, 8 మంది అధ్యాపకులు హ్యాక్‌థాన్‌లో పాల్గొన్నారు. ప్రాజెక్టు టటైటిల్‌లో ఒకటైన 'ప్రకృతి విపత్తుల సమయంలో నెట్‌వర్క్‌ని పునరుద్దరించటానికి ఏరియల్ బేస్ స్టేషన్'ను ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ ప్రొఫేసర్ డాక్టర్ సర్వేంద్రనాథ్ అభివృద్ధి చేసారు.దానిని ప్రదర్శించారు. ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని గమనించిన పాలకులుఅ వార్డు ప్రకటించారు.ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ రోషన్ శ్రీవాత్సవ, సిఇఒ మెజర్ జనరల్ రాజేంద్రన్ హాజరయ్యారు. శ్రీకాళహస్తికి సమీపంలో 2014లో అప్పటి, ఇప్పటి ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన ప్రతిష్టాత్మక విద్యాసంస్థలు ఐఐటి,ఐసర్‌లను శ్రీకాళహస్తికి సమీపంలో ఏర్పాటుకు నిర్ణయించారు. మంగళవారం సమావేశంలో తాను వేసిన విత్తనం చెట్టుగా మారుతుందని భవిష్యత్తులో ఇది పెద్ద మాన్లుగా మారుతాయనే ఆశాభావాన్ని చంద్రబాబునాయుడు వ్యక్తం చేసినట్లు తెలిసింది. కాగా ఈ సమ్మిట్‌లో ఽకేంద్ర పౌర విమాన యాన శాఖ మంత్రి రామమోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ, విశాఖ మెట్రో రైల్ ప్రాజెక్ట్‌లకు సహకారం అందించండి

## కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు మంత్రి నారాయణ ప్రతిపాదనలు

**సచివాలయం. అక్టోబర్ 22. ప్రభాతవార్త:** విజయవాడ, విశాఖపట్నం మెట్రో రైల్ ప్రాజెక్ట్‌ల విషయంలో త్వరగా నిర్ణయం తీసుకోవాలని కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌ను ఏపీ పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ కోరారు. ఢీల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తో మంత్రి నారాయణ భేటి అయ్యి పలు అంశాలుపై చర్చించారు. 2014. 2019 మధ్య టీడీపీ ప్రభుత్వ హయంలోనే విజయవాడ, విశాఖపట్నంలో మెట్రో లైన్ నిర్మాణానికి సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. 2015వ సంవత్సరంలో డీపి ఆర్‌లు కూడా సిద్ధం అయ్యాయని, ఆయా ప్రాజెక్ట్‌లకు సంబంధించి కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు కూడా జరిగాయాన్నారు. అయితే ఆ తర్వాత వచ్చిన వైఎస్సార్సీపీ ప్రభుత్వం మెట్రో రైల్ ప్రాజెక్టు లను ఏ మాత్రం పట్టించుకోలేదన్నారు. మరల కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మళ్లీ ఈ ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఇప్పటికే ఈ ప్రాజక్టులకు సంబంధించి నూతన నివేదికలతో పాటు ప్రతిపాదనలతో కూడిన పూర్తి వివరాలను కేంద్ర మంత్రికి అందచేశారు. గత టీడీపీ ప్రభుత్వ హాయంలో ప్రతిపాదించిన రెండు ప్రాజెక్టులపై త్వరగా నిర్ణయం తీసుకోవాలని కోరారు. మరో వైపు విజయవాడ మెట్రోను రాజధాని అమరావతికి అను సంధానించే ప్రతిపాధనలు కూడా ఇప్పటికే కేంద్రానికి పంపినట్లు కేంద్ర మంత్రికి ఏపీ మంత్రి నారాయణ తెలిపారు. మరో వైపు అమృత్ 2 పథకం అమలుపైనా కేంద్ర, రాష్ట్రాల మధ్య చర్చ జరిగింది. అమృత్ 2 పథకం కింద రాష్ట్రంలోని పలు మున్సిపాల్టిల్లో వివిద అభి వృద్ధి పనులను చేపట్టినట్లు మంత్రి నారాయణ తెలిపారు. నాటి టీడీపీ ప్రభుత్వంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను గత వైసీపీ ప్రభుత్వం కొనసాగించ లేదన్నారు. పైగా అమృత్ పథకం ద్వారా కేంద్రం ఇచ్చే నిధులకు ప్రభుత్వం ఇవ్వాల్సిన వాటా కూడా విడుదల చేయక పోవటంతో ప్రాజెక్టు నిలిచిపోయిందన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు
నిట్ నెం. 88 to 97/2024-25, తేది: 18.10.2024
(R&B) డివిజన్‌లో 10 పనుల కొరకు మొత్తం రూ.59.45 లక్షలకు ఆన్‌లైన్ టెండర్లు కోరబడుతున్నవి. బిడ్స్ ఆన్‌లైన్‌లో జారీకి తేది : 28.10.2024 మ.3.00గం. నుండి 05.11.2024 మ.3.30గం. వరకు. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ అనగా http://www.apeprocurement.gov.in వద్ద చూడవచ్చును.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B), విశాఖపట్నం, అనకాపల్లి.
DIPR.No. 14317/CL/Advt/1/1/2022-23 తేది: 22.10.2024

23-10Pg6exHMNWJQE.qxd:23-10Pg6exHMNWJQE.qxd 1/1/02 7:17 AM Page 1



# పనుల కోసం ప్రజల్ని కార్యాలయాల చుట్టూ తిప్పుకునే సంప్రదాయానికి స్వస్తి చెప్పండి!

## - ఇది ప్రజా ప్రభుత్వం: సమస్యల పరిష్కారమే లక్ష్యం
## - జవాబుదారీతో పని చేయని అధికారులకు చోటు లేదు!
### - ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 22 ప్రభాతవార్త** ప్రజలు తెలుగుదేశం పార్టీపై నాయకుడు చంద్రబాబు నాయుడుపై ఎంతో నమ్మకంతో ఓట్లు వేసి తిరుగులేని మెజారిటితో గెలిపించారు. వారి ఆలోచనలు ఎన్నో ఉన్నాయి. చిన్న చిన్న పనులకు ప్రజల్ని ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ 'ప్రదక్షిణ'లు చేయించుకునే సంప్రదాయానికి పాలనకు అధికారులు స్వస్తి చెప్పాలని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి స్పష్టం చేసారు. పంచాయతీరాజ్ అతిధి గృహంలో మంగళవారం నియోజకవర్గంలోని అన్ని శాఖల అధికారులకు సమావేశం జరిపారు. ఇక్కడ జరుగుతున్న పనులను సమీక్షించారు. సుధీర్‌రెడ్డి గెలిచిన తరువాత అధికారులకు మొదటి సమావేశం నిర్వహించటం ఇదే మొదటి సారి. ఈ సమావేశంలో ఆయన అలోచనలు, అభివృద్ధికి సంబంధించిన ప్రణాళికలను అధికారులకు వివరించారు. అభివృద్ధి విషయంలో రాజీ పడే ప్రసక్తి లేదన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్రం కేంద్రం నుంచి నిధులు తీసుకురావటం తన పని అని వాటిని సద్దినియోగం చేస్తూ ప్రణాళికా బద్దంగా అభివృద్ధి చేయాల్సిన బాధ్యత అధికారులదే అని గుర్తించుకోవాలని అధికారులకు సూచించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గానికి గుండె వంటిది మున్సిపాలిటి. ఇక్కడ మున్సిపాలిటితో పాటు ప్రపంచ ప్రసిద్ధి చెందిన పంచభూత లింగాల్లో ఒకటి అయిన వాయులింగేశ్వరుడు వెలసి ఉన్నాడు. ఇక్కడకు నిత్యం వేలాది మంది భక్తులతో పాటు అతిధులు వస్తుంటారని వారు మెచ్చుకునే రీతిలో పట్టణాన్ని తీర్చి దిద్దాలని శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి వివరించారు. ఇక్కడ పని చేసే అధికారులు నిత్యం ప్రజలకుఅ ందుబాటులో ఉండాలన్నారు. అంతేకాక నియోజకవర్గం విస్తృతమైనది. వ్యవసాయ ప్రధాన ప్రాంతం కాబట్టి మండలంలోని మారుమూలల నుంచి వచ్చే ప్రజల సమస్యలను ఒక్కొసారి గుర్తించి పరిష్కరించాలన్నారు. దానికి పలుకుబడి ఉత్తరం కావాలని దక్షిణ కోసం మళ్ళీ మళ్ళీ తిప్పుకునే సంప్రదాయానికి స్వస్తి చెప్పాలని సుధీర్‌రెడ్డి తన అభిప్రాయాన్ని వివరించారు. ఒక్కసారి ఒక సమస్యతో వచ్చిన వారు మళ్ళీ మళ్ళీ రాకుండా పరిష్కరించాలని సూచించారు. ముఖ్యంగా రెవెన్యూ పరంగా సమస్యల పరిష్కారంలో అధికారులు జవాబుదారి తనంతో పని చేయాలన్నారు. ప్రస్తుతం వర్షాకాలం డిసెంబర్ వరకు ఇక్కడ భారీ వర్షాలు కురుస్తాయి. కాబట్టి పట్టణంలోనూ, గ్రామాల్లో పారిశుద్ధ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఎం.ఎల్.ఏ సూచించారు. గతంలో నిధుల కొరత ఉండేదని కానీ నేడు ఆ పరిస్థితి లేదన్నారు. గ్రామాల అభివృద్ధికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిధులు మంజూరు చేస్తున్నారు. కాబట్టి అధికారులు అప్రమత్తంగా పనులు చేయించాలని ఎంఎల్ఏ సూచించారు. ఇక శ్రీకాళహస్తి మున్సిపాలిటిలో పారిశుద్ధ్యంతో పాటు అభివృద్ధిపై దృష్టి సారించాలన్నారు. ముఖ్యంగా



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొజ్జలవెంకట సుధీర్‌రెడ్డి

రెవెన్యూశాఖలో పట్టాదారుపాస్ పుస్తకాల కోసం రైతులు ఎన్ని సార్లు తిరగాలని సమావేశంలో నిలదీశారు. ఇళ్ళపై సాగుతున్న విద్యుత్ పోల్స్‌ను తొలగించాలని ఆశాఖ అధికారులకు ఆదేశించారు. శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రం. నాలుగుమాడా వీధులు కీలకం. ఇక్కడ ట్రాపిక్ అస్తవ్యస్తంగా మారింది. ఆటోల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. ట్రాఫిక్ నిబంధనలపై ఆటోల డ్రైవర్లకు అవగాహన కల్పించాలన్నారు. పట్టణంలో వారిని నియంత్రించాలని శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి సూచించారు. నేర రహిత పట్టణంగా తీర్చి దిద్దుటకు దేవస్థానంతో చర్చించి రూ.50లక్షలతో సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తామన్నారు. వాటికి డ్రోన్లు ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఆధ్యాత్మిక దివ్యక్షేత్రంలో మత్తు పదార్దాలకు దూరంగా ఉండేలా చూడాలన్నారు. ఇది ఫ్రెండ్లీ ప్రభుత్వం అనే భావన ప్రజల్లో కలగాలని గత పరిపాలనకు ప్రస్తుత పాలనకు మార్పు ప్రజలకు కనబడేలా అధికారులు పని చేయాలని సుధీర్‌రెడ్డి సూచించారు. పారదర్శక అభివృద్ధి పాలనకు అధికారులు సంపూర్ణమద్దతు ఇవ్వాలని కోరారు. అ సమీక్షలో దేవస్థానం అధికారులు మినహా అన్ని శాఖల అధికారులు హాజరయ్యారు.

# ఇంద్రకీలాద్రిలో నిత్యాన్నదానానికి విరాళం



**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 22, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ ఆలయంలో నిత్యాన్నదాన పథకానికి మంగళవారం యానాంకు చెందిన కె వెంకట వరప్రసాద్ తమ కుటుంబసభ్యులతో కలిసి రు.1,00,004లను విరాళంగా అందించారు. అలాగే హైదరాబాద్‌కు చెందిన జి జనార్ధన్ రావు తమ కుటుంబసభ్యులతో కలిసి రు.1,01,000ల విరాళాన్ని అందించారు. వారికి దుర్గమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేశారు. అనంతరం దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

**- అలరించిన భక్తిరంజని:** దుర్గమ్మ ఆలయంలో మంగళవారం కళావేదికపై అనూష కేదారిశెట్టి నేతృత్వంలో అంబవందనం జగదంబ వందనం, చక్కని తల్లికి చాంగుభళా, తిరుతిరు జవరాల త్తిత్తిత్తి త్తై, అన్నపూర్ణాదేవి అర్చింతునమ్మా అంటూ అంటూ అందించిన భక్తిరంజని భక్తులను అలరించింది.

# వయనాడ్ వరద బాధితులకు విలువలబడి విద్యార్థుల విరాళం

**అనంతపురం, అక్టోబర్ 22 ప్రభాతవార్త బ్యూరో** సమాజ క్రాంతి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు, ప్రజా కళాకారుడు ఎస్కె లెనిన్‌బాబు మంగళవారం ఉదయం 11 గంటలకు త్రివేంద్రంలోని కేరళ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి పినరయి విజయ్‌ని కలసి వయనాడు వరద బాధితుల సహాయార్థం విలువలబడుల విద్యార్థులు సేకరించిన 20 వేల రూపాయల విరాళాన్ని అందజేశారు. వయనాడ్ వరద బాధితుల సహాయార్థం ఆంధ్రప్రదేశ్‌లోని సుదూర ప్రాంతమైన అనంతపురం జిల్లా కుందుర్పి నుంచి విలువలబడి విద్యార్థులు పంపిన విరాళం పట్ల విజయన్ ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేస్తూ.. విద్యార్థులను అభినందిస్తూ ధన్యవాదాలు తెలియజేశారని విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దడం కోసం, పర్యవరణ పరిరక్షణ కోసం విలువలబడుల్లో నిర్వహిస్తున్న కార్యక్రమాలను ముఖ్యమంత్రి ఎంతగానో అభినందించారని లెనిన్ బాబు అన్నారు.



కేరళ సీఎంకు విరాళం అందజేస్తున్న దృశ్యం

# దిశ లాంటి గొప్ప చట్టాన్ని నిర్వీర్యం చేశారు:శ్యామల కీలక వ్యాఖ్యలు



**విజయవాడ అక్టోబరు 22 ప్రభాతవార్త ప్రతినిధి:** కూటమి ప్రభుత్వం పాలన మహిళలకు చీకటి కాలమని వైసీపీ అధికార ప్రతినిధి శ్యామల తీవ్రంగా మండిపడ్డారు. దీనికి కారణం ఎవరు నేరస్థులకు ఇంత ధైర్యం ఎక్కడిదని ఆమె ప్రశ్నించారు. ప్రస్తుత ఏమి చేయటం లేదని ఆమె ఆరోపించారు. చంద్రబాబు కూటమి బలాన్ని ఎందుకు వాడుకుంటున్నారు. అధికారులపై ఒత్తిడి తేవడం కోసం వాడుకుంటూన్నరని శ్యామల అన్నారు. మహిళకు రక్షణ కోసం కూటమి బలాన్ని చంద్రబాబు వాడుకోవడం లేదని విమర్శించారు. టీడీపీ ఎమ్మెల్యే ఆదిమూలం కేసులో బాధిత మహిళ న్యాయం కోసం పక్క రాష్ట్రానికి వెళ్ళవలసి వచ్చిందని చివరకి ఆమెతో రాజీ కుదిర్చారని ఆరోపించారు. దళిత బాలిక అయినందుకు బాధితులరాలిని పవన్ కల్యాణ్ పరామర్శించలేదని విమర్శలు గుప్పించారు. హిందూపురంలో మహిళపై అఘాయిత్యానికి పాల్పడితే స్థానిక ఎమ్మెల్యే ఎందుకు పరామర్శించలేదని ప్రశ్నించారు. మహిళా హోంమంత్రి ఎక్కడ, మీకు ఆ బాధ్యత లేదా. మీరు మహిళే కదా అంటూ వ్యాఖ్యానించారు. జగన్ ప్రవేశపెట్టిన దిశ యాప్‌ని మళ్ళీ తీసుకురావాలన్నారు. వీటి వల్ల ఏదొక విధంగా మహిళకు సహాయం అందుతుందన్నారు. దిశ లాంటి గొప్ప చట్టాన్ని రాజకీయ కక్షతో పక్కన పెట్టారని అన్నారు. పత్రికలలో ప్రకటనలు తప్ప చేతుల్లో ఏమి లేదని పేర్కొన్నారు. 200 మంది మహిళలపై దాడులు జరిగాయన్నారు. లిక్కర్ మాఫియా, ఇసుక మాఫియా రెచ్చిపోతోందని అన్నారు. మీరు అధికారంలోకి వచ్చాక తాగేందుకు నీరు లేక డయేరియాతో జనం చచ్చిపోతున్నారని ఆమె పేర్కొన్నారు. ఇంక ఎన్నాళ్లు ఈ దారుణాలని తల్లిదండ్రులు మాట్లాడుకుంటున్నారన్నారు.

# తెలుగు రాష్ట్రాల నుంచి కాచిగూడ - తిరుపతి మధ్య తిరిగే ప్రత్యేక రైళ్లు రద్దు

**గుంతకల్లు రైల్వే,అక్టోబరు 22,ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల మీదుగా దక్షిణ మధ్య రైల్వే కాచిగూడ-తిరుపతి-కాచిగూడల మధ్య నడుపుతున్న ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. రాయలసీమలోని కర్నూలు,డోన్, గుత్తి,ఎర్రగుంట్ల,కడప,రాజంపేట,రేణిగుంటల మీదుగా కాచిగూడ నుంచి తిరుపతి వెళ్లే రైలునంబరు 07063ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 29,అక్టోబరు 05,12 తేదీల్లో మంగళవారాల్లో కాచిగూడ నుంచి తిరుపతికి బయలుదేరే రైలును రద్దు చేశారు. అలాగే తిరుగు ప్రయాణంలో తిరుపతి నుంచి కాచిగూడకు ఈ నెల 30,అక్టోబరు 06,13 తేదీల్లో బుధవారం తిరుపతి నుంచి కాచిగూడకు బయలుదేరే రైలు నంబర్ 07064ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

# ప్రభుత్వం జవాబుదారి తనంతో పనిచేస్తున్నది

### - హోంమంత్రి వంగలపూడి అనిత



**విజయవాడ,అక్టోబరు22, ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలకు తమ ప్రభుత్వ జవాబుదారి తనంతో ఉందని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేసారు. రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితులను అదుపులో ఉన్నాయన్నారు. కామోన్మాదంతో యువతులపై హత్యాచారాలకు పాల్పడుతున్న వారిని అత్యంత కఠినంగా శిక్షిస్తామన్నారు. వైకాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వంలో వ్యవస్థలు దారి తప్పాయని తిరిగి గాడిలోకి తీసుకువస్తున్నామన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ పోలీసు వ్యవస్థను గాడిలో పెట్టడానికి రూ.వందల కోట్లు ఖర్చు చేసామన్నారు. గంజాయి సాగుచేసి,రవాణా చేసి వైకాంగ్రెస్ పార్కీట నాయకులు అక్రమాలకు పాల్పడ్డారన్నారు. గత అయిదేళ్ళ జగన్ ప్రభుత్వంలో జరిగిన దాడులు,అత్యాచారాలు, హత్యలపై ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. జగన్‌కు అస్సలు స్పెషల్ కోర్టు అంటే తెలుసా?.అన్నారు. గతంలో నేరం జరిగితే 6 నెలలు దాటినాఇ నిందితులు దొరికే వారు కాదన్నారు. కొన్ని కేసుల్లో ఇప్పటికి నిందితులను పట్టుకోలేదన్నారు. ఇప్పుడైతే నేరం జరిగిన 24గంటల్లోపు నిందితులను పట్టుకుంటున్నామన్నారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటున్నామన్నారు. గతంలో మహిళలపై అమానుషంగా హత్యాచారాలు జరిగితే మాజీ సీఎం జగన్ ఎందుకు పట్టించుకోలేదన్నారు. ఆడవడుచులకు వ్యతిరేకంగా నేరం చేసే వాళ్ళను ఎంతమాత్రం సహించమన్నారు.

# సీమలో తిరిగే తిరుపతి-కదిరిదేవర పల్లి పాసింజర్ మరో నెలరోజుల పాటు పాక్షికరద్దు..!

**గుంతకల్లు రైల్వే,అక్టోబరు 22,ప్రభాతవార్త** ఉమ్మడి రాయలసీమ జిల్లాల మీదుగా తిరుపతి-కదిరిదేవరపల్లి తిరుపతి మధ్య తిరిగే ప్రత్యేక పాసింజర్ రైలు సర్వీసులను నవంబరు ఆఖరు వరకు గుంతకల్లు-కదిరిదేవరపల్లి-గుంతకల్లు మధ్య పాక్షికంగా రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. నైరుతి రైల్వే,హుబ్లీ డివిజన్ పరిధిలోని బళ్లారి-కదిరిదేవరపల్లి మధ్య రైల్వే స్టేషన్లలో జరుగుతున్న సాంకేతిక,ఆధునీకరణ పనులను యుద్ధప్రాతిపదికన జరుగుతున్నందున కదిరిదేవరపల్లి-తిరుపతి-కదిరిదేవరపల్లి మధ్య తిరిగే నెంబర్ 07589/90ప్రత్యేక పాసింజర్ రైలు సర్వీసులను గుంతకల్లు-కదిరిదేవరపల్లి-గుంతకల్లు మధ్య పాక్షికంగా రద్దు చేసి ప్రయాణికుల సౌకర్యార్థం ఈ రైలును గుంతకల్లు-తిరుపతి-గుంతకల్లు మధ్య నవంబరు ఆఖరు వరకు నడుపుతున్నామన్నారు.

# ప్రజల అవసరాలకు అనుగుణంగా ఎన్టీఆర్ ట్రస్ట్ సేవలు

### - నారా భువనేశ్వరి - వర్చువల్ విధానంలో ఉచిత డిఎస్సీ శిక్షణ ప్రారంభం

**కుప్పం, అక్టోబర్ 22 ప్రభాతవార్త** ప్రజల అవసరాలకు అనుగుణంగా ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా సేవలు అందిస్తున్నట్లు సిఎం చంద్రబాబు నాయుడు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి పేర్కొన్నారు. మంగళవారం కుప్పంలో ఎన్టీఆర్ ట్రస్ట్ తరఫున నిరుద్యోగ యువతకు ఉచిత డిఎస్సీ శిక్షణ తరగతులను ఆమె వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈసందర్భంగా నారా భువనేశ్వరి యువతను ఉద్దేశించి ప్రసంగించారు. సేవా కార్యక్రమాల్లో ఎన్టీఆర్ ట్రస్ట్ గతంలో ప్రభుత్వాల కంటే ముందుంటామని పేర్కొన్నారు. దాతల సహకారంతో ట్రస్ట్ తరఫున పదేళ్లుగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టామన్నారు. కుప్పం ప్రాంతంలో నిరుద్యోగ యువతకు ఉచితంగా డిఎస్సీ శిక్షణ ఇవ్వాలని భావించి తరగతులు ప్రారంభించామన్నారు. యువత కూడా శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకుని ముందుకుసాగాలని అలాగే అత్యధిక సంఖ్యలో ఉపాధ్యాయులుగా ఎంపిక కావాలని ఆకాంక్షించారు. 2009నుంచి ట్రస్ట్ తరఫున డిఎస్సీ, పోలీసు ఉద్యోగాలకు సంబంధించి ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. 2010లో 180మందికి శిక్షణ ఇవ్వగా 36మంది సైనికులుగా ఎంపికయ్యారన్నారు. 2012లో 200మందికి డిఎస్సీ శిక్షణ ఇవ్వగా 16మంది, 2016లో 200మందికి గాను 27మంది ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారన్నారు. 2018లో 350మందికి పోలీసు శిక్షణ ఇవ్వగా 12మంది ఉద్యోగాలు సాధించారన్నారు. వీటితో పాటు ఎంసెట్, ఇతర పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. ఎన్టీఆర్ ట్రస్ట్ సిఇఒ రాజేంద్రకుమార్ మాట్లాడుతూ నిజం గెలవాలి కార్యక్రమం సందర్భంగా మహిళల ఇబ్బందులు తెలుసుకున్న నారా భువనమ్మ కుప్పంలో మహిళలకు ఉచిత కుట్టుశిక్షణ ఇప్పించి మిషన్లు, చిరువ్యాపారులకు తోపుడు బళ్లు అందించారన్నారు. త్వరలో మరిన్ని కార్యక్రమాలు ట్రస్ట్ ద్వారా చేపడతామన్నారు. కుప్పంలో నిరుద్యోగ యువతకు డిఎస్సీ శిక్షణ కల్పించాలని ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్ కోరారన్నారు. ఇప్పటికే 1200మంది దాకా శిక్షణకు రిజిస్టర్ చేసుకున్నారన్నారు. 25లక్షల వ్యయంతో శిక్షణ తరగతులు, స్టడీ మెటీరియల్ అందిస్తున్నట్లు చెప్పారు. కుప్పం ప్రజలకు అమ్మలా ఉండి నారా భువనమ్మ కుప్పం ప్రజలను మరింత ఆదుకోవాలని ఎమ్మెల్సీ, సమన్వయకమిటీ ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ కోరారు. ఎన్టీఆర్ ట్రస్ట్ తరఫున విద్య, వైద్య రంగాల్లో సేవలు అందిస్తున్నారన్నారు. కుప్పంలో ఎన్టీఆర్ సంజీవని ఆరోగ్య కేంద్రం, ఎన్టీఆర్ ఆరోగ్య రథాలు ఏర్పాటుచేయించారన్నారు. గత ప్రభుత్వం డిఎస్సీ నిర్వహించకపోగా సిఎం చంద్రబాబునాయుడు 16347పోస్టుల మెగా డిఎస్సీ నిర్వహణకు తొలిసంతకం చేశారని గుర్తు చేశారు. కుప్పం యువతకు ఈరోజు మంచి రోజు అని ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఉచిత డిఎస్సీ శిక్షణ తరగతులు ప్రారంభించడం ఆనందంగా ఉందని కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ పేర్కొన్నారు. కుప్పం అన్ని రంగాల్లో ఆదర్శం కావాలని సిఎం చంద్రబాబునాయుడు తమను ఆదేశించారన్నారు. 17శాఖల పరిధిలో అభివృద్ధి పనులు వేగవంతం చేస్తామన్నారు. యువతకు కెరీర్ గైడెన్స్, డిఎస్సీ శిక్షణ తరగతులను తాను స్వయంగా నిర్వహిస్తానని పేర్కొన్నారు.

కుప్పంలో కంటి వెలుగు కార్యక్రమంలో ఉచితంగా కంటి ఆపరేషన్లు, కళ్లద్దాలు ప్రజలకు అందించా మన్నారు. నారా భువనమ్మ దత్తత తీసుకున్న పైపాళ్యం, కంచిబందార్లపల్లి గ్రామాల అభివృద్ధికి రెండు కోట్ల నిధులకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఏపిఎస్ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్, రాష్ట్ర నేతలు డా॥ సురేష్‌బాబు, డా॥ వెంకటేష్, గోపీనాథ్, మున్సిపల్ టిడిపి అధ్యక్షుడు రాజ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి ఆర్ముగం, మహిళా నేత భాగ్యలక్ష్మి త్రిలోక్, ఉపాధ్యా యులు, నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

# అనంతపురం జిల్లాలో భారీ వర్షం

### - రాప్తాడు, అనంతపురం అర్బన్ నియోజకవర్గాల్లో భారీ నష్టం - ఉధృతంగా ప్రవహిస్తున్న పండమేరు
### - శివారు కాలనీలు జలమయం - వరద నష్టం ప్రాంతాల్లో ఎమ్మెల్యేలు పరిటాల సునీత, దగ్గుపాటి పర్యటన

**అనంతపురం, అక్టోబర్ 22 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురంజిల్లాలో గత రాత్రి కురిసిన భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. కొన్ని చోట్ల భారీ వర్షం బీభత్సం సృష్టించడంతో ప్రజలు ఇక్కట్లకు గురవుతున్నారు. రోడ్లపై నీరు రావడంతో ఎక్కడికక్కడ ట్రాఫిక్ జామ్ అయింది. ముఖ్యంగా రాప్తాడు నియోజకవర్గంలో భారీ వర్షం కురవడం, చెరువులు నిండిపోవడంతో పండ మీరు వంక ఉధృతంగా ప్రవహించి అనంతపురం నగర



బాధితులకు సహాయం చేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

శివారు కాలనీలు జలమయం అయ్యాయి. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్, ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ తదితరులు వర్షంతో నష్టం జరిగిన ప్రాంతాలను పరిశీలించారు. అధికారులతో కలిసి బాధజతులకు సహా య సహకారాలు అందించేందుకు ఏర్పాట్లు పర్య వేక్షించారు. శ్రీ సత్యసాయి జిల్లాలో సోమవారం రాత్రి భారీ వర్షాలు కురవడంతో పలు చోట్ల వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పెనుకొండ మండలం గుట్టూరు సమీపంలో జాతీయ రహదారిపై వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తోంది. కియా ఎస్ఐ రాజేష్ తన సిబ్బందితో కలిసి జేసిబి సహాయాంతో వరద నీటిలో చిక్కుకున్న వాహనాలను బయటకు తరలించారు. అక్కడ ఐదు కి.మీ.ట్రాఫిక్ అగినట్లు తెలు స్తోంది. వ ం లో వ్ా ్ ప ్ర అనంతపురం నగర శివారులోని పలు కాలనీల్లోకి నీరు భారీగా చేరింది. దీంతో అప్రమత్తమైన పోలీసులు ముందస్తుగా కాలనీవాసులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ స్వయంగా అక్కడికి వెళ్ళి పర్యవేక్షించారు. రాప్తాడు నియోజక వర్గంలో విస్తృతంగా కురుస్తున్న వర్షాల కారణంగా పండమేరు వంక గత రాత్రి నుంచి ఉధృతంగా ప్రవహించడంతో శివారుకాలనీలో జలమయమై ప్రజలు అనేక ఇక్కట్లకు గురయ్యారు. అనంతపురం రూరల్ పంచాయితీలోని రామకృష్ణ కాలనీ, నారాలోకేష్ కాలనీ, సుశీలరెడ్డి కాలనీ, తిమ్మానాయుడు కాలనీ, అభ్యుదయ కాలనీల్లోని వరద నీరు వచ్చింది. దీంతో కాలనీలో వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. విషయం తెలుసుకున్న అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



వర్షంతో చనిపోయిన మేకలు, గొర్రెలు

రాత్రి నుంచి అధికారులను అప్రమత్తం చేశారు. అర్ధరాత్రి ఒంటిగంట నుంచి సహాయక చర్యలు చేపట్టారు. వరద బాధితుల కోసం జెఎన్టిఇయూ వద్దనున్న ఎలక్ట్రిసిటీ బోర్డు గెస్ట్‌లో పునరావాస కేంద్రం ఏర్పాటు చేశారు. ఇవాళ ఉదయం వరద ప్రభావిత కాలనీలో ఎమ్మెల్యే దగ్గుపాటి పర్యటించారు. బాధజతులందరిని పరామ ర్శించారు. ఇళ్లలోకి నీరు చేరి భారీగా నష్టపోయామని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. అధైర్య పడవద్దని ప్రభుత్వం కచ్చితంగా ఆదుకుంటుందని దగ్గుపాటి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎ మ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ.. వరద బాధితుల కోసం కేంద్రం కూడా ఏర్పాటు చేశామని, ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం కూడా అందిస్తున్నట్లు తెలిపారు. రెవెన్యూ అధికారులు అలాగే సచివాలయ సిబ్బంది బాధిత కాలనీల్లోనే ఉంటారని, వారికి ఏ అవసరం వచ్చినా వెంటనే స్పందిస్తారన్నారు.

# గిరిజనుల జీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకు సంపూర్ణ సహకారం : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



గిరిజన సంక్షేమంపై సమీక్షలో సీఎం చంద్రబాబు

**విజయవాడ అక్టోబరు 22 ప్రభాతవార్త ప్రతినిధి:** గిరిజనుల జీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకు సంపూర్ణ సహకారాన్ని అందజేస్తామని అందుకు తగ్గట్టుగా గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, ఉద్యోగులు అంకిత భావంతో పనిచేస్తూ గిరిజనుల, గిరిజన ప్రాంతాల సమగ్రాభివృద్ధికి పూర్తి స్థాయిలో సహకరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కోరారు. గిరిజన సంక్షేమ శాఖ్ అధికారులతో ఆయన సమావేశమై గిరిజన సంక్షేమానికి గిరిజన ప్రాంతాల అభివృద్ధికి అమలు చేస్తున్న పలు పథకాల ప్రగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల సంక్షేమానికి వారి ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర ప్రాయోజిత పథకాలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని అందుకు తగిన మ్యాచింగ్ గ్రాంట్‌ను రాష్ట్ర ప్రభుత్వ పరంగా విడుదల చేసేందుకు తాను సిద్దంగా ఉన్నానన్నారు. విద్య, వైద్య, ఆరోగ్యం, త్రాగునీటి సరఫరా రహదారులు, కమ్యునికేషన్ తదితర మౌలిక వసతుల కల్పనతో జీవనోపాధి కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టాలని ఆదేశించారు. గిరిజనుల విద్యకు అత్యంత ప్రాధాన్యత నివ్వాలని పిల్లలు అందరూ పాఠశాలల్లో చేరే విధంగా ప్రోత్సహించాలని , అవసరమైతే ప్రత్యేక బ్రిడ్జి కోర్సులు నిర్వహించి పిల్లల అందరూ పాఠశాలల్లో చేరేవిధంగా ప్రోత్సహించాలని, అవసరమైతే చేరేలా చూడాలన్నారు. అక్షయ పాత్ర సంస్థ ద్వారా గిరిజన విద్యార్థులకు మంచి పోషకాహారాన్ని అందజేసే ప్రతిపాదనలకు ముఖ్యమంత్రి ఆమోదం తెలుపుతూ అందుకు అవసరమైన రూ.337 కోట్ల నిధులను మంజూరు చేసేందుకు సంసిద్ద వ్యక్తం చేశారు. గిరిజన విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ అంశంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని, రెండు రోజులకు ఒక సారి ఏ.ఎన్.ఎం.తో వారికి ఆరోగ్య పరీక్షలు చేయించాలని , ఆశ్రమ పాఠశాలల్లో రాత్రి వేళల్లో ఏ.ఎన్.ఎం. అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. తల్లీ, బిడ్డల మోర్టాలిటీ రేటును తగ్గించే విధంగా మరియు సికిల్ సెల్ వ్యాధిని పూర్తి స్థాయిలో నివారించేందుకు ప్రణాళికా బద్దంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ ద్వారా గిరిజన ప్రాంతాల్లోని అన్ని గ్రామాలకు రహదారులు సౌకర్యాన్ని కల్పించేందుకు రూ.1200 కోట్లతో ప్రత్యేక ప్రాజక్టును రూపొందించాలన్నారు. వచ్చే ఏడాది జనవరి కల్లా బి.ఎస్.ఎన్.ఎల్.తో పాటు ఇతర కమ్యునికేషన్ నెట్ వర్కులను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గిరిజ ప్రాంతాల్లో సోలార్ విద్యుత్ వినియోగాన్ని పెద్ద ఎత్తున పెంచే విధంగా ప్రధాన మంత్రి సూర్య ఘర్ పథకాన్ని పెద్ద ఎత్తున సద్వినియోగం చేసుకోవాలని ప్రతి యూనిట్ ఏర్పాటుకు దాదాపు రూ.50వేల మేర ప్రభుత్వ పరంగా సహాయాన్ని అందజేస్తామన్నారు.

# గుర్లలో డయేరియా వ్యాప్తిపై సమగ్ర విచారణ

### వైద్య, నీటి సరఫరా, పంచాయితీరాజ్ అధికారుల నుంచి వివరాలు సేకరణ, గుర్లలో క్షేత్రస్థాయి పరిస్దితులపై అధ్యయనం, జిల్లాలో పర్యటించిన ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్

**సచివాలయం. అక్టోబర్ 22. ప్రభాతవార్త:** విజయనగరం జల్లా గుర్ల మండల కేంద్రంలో డయేరియా ప్రబలి పలువురి మృతికి దారితీసిన ఘటనలపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన విచారణాధికారి ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మంగళవారం జిల్లాలో పర్యటించారు. ముందుగా కలెక్టర్ కార్యాల యంలో జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్. అంబేద్కర్, ఇతర జిల్లా అధికారులతో సమావేశమై తాగునీరు కలుషితం కావడానికి గల కారణాలు, ఆ గ్రామంలో పారిశుద్ధ్య పరిస్దితులు, డయేరియా బాధితులకు అందించిన వైద్య సేవలు, సహకారం తదితర అంశాలుపై సమగ్రంగా సమాచారాన్ని సేకరించారు. ముఖ్యంగా పంచాయితీరాజ్, గ్రామీణ నీటిసరఫరా, వైద్య ఆరోగ్యశాఖల సిబ్బంది క్షేత్ర స్ధాయిలో ఈ ఘటన జరిగిన వెంటనే చేపట్టిన చర్యలుపై ఆరా తీశారు. వైద్య ఆరోగ్య శాఖ ద్వారా వివిధ స్ధాయిల్లో గుర్ల మండలంలో అందుబాటులో ఉన్న వైద్యాధి కారులు, సిబ్బంది వివరాలను తెలుసుకొని వారు ఏ విధులు నిర్వహిస్తున్నారనే సమాచారాన్ని జిల్లా వైద్య అధికారి డా.ఎస్.భాస్కరరావు ద్వారా తెలుసుకున్నారు. గుర్లలో డయేరియా ప్రబల డానికి ముందే ఆ మండలంలోని పరిసర గ్రామాల్లో నమోదైన డయేరియా కేసుల సమాచారం కూడా తెలుసుకున్నారు. గుర్లలో డయేరియా కేసులు బయటపడిన వెంటనే వైద్య ఆరోగ్యశాఖ స్పందించిన తీరు, ఆశాఖ ద్వారా అందించిన వైద్య సహాయం తదితర అంశాలుపై ఆరా తీశారు. గుర్లలో మొదటి కేసు ఎప్పుడు బయటపడింది ఆ తదనంతరం ఎంత వ్యవధిలో వైద్య సహాయం అందిందో తదితర వివరాలు తెలుసుకున్నారు.

తాగునీటి నాణ్యతపై జరిపిన ల్యాబ్ పరీక్షలో డయేరియా వ్యాప్తికి కారణమైన బాక్టీరియా ఉన్నట్లు తేలిందని డిఎంహెచ్ఓ తెలిపారు.

# జాయింట్ పార్లమెంటరీ కమిటీలో ఎంపిల వాగ్వాదం
# గ్లాస్‌సీసా పగులగొట్టిన టిఎంసి ఎంపి, చేతికి తీవ్రగాయాలు

### తదుపరి సమావేశానికి టిఎంసి ఎంపి కల్యాణ్‌బెనర్జీ సస్పెన్షన్

**న్యూఢిల్లీ,అక్టోబరు 22:** వక్ఫ్ చట్టాలకు తెచ్చిన సవరణల బిల్లుపై ఏర్పాటుచేసిన పార్లమెంటరీ కమిటీ సమావేశంలో టిఎంసి ఎంపి బిజెపి ఎంపిల మధ్య జరిగిన వాగ్వాదం తీవ్రస్థాయికి చేరింది. ఒకదశలో ఆగ్రహం చెందిన టిఎంసి ఎంపి కల్యాణ్ బెనర్జీ గాజు సీసాను పగుల గొట్టడంతో ఆయనచేతికి గాయం అయింది. వెంటనే సిబ్బంది తేరుకుని ఆయనకు ప్రథమచికిత్స చేసి పంపించారు. వక్ఫ్‌బోర్డు బిల్లుకు తెచ్చిన సవరణలపై అధ్యయనం చేసేందుకు ఏర్పాటుచేసిన ఈ కమిటీలో టిఎంసి ఎంపి కల్యాణ్‌బెనర్జీ కూడా సభ్యులుగా ఉన్నారు. కల్యాణ్ బెనర్జీ గత డిసెంబరులో ఉపాధ్యక్షుడు జగదీప్‌ధంకర్‌ను మిమిక్రీ చేసి వార్తల్లో నిలిచారు. బిజెపి ఎంపి అభిజిత్ గంగోపాధ్యాయ్‌తో జరిగిన వాగ్వాదంలో ఆయన తారస్థాయికి చేరి ఆగ్రహం వ్యక్తం చేస్తూ టేబుల్‌పై ఉన్న గాజు సీసాను పగులకొట్టారు. ఆయన కుడిచేతికి గాయం కావడంతో ప్రాథమిక చికిత్స చేసారు. పార్లమెంటులో ఉన్న మెడికల్ సెంటర్‌కు ఆయన్ను రక్షణగా తీసుకెళ్లారు. కుడి బొటనవేలుపక్కన 1.5సెంటీమీటర్ల గాజు గాటుకు చికిత్సచేసారు. అలాగే చిన్నవేలుపై కూడా ఒక గ్లాస్ పగిలిన కోత ఉంది. ఆయన వెంటన ఆప్ ఎంపి సంజయ్‌సింగ్; మజ్లిస్ ఎంపి పార్టీ చీఫ్ అసదుద్దీన్ ఒవైసీలు కూడా ఉన్నారు. ఈసంఘటన తర్వాత బెనర్జీ మీడియాతో మాట్లాడేందుకు తిరస్కరించారు. వచ్చే సమావేశానికి హాజరుకాకుండా ఆయన్ను సస్పెండ్ చేసినట్లు తేలింది. ఇందుకు సంబంధించిన తీర్మానాన్ని బిజెపి ఎంపి నిషికాంత్ దూబే ప్రతిపాదించారు. రెండు ఒడిశా సంస్థలు నివేదిక ఇచ్చిన సందర్భంలో ఈ ఘర్షణ చోటు చేసుకుంది. వాటిపై విపక్ష ఎంపిలు ప్రశ్నిస్తున్న తరుణంలో బిజెపి ఎంపికి టిఎంసి ఎంపిలమధ్య తీవ్ర వాగ్వాదం చెలరేగింది. ఇద్దరు ఎంపిలమధ్య పతాకస్థాయికి చేరింది. అన్‌పార్లమెంటరీ పదజాలాన్ని కూడా ఉపయోగించారని తర్వాత కమిటీ చీఫ్ అభిప్రాయం వ్యక్తంచేసారు. దీనితో బెనర్జీ ఆగ్రహం



పట్టలేక టేబుల్‌పై ఉన్న గ్లాస్ సీసాను పగుల కొట్టారు. విపక్ష ఎంపిలు ఈ కమిటీని బాయ్‌కాట్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఇదొక పక్షపాత కమిటీ అని బిజెపిని ఎంపి జగదాంబికా పాల్‌ను ఛైర్పర్సనగా తొలగించాలని నిబంధనలకు అనుగుణంగా ఈ కమిటీ పనిచేయడంలేదని, నైతిక విలువలు కూడా లేవని శివసేన అరవింద్ సావంత్ పేర్కొన్నారు. ఆగస్టులోనే వక్ఫ్ సవరణ బిల్లు ప్రవేశపెట్టారు. విపక్ష ఎంపిలు నిరసనలతో జెపిసికి నివేదించారు. ఇదొక ప్రమాదకర చర్య అని సమాఖ్యవ్యవస్థపైనే దాడి అని ప్రాథమిక హక్కులను ఉల్లంఘించడమేనని విపక్షాలు పేర్కొన్నాయి. విపక్ష నాయకులు ఒవైసీ, సమాజ్ వాదిపార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్‌లు కూడా వక్ఫ్ చట్టాలకు సవరణలను తీవ్రంగా వ్యతిరేకించారు. పాలకమండళ్లలో ముస్లిమేతరులను నియమించడాన్ని వారు తీవ్రంగా తప్పుపట్టారు. బిజెపికి చెందిన మూడుమిత్రపక్షాలు బీహార్‌సీఎం నితీష్ కుమార్ జెడియు, ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబునాయుడు టిడిపి పార్టీల వైఖరి ఇపుడు కీలకంగా మారింది. వక్ఫ్ సవరణల బిల్లుకు వ్యతిరేకంగానే వారు మాట్లాడారు. అలాగే ప్రతి బోర్డులోను కనీసం ఇద్దరు మహిళలు డైరెక్టర్లుగా ఉండాలని కూడా కొత్తసవరణలు సూచిస్తున్నాయి. ముస్లిం మహిళల సాధికారతకోసం ఈ సవరణలుచేసామని, ఇప్పటివరకూ పాతచట్టాల్లో ముస్లిం పిల్లలు,మహిళలు ఎంతో ఇబ్బందులు పడ్డారన్నారు.





# భారీ వర్షాలకు కూలిన నిర్మాణంలోని భవనం

### శిథిలాల కింద చిక్కుకున్న 12మంది వెలికితీతకు రక్షణ బృందాలు

**బెంగళూరు, అక్టోబరు 22:** నిర్మాణంలో ఉన్న భవనం కూలిపోవడంతో సుమారు 12 మంది వరకూ ఈ శిథిలాలకింద చిక్కుకున్నట్లు తేలింది. మంగళవారం బెంగళూరులో కురిసిన అకాల వర్షాలకుగాను నిర్మాణంలో ఉన్న భవనం కూలిపోయింది. తూర్పు బెంగళూరులోని బాబు సపల్యా ప్రాంతంలో ఈసంఘటన జరిగింది. ముందు శిథిలాలను తొలగించి చిక్కుకున్న వారిని వెలికి తీసేందుకు రక్షణ బృందాలు అక్కడకు చేరాయి. ఇప్పటివరకూ ముగ్గురిని వెలికి తీసినట్లు తేలింది. అతిభారీ వర్షాల కారణంగా బెంగళూరులోని లోతట్టుప్రాంతాలు చెరువుల్లా మారిపోయాయి. యెలహంకలోని అపార్టుమెంట్ కాంప్లెక్స్, బెంగళూరు సరిహద్దులు మొత్తం పడవల్లో తిరిగేపరిస్థితి తలెత్తింది. భారీ ఎత్తునవరదలు పొంగినట్లుగా నగర శివార్లు తయారయ్యాయి. డిప్యూటిసిఎం డికెశివకుమార్ మాట్లాడుతూ ప్రకృతిని నిలువరించలేమని, అయితే ప్రజలు ఇబ్బందులు పాలుకాకుండా అన్నిచర్యలుచేపట్టామన్నారు. దుబాయి, ఢిల్లీల్లో ఏంజరుగుతుందో అందరూ చూస్తున్నారని, ఢిల్లీలో కాలుష్యం, దుబాయిలో వర్షాలు దంచి కొడుతున్నాయన్నారు. వాస్తవానికి ఇవి కరువు పీడితప్రాంతం అయినా కూడా వర్షాలు కుంభవృష్టితో కురిసాయన్నారు. అదే స్థితి దేశంలోని అనేక ప్రాంతాల్లో చోటుచేసుకుంది. వరద సహాయక బృందాల నుంచి సమాచారం తీసుకుంటున్నామని, తక్షణ సహాయక చర్యలు చేపట్టినట్లు మంత్రి వివ రించారు. నగరంలోని వీధులన్నీ చెరువులను తలపిస్తున్నాయి. ఎక్కడికక్కడ భారీగా వర్షపునీరు నిలిచిపోయింది. ఈ నీటికి చేపలు కూడా కొట్టుకురావడంతో స్థానికులు చేపలు పట్టేందుకు పోటీపడ్డారు. భారీ వర్షాలు, వరదల కారణంగా బెంగళూరు ప్రజలకు ఎన్నడూలేని ఇక్కట్లు ఎదురయ్యాయి. కొన్ని చోట్ల వరదనీరు ఏకంగా ఇళ్లలోకే ప్రవేశించింది. దాంతో కింద కాలుపెట్టలేక మంచాలపైనా, టేబుళ్లపైనే గడపాల్సిన దుస్థితి నెలకొంది. అటు ఆంధ్రప్రదేశ్ లోనూ దానా తుపాను ప్రభావంతో వర్షాలు కురుస్తున్నాయి. అనంతపురం జిల్లాలో కుంభ వృష్టికి వాగులు వంకలు పొంగి పొర్లుతున్నాయి.

# బిష్ణోయ్‌ను ఎన్‌కౌంటర్ చేస్తే రూ. 1,11,11,111ల నజరానా

### రాజస్థాన్ రాజ్‌పుత్ కర్ణిసేననేత ప్రకటన

**న్యూఢిల్లీ, అక్టోబరు 22:** గుజరాత్‌లోని సాబర్మతి జైలులో ఉన్న మాఫియా డాన్ లారెన్స్ బిష్ణోయ్‌ను ఎన్‌కౌంటర్‌చేసిన వారికి ఒక కోటి 11 లక్షల 11 వేల 111 రూపాయలు బహుమతిగా ఇస్తామని రాజ్‌పుత్ క్షత్రియ కర్ణిసేన ప్రకటించింది. ఈ క్యాష్‌ఫర్ మర్డర్ అవార్డును క్షత్రియ కర్ణిసేన నాయకుడు రాజ్‌షెకావత్‌ప్రకటించారు. ప్రముఖ రాజ్‌పుత్ నాయకుడు సుఖ్‌దేవ్‌సింగ్ గోగామేది హత్యకు ప్రతీకారంగానే ఈ నగదు రివార్డును ప్రకటించినట్లు తెలిపారు. లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ సభ్యులే గోగామేదిని ఆయన నివాసంలోనే కాల్పులు జరిపి హత్యచేసారు. గత ఏడాది డిసెంబరునెలలో గోగామేధితననివాసంలో టీ సేవిస్తున్న సమయంలోనేఆయనతో కూర్చుని ఉన్న ఇద్దరు దుండగులు కాల్పులుజరిపి ఆయన్ను హత్యచేసారు. ఆయన సెక్యూరిటీ గార్డును కూడా తీవ్రంగా గాయపరిచారు. షూటర్లలో ఒకటయిన నవీన్‌సింగ్ షెకావత్‌కూడా కాల్పుల్లో చనిపోయాడు. ఈ హత్యజరిగిన కొద్దిసేపటికే గోల్డీబ్రార్, లారెన్స్ బిష్ణోయ్ అనుచరుడుగా భావిస్తున్న రోహిత్ గోదారా ఈ హత్యను తామే చేసినట్లు సోషల్‌మీడియాలోప్రకటించాడు. నేను రోహిత్ గోదారా కపూర్సారి గోల్డీబ్రార్ సోదరుడినని చెప్పుకున్న గోదారా సుఖ్‌దేవ్ గోగామేది





హత్యకు తామే బాధ్యులమని ప్రకటించి మా శత్రువులను కడతేర్చడమే మాలక్ష్యమని ప్రకటించాడు. రాజస్థాన్ వ్యాప్తంగా రాజ్‌పూత్‌సేనలు భారీ ఆందోళనలు నిర్వహించాయి. రాజ్‌పుత్‌నేత హత్యకు బాద్యులైనవారిని కఠినంగా శిక్షించాలని కోరారు. కర్ణిసేన, రాజ్‌పుత్ సామాజికవర్గంపై తీవ్రస్థాయిలో ప్రభావం చూపించింది. రాజస్థాన్‌లో రాజకీయ మార్పిడి జరుగుతున్న తరుణంలో ఈసంఘటన తీవ్రస్థాయిలో ప్రభావం చూపించింది.

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బిజెపి గద్దె దించి పాలనపగ్గాలు చేపట్టిన సంగతి తెలిసిందే. తన విడియో సందేశంలో ఇపుడు కర్ణిసేన నేత రాజ్ షెకావత్ మాట్లాడుతూ లారెన్స్ బిష్ణోయ్ మా విలువైన వజ్రాన్ని చంపివేసాడని, అమర్ షహీద్ సుఖ్‌దేవ్‌సింగ్ గోగామేధీజీ ఆత్మశాంతిం చాలంటే బిష్ణోయ్ అంతం కావాల్సిందేనని చెప్పుకొచ్చాడు. గోగామేది హతనయతర్వాత పోలీసులు అశోక్ మేఘవాల్ అనే కీలక నింది తుడుతోపాటు మరో ఎనిమిది మందిని అరెస్టు చేసారు. విభిన్నరాష్ట్రాల్లో దర్యాప్తు చేసారు. ఎన్ఐఎ ఈ కేసుదర్యాప్తు చేసింది. మొత్తం రాజస్థాన్, హర్యానాల్లోని 31 ప్రాంతాల్లో దాడులు నిర్వహించింది. భారీ సంఖ్యలో పిస్తోళ్లు, ఆయుధ సామగ్రి, మొబైల్‌ఫోన్లు, సిమ్‌కార్డులు,డిజిటల్ విడియోరికార్డర్లు, ఆర్థిక పత్రాలను స్వాధీనంచేసుకున్నారు. గోగామేధి హత్యకు మాస్టర్‌మైండ్‌గా భావిస్తున్న రోహిత్ గోదారాను మాత్రం గుర్తించలేదు. నిఘా వేగుల సమాచారం ప్రకారం గోదారా నకిలీపాస్‌పోర్టుసాయంతో పవన్‌కుమార్ పేరిట భారత్‌నుంచి పరారయినట్లు తేలింది. ఇంటర్‌పోల్ ఆతడికోసం రెడ్‌నోటీస్ జారీచేసింది. కెనడాలో ఉన్నట్లుగా ఇంటర్‌పోల్ గుర్తించింది. గోదారాపై 32 క్రిమినల్‌కేసులు రిజిస్టరు అయి ఉన్నాయి. వాటిలో సొమ్ములకోసం దోపిడీ దౌర్జన్యం, హత్య వంటి కేసులే ఉన్నాయి. భారత్‌కు మోస్ట్‌వాంటెడ్ క్రిమినల్స్‌లో గోదారా కూడా ఒకరు.




# ఇజ్రాయెల్ ప్రతీకారదాడులకు అమెరికా బాధ్యత వహించాల్సిందే

### ఇరాన్ దౌత్యవేత్త కీలక వ్యాఖ్యలు

**టెహ్రాన్, అక్టోబరు 22:** హెజ్‌బొల్లా అధినేత నస్రల్లా మరణం తర్వాత ఈ యేడాది అక్టోబర్ 1న ఇరాన్ ఇజ్రాయెల్‌పై క్షిపణి దాడులతో విరుచుకుపడిన విషయం తెలిసిందే. ఈ దాడులకు ప్రతీకారం తీర్చుకునేందుకు ఇజ్రాయెల్ సన్నద్ధమవుతుందనే వార్తలతో పశ్చిమాసియాలో పరిస్థితులు నివురుగప్పిన నిప్పులా ఉన్నాయి. ఈ క్రమంలో ఇరాన్ దౌత్యవేత్త ఒకరు కీలక వ్యాఖ్యలు చేశారు. నెతన్యాహు సర్కార్ తమపై ప్రతీకార దాడులకు పాల్పడితే అందుకు అమెరికానే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఐక్యరాజ్యసమితికి ఇరాన్ రాయబారి అమీర్ సయూద్ ఇరావని అన్నారు. ఈ మేరకు ఆయన ఐక్యరాజ్యసమితికి ఇరాన్ రాయబారి అమీర్ సయేద్ ఇరావని అన్నారు. ఈ మేరకు ఆయన ఐక్యరాజ్యసమితి చీఫ్ ఆంటోనియా గుటెరస్, భద్రతా మండలి స్విస్ ప్రెసిడెన్సీలకు లేఖ రాశారు. ఇరాన్ క్షిపణి దాడులకు ప్రతీకారంగా ఇజ్రాయెల్ దాడుల ప్రణాళికపై తనకు అవగాహన ఉందని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఇటీవల ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు బదులిచ్చారు. దీంతో బైడెన్ వ్యాఖ్యలపై అమీర్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. తమపై ఇజ్రా యెల్ చేసే చట్టవిరుద్ధమైన సైనిక దురాక్రమణపై అమెరికా మౌనంగా ఉంటుందంటే ఆ దేశానికి మద్దతివ్వడమే అవుతుంది. బైడెన్ తాజా ప్రకటన తీవ్ర ఆందోళనకరమైనది, రెచ్చగొట్టే విధంగా ఉంది. అంతర్జాతీయ చట్టాలు, ఐక్యరాజ్య సమితి ప్రాథమిక సూత్రాలను ఉల్లంఘిస్తూ ఇరాన్‌కు వ్యతిరేకంగా ఇజ్రాయెల్ చేసే దురాక్రమణ చర్యలకు అమెరికా పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుంది అని ఇరావని ఆ లేఖలో పేర్కొన్నారు.

ఇక, అక్టోబర్ 1న ఇరాన్ భారీ బాలిస్టిక్ క్షిపణులతో ఇజ్రాయెల్‌పై దాడులు చేసింది. వీటిల్లో కొన్ని లక్ష్యాలకు అత్యంత సమీపంలో పడ్డాయి. మిగిలిన వాటిని ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు అడ్డుకొన్నాయి. ఇందుకు ప్రతీకార చర్య తప్పదని టెల్ అవీవ్ ఇప్పటికే స్పష్టం చేసింది. ఈ క్రమంలోనే టెహ్రాన్‌పై దాడులకు ఇజ్రాయెల్ సైన్యాన్ని సిద్ధం చేసిందనే వార్తలు ఆందోళన రేకెత్తిస్తున్నాయి.



# కోల్‌కతా వైద్యురాలి తండ్రి అమిత్‌షాకు లేఖ

### దీక్షలు విరమించిన కోల్‌కతా వైద్యులు

**కోల్‌కతా, అక్టోబరు 22:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఆర్జీకర్ హత్యాచార ఘటనలో మృతురాలి కుటుంబం న్యాయం కోసం డిమాండ్ చేస్తోంది. తమకు సాయం చేసేవారు ఎవరూ లేరని ఆవేదన వ్యక్తంచేస్తోంది. కేంద్ర హోం మంత్రి అమిత్‌షాకు మృతురాలి తండ్రి రాసిన లేఖలో ఇదే అంశాలను పొందుపరిచారు. నా కుమార్తెకు జరిగిన అమానవీయ ఘటన తర్వాత మా కుటుంబం అంతా తీవ్ర మానసిక ఒత్తిడిని ఎదుర్కొంటోంది. మేం నిస్సహాయులమనే భావన కలుగుతోంది. ఈ కేసు త్వరితగతిన పూర్తయ్యేందుకు మా కుమార్తెకు న్యాయం జరిగేందుకు మీ మార్గదర్శకత్వం ఉపయోగపడు తుందని నమ్ముతున్నానని, ఇదే విషయమై మిమ్మల్ని కలుసుకునే అవకాశం కల్పించాలని ఆయన లేఖలో రాసారు. మంత్రికి ఆయన తన లేఖను ఈమెయిల్‌చేసారు. ఈ హత్యాచార ఘటన తర్వాత తీవ్రస్థాయిలో ఆందోళనలు జరిగాయి. సంజయ్‌రాయ్ ఏకైక నిందితుడని సిబిఐ ఛార్జిషీటు దాఖలుచేసింది. మరోపక్క తమ డిమాండ్లను నెరవేర్చాలంటూ వైద్యవిద్యార్థులు నిరవధిక నిరాహారదీక్షలుచేపట్టిన విరమించారు. దీక్షల్లో కొందరి ఆరోగ్యం క్షీణించడంతో అప్రమత్తం అయిన బెంగాల్ ప్రభుత్వం వారితో చర్చలు జరిపింది. అవి సఫలంకావడంతో వారు దీక్ష విరమించారు. రాష్ట్ర ఆందోళనను విరమించారు. ఈ నేపథ్యంలోనే కేంద్ర హోంమంత్రికి బాధిత కుటుంబంలేఖలు రాయడం ఇపుడు బెంగాల్‌లో చర్చనీయాంశంగా మారింది. ఇదిలా ఉండగా బాధితురాలి కుటుంబానికి న్యాయం చేయాలంటూ నిరవధిక దీక్షలు పునరుద్ధరించిన వైద్యులు పశ్చిమబెంగాల్‌ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఇచ్చిన హామీలతో దీక్షలు ఉపసంహరించాలని నిర్ణయించారు. దీనితో ఇప్పటి వరకూ ఎదుర్కొన్న రోగుల ఇబ్బందులకు తెరపడింది. ఔట్‌పేషెంట్, అత్యవసర వార్డుల్లో విధుల్లోకి చేరేందుకు వైద్యులు అంగీకరించడంతో సమ్మెవిరమణతో సమస్య సుఖాతమైందని టిఎంసి నేతలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# పట్టాలు తప్పిన షాలిమార్ ఎక్స్‌ప్రెస్

**నాగ్‌పూర్, అక్టోబరు 22:** షాలిమార్ ఎక్స్‌ప్రెస్ రైలుకు తృటిలో పెనుప్రమాదం తప్పింది. 18029 నెంబరు గల ఈ ఎక్స్‌ప్రెస్ రైలులోని రెండు బోగీలు పట్టాలు తప్పాయి. అయితే లోకోపైలట్ అప్రమత్తం అయి రైలును వెంటనే నిలిపివేయడంతో పెనుముప్పు తప్పినట్లయింది. ఈ ఘటనలో ప్రయాణీకులు ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు. మహారాష్ట్రలోని నాగ్‌పూర్ నగర సమీపంలో గల కాలమ్నా రైల్వేస్టేషన్‌కు కొద్దిదూరంలో ఈఘటన చోటుచేసుకుంది. రైలు పట్టాలు తప్పడంతో ఆ మార్గంలో రాకపోకలు సాగించాల్సిన కొన్ని రైళ్లనునిలిపివేసారు. మరికొన్ని రైళ్లను దారిమళ్లించారు. ప్రస్తుతం పట్టాలు తప్పిన బోగీలను సరిచేసి మళ్లీట్రాక్ ఎక్కించే పనులు కొనసాగుతున్నాయి. ఈపునరుద్ధరణ పనులు పూర్తయితే రైలు బయలుదేరుతుందని అధికారులు తెలిపారు. రైలు పట్టాలు తప్పినదృశ్యాలు నెట్టింట వైరల్ అయ్యాయి. ఎస్‌వన్, ఎస్‌టూ కోచ్‌లతో పాటు గూడ్స్‌కోచ్ పట్టాలు తప్పినట్లు తేలింది. అయితే ఇప్పటి వరకూ ఎలాంటి గాయాలు ఎవ్వరికీ కాలేదని తేలింది. అధికారులు ఆప్రాంతంలో తక్షణ చర్యలు చేపట్టారు.



# ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో పేలుడు

### 16 మందికి తీవ్రగాయాలు, ముగ్గురి పరిస్థితి విషమం

**జబల్‌పూర్, (మధ్యప్రదేశ్), అక్టోబరు 22:** మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో ఒక్కసారిగా పేలుడు సంభవించడంతో 16 మంది తీవ్ర గాయాలపాలయ్యారు. మంగళవారం ఉదయం ఖమారియాలోని ఆర్డినెన్స్‌ఫ్యాక్టరీ సెంట్రల్ సెక్యూరిటీ ఇన్‌స్టిట్యూట్‌వద్ద ఈ పేలుడు జరిగింది. బాంబులు, ఇతర మందుగుండు సామగ్రిని ఇక్కడ తయారుచేస్తుంటారు. ముగ్గురిపరిస్థితి విషమంగాఉండటంతో వారిని ప్రైవేటు ఆసుపత్రికి తరలించి అత్యవసర చికిత్స అందిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. బాంబు ఫిల్లింగ్ ప్రక్రియలో హైడ్రాలిక్ వ్యవస్థ దెబ్బతి నడంతో ఎఫ్-6 సెక్షన్‌లోని 200 మందికి ఈ పేలుడు ప్రభావం తీవ్రంగా సోకిందని తేలింది. ఈపేలుడుశబ్దం సుమారు ఐదు కిలోమీటర్ల దూరం వరకూ విని పిస్తుందని కూడా ఫ్యాక్టరీ అధికారులు తెలిపారు. ఫ్యాక్టరీ సమీపంలో నివసిస్తున్న నివాసితులు ఇదొక భూకంపం అని భయపడి ఇళ్లనుంచి పరుగులు కూడా తీసారు. ఫ్యాక్టరీ జనరల్‌మేనేజర్, ఇతర సీనియర్ అధికారులు సంఘటన ప్రాంతానికి చేరుకుని పరిశీలన చేసారు. అయితే ఎలాంటి అధికారిక ప్రకటన మాత్రం చేయలేదు.






# ఉదయనిధి మరోమారు 'సనాతన' దుమారం

**చెన్నై, అక్టోబరు 22:** సనాతన ధర్మాన్ని నిర్మూలించాలంటూ గతంలో వివాదాస్పద వ్యాఖ్యలుచేసిన తమిళనాడు ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ మరోమారు ఆ వ్యాఖ్యలపై స్పందించారు. తాను చేసిన వ్యాఖ్యలపై క్షమాపణలు చెప్పే ప్రసక్తేలేదని తేల్చిచెప్పారు. గత ఏడాది సెప్టెంబరులో చేసిన తన వ్యాఖ్యలను తప్పుగా అర్థంచేసుకున్నారని చెప్పారు. ద్రవిడనేతలు పెరియార్, మాజీ సీఎంలు సిఎన్ అన్నాదురై, ఎం కరుణనిధి అభిప్రాయాలే తాను చెప్పానని అన్నారు. మహిళలను చదువుకునేందుకు అనుమించడంలేదని, వారు ఇల్లు విడిచి బయటకు రాకూడదని, భర్తలు మరణిస్తే వారు కూడా చచ్చిపోవాలని, పెరియార్ దీనిని తీవ్రంగా ఖండించారని ఉదయనిధి గుర్తుచేసారు. తానిప్పుడు పెరియార్, అన్నాదురై, కళైనార్(కరుణానిధి) మాటలనే చెప్పానని ఉదయనిధి వివరించారు. సీఎం స్టాలిన్ కుమారుడయిన ఉదయనిధి గత ఏడాది సెప్టెంబరులో ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ సనాతన ధర్మంపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసారు. సనాతన ధర్మాన్ని డెంగ్యూ మలేరియాతో పోల్చారు. దానిని నిర్మూలించాల్సిన అవసరం ఉందని చెప్పారు. సనాతన నిర్మూలన సదస్సులో మాట్లాడుతూ ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా విమర్శలకు దారితీసాయి. సనాతన ధర్మం అనేది సామాజిక న్యాయం సమానత్వానికి వ్యతిరేకమని ఉదయనిధి అన్నారు. అయితే తన వ్యాఖ్యలను వక్రీకరించారని, ఒక్క తమిళనాడులోనే కాదు దేశవ్యాప్తంగా తనపై కేసులు నమోదయ్యాయని, క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నారని, అయితే చెప్పాల్సిన అవసరం లేదని నా వ్యాఖ్యలకు నేను కట్టుబడ ఉన్నానని అన్నారు. నేను కళైజ్ఞర్ మనవడినని, క్షమాపణలు చెప్పే ప్రసక్తేలేదని ఉదయనిధి తేల్చిచెప్పారు.



# ఎస్4 అనే కోడ్‌నేమ్‌తో న్యూక్లియర్ సబ్ మెరైన్ ఆవిష్కరణ

**న్యూఢిల్లీ, అక్టోబర్ 22:** అణుశక్తికి పదును పెట్టుకోవడంలో భారత్ మరో అడుగు ముందుకు వేసింది. విశాఖ తీరంలో నౌకాదళం అణుసామర్థ్యంతో కూడిన దేశ తొలి బాలిస్టిక్ క్షిపణి వ్యవస్థ కలిగిన 4వ జలాంతర్గామిని ఆవిష్కరించినట్లు సమాచారం. విశాఖపట్టణంలోని షిప్ బిల్డింగ్ సెంటర్‌లో ఈ కార్యక్రమం జరిగినట్లు తెలుస్తోంది. దామగుండంలో వీఎల్ఎఫ్ రాడార్ స్టేషన్‌కు శంకుస్థాపన చేసిన మర్నాడే ఈ కార్యక్రమం జరిగినట్లు కథనాలు వెలువడ్డాయి. ఈ యేడాది ఆగస్టులో ఎస్ఎస్‌బిఎన్ అరిఘాత్‌ను రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నౌకాదళానికి అందచేశారు. వచ్చే ఏడాదికి ఈ శ్రేణిలో నాలుగో సబ్‌మెరైన్ ఐఎన్ఎస్ అరిధమాన్‌ను సిద్ధం చేయనున్నట్లు నేవీ అధికారులు పేర్కొన్నారు. ఇండో, పసిఫిక్ రీజియన్‌లో శత్రువులను ఎదుర్కోవడంలో జలాంతర్గాములు మెరుగైన పాత్ర పోషిస్తాయని నాడు వెల్లడించారు. సాధారణంగా భద్రతా కారణాల రీత్యా వీటిని తొలుత కోడ్ నేమ్‌లతో పిలుస్తారు. ఈ క్రమంలోనే ఐఎన్ఎస్‌కు చక్రకు ఎస్1 అని పేరు ఇవ్వగా ఎస్2గా అరిహంత్, ఎస్3గా అరిఘాత్, ఎస్4గా అరిధమాన్ ఉన్నాయి. తాజాగా ఆవిష్కరించిన సబ్‌మెరైన్‌కు ఎస్4 అని కోడ్‌నేమ్ ఇచ్చారు. దీనికి త్వరలోనే అధికారిక పేరు ఇవ్వనున్నారు. ఈ న్యూక్లియర్ సబ్ మెరైన్‌ను దాదాపు 75 శాతం స్వదేశీ టెక్నాలజీతో తయారుచేశారు.

3,500 కిలోమీటర్ల రేంజ్ ప్రయాణించగల కె4 న్యూక్లియర్ బాలిస్టిక్ క్షిపణులను అమర్చే సామర్థ్యం వీటికి ఉంది. ఈ క్షిపణులను నిట్టనిలువుగానూ ప్రయోగించే వీలు ఉంటుంది. ఎస్ఎస్‌బిఎన్ శ్రేణిలో తొలి తరం అణు జలాంతర్గామి ఐఎన్ఎస్ అరిహంత్‌లో 750 కిలోమీటర్ల రేంజ్ గల కె15 న్యూక్లియర్ క్షిపణులను అమర్చే వీలుండగా ఆ తర్వాత అప్‌గ్రేడ్ చేసిన సబ్‌మెరైన్‌లలో కె4 క్షిపణులను అమర్చే సామర్థ్యం ఉంది.

## తణుకు టిడిఆర్ బిల్డర్ల సమస్యలు పరిష్కరించాలి

7వ పేజీ తరువాయి..

కమీషనర్ ద్వారా 2021-2022 సంవత్సరంలో కొంతమంది భూమి యజమానులకు జారీ చేశారని ఏదైనా జారీకి అనుసరించే ప్రామాణిక సాధారణ విధానం ప్రకారం జారీ చేయబడిందన్నారు. బిల్డర్లు పైన పేర్కొన్న బాండ్లను ప్రభుత్వ పోర్టల్ నుంచి అదికారికంగా కొనుగోలు చసిన 29 తణుకు టీడీఆర్ బాండ్లతను రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ చర్య మూలంగా బిల్డర్లకు భారీ ఆర్థిక నష్టాలను సృష్టిసుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొత్తం మీద దాదాపు 800ప్రాజెక్టులపై ప్రతికూల ప్రభావం చూపుతుందన్నారు. పై అర్డర్ను అమలు చేయడం ద్వారా బిల్డర్లు భారీ ఆర్థిక నష్టాలను ఎదుర్కొంటున్నారని వాపోయారు. ప్రస్తుత ప్రభుత్వం దృష్టికి బిల్డర్లా సమస్యలను తీసుకొస్తున్నామని ప్రభుత్వంన్యాయం చేస్తుందని నమ్ముతున్నారు. ప్రభుత్వం చేపట్టిన ఈ దిద్దుబాటు చర్య బాధిత బిల్డర్లకు భారీ ఆర్థిక ఉపశమనాన్ని కలిగిస్తుందని రియల్ ఎస్టేట్ రంగం ఎదుర్కొంటున్న సవాళ్లను తగ్గించడంలో రాష్ట్ర ఆర్థిక వృద్ధిని ముందుకు తీసుకెళ్లడంలో చాలా దూరం వెళ్తుతుందని కూడా ప్రభుత్వానికి తెలియజేస్తున్నామన్నారు. ఈసమావేశంలో బిల్డర్ల సంఘం ప్రతినిధులు ఏ సాయి ఆనంద్, ఎన్ శ్రీధర్, జిబి అనిల్ కుమార్, మణి, పృధ్వీ పాల్గొన్నారు.

## గాజువాక నియోజకవర్గంలో..

విశాఖపట్నం, అక్టోబర్ 22, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ రాష్ట్రా అధ్యక్షుడు, గాజువాక ఎమెల్యే పల్లా శ్రీనివాసరావుతో కలిసి గాజువాక నియోజకవర్గంలో అభివృద్ధి ప్రణాళికలపై విస్తృత పర్యటన నిర్వహించారు ఈసందర్భన లో భాగంగా గాజువాక ఆడిటోరియంను సందర్శించి స్థానిక పార్కులు సౌకర్యాలను మెరుగుపరడాలనే చర్యలు జరిపారు. ఈసందర్భనలో ఎంపీ శ్రీభరత్ విఎంఆర్డిఏ కమిషనర్ విశ్వనాధన్ ని ఈ క్రింద కీలక ప్రాంతాల అభివృద్ధి కోసం సమగ్ర ప్రణాళికను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఆదర్శగ్రౌండ్స్ ప్రీమియర్ స్టేడియంగా అబివృద్ధి చేసేందుకు ప్రణాళిక .. వుడా సెంటర్ డబుల్ రోడ్లు డివైడర్, వాకింగ్ ట్రాక్, వివిధ క్రీడాప్రాంగణాలలు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. సంతా నగర్ కళాప్రాంగణాన్ని మౌలిక వసతులతో తీర్చిదిద్దేందుకు చర్యలు, దయాల్ నగర కొండపై భూ ఆక్రమణాలను అడ్డుకుంటూ పార్కును ఏర్పాటు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలి అని అన్నారు.గాజువాకలో సౌకర్యాలను మెరుగుపరచడం , క్రీడలుసాంస్కృతిక అభివృద్ధిని ప్రోత్సహించడం కోసం ఒక కీలక అడుగు అని ఎంపీ శ్రీభరత్ తెలిపారు. ఈకార్యక్రమంలో జోన్ కమిషన్ డి శేషాద్రి ఈఈ ఎంఆర్ఎస్ అప్పారావు, గాజువాక ఇంచార్జి ప్రసాదుల శ్రీను, తెలుగు యువత అధ్యక్షుడు బలగం బాలు మాజీ కార్పరేటర్ మొహమ్మద్ రఫీ, ఇతర ప్రముఖ నాయకులు, పాల్గొన్నారు.

## టొయోటా రూమిమన్ లిమిటెడ్ ఫెస్టివల్ ఎడిషన్ పరిచయం చేసిన టీకేఎం

విశాఖపట్నం, అక్టోబర్ 22, ప్రభాతవార్త

కార్ల కొనుగోలుదారుల కోసం ఈ పండుగ సీజన్ ను ప్రత్యేకంగా మలుస్తూ టొయోటా కిర్లోస్కర్ మోటర్ ఈ రోజు టొయోటా రూమిన్ ఫిస్టివల్ ఎడిషన్ ను పరిచయం చేసింది. ప్రత్యేకమైన టొయోటా జెన్యూన్ యాక్సెసరీ ప్యాకేజీలను కలిగి ఉన్న ఈ లిమిటెడ్ ఎడిషన్ సీజన్ ను చక్కగా ఆకర్షణీయమైన శైలిలో జరుపుకోవడానికి సరైన మొబిలిటి ఎంపికగా నిలుస్తుందని టికేఎం ప్రాంతీయ ప్రతినిధి శబరి మనోహర్ తెలిపారు. అన్ని గ్రేడ్‌లలో అందుబాటులో ఉంది. కస్టమర్ లు ప్రీమియం అనుభవాన్ని ఆస్వాదిస్తున్నారని నిర్ధారిస్తూ రూ20, 608 విలు వైన డీలర్ ఫిట్టేడ్ టిజిఎ ప్యాకేజీతో వస్తుందన్నారు. యాక్సెసరీలు అత్యుత్తమ విక్రయానంతరం సేవలతో పాటుగా పొడిగించిన వారంటీలతో అందిస్తుందన్నారు.

## రైల్వే ప్రయాణీకులకు అలర్ట్

విశాఖపట్నం , అక్టోబర్ 22 ప్రభాతవార్త

బంగాళాఖాతంలో ఏర్పడిన దానా తుఫాను కారణంగా రైల్వేశాఖ పలు రైళ్లను రద్దు చేసింది. ఈ మేరకు రద్దయిన రైళ్ల వివరాలు కూడా అధికారులు వెల్లడించారు. తుఫాను కారణంగా రైల్వే ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని ,వాతావరణ సమాచారం, రైళ్ల రద్దు సమాచారాన్ని తెలుసుకుని ప్రయాణం చేయ్యాలని అధికారులు తెలిపారు.

**అక్టోబర్ 23న రద్దయిన రైళ్ల వివరాలు...**

రైలు నెంబరు 22503 కన్యాకుమారి -దిబ్రూఘఢ్ ఎక్స్‌ప్రెస్, రైలు నెంబరు 12514 సిల్చార్ -సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్ రద్దు, రైలు నెంబరు 17016 సికింద్రాబాద్- భువనేశ్వర్ విశాఖ ఎక్స్‌ప్రెస్ , రైలు నెంబరు 12840 ఎంజీఆర్ చెన్నై సెంట్రల్- హౌరా మెయిల్ ఎక్స్‌ప్రెస్, రైలు నెంబరు 12868 పుదుచేరి-హౌరా ఎక్స్‌ప్రెస్ , రైలు నెంబరు 12868 పుదుచ్చేరి -హౌరా ఎక్స్‌ప్రెస్, రైలు నెంబరు 22826 ఎంజీఆర్ చెన్నై సెంట్రల్-షాలీమార్ ఎక్స్‌ప్రెస్, రైలు నెంబరు 12897 పుదుచ్చేరి -భువనేశ్వర్ ఎక్స్‌ప్రెస్, రైలు నెంబరు 18464 కెఎస్ఆర్ బెంగళూరు- భువనేశ్వర్ ప్రశాంతి ఎక్స్‌ప్రెస్ , రైలు నెంబరు 11019 సీఎస్‌టీ ముంబై- భువనేశ్వర్ కోణార్క్ ఎక్స్‌ప్రెస్, రైలు నెంబరు 12509 ఎస్ఎమ్‌వి బెంగళూరు -గౌహతి ఎక్స్ ప్రెస్, రైలు నెంబరు 18046 హైరాబాద్- హౌరా ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్, రైలు నెంబరు 12864 ఎస్ఎమ్‌విటీ బెంగుళూరు- హౌరా సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, రైలు నెంబరు 09059 సూరత్ - బ్రహ్మపూర్ ఎక్స్‌ప్రెస్, రైలు నెంబరు 12552 కామాఖ- ఎస్ఎమ్‌వి బెంగళూరు ఏసీ ఎక్స్‌ప్రెస్, రైలు నెంబరు 22973 గాంధీధామ్ -పూరీ ఎక్స్‌ప్రెస్ రద్దు చేసినట్లు తెలిపారు.

**అక్టోబర్ 24 న రద్దయిన రైళ్లు..**

రైలు నెంబరు 03429 సికింద్రాబాద్ - మాల్దా టౌన్ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ , రైలు నెంబరు 06087 తిరునెల్వేలి- షాలీమార్ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్, రైలు నెంబరు 12703 హౌరా - సికింద్రాబాద్ ఫలక్‌నామా ఎక్స్‌ప్రెస్ , రైలు నెంబరు 22603 ఖరగ్‌పూర్ - విల్లుపురం సూపర్ ఫాస్ట్ , రైలు నెంబరు 18045 షాలీమార్ - హైదరాబాద్ ఈస్ట్ కోస్ట్ ఎక్స్‌ప్రెస్ , రైలు నెంబరు 22851 సంత్రాగచ్చి - మంగళూరు సెంట్రల్ వివేక్ ఎక్స్‌ప్రెస్ , రైలు నెంబరు 12841 షాలీమార్ -ఎమ్‌జీఆర్ చెన్నై సెంట్రల్ కోరమండల్ ఎక్స్‌ప్రెస్ , రైలు నెంబరు 12663 హౌరా - ఎస్ఎమ్‌విటీ బెంగళూరు సూర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, రైలు నెంబరు 18047 షాలీమార్ - వాస్కోడగామా ఎక్స్‌ప్రెస్, రైలు నెంబరు 12839 హౌరా - ఎమ్‌జీఆర్ చెన్నై సెంట్రల్ మెయిల్ , రైలు నెంబరు 22644 పాట్నా- ఎర్నాకులం, రైలునెంబరు 06090 సంత్రాగచ్చి - ఎమ్‌జీఆర్ చెన్నై సెంట్రల్ స్పెషల్ ఎక్స్‌ప్రెస్, రైలు నెంబరు 18117 రూర్కెలా - గుణపూర్ రాజ్యారాణి ఎక్స్‌ప్రెస్ , రైలు నెంబరు 08521 గుణుపూర్ - విశాఖపట్నం , ప్యాసింజర్, రైలు నెంబరు 07471 పలాస - విశాఖపట్నం మెమూ , రైలు నెంబరు 18447 భువనేశ్వర్ -జగదల్‌పూర్ హిరాఖండ్ ఎక్స్‌ప్రెస్ రద్దు , రైలు నెంబరు 18417 పూరీ- గుణుపూర్ ఎక్స్‌ప్రెస్ , రైలు నెంబరు 20842 విశాఖపట్నం - భువనేశ్వర్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ , రైలు నెంబరు 22874 విశాఖపట్నం - దిఘా ఎక్స్‌ప్రెస్, రైలు నెంబరు 18118 గుణపూర్ - రూర్కెలా రాజ్యారాణి ఎక్స్‌ప్రెస్, రైలు నెంబరు 22820 విశాఖపట్నం - భువనేశ్వర్ ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్, రైలు నెంబరు 12842 ఎమ్‌జీఆర్ చెన్నై సెంట్రల్ - షాలీమార్ కోరమండల్ ఎక్స్‌ప్రెస్ , రైలు నెంబరు 22808 ఎమ్‌జీఆర్ చెన్నై సెంట్రల్ సంత్రాగచ్చి ఏసీ ఎక్స్‌ప్రెస్, రైలు నెంబరు 15227 ఎస్ఎమ్‌విటీ బెంగళూరు- ముజఫర్ పూర్ ఎక్స్‌ప్రెస్ , రైలు నెంబరు 20838 జునాగర్ రోడ్ - భువనేశ్వర్ ఎక్స్‌ప్రెస్, రైలు నెంబరు 18448 జగదల్పూర్- భునేశ్వర్ హిరాఖండ్ ఎక్స్‌ప్రెస్ , రైలు నెంబరు 12246 ఎస్ఎమ్‌వి బెంగళూరు -హౌరా దురంతో ఎక్స్‌ప్రెస్ , రైలు నెంబరు 18418 గన్‌పూర్ -పూరి ఎక్స్‌ప్రెస్, రైలు నెంబరు 08522 విశాఖపట్నం - గుణుపూర్ ప్యాసింజర్ స్పెషల్ , రైలు నెంబరు 07470 విశాఖపట్నం -పలాస మెము , రైలు నెంబరు 18526 విశాఖపట్నం - బ్రహ్మపూర్ ఎక్స్ ప్రెస్

**అక్టోబర్ 25 న రద్దయిన రైళ్లు..**

రైలునెంబరు 09060 బ్రహ్మపూర్ - సూరత్ స్పెషల్ , రైలు నెంబరు 22873 ధీఘా - విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్ , రైలు నెంబరు 08531 బ్రహ్మపూర్ - విశాఖపట్నం ప్యాసింజర్ స్పెషల్ , రైలునెంబరు 08521 గుణుపూర్ - విశాఖపట్నం ప్యాసింజర్ స్పెషల్ , రైలు నెంబరు 18525 బ్రహ్మపూర్ - విశాఖపట్నం, రైలు నెంబరు 08422 గుణుపూర్ - కటక్ ఎక్స్‌ప్రెస్, రైలు నెంబరు 20807 విశాఖపట్నం -అమృత్‌సర్ హిరాకుడ్ ఎక్స్‌ప్రెస్, రైలు నెంబరు 18418గన్ పూర్ - పూరి ఎక్స్‌ప్రెస్, రైలు నెంబరు 08522 విశాఖపట్నం- గుణపూర్ ప్యాసింజర్, రైలు నెంబరు 18417 పూరి- గుణుపూర్ ఎక్స్‌ప్రెస్ తదితరు రైలు రద్దు చేస్తూన్నాట్లు సీనియర్ కమర్షియల్ మేనేజర్ కె.సన్‌దీప్ ఒక ప్రకటనలో తెలిపారు. రైల్వే ప్రయాణికులు ఈ రైలు రద్దు ను పరిశీలించి వారి ప్రయాణాలను రద్దు చేసుకోవలసిందిగా ఆయన కోరారు.

## అభివృద్ధి పనులు వేగవంతం చెయ్యాలి

విశాఖపట్నం, అక్టోబర్ 22, ప్రభాతవార్త

క్షేత్రస్థాయి పర్యటనలో భాగరా వీఎంఆర్డిఏ మెట్రోపాలిటన్ కమిషనర్ కె ఎస్ విశ్వనాధన్ మంగళవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్రా అధ్యక్షుడు గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎం శ్రీభరత్ తో కలిసి వీఎంఆర్డిఏ గాజువాక ప్రాంత అభివృద్ధికి చేపట్టవలసిన పలు అంశాలపై చర్చించారు. అనంతరం అమరావతి పార్కక ఓపెన్‌ఆడిటోరియం అదేవిధంగా ప్రతిపాదిత పెదగంట్యాడ స్టేడియం స్థలాన్ని ఆదర్శపబ్లిక్ స్కూల్ ప్రాంగణాన్ని దయాళ్‌నగర్ వద్దనున్న కొండ ప్రాంతాన్ని పరిశీలించిన అనంతరం కమిషనర్ విశ్వనాథ్ మీడియాకు అభివృద్ధి పై తీసుకున్నా నిర్ణయాలను వివరించారు. పెదగంట్యాడ 130అడుగుల రహదారి విభాగని ప్రాంతములో ఉన్న 11చోట్ల స్థానిక యువత ఆడుకునేందుకు వీలుగా క్రీడలను అభివృద్ధి చేస్తున్నమన్నారు జిమ్, ఆడిటోరియం ఏర్పాటు చేయడానికి గల అవకాశాలను పరిశీలిస్తున్నామన్నారు. అదేవిధంగా ఓపెన్ ఆడిటోరియం కు అదనపు సదుపాయాలను కల్పిస్తామని ఆదర్శ పబ్లిక్ స్కూల్‌ను వీఎంఆర్డిఏ ఆద్వర్యంలో నూతనంగా నిర్మించబడిన భవనంలోకి సాధ్యమైనంత త్వరలోనే స్థాన చలనం చేస్తామన్నారు. గాజువాక పరిసర ప్రాంతాలలో ఉన్న కొన్ని ముఖ్యమైన రహదారులను అభివృద్ధి చేస్తామన్నారు. గాజువాక పరిసర ప్రాంతాలలో ఉన్న కొన్ని ముఖ్యమైన రహదారులను అభివృద్ధి చేస్తామన్నారు. తదుపరి సమావేశ మందిరంలో సాంకేతిక విభాగం సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో పనులపట్ల ఆలసత్వం బాద్యతారాహిత్యం వహించరాదని నాణ్యత విషయంలో రాజీ పడకుండా ఉండాలని ఇటువంటి విషయాల్లో మార్పు రాకపోతే క్రమశిక్షణా చర్యలను తీసుకునేందుకు వెనుకాడబోమని హెచ్చరించారు. ఈ పర్యటనలో ఎస్టేట్ అధికారి లక్ష్మారెడ్డి ప్రధాన ఇంజనీర్ భవానీ శంకర్, పర్యవేక్షక ఇంజినీర్ బలరామరాజు, కార్యనిర్వాహక ఇంజినీర్లు ఎస్ వి ఎస్ ఎన్ రాజు, సింగ్ పాల్గొన్నారు.

## రూ.10 నాణేల వినియోగంపై అవగాహన

విశాఖపట్నం, అక్టోబర్ 22, ప్రభాతవార్త

ఆర్‌బిఐ ఉత్తర్వుల ప్రకారం బ్యాంక్ ఆఫ బరోడా విశాఖ ప్రాంతీయ కార్యాలయపరిధిలోని శాఖలు రూ.10ల నాణేల చట్టబద్ధతపై ప్రజలలో అవగాహన పెంచేందుకు సదస్సులు నిర్వహించారు. దీనిలో భాగంగా బ్యాంక్ ఆఫ్ బరోడా ఎంవిపి కాలనీ శాఖ వద్దగల రైతుబజారు నందు, ఆరిల్‌మెట్ట, డాబాగార్డెన్స్ శాఖలు నరసింహనగర్ రైతుబజారు నందు అవగాహన సదస్సులు, కోయిన్ మేళా నిర్వహించి నాణేం చలామని పై వున్న అపోహలను ప్రజలకు వివరించారు. ఈకార్యక్రమాలకు బిఓబి రీజనల్ మేనేజర్ పియమ్‌పధాన్ డిప్యూటీ రీజనల్ మేనేజర్ సతీష్ సాలుంకి, ఆయా శాఖాలకు సంబంధించిన బ్రాంచ్ మేనేజర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## గంజాయి బ్యాచ్‌ల ఆటకట్టించేందుకు రంగంలోకి స్నిఫర్ డాగ్స్

విశాఖ క్రైమ్, ప్రభాతవార్త

విశాఖ కేంద్రంగా గంజపాయి అక్రమ రవాణా శృతి మించుపోతుంది. గంజాయి రవాణా అడ్డుకునేం దుకు పోలీసులు వేస్తున్న ఎత్తులకు స్మగ్లర్లు పై ఎత్తులు వేసి గంజాయిని రాష్ట్రాలు దాటిస్తున్నారు. విశాఖ ఏజెన్సీలో గుట్టుచప్పుడు కాకుండా పండిస్తున్న గంజాయి పంటతో పాటుగా ఏజెన్సీ నీ అనుకుని ఉన్న పొరుగు రాష్ట్రాల్లో పండుతున్న గంజాయిని విశాఖ ద్వారా రవాణా జరుపుతున్నారు. దీంతో ఈ రవాణా ను అడ్డుకునేందుకు పోలీసులు అనేక చర్యలు చేపడుతున్నా...ఇన్ఫార్మర్ల వ్యవస్థ తోపాటు చెక్‌పోస్టులు నిరంతర నిఘా తనిఖీలు చేపడుతున్నా పూర్తి స్థాయిలో నియంత్రించలేక పోతున్నారు,..యాధేచ్ఛగాసాగుతూనే ఉంది., ఈ నేపధ్యంలో రైల్వే స్టేషన్‌లో నార్కోటిక్ శిక్షణ పొందిన స్నిఫర్ డాగ్స్ తో తనిఖీలు చేపట్టడంతో గంజాయి రవాణాను అడ్డుకుంటున్నారు. .. తాజాగా నార్కోటిక్ స్నిఫర్ డాగ్స్ సహాయంతో విశాఖ రైల్వే స్టేషన్ లో 10కేజీల 560గ్రాముల గంజాయి ని గుర్తించిన నార్కోటిక్ స్నిఫర్ డాగ్ సీజర్ నూ. డాగ్ హాండ్లర్ రామ్‌ప్రసాద్ నూ సిపి శంఖబ్రత అభినందించారు. నగర పోలీసు కమిషనర్ డా.శంఖబ్రత బాగ్చి ఆదేశాలతో నగరంలో గంజాయి ఇతర నార్కోటిక్ డ్రగ్ కట్టడిలో భాగంగా ఆర్ టీ సీ కాంప్లెక్స్ రైల్వే స్టేషన్ బీచ్ రోడ్డు తదితర ప్రాంతాలలో నగర డాగ్ స్క్వాడ్ బృందాలు నిత్యం తనిఖీలు నిర్వహిస్తున్నారు. నగరంలో గంజాయి ఇతర మాదక ద్రవ్యాలను నిర్వీర్యం చేయడంలో భాగంగా సిపి ప్రత్యేక చొరవ తీసుకుని జిల్లా కలెక్టర్ , జివిఎంసీ కమిషనర్ సహకారంతో అదనంగా 8స్నిఫర్ డాగ్స్ సేకరించి శిక్షణ నిమిత్తం కేనైన్ ట్రైనింగ్ సెంటర్‌కు పంపించారు. ఇవి అతి త్వరలో అందుబాటులోకి వచ్చి నగరంలో గంజాయి ఇతర నార్కోటిక్ డ్రగ్స్ కట్టడిలో ముఖ్య భూమిక పోషించడం జరుగుతుందని పోలీసు అధికారులు తెలిపారు.

## సాహసించిన పోలీసులు..

నక్కపల్లి, ప్రభాతవార్త

జాతీయ రహదారిపై దారి మళ్లించి ఇతర రాష్ట్రాలకు గంజాయి సరఫరా చేయాలని ప్రయత్నించిన ముఠాను సీఐ కే కుమార్ స్వామి నేతృత్వంలో సాహసించి పోలీసులు పట్టుకున్నారు. వారం రోజుల క్రితం 149కేజీల గంజాయితో మహారాష్ట్రాకు మండలంలోని కాగిత మీదుగా తరలిస్తుండగా ముందస్తు సమాచారం మేరకు నక్కపల్లి పోలీసులు పట్టుకున్న సందర్భంలో ఇరువురు నిందితులు పోలీసులు వలలో చిక్కి మరో ఇరువురు తప్పించుకున్న సంఘటన తెలిసినదే..! కి మేరకు దారి మళ్లించి తప్పించే ప్రయత్నం తప్పించే ప్రయత్నం చేసిన ఏసర్ జిల్లా ముంచింగిపుట్టు మండలం చీడిపుట్టు గ్రామానికి చెందిన ముక్కి చంద్రబాబు అదే జిల్లా దేగల పుట్ట గ్రామానికి చెందిన పొంగి నరేష్ లు తప్పించుకున్నారు. వీరి కోసం పోలీసులు సాహసించి గాలించగా మండలంలోని వేంపాడు సమీపంలో వీరు కదలికలు ఉన్నాయని గ్రహించి ప్రయత్నించి పట్టుకున్నారు. సీఐ కుమార్‌స్వామి ఆధ్వర్యంలో ఏఎస్ఐ సత్యనారాయణ అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. పట్టుకునే విషయంలో సాహసించిన పోలీసులను కుమార్ స్వామిని జిల్లా ఎస్పీ అభినందించారు.హెచ్స్ వెంకట్రావు ఉన్నారు.

## దూసుకొస్తున్న ..దానా

7వ పేజీ తరువాయి..

-మధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా ఉండగా, ఈ నెల 23వ తేదీ నాటికి అల్పపీడనంగా మారే అవకాశం ఉంది. అక్టోబర్ 24 వ తేదీ నాటికి తుఫాను తుఫానుగా మరింత బలపడే అవకాశం ఉంది. మరో వైపు ఉత్తర అండమాన్ సముద్రం దానికి అనుకుని తూర్పు మధ్య బంగాళాఖాతంలో సోమవారం ఉదయం అల్పపీడనం ఏర్పడిందని ఇది పశ్చిమ వ్యావ్యంగా పయనించి సాయంత్రానికి తీవ్ర అల్పపీడనంగా బలపడి తూర్పు మధ్య బంగాళాఖాతంలో స్థిరంగా కొనసాగుతోందని భారత వాతావరణ కేంద్రం తెలిపింది. ఆ తర్వాత ఇది పశ్చిమ వాయవ్యంగా పయనించి మంగళవారం ఉదయానికి వాయు గుండంగా బుధవారం ఉదయానికి తుఫానుగా బలపడుతుందని పేర్కొన్నారు. పిమ్మట వాయవ్యంగా పయనించే క్రమంలో తీవ్ర తుఫాన్‌గా బలపడి వాయవ్య బంగాళాఖాతంలో ప్రవేశిస్తుంది. అదే దిశలో కొనసాగి 24వ తేదీ అర్ధరాత్రి గాని 25 వ తేదీ తెల్లవారుజామున పూరి, సాగర్‌దీవుల (పశ్చిమబెంగాల్) మధ్య పారాదీప్ సమీపంలో తీరం దాటుతుందని ఐఎండీ అంచనా వేసింది. వాయుగుండం తుఫానుగా మారిన తర్వాత బుధవారం రాత్రి పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ప్రవేశించే క్రమంలో విశాఖపట్నానికి సమాంతరంగా రానుందని వాతావరణ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ కారణంగా 23వ తేదీ రాత్రి నుంచి విశాఖపట్నం జిల్లాలో వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. తర్వాత తీవ్ర తుఫాన్ బలపడి ఒడిశా వైపు పయనిస్తుందన్నారు. ఈ నెల 24,25 వ తేదీలలో ఉత్తరా ంధ్రలో పలు చోట్ల భారీవర్షాలు కురుస్తాయని పేర్కొన్నారు.


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
హోమ్ లోన్ సెంటర్-2 (RACPC-2), ఎక్సోటికా, హేమా'స్ ట్విన్ బ్లిస్, 3వ అంతస్తు, డోర్ నెం. 39-11-76/2/1, బిర్లా జంక్షన్, మురళీనగర్, విశాఖపట్నం-530007. ఫోన్: 0891-2561535. ఇ-మెయిల్: sbi.18241@sbi.co.in

**స్వాధీనత ప్రకటన**
(రూల్-8(1) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ... [illegible]

తేది: 21.10.2024 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: విశాఖపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
ఆర్ఏసిపిసి-1, పరిపాలన కార్యాలయం, బాలాజీనగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం - 530003. Email : sbi.05251@sbi.co.in

**అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన**
SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8 (6) ప్రకారం జారీ చేయడమైనది.

... [illegible]

తేది: 22-10-2024 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: విశాఖపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
ఆర్ఏసిపిసి-1, పరిపాలన కార్యాలయం, బాలాజీనగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం - 530003. Email : sbi.05251@sbi.co.in

**అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన**
SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8 (6) ప్రకారం జారీ చేయడమైనది.

టు, ఋణగ్రహీతల పేరు & చిరునామా: శ్రీ యం.రాజేశ్వర రావు, తండ్రి: లేటు గురుమూర్తి, క్యునెం.407/డి, సెక్టార్-3, ఉక్కునగరం, విశాఖపట్నం జిల్లా-530032. శ్రీమతి యం.దుర్గ దేవి, భర్త: యం.రాజేశ్వర రావు, క్వార్టర్ నెం.407/డి, సెక్టార్-3, ఉక్కునగరం, విశాఖపట్నం జిల్లా-530032.
సర్ / మేడమ్
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి తేది.01-06-2022న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా తేది. 01-06-2022 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.16,93,682/- (అక్షరాల పదహారు లక్షల తొంభై మూడు వేల ఆరు వందల ఎనభై రెండు రూపాయలు మాత్రమే) + కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ... [illegible]

... అపార్ట్‌మెంట్‌లో రెండవ అంతస్తులో 1010 చ॥అ॥ల బిల్టప్ ఏరియాలో (కామన్ ఏరియాలతో కలిపి) ఫ్లాట్ నెం.302 మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు 80 చ॥అ॥ల (డ్రైవ్ వేస్‌తో కలిపి) ఒక కార్ పార్కింగ్‌తో గల ఆస్తి శ్రీ మైల్లిపిల్లి రాజేశ్వర రావు మరియు శ్రీమతి మైల్లిపిల్లి దుర్గ దేవి గారి పేరున కలదని (రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.2682/2014, తేది.28-10-2014 ప్రకారం) హద్దులు: తూర్పు: ఓపెన్ స్పేస్, దక్షిణం: ఫ్లాట్ నెం.303, పడమర: లిఫ్ట్, కామన్ కారిడార్ మరియు మెట్లు, ఉత్తరం: ఓపెన్ స్పేస్.

తేది: 22-10-2024 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: విశాఖపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా




**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
హోమ్ లోన్ సెంటర్-2 (RACPC-2)
ఎక్సోటికా, హేమా'స్ ట్విన్ బ్లిస్, 3వ అంతస్తు, డోర్ నెం. 39-11-76/2/1, బిర్లా జంక్షన్, మురళీనగర్, విశాఖపట్నం-530007.
అధీకృత అధికారి వివరములు: పేరు: శ్రీ. బి. శ్రీనివాసరావు (ఛీఫ్ మేనేజర్), మొబైల్ నెం. 8096661316, ఇ-మెయిల్ ఐడి: sbi.18241@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు: 9394123457.

**ఇ-వేలం అమ్మకము ప్రకటన**
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖాచేసిన స్థిరాస్తుల అమ్మకము).
SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి/ఆస్తులను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖా పెట్టిన ఆస్తి / ఆస్తుల ఇ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.
ఋణగ్రహీత(లు): శ్రీ జయతి చండీ నారాయణరావు పట్నాయక్, తండ్రి: రామేశ్వరరావు పట్నాయక్ (లేటు), ఫ్లాట్ నెం.ఎస్ఎఫ్-6, రెండవ అంతస్తు, శ్రీ వెంకట మారుతీ రెసిడెన్సీ, పెందుర్తి గ్రామం, విశాఖపట్నం-530051. డిమాండ్ నోటీసు తేది: 01.11.2023. బకాయి మొత్తం: తేది 31-10-2023 నాటికి రూ. 10,79,972/- + ... [illegible]
రిజర్వు ధర: రూ. 15,75,000/- ధరావత్తు: రూ. 1,57,500/- బిడ్ పెంపుదల: రూ. 10,000/-
ఇ-వేలం తేది: 25-11-2024, సమయం: ఉ॥ 11:00 గం.ల నుండి సా॥ 04.00 గం.ల వరకు
... [illegible]
తేది: 22-10-2024, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
హోమ్ లోన్ సెంటర్-2 (RACPC-2)
ఎక్సోటికా, హేమా'స్ ట్విన్ బ్లిస్, 3వ అంతస్తు, డోర్ నెం. 39-11-76/2/1, బిర్లా జంక్షన్, మురళీనగర్, విశాఖపట్నం-530007.
అధీకృత అధికారి వివరములు: పేరు: శ్రీ. బి. శ్రీనివాసరావు (ఛీఫ్ మేనేజర్), మొబైల్ నెం. 8096661316, ఇ-మెయిల్ ఐడి: sbi.18241@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు: 9394123457.

**ఇ-వేలం అమ్మకము ప్రకటన**
... [illegible]
రిజర్వు ధర: రూ. 29,08,000/- ధరావత్తు: రూ. 2,90,800/- బిడ్ పెంపుదల: రూ. 10,000/-
ఇ-వేలం తేది: 25-11-2024, సమయం: ఉ॥ 11:00 గం.ల నుండి సా॥ 04.00 గం.ల వరకు
... [illegible]
తేది: 22-10-2024, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



# దూసుకొస్తున్న ..దానా

**మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం -అల్పపీడనంగా మారిన వాయుగుండం -పారాదీప్ కు 730 సాగర్ ఐలాండ్స్ 770కిలోమీటర్లు దూరంలో కేంద్రీకృతం : ఐఎండీ**

విశాఖపట్నం, అక్టోబర్ 22 ప్రభాతవార్త

బంగాళాఖాతంలో ఏర్పడివున్న దానా తుఫాను ఒడిశా రాష్ట్రంలోని పూరి, పశ్చిమ బెంగాల్‌లోని సాగర్‌ద్వీపం మధ్య అక్టోబరు 24,25వ తేదీ తెల్లవారుజామున తీరం దాటొచ్చని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. తుఫాను తీరందాటే సమయంలో గాలుల వేగం గంటకు 100-110 కి.మీ, గంటకు 120 కి.మీ వరకు ఉంటుదని తెలిపింది. ప్రస్తుతం తూర్పు మిగతా 6లో

# రైల్వే ప్రయాణీకులకు అలర్ట్

**దానా తుఫాను ప్రభావంతో భారీగా రైళ్ల రద్దు**



6లో

# అభివృద్ధి పనులు వేగవంతం చెయ్యాలి

**విఎంఆర్డిఏ అభివృద్ధి అంశాలపై కమీషనర్‌తో చర్చ -పెదగంట్యాడ్ వద్ద 130 అడుగుల రోడ్డుకు శ్రీకారం -గాజువాక పరిధిలో 11నూతన క్రీడా ప్రాంగణాల ఏర్పాటుకు ఆదేశాలు -ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో పనులపట్ల ఆలసత్వం బాధ్యాతారాహిత్యం వహించరాదని హెచ్చరికలు :ఎంపీ శ్రీభరత్, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు**



6లో

బొత్సా అసమర్ధత వలనే

# విద్యావ్యవస్థ నాశనం

**మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీష్**



8లో

# తణుకు టిడిఆర్ బిల్డర్ల సమస్యలు పరిష్కరించాలి

**నిర్మాణ రంగానికి టిడిపి కూటమి ప్రభుత్వం చేయూత ఇవ్వాలి -ఏపీ టిడిఆర్ బిల్డర్ల సంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తి**

విశాఖపట్నం, అక్టోబర్ 22, ప్రభాతవార్త

తణుకు మున్సిపల్ కమిషనర్ ద్వారా 2021-22 సంవత్సరంలో రోడ్ల విస్తరణలో స్థలాలు కోల్పోయిన కొంతమంది భూమి యజమానులకు జారీ చేసిన ట్రాన్స్ఫర్బుల్ డెవలప్మెంట్ రైట్స (టిడిఆర్) ప్రభుత్వం ద్వారా ఏర్పడిన సమస్యల మూలంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న భవన నిర్మాణ బిల్డర్లు చేపట్టిన 1800ప్రాజెక్టులు ఆగిపోయి తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురువుతున్నారని వెంటనే కూటమి ప్రభుత్వం చోరవ తీసుకోని సమస్యను పరిష్కరించి ఆదుకోవాలని ఏపీ టిడిఆర్ బిల్డర్ల సంగం ప్రతినిధి రాజశేఖర్ వేడుకున్నారు. మంగళవారం వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏపీ ప్రభుత్వం తరుపున తణుకు టిడిఆర్లు అప్పటి అధికారులు తణుకు మున్సిపల్ మిగతా 6లో



# రైల్వే అధికారులతో, బడ్జెట్, ఇతర అంశాల మీద సమీక్ష సమావేశం

**రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ ఎంపీ సీఎం రమేష్**

అనకాపల్లి, అక్టోబర్ 22, ప్రభాతవార్త

రైల్వే అధికారులతో, (2024-2025) సంవత్సరంకు సంబందిం చిన బడ్జెట్, ఇతర అంశాలు మీద సమీక్ష సమావేశం నిర్వహిం చారు. మంగళవారం ఉదయం పార్లమెంట్ భవనంలో కమిటీ సభ్యులతో సమీక్షించారు. ఈ సమావేశంలో రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ పాల్గొని మాట్లాడుతూ రైల్వే వ్యవస్థ కార్యకలాపాలలో భద్రతను పెంపొందిం చడానికి ప్రయాణీకులకు మెరుగైన సౌకర్యాల కల్పనపై సుదీర్ఘంగా చర్చించారు.



గాజువాక నియోజకవర్గంలో

# పర్యటించిన ఎంపీ శ్రీభరత్



6లో

యానాద్రి కాలువ రూ.3కోట్లతో

# ఆధునీకరణకు శ్రీకారం

**ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్**



9లో

# గంజాయి బ్యాచ్‌ల ఆటకట్టించేందుకు రంగంలోకి స్నిఫర్ డాగ్స్

విశాఖ
రైల్వే స్టేషన్లో
10కేజీల గంజాయిని
గుర్తించిన వైనం
-త్వరలో
అందుబాటులోకి
రానున్న మరో
8స్నిఫర్ డాగ్స్

6లో





# రూ.10 నాణేల వినియోగంపై అవగావాన





6లో

సాహసించిన పోలీసులు..

# గంజాయి నిందితులు అరెస్ట్



6లో

## అమ్మవారి భక్తులతో ఘనంగా అన్నసమారాధన



పాడేరు,అక్టోబర్22,ప్రభాతవార్త

పాడేరు శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ తల్లి ఆలయం లో మంగళవారం జరిగిన అన్నదాన కార్యక్రమంలో అధిక సంఖ్యలో అయ్యప్ప స్వామి భక్తులతో పాటు సామాన్య భక్తులు కూడా పాల్గొని అమ్మవారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. అన్నదాన కార్యక్రమానికి పిట్లా నవీన్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా విరాళాలు అందజేశారు. ఆలయ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటి బాబునాయుడు పర్యవేక్షణలో ఈ అన్నదాన కార్యక్రమంలో సుమారు 250 మంది భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గూడెపు ప్రకాష్, కొణతాల సతీష్, బోనంగి వెంకటరమణ, కిల్లు చంద్రమోహన్, కిల్లు రాధాకృష్ణ, శ్రావణ్, దన్నేటి వలాస రాము, ఏబీవిఎన్ హరి, కారం దేవుళ్ళు, గబలంగి శంకర్రావు, శ్రీశైలపు నానాజీ, వూడా త్రినాధ్,కూడి చిట్టిబాబు, పాంగి లీల ప్రసాద్, జవ్వాది భాస్కర్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజనులను ఇబ్బందులు పెడితే చర్యలు తప్పవు : జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ హెచ్చరిక



పాడేరు, అక్టోబర్22, ప్రభాతవార్త

జనన, మరణ ధృవీకరణ పత్రాలు జారీకి నోటరీ చేయాలని ఇబ్బందులు పెడితే రెవెన్యూ సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ హెచ్చరించారు. రెవెన్యూపరంగా జారీ చేసే ధృవపత్రాలకు అఫిడవిట్లతో పని లేదన్నారు. అఫిడవిట్లు అడిగితే తీవ్రంగా పరిగణించిన సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవని అన్నారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లాలోని తహశీల్దారులు, మండల సర్వేయర్లుతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనన ధృవీకరణ, మరణ ధృవీకరణ పత్రాలు, కుటుంబ సభ్యుల ధృవ పత్రాలు, మ్యుటేషన్లకు అఫిడవిట్లు అవసరం లేదని స్పష్టం చేసారు. ప్రజలకు అవసరమైన ధృవ పత్రాలు జారీ చేయాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులపైనే ఉంటున్నారు. 4110 గ్రామాల్లోని 2.71 లక్షల కుటుంబాలను సర్వే చేయగా 16 వేల మందికి ఆధార్ కార్డులు లేవని ఆధార్ కార్డులు లేనివారికి ఆధార్ కార్డులు జారీ చేయడానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భూముల రీసర్వే చేసి సర్వే నంబర్లను, కచ్చితమైన భూ విస్తీర్ణాన్ని గుర్తించి నమోదు చేయాలని చెప్పారు. సర్వే ప్రక్రియ చేసేటప్పుడు ముందుగా గ్రామాలకు సమాచారం అందించాలని చెప్పారు. తహశీల్దారులు ఎక్కడో కూర్చొని సర్వే చేయకుండా ఇంటింటికి వెళ్లి క్షేత్ర స్థాయిలో సర్వే నిర్వహించాలని ఆదేశించారు. భూముల సర్వే సక్రమంగా చేయకపోతే వి.ఆర్.ఓలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సర్వే నంబర్లను సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. ప్రభుత్వ భూములు, ప్రైవేట్ భూములు, అసైన్డ్ భూములను పక్కాగా గుర్తించాలని స్పష్టం చేసారు. రెవెన్యూ చట్టాలను, ప్రభుత్వ జీవోలను పకడ్బందీగా అమలు చేయాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులపైనే ఉంటున్నారు. భూముల రికార్డులను సక్రమంగా ప్యూరిఫికేషన్ చేయాలని చెప్పారు. వెబ్ ల్యాండ్ భూముల వివరాలను నమోదు చేయాలని అన్నారు. వి.ఆర్.ఓ.లకు కుటుంబ ధృవీకరణ పత్రాలు జారీపై తగిన శిక్షణ అందించాలన్నారు. జిల్లాలో 86 నీటి సంఘాలు ఉన్నాయని చెప్పారు. నంబరు 21 నీటి సంఘాలకు ఎన్నికలను నిర్వహించాలని సూచించారు. నీటి సంఘాల ఎన్నికలను విజయవంతంగా నిర్వహించ వలసిన బాధ్యత తాహశీల్దారులపైనే ఉంటున్నారు. జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె. అభిషేక్ గౌడ్, సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్ డి.ఆర్.ఓ. బి.పద్మావతి, పి.ఎం.యు ప్రోగ్రాం అధికారి రాంగోపాల్, సర్వే అధికారులు, 22 మండలాల తహశీల్దారులు పాల్గొన్నారు.

## మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్

యలమంచిలి, అక్టోబర్ 22, ప్రభాతవార్త



పట్టణంలోని యానాద్రి కాలవను పరిశీలించిన అనంతరం ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ప్రధానంగా యానాద్రి కాలవ ఆధునీకరణ పనులను మూడు కోట్లతో ఆధునీకరణ పనులు జరుగుతున్నందున దృశ్య అధికారులతో చర్చించారు. యానాద్రి కాలువ ద్వారా వచ్చే మురుగునీటిని శుద్ధి చేసే పెన్ జెరువులో విడుదల చేసే కార్యక్రమం జరుగుతుందన్నారు. యానాద్రి కాలువ నీరు శుద్ధి చేసే యంత్రాన్ని పెన్ జెరువు సమీపంలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ ప్రసాదరాజు, డిఈ, పీత గణపతి సుబ్బారావు, టౌన్ ప్లానింగ్ అధికారికి శ్రీలక్ష్మి సిబ్బంది పాల్గొన్నారు.

## ఊరు నడిబొడ్డులోని మద్యం దుకాణాన్ని ఊరు బయటికి తరలించాలి : ఐద్వా జిల్లా నేత పద్మ డిమాండ్

వి.ఆర్.పురం,అక్టోబర్ 22, ప్రభాతవార్త



మండల కేంద్రం రేఖపల్లిలో ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రి, సాయిబాబా దేవాలయానికి సమీపంలో ఊరు నడిబొడ్డున ఏర్పాటు చేసిన మద్యం దుకాణాన్ని ఊరు బయటికి తరలించాలని, భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) జిల్లా కార్యదర్శి వి.పద్మ డిమాండ్ చేసారు. మంగళవారం ఆ సంఘం ఆధ్వర్యంలో మహిళలు మద్యం షాపు ఎదుట ధర్నా నిర్వహించారు. నినాదాలు చేస్తు, నిరసన తెలిపారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయానికి చేరుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి పద్మ మాట్లాడారు. రేఖపల్లి మద్యం షాపు మెయిన్ రోడ్డు ప్రక్కనే ఉందన్నారు. మద్యం షాపుకు 20.అడుగుల దూరంలో గుడి, 50.అడుగుల దూరంలో ఆలయం ఉన్నాయన్నారు. ఏ నిబంధనల ప్రకారం అక్కడ మద్యం షాపు పెట్టారని, అధికారులు ఎలా అనుమతులు ఇచ్చారని ఆమె ప్రశ్నించారు. తక్షణమే అక్కడి నుండి మద్యం షాపు తరలించకుంటే, ఆందోళన తీవ్రతరం చేస్తామని ఆమె హెచ్చరించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని వారు తహశీల్దార్ సరస్వతికి అందించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, మహిళా సంఘం నాయకురాలు పునెం.సరోజని, రేవు.గంగాభవాని, ముత్యాల గాయత్రి, రేవు.సావిత్రి, వడ్లాణం లక్ష్మి, ముంజపు వెంకటరమణ, ముత్యాల.వరలక్ష్మి, పాల్గొన్నారు.

## రక్షణ గోడ నిర్మించకుంటే కాంట్రాక్టర్ ఇంటి ముందు ధర్నా



అనకాపల్లి, అక్టోబర్ 22, ప్రభాతవార్త

స్థానిక ఫుడ్ పేట ఎల్లయ్య కాలువ వద్ద తక్షణమే రక్షణ గోడ నిర్మించకుంటే కాంట్రాక్టర్ ఇంటి ముందు ధర్నా నిర్వహిస్తామని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా ఇన్ఛార్జి కొంతాల హరినాథ్ బాబు హెచ్చరించారు. ఈ కాలువలో పూడిక తీత పనులు ఆరు నెలల ముందు జరిగిందని, కాలువలో ఉన్న మట్టిని చెత్తను తొలగించకుండా ఉన్నటువంటి రక్షణ గోడను కాంట్రాక్టర్ తన పని నిమిత్తమై పూర్తిగా రక్షణ గోడను తీసివేశారని అన్నారు. తిరిగి ఆ రక్షణ గోడను నేటికీ నిర్మించలేదని, ఈ రోడ్డు ద్వారా రోజు వందలాదిమంది ప్రజలు ద్విచక్ర వాహనాలు, కార్లు, సైకిళ్లు బాటసారులు స్కూల్ పిల్లలు వెళుతూ ఉంటారని అన్నారు. ఇప్పటివరకూ ఐదుగురు వ్యక్తులు కాలువలో పడి తీవ్ర గాయాలు అయ్యాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ అనకాపల్లి ఇంచార్జ్ సూదికొండ మాణిక్యాలరావు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## అభిజిత్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

### సిఐటియు మండల కార్యదర్శి చింతకాయల శివాజీ డిమాండ్



ఎలమంచిలి, అక్టోబర్ 22, ప్రభాతవార్త

పట్టణంలోని ఆర్టిసి కాంప్లెక్స్ సమీపంలో పాత జాతీయ రహదారిపై మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో అభిజిత్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని, అక్రమ లే అప్ ఎత్తివేయాలని కార్మిక చట్టాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్.శివాజీ మాట్లాడుతూ అభిజిత్ యాజమాన్యం అక్రమ లే అప్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కార్మిక చట్టాలు అమలు చేయాలని వెయ్యి మంది కార్మికులను రోడ్డు పాలు చేయడం దుర్మార్గం అన్నారు. 1926 ట్రేడ్ యూనియన్ చట్టం ప్రకారంగా వెంటనే యూనియన్ రిజిస్ట్రేషన్ చేయాలని ఎస్సీ జెడ్ డెవలప్మెంట్ కమిషనర్ కార్మికుల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అభిజిత్ యాజమాన్యంవిధించిన అక్రమ లే ఆఫ్ పారిశ్రామిక వివాదాల చట్టం ప్రకారంగా చెల్లదన్నారు. ఒక కంపెనీ లే ఆఫ్ చేయాలంటే ముందుగానే ప్రభుత్వం దగ్గర అనుమతి తీసుకోవాలని కానీ అటువంటి అనుమతి లేకుండానే అభిజిత్ లే ఆఫ్ పెట్టిందని ఆ కంపెనీ పెట్టిన లే ఆఫ్ చట్ట విరుద్ధమని కంపెనీ వెంటనే కార్మికులందరినీ యధావిధిగా విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అక్రమ లే అప్ ప్రకటించి కార్మికులకి అభద్రత భావం కలిగించిన యాజమాన్యాన్ని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు కంపెనీ చట్ట విరుద్ధంగా లే అప్ పెడితే ఆ కంపెనీ పై ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవట్లేదని ప్రశ్నించారు. అభిజిత్ లే ఆఫ్ ఎత్తివేయాలని లేకపోతే సిఐటియు గా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రాజు, కూర్మా రావు, రాజు, హనుమంతు, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్‌తో "బోడపాటి"



నక్కపల్లి, అక్టోబర్ 22, ప్రభాతవార్త

కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం మురారి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పౌర సరఫరాల కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్ ప్రారంభించిన కార్యక్రమంలో ఆయనతోపాటు పౌర సరఫరాల కార్పొరేషన్ డైరెక్టర్లు బోడపాటి శివ దత్తు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సివిల్ సప్లై కార్పొరేషన్ సంబంధించిన పలు విషయాలు మాట్లాడారు. ఆయనతో పాటు సుదీర్‌ను కలసిన వారిలో తుమ్మల పద్మజ, లక్ష్మి, కదలి ఈశ్వరి పాల్గొన్నారు.

## జల్లివారిగూడెం వాగుపై హైలెవెల్ వంతెన నిర్మించాలి : సిపిఎం




వి.ఆర్.పురం,అక్టోబర్ 22, ప్రభాతవార్త

మండలంలోని జల్లివారిగూడెం వాగుపై హైలెవెల్ వంతెన నిర్మించాలని సిపిఎం మండల కార్యాదర్శి సోయం.చిన్నబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ములకనపల్లి గ్రామంలో సవల మారయ్య అధ్యక్షతన సిపిఎం శాఖ మహాసభ జరిగింది. మహాసభకు ముందుగా సిపిఎం జాతీయ ప్రధాన కార్యాదర్శి సీతారం ఏచూరి చిత్ర పటానికి నాయకులు పుష్పాంజలి ఘటించి, నివాళి అర్పించారు. మహాసభలో గత మూడేళ్లుగా పార్టీ నిర్వహించిన కార్యక్రమాలను సమీక్షించుకొని, భవిష్యత్ కార్యాచరణను రూపొందించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో పార్టీ మండల కార్యాదర్శి చిన్నబాబు మాట్లాడారు. ప్రభుత్వాలు ఎన్ని మారిన, గిరిజన గ్రామాల్లో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే చందంగా ఉందని విమర్శించారు. ఆర్.అండ్.బి రహదారి నుండి నూనె చిన్నబొజ్జి ఇంటి వరకు, ఆర్.అండ్.బి రోడ్డు నుండి పెద్దబొజ్జి ఇంటి వరకు సిసి రోడ్డు వేయాలని, కారం గుంపులో కంకర్ రోడ్డు వెయ్యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న తునికాకు బోనస్ పైకం తక్షణమే చెల్లించాలన్నారు. మహాసభలో పార్టీ నూతన శాఖ కార్యాదర్శిగా బంగారు ప్రసాద్‌ను ఎన్నుకొన్నారు. సిపిఎం నాయకులు నూనె.నాగేశ్వరరావు, నూనె దేసయ్య, నూనె తమ్మయ్య, సవలం కన్నయ్య, నూం బూబమ్మ, నూనె అశ్వని, నూనె జోగారావు, శాఖ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కశింకోటలో సిఐడి అధికారులు తనిఖీలు

కసింకోట, అక్టోబరు 22, ప్రభాతవార్త



మండలములోని సుందరయ్య పేట పంచాయతీలో గల విశాఖ డిస్టిలరిలో మంగళవారము సిఐడి అధికారులు తనిఖీలు జరిపారు. ఈ తనికీ లు ఉదయం 10 గంటల నుండి నిర్వహిస్తున్నారు. తనిఖీలు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న నేపథ్యంలో ఇక్కడ కూడా తనిఖీలు చేస్తున్నట్లు తెలిసింది. గతంలో ఈ కంపెనీలో తయారు చేసిన బ్రాండ్ల వివరాలు, ప్రస్తుతం ఏ ఏ బ్రాండ్లు కంపెనీలో తయారవుతున్నాయి అనే అంశాలపై వివరాలు సేకరిస్తున్నట్లు సమాచారం. ప్రభుత్వ ఆదేశాల మేరకు కంపెనీలో రికార్డులు పరిశీలించినట్టు తెలిసింది. ఈ తనిఖీలు రాత్రి 7గంటలు అయినా కొన సాగుతున్నాయి. 10మంది బృందం ఇక్కడకు వచ్చినట్లు తెలిసింది.

## బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్

### జన సురక్ష ప్రచార పోస్టర్ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్



పాడేరు,అక్టోబర్22,ప్రభాతవార్త

పీఎం సురక్ష బీమా యోజన, పీఎం జీవన జ్యోతి బీమా యోజన పథకాలను జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ దినేష్ కుమార్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో గ్రామ స్థాయి జన సురక్ష కార్యక్రమం ప్రచార పోస్టరు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకాలను జిల్లాలో పెద్ద ఎత్తున ప్రచారం చేసేందుకు ఈనెల 15 తేదీ నుంచి జనవరి 15 వరకు మూడు నెలలు పాటు కార్యాచ రణ రూపొందించడం జరిగిందన్నారు. జీవితంలో అనుకోని సంఘటనలు జరిగినప్పుడు ఆ వ్యక్తి కుటుంబానికి భరోసాగా నిలిచేందుకు కేంద్ర ప్రభుత్వం రెండు జన సురక్ష బీమా పథకాలను అందుబాటులో తీసుకువచ్చిందన్నారు. బ్యాంకు లేదా పోస్ట్ ఆఫీస్ లో ఖాతా కలిగిన ప్రతి ఒక్కరూ ఈ పథ కంలో చేరేందుకు అర్హులన్నారు. బీమా పథకాల పై ప్రజలను చైతన్యవంతం చేయాలి అని చెప్పారు. గిరిజన ప్రాంతంలో బీమా పథకాలు అమలు చేయాలి అని ఏం పి డి ఓ లకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ మాథు నాయుడు, డిఆర్ డిఎ పిడి వి. మురళి, నాబార్డ్ డిడియం చక్రధర్ రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి జూడో పోటీలలో డి.పి.ఎన్ విద్యార్థుల ప్రతిభ

కసింకోట, అక్టోబర్ 22, ప్రభాతవార్త




ఈ నెల 20,21 తారీకులలో జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాల శ్రీకాళహస్తిలో జరిగిన 68వ ఎస్.జి.ఎఫ్. రాష్ట్ర స్థాయి అండర్ 17 బాలుర జూడో రాష్ట్ర స్థాయి పోటీలలో కశింకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపించారాని పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు ఆచంట రవి తెలిపారు. 60కేజీల విభాగంలో కూడా. అఖిల్ రజిత పతకము, 51కేజీల విభాగములో బొర్రా. రోహిత్ కాంస్య పతకము సాధించినట్టులు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు వేదుల. ప్రభాకరరావు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చూపించిన ఈ ఇద్దర విద్యార్థులను పాఠశాల విద్యా కమిటీ ఛైర్మెన్ నక్కా. నాగమణి,ఎన్. జె.వి. ప్రసాద్, బి.ఆనంద్, రామారావు, కె. అప్పారావు, శ్యామల,ప్రభాకర్, ఉపాధ్యాయ బృందము అభినందనలు తెలిపారు.

## మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదు : యుటిఎఫ్

నక్కపల్లి, అక్టోబర్ 22, ప్రభాతవార్త



ప్రభుత్వ, పంచాయతీ రాజ్ ఉపాధ్యాయులకు వర్తించే అన్ని సౌకర్యాలు, ఉత్తర్వులు తక్షణమే మున్సిపల్ టీచర్లకు వర్తించేలా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని యుటిఎఫ్ విశాఖ జిల్లా, అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు దాసరి నాగేశ్వరరావు, టిఆర్ అంబేద్కర్ డిమాండ్ చేశారు. మంగళవారం సాయంత్రం విశాఖ డిఈఓ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రమోషన్లు, బదిలీలు రెగ్యులర్ గా జరగడం లేదని ప్రభుత్వ, పంచాయితీ రాజ్ టీచర్లకు ఇచ్చినట్లే మున్సిపల్ టీచర్లకు అర్బన్ ఎంయిఓ పోస్టులు ఇవ్వాలని, మున్సిపల్ టీచర్ల పిఎఫ్ ఖాతాలు మున్సిపాలిటీలలో నిరుపయోగంగా పడి ఉన్నాయని, జీతాల నుండి మినహాయించే సొమ్ము వారి ఖాతాలకు జమ చేసేందుకు గాని, ఖాతాలలో ఉన్న సొమ్ము అవసరాలకు వినియోగించు కునేందుకు గాని అవకాశం లేకుండా పోయిందని ఈ సమస్యలపై ఎన్నిమార్లు ప్రాతినిధ్యం చేసినా పరిష్కారానికి నోచుకోవడం లేదని తెలిపారు. మున్సిపల్ టీచర్ల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని నేను పక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని చెప్పారు.

**జిల్లా విద్యాశాఖాధికారి ఎల్.చంద్రకళకి వినతిపత్రం ఇచ్చారు...**

కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కె.రాంబాబు, జిల్లా కార్యదర్శులు చుక్క సత్యం ,మహ్మద్ రిజ్వాన్, టి. జగన్,భీమిలి అధ్యక్షులు వెంకట సంతోష్,పెందుర్తి మండల అధ్యక్షులు జి.అప్పల రాము, చిన గదిలి మండల అధ్యక్షులు ఎమ్.మురళీ, జి.ఉషారాణి, ఎస్ శాంతి, శోభ, సీనియర్ నాయకులు, జిల్లా పూర్వ ప్రధాన కార్యదర్శి వై ఆర్ కె ప్రసాద్, బి.జనార్ధన్, కె.నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## మంగంపాడులో పొలం పిలుస్తుంది కార్యక్రమం



మోతుగూడెం, అక్టోబరు 22, ప్రభాతవార్త

వై.రామవరం మండలం డొంకరాయి పరిధిలో గల మంగంపాడు గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మంగళవారం నాడు నిర్వహించడం జరిగింది. దానిలో భాగంగా రైతులకు ఆధునిక వ్యవసాయ సమాచార పరిజ్ఞానాన్ని, అనుబంధ శాఖల పథకాలపై అవగాహన కల్పించారు. భూసార పరీక్షల ద్వారా భూమిలో ఉన్న పోషకాలను తెలుసుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంకి ముఖ్య అతిధిగా ఇచ్చేసిన ఎంపీటీసీ కరకా వెంకటరమణ చేతుల మీదుగా భూసార పరీక్ష పత్రాలను రైతులకు అందజేసారు. అనంతరం వరి క్షేత్రాలను సందర్శించి జిల్లేడు కాషాయం తయారీ విధానం ఉపయోగాలపై రైతులకు అవగహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంధ్యారాణి వార్డ్ మెంబెర్లు, మాజీ ఉప సర్పంచ్ గంగిరెడ్ల గురుమూర్తి అగ్రికల్చర్ అసిస్టెంట్ ఎస్ సుష్మ, వెటర్నరీ అసిస్టెంట్ భద్రం జెడ్ బిఎన్ఎఫ్ విఓలు ఐసిఆర్పీ లు గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు.

## వరిలో సుడిదోమ తక్షణ చర్యలు చేపట్టాలి : వ్యవసాయ అధికారి ఉమా ప్రసాద్

నక్కపల్లి, అక్టోబర్ 22, ప్రభాతవార్త



పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా మండలంలోని వేంపాడు, కాగిత వరి పొలాలు క్షేత్ర పర్యటన నిర్వహించారు. వరిలో సుడి దోమ నీ గమనించిన వ్యవసాయ సిబ్బంది నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు. పైమెట్రోజిన్ 50 డబ్ల్యూ ఎస్ మందు -0.6 గ్రా (లేదా) ఎకరాకు 120 గ్రాములు, డైనోటేఫ్యురాన్ 20 ఎస్‌జి -0.4 గ్రా/(లేదా) ఎకరాకు 80 గ్రాములు, ట్రైఫ్లుమిజోపైరిమ్ - 96మి.లీ. ఎకరాకి చొప్పున పై మందులలో ఒకదానిని దుబ్బు మొదళ్ళ వద్ద బాగా తడిచేలా పిచికారి చేయాలని సూచించారు.ఎకరాకు కనీసం 150 లీటర్ల నీరు తక్కువ కాకుండా కలుపుకొని పొలమంతా సమానంగా, మొదళ్ళు కూడా తడిచేలాగా పిచికారి చేసుకోవాలన్నారు.దోమకి మందు కొట్టేటప్పుడు పొలం చుట్టూ గట్లు అనుకొని ముందుగా పిచికారీ చేసి తర్వాత అలా చుట్టూ కొడుతూ, లోపలికి (మధ్యలోకి) బొంగరం లాగా మందు స్ప్రే చేయాలని అన్నారు. పొలంలో నీటిని తీసివేసి, సాయంత్రం సమయంలో పిచికారి చేయడం ఉత్తమము అన్నారు. నీరు నిలవకుండా ఎప్పటికప్పుడు పొలం నుండి నీరు తీసి వేసి. పొలాన్ని అడపాదడపా ఆడ పెట్టాలన్నారు. సిఫారసు చేసిన మోతాదులో మాత్రమే నత్రజని ఎరువులు వాడాలి తప్ప వేరే ఒకటి వాడకూడదని పొలంలో అక్కడక్కడా దీపపు కాంతి ఎరలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ క్షేత్ర పర్యటనలో ఏఈఓ సత్యనారాయణ, ఆర్ ఎస్ కె సిబ్బంది గాయత్రి, గ్రామ సర్పంచ్ ఏ నూకరత్నం, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

## పీవీటీజీలకు పిఎం జన్మన్ ఇల్లుకు 5 లక్షలు అంచన విలువ పెంచాలి

### ఇసుక ఉచితంగా ఇవ్వాలి.. ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్



అరకులోయ, అక్టోబర్ 22, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం పీవీటీజీలకు మంజూరు చేసిన పీఎం జన్మన్ ఇల్లులకు 5 లక్షలు అంచనా విలువ పెంచాలని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ డిమాండ్ చేశారు. మంగళవారం మండలం లోని బొండం పంచాయితీ రేగ గ్రామంలో పీఎం జన్మన్ ఇల్లు నిర్మాణం చేపడుతున్న ప్రాంతంలో బాలదేవ్ ఆదివాసీ గిరిజన సంఘం బొండం పంచాయితీ నాయకులు కిల్లో బుజ్జిబాబు, డి దిలీప్ కుమార్, కె డొంబు, ఎస్ భీమ, కె గోపాల్ లతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా పొద్దు బాలదేవ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన పీఎం జన్మన్ ఇల్లులు పథకం పీవీటీజీ లకు ఒక్కొక్క లబ్ధిదారుడికి 2 లక్షల 39 వేలు అంచన విలువతో మంజూరు చేశారని, ఇందులో గ్రామీణా ఉపాధి హామీ క్రింద 39 వేల రూపాయాలు నిధులతో ఇల్లు పునాది త్రవ్వకునుటకు, 50 రోజులు ఇతర పనులకు 40 రోజులు మొత్తం 90 రోజుల పనిదినాలకు రూ.39 వేల మంజూరు చేశారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం 2 లక్షలతో కలిపి, 2 లక్షల 39 వేలు పీఎం జన్మన్ ఇల్లులు పథకం ద్వారా పీవీటీజీలకు ఇల్లులు మంజూరు చేశారన్నారు. భవన నిర్మాణా పరికరాలు, సిమ్మెంటు, రాడ్లు, ఇటుకల ధరలు విపరీతంగా పెరిగాయని, ఉచిత ఇసుక పథకం అమలు కావడం లేదని మండల కేంద్రం నుండి గ్రామాలకు ఇసుక రవాణా చార్జి 10 వేలనుండి 15 వేలు వరకు పెంచారని, దీంతో జన్మన్ ఇల్లులు నిర్మాణం పూర్తి చేయలేని పరిస్థితి నెలకొందని అన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పిఎం జన్మన్ ఇల్లులకు 5 లక్షలు అంచన విలువ పెంచాలని, పిఎం జన్మన్ ఇల్లు మంజూరైన ప్రతి పీవీటీజీ లాబ్ధిదారులకు అడ్వాన్ బిల్లు 70 వేలు రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పిఎం జన్మన్ ఇల్లుల లబ్ధిదారులు పి సుమన్, జి రాంబాబు, పి స్వామి, ఎస్ చైతన్య, ఎస్ రాంబాబు, రాజు, గోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు.

## బొత్సా అసమర్ధత వలనే విద్యావ్యవస్థ నాశనం

అనకాపల్లి, అక్టోబర్ 22, ప్రభాతవార్త



జగన్ రెడ్డి పాలనలో విద్యా వ్యవస్థని సర్వనాశనం చేసిన నాటి విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ నేడు కూటమి ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం హాస్యాస్పదంగా ఉందని శాసనమండలి మాజీ సభ్యులు బుద్ద నాగ జగదీశ్ అన్నారు. నాటి పాపాల శాపమే విజయ నగరం జిల్లాలో గొర్ల అతిసార వ్యాధి తో మరణించిన వారికి కారణం జగన్ రెడ్డి ప్రభుత్వమేనని అన్నారు. నాడు జిల్లా మంత్రిగా గ్రామాల్లో పారిశుధ్య నిర్లక్ష్యం చేసి గ్రామాలకు నిధులు ఇవ్వకపోవడంతో మంచినీరు సౌకర్యం లేక కుళాయిలు పరిశుభ్రంగా లేకపోవడంతో క్లోరినేషన్ బ్లీచింగ్ వంటి వాటికి నిధులు కేటాయించకపోవడంతో నేడు గుర్ల లో అతిసారా వ్యాధికి కారణమయ్యారని అన్నారు. నాడు విద్యార్థులకు చెల్లించవలసిన ఫీజు రీయంబర్స్మెంట్ ఫిబ్రవరి నెలలో 3200 కోట్లు చెల్లించవలసి ఉండగా వాటిని సకాలంలో చెల్లించకపోవడంతో నేడు విద్యార్థులను అయోమయ పరిస్థితికి తీసుకువచ్చారని, తద్వారా తల్లిదండ్రులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం ఫీజుల కోసం ఒత్తిడి తేవడంతో విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులు కారణంగా ఫీజులు చెల్లించలేక చదువులు పూర్తయి సర్టిఫికెట్లు పొందలేక ఇతర కోర్సులకు వెళ్లలేక నానా అగచాట్లు పడుతున్నారని అన్నారు. అదే విధంగా వసతి దీవెన పథకంలో 1400 కోట్లు విద్యార్థులకు చెల్లించవలసి ఉన్నప్పటికీ 4600 కోట్లను వైసిపి కాంట్రాక్టర్లకు 20% కమిషన్ తీసుకొని ఎన్నికలకు ముందు చెల్లించారని వీరి పాపాలకు విద్యా ర్థులు బలైపోయారని ఆవేదన వ్యక్తపరిచారు. తెలుగుదేశం పార్టీ నోబెల్ టీచర్స్ అసోసియేషన్ అనకాపల్లి జిల్లా గౌరవ అధ్యక్షులు మాట్లాడుతూ బొత్స విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పుడు ప్రాథమిక విద్యను నిర్వీ రం చేశారని, 3,4,5 తరగతులను సమీపంలోని ఉన్నత పాఠశాలలో విలీనం చేస్తూ నిర్ణయం తీసు కోవడం వల్ల పేద విద్యార్థులందరూ ప్రభుత్వ పాఠశాలకు దూరమయ్యారని తద్వారా 6 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలకు దూరమై విద్యను కోల్పోయారని అన్నారు. బడుల విలీనం వద్దని పిల్లల దురాబారం పంపించలేమని తల్లిదండ్రులు ఆందోళనలు చేసిన నాటి ప్రభుత్వం వెనక్కి తగ్గలేదని ఫలితంగా పేద విద్యార్థులు ఇంటి నుంచి ఎంతో దూరంగా ఉండే ఉన్నత పాఠశాలలకు కిలోమీటర్ల కొద్ది నడుస్తూ రాకపోకలు సాగించేవారిని, ఉమ్మడి విశాఖ జిల్లాలో 302 ప్రాథమిక పాఠశాలలో 3,4,5 తరగ తులను సమీప ఉన్నత పాఠశాల విలీనం చేశారని, అనకాపల్లి జిల్లాలో 129 పాఠశాలల విద్యార్థులు హై స్కూల్‌కు వెళ్ళవలసి వచ్చిందని విద్యార్థులకు ఇటువంటి దుస్థితి కల్పించారని అన్నారు. అంతేకాకుండా నాడు నేడు పేరుతో వైసిపి ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చులు చేసిన ప్రభుత్వ బడిలో చేరే వారు కరువయ్యారని, ఇప్పుడు బొత్స సత్యనారాయణ గత కూటమి ప్రభుత్వం రెండు సంవత్సరాల కాలమే ఉందని జమీలి ఎన్నికలు రాబోతున్నాయని అందువల్ల ప్రభుత్వంపై విమర్శలు చేయవలసి వస్తుందని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు తెలుగుదేశం పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి కోట్ని రామకృష్ణ పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించిన కాలేజీయేట్ ఎడ్యుకేషన్ ఆర్‌జేడి

అరకులోయ, అక్టోబర్ 22, ప్రభాతవార్త



అరకులోయ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలను మంగళవారం కాలేజియేట్ ఎడ్యుకేషన్ ఆర్జెడి డాక్టర్ శోభారాణి సందర్శించారు. దీనిలో భాగంగా నూతన కళాశాల భవన నిర్మాణమును, హాస్టల్, అడ్మిన్ బ్లాక్‌ను అలాగే తరగతి గదులను ల్యాబ్స్ ను సందర్శించారు. అదేవిధంగా కళాశాల అభివృద్ధికై చేపట్టే చర్యల గురించి ఇరు కళాశాలల బోధన, బోధనేతర సిబ్బందితో సమావేశం నిర్వహించి, కళాశాల అభివృద్ధికై విద్యార్థుల ప్రగతికై పలు సూచనలను చేసారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముఖాముఖిగా పలు సమస్యలు, పలు అంశాలపై విశ్లేషణ చేశారు. ప్రతి ఒక్క విద్యార్థిని కష్టపడి చదివి ఉన్నత స్థానాల్లో ఉండాలని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఇరు కళాశాలల ప్రిన్సిపల్స్ డాక్టర్ కే భరత్ కుమార్ నాయక్, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పట్టాసి చలపతిరావు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పుష్పరాజు, ఇరు కళాశాలల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## భూమి వివరాలు నమోదులో తప్పులు ఉంటే తెలుపండి

రాజవొమ్మంగి, అక్టోబరు 22, ప్రభాతవార్త



సమగ్ర భూ సర్వేలో నమోదు చేసి వివరాలలో తప్పులు ఉంటే తెలిపి సరిచేయించికోవాలని రాజవొమ్మంగి రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ చెల్లయ్యమ్మ గిరిజన రైతులకు వివరించారు. మంగళవారం చెరుకుంపాలెం సచివాలయంలో. సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు అధ్యక్షతన రెవిన్యూ సదస్సు జరిగింది. భూసర్వేలో రైతులు వివరాలను సర్వేయర్లు సభలో వెల్లడించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు, ఆర్.ఐ చెల్లయ్యమ్మ, విఆర్వోలు సంపతి నాగేశ్వరరావు, సత్తిబాబు దొర, సర్వేయర్లు శివ, అప్పన్నబాబు, రాంబాబు, పంచాయితీ కార్యదర్శి షేక్ నాగూర్ వల్లీ, సచివాలయ ఉద్యోగులు సోమేశ్వరరావు, కోటేశ్వరరావు, సునంద, సుబ్బరాజు, దివ్య ఆశ, రైతులు పాల్గొన్నారు. నేడు మర్రిపాలెం గ్రామంలో రెవిన్యూ గ్రామసభ చెరుకుంపాలెంపంచాయితీ మర్రిపాలెం గ్రామంలో బుధవారం రెవిన్యూ గ్రామసభ జరుగుతుందని తహసీల్దారు కె.సూర్యారావు రైతులకు తెలియజేస్తున్నారు.

## మద్యం దుకాణం ఏర్పాటుకు గ్రామసభ





ఎటపాక, అక్టోబర్ 23, ప్రభాతవార్త

మండల పరిధిలోని నెల్లి పాక గ్రామంలో మంగళవారం మద్యం దుకాణం ఏర్పాటుకు గ్రామసభ ఆమోదం తెలిపిన విషయం విధితమే.. వివరాల్లోకి వెళితే ఎటపాక మండల పరిధిలోని ఉన్నటువంటి రెండు మద్యం దుకాణాలకు ఒక్క దుకాణానికి ఆదివారం ఎటపాకలో మద్యం దుకాణం ఏర్పాటుకు సర్వం సిద్ధం చేసి గ్రామసభ ఆమోదం చేశారు. అనంతరం రెండవ మద్యం దుకాణానికి నెల్లిపాక గ్రామంలో పీసా చట్టం ప్రకారం స్థానిక పంచాయతీ సర్పంచ్ కొర్స భద్రమ్మ అధ్యక్షతన పంచాయతీ అధికారులు గ్రామసభను నిర్వహించారు, గ్రామసభలో ప్రజలు తీర్మానం చేసుకొని గ్రామసభను ఆమోదించారని అన్నారు, ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ ప్రత్యూష, టిడిపి సీనియర్ నాయకులు కిలారి వెంకటేశ్వర్లు, నలజాల శ్రీకాంత్, ఏలూరు వెంకన్న, ఎక్సైజ్ అండ్ ప్రొఫెషన్ కానిస్టేబుల్స్, గ్రామ పోలీస్, సచివాల సిబ్బంది కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తుఫాను పట్ల అప్రమత్తంగా ఉండండి

### మండల స్థాయి అధికారులకు సూచించిన ఎండిఓ "దెందుకూరి"

నక్కపల్లి, అక్టోబర్ 22, ప్రభాతవార్త



తుఫాను ప్రభావం ఉంద కనుక మండలంలోని పనిచేసే గ్రామస్థాయి అధికారి దగ్గర నుంచి మండల స్థాయి అధికారులకు ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ఎటువంటి నష్టం జరగకుండా చూసుకో వాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని అందరూ అందుబాటులో ఉండాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి దెందుకూరు సీతారామరాజు ఆదేశించారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో తుపాను పరిస్థితులపై తాసిల్దార్ ఆర్ నరసింహమూర్తితో కలిసి చర్చించారు ఇప్పటికే తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దారు పర్యవేక్షణలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. మత్స్యకారులు వేటకు వెళ్లకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఉందని గ్రామాల్లో దండోరా వేయించాలని ఆదేశించారు వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు ముందుగానే ప్రజలకు తుఫాను ప్రభావిత పరిస్థితులను తెలియజేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బాధ్యతగా ప్రతి ఒక్కరు పని చేయాలని తాసిల్దార్ నరసింహ మూర్తి సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప తాసిల్దార్ అన్నాజీ రావు, ఇన్చార్జ్ ఆర్ ఐ కన్నబాబు, ఏపీవో భాగ్యవతి, ఏపీఎం శ్రీనివాసరావు, ఇన్చార్జిఓపిఆర్డి మజ్జి శ్రీనివాసరావు ఉన్నారు.

## సత్య డిగ్రీ కళాశాల విద్యార్థులకు కబడ్డీ పోటీలలో ప్రథమ స్థానం



మాధవధార, అక్టోబర్ 22, ప్రభాతవార్త

గుంటూరు జిల్లా మంగళగిరిలో ఈ నెల 9నుంచి 12వ తేది వరకు జరిగిన ఓపెన్ కబడ్డీ మహిళా టోర్నమెంట్‌లో సత్య డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థిని నీలమ పల్లెని ప్రథమ బహుమతి కైవసం చేసుకున్నారు.అదేవిధంగా విజయనగరం శ్రీ పైడితల్లి అమ్మవారి పండుగ సందర్భంగా ఈ నెల 13,14వ తేదీలలో విజయనగరంలో జరిగిన ఉత్తరాంధ్ర ఓపెన్ కబడ్డీ టోర్నమెంట్‌లో సత్య డిగ్రీ విద్యార్థులు కుమారి, రమ్య, సీత, మాధవి, శ్రీవల్లి, వరలక్ష్మి ప్రథమ బహుమతి గెలుచుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల సంచాలకులు డాక్టర్ ఎం.శశిభూషణ రావు క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత విద్యలతో పాటు క్రీడలను కూడా స్ఫూర్తిగా తీసుకోవాలని,క్రీడలతో అత్యుత్తమ ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని, బాలికలు బాలురకు దీటుగా నిలుస్తూ తమదైన శైలిలో ముందుకు సాగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ కెప్టెన్ ఎం.సత్య వేణి,లెఫ్టినెంట్ ఉదయ్ కిరణ్, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ బి.సూర్య నాయుడు, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ హెచ్‌హెచ్ ప్రసాద్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పతకాలు సాధించిన ఇన్ వెంటివ్ ప్రైమ్ అకాడమీ విద్యార్థులు

ఆనందపురం, అక్టోబర్ 22, ప్రభాతవార్త



స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో విశాఖ రూరల్ జిల్లాలో నిర్వహించిన రాష్ట్రస్థాయి జూడో పోటీలలో మండలంలోని సొంట్యాంలో ఉన్న ఇన్ వెంటివ్ ప్రైమ్ అకాడమీ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి పలు పతకాలు సాధించారు. అండర్ -14 విభాగంలో ఎస్.భార్గవ్, సమీర్ ఖాన్ కాంస్య పతకాలు, అండర్ -17 విభాగంలో వేములవలసలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్కూల్ విద్యార్థులు ఎం.యశ్వంత్ బంగారు పతకం, హోసిని కాంస్య పతకాలు సాధించారు. రాష్ట్రస్థాయిలో బంగారు పతకం సాధించిన యశ్వంత్ నవంబరు 6 నుంచి 9 వ తేది వరకు జమ్మూ కాశ్మీర్‌లో జరుగనున్న జాతీయ స్థాయి పోటీలలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా పతకాలు సాధించిన విద్యార్థులను ఇన్ వెంటివ్ ప్రైమ్ అకాడమీ చీఫ్ కోచ్ లెంక అప్పలరామ, టీం మేనేజర్ గవర ఈశ్వరరావు, వెంకటేశ్వర స్కూల్ డైరెక్టర్ ఆత్మకూరి గణేష్, విద్యాపీఠ్ డైరెక్టర్ రొంగలి వెంకటేశ్వరరావు అభినందించారు.

## పాఠశాల ఆకస్మిక తనిఖీ



ఆనందపురం, అక్టోబర్ 22, ప్రభాతవార్త

మండలంలోని లొడగల వానిపాలెం ప్రాథమిక పాఠశాలను మంగళవారం మధ్యాహ్న భోజన పథక జిల్లా కో-ఆర్డినేటర్ జే.ఏ.ఎస్.శాస్త్రి లోడగలవాని పాలెంను మండల విద్యాశాఖ అధికారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన పథకం అమలు జరుగుతున్న తీరును పరిశీలించారు. ఆహార పదార్థాలు రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు పరీక్షించారు. డ్రాప్ ఔట్స్ నిరోధించడంతో పాటు హాజరు శాతాన్ని పెంచాలని సూచించారు. ఆయన వెంట ఎంఈఓ కే.గంగరాజు కూడా ఉన్నారు.

## బిజెపిలో చేరండి .. భారత దేశ అభివృద్ధిలో పాలుపంచుకోండి

### -విశాఖ జిల్లా బిజేపీ అధ్యక్షులు రవీంద్ర మేడపాటి

గాజువాక,అక్టోబర్ 22,ప్రభాతవార్త



బిజెపిలో చేరాలని, భారత దేశ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని బీజేపీ విశాఖ జిల్లా అధ్యక్షుడు మేడపాటి రవీంద్ర, బుద్ధ నూకి నారాయణులు పిలుపునిచ్చారు. పాతకర్లవాని పాలెం బీజేపీ పార్టీ కార్యాలయంలో మంగళ వారం గాజువాక బీజేపీ కన్వీనర్ కర్రెద్దేటి నర్సింగరావు అధ్యక్షతన బీజేపీ క్రియాశీలక సభ్యత్వ అవగాహన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ, రాష్ట్ర బిజెపి పార్టీ పెద్దల ఆదేశాలు మేరకు దేశ వ్యాప్తంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో విశాఖ జిల్లా సభ్యత్వ నమోదులో మొదటి స్థానంలో వుందని అన్నారు. విశాఖ జిల్లాలో గాజువాక నియోజకవర్గం రెండో స్థానంలో ఉందని అన్నారు. ఇంకొక వారం రోజుల సమయం ఉంది ఈ లోపు ఇంకొక ఐదు వేల సభ్యత్వం చేయాలని అన్నారు. ఇప్పటి వరకు గాజువాకలో ఇరవై మూడు వేల సభ్యత్వాలు నమోదు అయ్యాయని అన్నారు. ఏ కార్యక్రమం చేసినా అన్న గాజువాక నియోజకవర్గం ముందు ఉంటుందని అన్నారు. అనంతరం 25 మంది వందకు పైగా సభ్యత్వం చేసిన చినగంట్యాడ పాతగాజువాక నాయకులు కేవీఆర్ కృష్ణం రాజులకు క్రియాశీలక సభ్యత్వం అందజేసారు. బీజేపీ అధ్యక్షుడు మేడపాటి రవీంద్ర రెడ్డి ఆధ్వర్యంలో పలువురు బీజేపీ పార్టీలో చేరారు.పాలిమేర శ్రీను, కృష్ణం రాజు, బొండా యల్లాజీరావు, గుటూరు శంకరావు, వర్రి.లలిత, నాగేశ్వరరావు, రంగనాయకులు, దిలీప్, పావని, కోసూరు తాతారావు, గరికిన పైడిరాజు, సోంబాబు, గోపీ, తేజస్విని, మాధవి, ముసలయ్య, సంతోష్, బాబూరావు, శ్రీరామ మూర్తి, జైస్వాల్, ఈశ్వరరావు, నరసింహులు, నియోజకవర్గం బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంత ప్రజల ఆశలు ముఖ్యమంత్రి నెరవేర్చాలి



### ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ మూల వెంకటరావు

మాధవధార, అక్టోబర్ 22, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రజల ఆశలు నెరవేర్చాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ మూల వెంకటరావు అన్నారు. రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాలు అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నాయి. ఈ ప్రాంతాలలో ఆర్థిక, సామాజిక, భౌతిక రంగాలలో ఏ మాత్రం అభివృద్ధి సాధించలేదు. రాష్ట్ర బడ్జెట్‌లో ప్రత్యేక నిధులు కేటాయించి ప్రత్యేక దృష్టి సారించాలి. రాయలసీమ, ఉత్తరాంధ్ర చాలా ప్రాజెక్టులు తుది దశలో ఉన్నా యి. రాయలసీమలో పుట్టిన ముఖ్యమంత్రి, ఉత్తరాంధ్ర తెలుగుదేశానికి ఊపిరైన ముఖ్యమంత్రి చంద్ర బాబుకు తెలిసినట్లుగా ఎవరికీ తెలియదు.రాయలసీమ ప్రజలు వలసలు పోయి కండలు కరిగించి బ్రతుకు తెరువు కోసం అవసరమైన పాసు నీరు అందిస్తే పల్లెసీమ గడ్డలోనే కండలు కరిగించి బంగారం పండించగలరు. రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రజలు కూలి పనులు నిమిత్తం ఇతర దేశాలకు వెళ్తుంటే, కోస్తా జిల్లా ప్రజలు ఉన్నత విద్య,ఉన్నత ఉద్యోగం కోసం వెళ్తుంటారు. కోస్తా జిల్లాలలో సంక్రాంతి పండు గకు క్యాసినోల నిర్వహణకు బిజీగా ఉంటే రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రజలు పండుగ పూట సరదాగా గడిపేందుకు, సంపాదనకు బెంగుళూరు, హైదరాబాద్, ముంబయి ప్రాంతాలకు వలస వెళ్లి పోతారు. ఈ రెండు ప్రాంతాల వాళ్ళు ఎప్పటి నుంచో మేము కూడా రాష్ట్ర అభివృద్ధి చెందిన జిల్లాలుగా తలెత్తుకు తిరగాలని ఆశిస్తున్నారు. రాష్ట్రానికి పరిశ్రమలు అవసరమైన గాని ముందుగా వ్యవసాయం కుదుట పడితే గ్రామీణ ప్రాంతాలలో కుటుంబాలు ఆర్థికంగా తట్టుకొని నిలబడి పిల్లలని చదివిస్తారు. రాయ లసీమ సగటు వాసులు నిద్రలో లేచిన నీళ్ళు, నీళ్ళు అని కలవరిస్తారు. తరతరాలుగా నీళ్లకు రాయలసీ మ వాసులు, నిరాధారణకు ఉతరాంధ్ర వాసులు గురైనారు.రాయలసీమ బిడ్డ అయినా చంద్రబాబు తెలు గుదేశానికి ఊపిరి అయిన ఉతరాంధ్రకు న్యాయం ఈ ఐదేళ్ళలో చేయకపోతే ఇంకెప్పుడు చేయలేరు. ఈ విషయం చంద్రబాబు వారి అవసరాలను శాశ్వతంగా తీర్చి సీమ బిడ్డగా మీ జీవితం ధన్యం చేసు కొండి. అప్పుడే ఓటర్లు ఇచ్చిన విలక్షమైన తీర్పుకు సార్థకత ఏర్పడుతుందని రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రజలు తరుపున ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ మూల వెంకటరావు కోరుతున్నట్లు తెలిపారు.

## యానాద్రి కాలువ మూడు కోట్లతో ఆధునీకరణకు శ్రీకారం..

### కూటమి ప్రభుత్వంలోనే సాధ్యం -గత ప్రభుత్వం పనులు కాగితాలకే పరిమితం : ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్



ఎలమంచిలి, అక్టోబర్ 22, ప్రభాతవార్త

పట్టణంలోని యానాద్రి కాలువ మూడు కోట్లతో ఆధునీకరణ చేపడు తున్నట్లు ఎమ్మెల్యే సుందరపు విజయ కుమార్ తెలియజేశారు. సోమవారం పట్టణంలోని యానాద్రి కాలువను పూర్తిగా పరిశీలించి కాలువకు సంబంధించిన మ్యాప్‌ను అధికారులు ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్‌కు వివరించారు అనంతరం సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ ఎలమంచిలి పట్టణ ప్రజల చిరకాల కోరికను యానాద్రి కాలువ అభివృద్ధి పనులకు కూటమి ప్రభుత్వంలోనే సాధ్యమవుతుందని అన్నారు. గత ప్రభుత్వం యానాద్రి కాలువ అభివృద్ధి పనులు చేపడతామని చెప్పి అది కాగితాలకే పరిమితం అయిందని తెలిపారు. ఎలమంచిలి పట్టణ ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా యానాద్రి కాలువ సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని చిన్నపాటి వర్షానికి కూడా రోడ్లన్నీ జలమయం అవుతున్నాయని ఈ కాలువను పూర్తిస్థాయిలో ఆధునీకరణ చేపడితే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని అది ఒక్క కూటమి ప్రభుత్వానికే సాధ్యమని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ తెలియ జేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత అభివృద్ధి పనులతో పాటు సంక్షేమం అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు చైర్ పర్సన్ రమాకుమారి, మున్సిపల్ డిఈ, ఏఈ గణపతి సుబ్బారావు, టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీలక్ష్మి, జనసేన పట్టణ పార్టీ అధ్యక్షుడు బొద్ధపు శ్రీనివాసరావు, జనసేన పార్టీ జిల్లా నాయకులు కొటారు నరేష్, తెలుగుదేశం పార్టీ పట్టణ పార్టీ అధ్యక్షుడు గొర్ల నానాజీ, కొటారు సాంబ, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, డా.త్రినాథ్ పాల్గొన్నారు.

## అనకాపల్లి జోన్‌లో జీవీఎంసీ కమిషనర్ విస్తృత పర్యటన



(విశాఖపట్నం - ప్రభాతవార్త)

మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ కమిషనర్ డా.పి.సంపత్‌కుమార్ అనకాపల్లి జోన్‌లో మంగళ వారం పర్యటించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ అనకాపల్లి జోన్ల కార్యాలయంలో అనకా పల్లి సమస్యలపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ముందుగా అనకాపల్లి జోన్ల కార్యాల యంలో ఉన్న గార్బేజ్ డంపింగ్ యార్డ్‌ను పరిశీలించి కార్యాలయం సమీపంలో డంపింగ్ యార్డ్ వలన విపరీతమైన దుర్వాసన వస్తుందని అందుకు వాసన బయటికి రాకుండా మొబైల్ కాంపేక్టర్ షెడ్ నిర్మాణం చేసి క్లోజ్డ్ కంపాక్ట్ సిస్టం ద్వారా చెత్తను తరలిం చడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శంకరం వద్ద గల ఎస్.టి.పి వద్దకు వ్యర్థాలను తరలించేందుకు స్థల పరిశీలన చేసి అక్కడ అనుకూలంగా లేనందున ప్రస్తుతం వున్న జోనల్ కార్యాలయంలో ఆనుకుని వున్న స్థలం లోనే గార్బేజ్ తరలింపుకు షెడ్ నిర్మాణం చేయాలని ఆదేశించారు. శంకరం వద్ద ఉన్న సివరేజ్ ట్రీట్ మెంట్ ప్లాంట్ ను పరిశీలించి సివరేజ్ ట్రీట్ మెంట్ ప్లాంట్ వద్ద ఆకర్షణీమైన మొక్కలు నాటి ప్లాంటును అందంగా తీర్చిదిద్దాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో 500 ఎమ్.ఎమ్.డయా కలిగిన పైపులైను అగనంపూడి నుండి అనకాపల్లి వరకు నిర్మాణంలో నున్న పనిని డిసెంబరు నాటికి పూర్తి చేయాలన్నారు. అమృత్ 2.0 నిధులతో లక్ష్మీదేవి పేట 1000 కె.ఎల్ ఈ.ఎల్.ఎస్.ఆర్ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే కొండకొప్పాక హిల్లాక్ వద్ద రెండు చోట్ల 500 కేఎల్ సంపు మరియు పంపు హౌస్, పైప్ లైన్ నిర్మాణానికి టెండర్లను ఆహ్వానించి పనులను ప్రారంభించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.తదుపరి రాజీవ్ ఇండోర్ స్టేడియంను పరిశీలించి ఇండోర్ స్టేడియంలో చివరి దశలో నున్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఆ ప్రాంతంలోనే కాలువలు పూడికలతో నిండి ఉండడాన్ని గమనించి అనకాపల్లి ప్రాంతంలో పారిశుద్ధ్య నిర్వహణ సరిగా నిర్వహించడం లేదని ప్రతి కాలువలలో వ్యర్థాలు, పూడికులు అధికంగా ఉన్నాయని, పారిశుద్ధ్య పనులలో అలసత్వం వహిస్తే సహించేది లేదని శానిటరీ సూపర్వైజర్ రవిపై, శానిటరీ ఇన్స్‌పెక్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనకాపల్లి జోన్‌లో వీధికుక్కలు అధికంగా ఉన్నందున వాటి నియంత్రణకు తగు చర్యలు తీసుకొని ఆపరేషన్లు చేసే ఏర్పాట్లును చేపట్టాలన్నారు. రోడ్ల అభివృద్ధిలో భాగంగా తొలగించిన నిర్మాణాలకు టిడిఆర్‌లు వెంటనే మంజూరు చేయాలని అందుకు తగిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎసిపి రామకృష్ణను ఆదేశించారు. గుండాల జంక్షన్ వద్ద నిర్మాణంలో ఉన్న గెస్ట్ హౌస్‌ని పరిశీలించి త్వరతగతిన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో ప్రధాన ఇంజనీరు శివప్రసాద్ రాజు, పర్యవేక్షక ఇంజనీర్ రామ్మోహన్ రావు, డిడిహెచ్ ఎం.దామోదరావు, కార్యనిర్వాహక ఇంజనీర్లు చిరంజీవి, ఏడుకొండలు, శేఖర్, ఏపీడి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## 50వ వార్డులో క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్‌ను సందర్శించిన సనపల వరప్రసాద్

మాధవధారం, అక్టోబర్ 22, ప్రభాతవార్త



ఉత్తర నియోజకవర్గం 50వ వార్డు మురళీ నగర్‌లో యుపిహెచ్‌సిలో హోమీ భాభా క్యాన్స ర్ హాస్పిటల్ ద్వారా క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 50వ వార్డు కూటమి నేతలు సనపల వరప్రసాద్, తమ్మినేని పద్మజ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. నమిత, డాక్టర్ శ్రీలత, స్టాఫ్ స్క్రీనింగ్ పరీక్షలో దాదాపు 200 మందికి అవగాహనా కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్ క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తించడం, అవగాహన కల్పించడం కోసం ఉద్దేశించిన కీలకమైన కార్యక్రమమని శిబిరంలో బ్రెస్ట్, సర్వైకల్, పొట్ట, ప్రోస్టేట్ క్యాన్సర్‌తో సహా వివిధ రకాల క్యాన్సర్‌లపై, విలువైన ఆరోగ్య సలహాలను అందించారు. హాజరైన వారికి క్యాన్సర్ నివారణ మరియు ముందస్తు హెచ్చరిక సంకేతాలపై అవగాహన కల్పించారు.

## లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న వీఎంఆర్డిఏ మెట్రోపాలిటన్ కమిషనర్ దంపతులు

(విశాఖపట్నం - ప్రభాతవార్త)



సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహస్వామి వారిని మంగళవారం వీఎంఆర్డిఏ మెట్రోపాలిటన్ కమిషనర్ కె.ఎస్.విశ్వనాథన్ దంపతులు దర్శించుకున్నారు. వీరికి సహాయ కార్యనిర్వహణాధికారి రమణమూర్తి ప్రోటోకాల్ ఏఈఓ రాంబాబు ప్రధాన అర్చకులు శ్రీని వాసచార్యులు నాదస్వర వేద పండితులతో స్వాగతం పలికారు. ముందుగా కప్ప స్తంభము ఆలింగనం, బెడ మండప ప్రదక్షణ తదుపరి స్వామి వారి దర్శనము చేయించారు. అనంతరం వేదపండితులచే వేద ఆశీర్వచనం జరిపించారు. ఏఈఓ రమణమూర్తి స్వామివారి ప్రసాదం స్వామివారి పటం బహూకరించారు.. వీరితో విఆర్ఓనాయుడు ప్రోటోకాల్ గుమస్తా సూర్యనారాయణ తదితరులు ఉన్నారు.

## రైతు భరోసా కేంద్రాల్లో ఎరువుల కొరత...

### ఎరువుల దుకాణాలలో అధిక ధరలకు ఎరువుల విక్రయం -ఇదేమని ప్రశ్నిస్తే.. రైతు భరోసా కేంద్రాల్లో కొనుక్కోండి.. మా ఖాతాదారులకే ఇస్తామని జవాబు -ఎరువులు ఎంఆర్‌పి ధరలకే విక్రయించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి -ఆర్‌బికే కేంద్రాల్లో అన్ని రకాల ఎరువులు అందుబాటులో ఉంచాలి - అధిక ధరలకు అమ్మే ఎరువుల షాప్‌ల ముందు సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన చేపడతాం: సిపిఎం మండల కార్యదర్శి ఐవి



ఎటపాక,అక్టోబర్ 22, ప్రభాతవార్త

రైతు భరోసా కేంద్రాల్లో ఎరువులు కొరత ఉందని, అదే సమయంలో ఎరువుల షాపుల్లో అధిక ధరలకు విక్రయిస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని సిపిఎం మండల కార్యదర్శి ఐవి తెలిపారు. రైతు భరోసా కేంద్రాల్లో రైతులకు అవసరమైన అన్ని ఎరువులు అందుబాటులో ఉంచాలని అధికారులను ఐవి కోరారు. అసంపూర్తిగా ఉన్న అన్ని ఆర్బికె కేంద్రాలను త్వరగా ప్రారంభించి ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాలని సూచిం చారు. రైతు భరోసా కేంద్రాల్లో ఎరువులు లేకపోవడంతో ప్రైవేట్ ఎరువుల దుకాణాలను ఆశ్రయిస్తే అధిక ధరలకు అమ్ము తున్నారంటూ రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని ఐవి అన్నారు. ఇదేమని ప్రశ్నించిన రైతులకు ఆర్బికె కేంద్రాల్లో కొనుక్కోమని వ్యాపారులు సలహాలి స్తున్నారు. స్టాక్ లేదని, ఖాతాదారులకే ఇస్తామని చెప్తున్నారని అన్నారు. ఎమ్మార్పీ ధరలకే విక్రయించేలా ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని, లేదంటే రైతులతో కలిసి ఎరువుల షాపుల ముందు ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఎరువుల దుకా ణాల వద్ద స్టాక్ బోర్డు, ధరల పట్టిక లు ఏర్పాటు చేసేలా, రైతులందరికీ ఎమ్మార్పీ ధరలకే అమ్మేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. గత మూడు సంవత్సరాలుగా వ్యవసాయంతో అప్పుల పాలు అయిన రైతులుకు ఎరువులు అందుబాటులో లేకపోవడం, అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తుం డడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ఐవి అన్నారు. రైతు భరోసా కేంద్రాల్లో అన్ని రకాల ఎరువులు అందుబాటులో ఉంచాలన్నారు. అలాగే ప్రైవేట్ వ్యాపారులు కూడా ఎమ్మార్పీ ధరలకే ఎరువులు అమ్మేలా చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో రైతులతో మండల ఎగ్రికల్చర్ ఆఫీసు ముందు కూడా ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## పంచాయితీల్లోని చెత్త సేకరణ కేంద్రాలను పరిశీలించిన పంచాయితీ డివిజనల్ అధికారి మూర్తి



ఎలమంచిలి, అక్టోబర్ 22, ప్రభాతవార్త

మండలంలోని పోతిరెడ్డిపాలెం, బయ్యవరం, ఏటికొప్పాక పంచాయతీలను పంచాయతీ డివిజనల్ అధికారి ఎస్ఎస్ఎస్ఎన్ మూర్తి సందర్శించారు. ఈ సందర్భంగా పంచాయతీ ల్లోని రికార్డులను చెత్త సేకరణ కేంద్రాలను పరిశీలించారు. అనంతరం పంచాయతీ కార్యదర్శులకు సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎలమంచిలి పంచాయతీ విస్తరణ అధికారి దీపిక పంచాయతీ కార్యదర్శులు రామకోటి డి సత్యనారాయణ ఎస్‌కెఎస్ ప్రసాద్ పాల్గొన్నారు.

## ఆదివాసీ ఉద్యమ కెరటం కొమురం భీమ్

### బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమా మహేశ్వర రావు



పాడేరు, అక్టోబర్22, ప్రభాతవార్త

ఆదివాసీ ఉద్యమ కెరటం కొమరం భీమ్ అని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమామహేశ్వర రావు అన్నారు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సల్ల రామకృష్ణ ఆధ్వర్యంలో కొమరం భీమ్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా కొమురం భీమ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు నాయకులు అర్పించారు. అనంతరం కురుస ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ జల్, జమిన్, జంగల్ నినాదాలుగా, నిజాం నిరంకుశ పాలనాపై కొమురం భీమ్ ఉద్యమం నేటి యువతకు స్ఫూర్తిదాయకం అని అన్నారు. భారతదేశంలో ఆదివాసీల హక్కుల కోసం జరిగిన పోరాటాలు చరిత్రాత్మక మైనవనీ. ఆదివాసీలపై నిజాం నవాబు సాగించిన దోపిడీ, దౌర్జన్యాలను ప్రశ్నిస్తూ వీరోచితంగా పోరాడి ప్రాణాలర్పించిన కొమురం భీమ్ 'జల్-జంగిల్-జమీన్' నినాదానికి ప్రతీకగా నిలిచిపోయారన్నారు. కొండ కోనల్లో, ప్రకృతితో సహ జీవనం సాగించే ఆదివాసీ ప్రజలకు అడవిపై హక్కు సామాజిక న్యాయంలో భాగమని నినదిస్తూ, 1928 నుంచి 1940 వరకూ రణభేరి మోగించిన కొమరం భీమ్ నైజాం సర్కార్ గుండెల్లో సింహ స్వప్నంగా మారిన పోరాటయోధుడు అనీ అన్నారు. ఆయన పోరాట పటిమను గిరిజన యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపు నిచ్చారు, ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు కురుస రాజారావు, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మినుముల గోపాల పాత్రుడు, నందోలి ఉమా మహేష్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండ బాబు, గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాకర చిన్నయ్య, కిల్లో గణేష్ పాల్గొన్నారు.

## ఆహార నాణ్యతను పాటించాలి : అరకు ఎమ్మెల్యే రేగం మత్యలింగం



డుంబ్రిగుడ, రూరల్, అక్టోబర్ 22, ప్రభాతవార్త

విద్యార్థులకు పెడుతున్న మెనూలో నాణ్యత పాటించాలి నాణ్యత లేకపోతే ఉపేక్షించేది లేదని అరకు ఎమ్మెల్యే రేగం మత్య లింగం ఉన్నారు. మంగళవారం డుంబ్రిగుడ మండలం జైపూర్ జంక్షన్ సమీపంలో ఉన్న ప్రభుత్వ బాలికల ఆశ్రమ పాఠశాల (ఇంగ్లీష్ మీడియం) ను అకస్మాత్తుగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వంటశాల పరిశీలించి ఆహార నాణ్యతను పరిశీలిం చారు. అనంతరం రికార్డులను పరిశీలించి విద్యార్థుల అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలించి తప్పులు ఉండడం తో తప్పులను సరిచూసుకోవాలని ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులతో మాట్లాడుతూ అక్రమంగా చదువుకొని మంచి స్థాయికి ఎదగాలని ఆక్షించారు. ఉపాధ్యాయులు బోధించే విధంగా క్రమశిక్షణతో చదువులు కొనసాగించుకోవాలని ఆయన అన్నారు. అరకు సర్పంచ్ గుగుడు శారద, వైసిపి సీనియర్ నాయకులు బాగా సింహాచలం, జటారి కృష్ణారావు, నాగేశ్వరరావు, జగన్, ఆ పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం కన్నమ్మ, హెచ్‌డబ్ల్యూఓ పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థికి సన్మానం

### వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా కన్వీనర్ తడబరిక్ సురేష్‌కుమార్

డుంబ్రిగుడ, రూరల్, అక్టోబర్22, ప్రభాతవార్త



అక్టోబర్ 4,5,6 తేదీల్లో రాజమండ్రి,గుంటూరులో జరిగిన జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో, గెలుపొంది బంగారు పతకలు సాధించిన శెట్టి లోహిత్ గ్రామంలో వచ్చిన సంఘట న తెలుసుకున్న డాక్టర్ వైఎస్ఆర్ టిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, సోషల్ మీడియా కన్వీనర్ వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు తెడబరికి సురేష్‌కుమార్ వారి గృహం వద్ద సందర్శించి దూసాలువాతో సత్కరించారు. ఆయన మాట్లాడు తూ గిరిజన ప్రాంతంలో యువకులకు విద్యతోపాటు క్రీడా రంగానికి కూడా ప్రోత్సహించాలని క్రీడారంగంలో మన మధ్యానికి పేరు ప్రఖ్యాలు సాధించిన సోదరుడు శెట్టి లోహిత్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈనెల 25 నుంచి 29 వరకు ఒడిశా భువనేశ్వర్ జరగబోయే నేషనల్ పోటీల్లో జాతీయస్థాయిలో గెలుపొంది మన్యానికి, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆయన ఆశీర్వదించారు.

## చెత్త నుండి సంపద తయారీ కేంద్రంను సందర్శించిన జిల్లా కో-ఆర్డినేటర్ నాగలక్ష్మి



ఎలమంచిలి, అక్టోబర్ 22, ప్రభాతవార్త

జిల్లా పంచాయతీ వనరుల కేంద్రం డిపిఆర్‌సి జిల్లా కో-ఆర్డినేటర్ నాగలక్ష్మి సోమవారం యలమంచిలి మండలం పురుషోత్తపురం గ్రామంలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రంను సందర్శించారు. అనంతరం సిబ్బంది పనితీరును పరిశీలించారు.

## బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రణాళికా చర్యలపై రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సమీక్ష


అనకాపల్లి, అక్టోబర్ 22, ప్రభాతవార్త



బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనలో జిల్లా కార్మిక శాఖాధికారులు ప్రణాలికాయుతంగా చేపడు తున్న చర్యలపై ఆరా తీసేందుకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమి షన్ (ఏపి ఎస్సిపిసిఆర్) సభ్యులు సీతారాం మంగళవారం పట్టణంలోని కార్మిక శాఖ కార్యాలయంలో కార్మిక శాఖ జిల్లా ఇన్చార్జి అధికారి కె.వసంత రావు సారధ్యంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమీక్షలో పాల్గొన్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు సీతారాం కార్మిక శాఖాధికారుల నుండి గత రెండేళ్ల నుండి ఇప్పటి వరకు జిల్లాలో ఎంతమంది బాల కార్మికులు పట్టుబడ్డారు. సెక్టార్ల వారీగా ఏ ఏ రంగాల్లో నుండి బాలురు ఎంతమంది, బాలికలు ఎంత మంది, సంభందిత వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరిశ్రమలు, వ్యవసాయ రంగంలో, షాపుల్లో, నిర్మాణ రంగ కాంట్రాక్టర్లు, హొటళ్ళు, ఇళ్ళల్లో పాచి పనులు చేసేవారు, ఇతర రంగాల వారు ఎంతమంది పట్టుబడ్డారు, వారిని బాల కార్మికులుగా ప్రోత్సహించిన యాజమాన్యాలు, యజమానులపై చట్ట ప్రకారం ఎటువంటి కేసులు నమోదు చేశారు. వాటి పూర్తి వివరాలపై ఆరా తీశారు. వీరిలో ఎంత మందికి శిక్షలు పడ్డాయి, తక్కువ సంఖ్యలో శిక్షలు పడుతుండడం, అసలు శిక్షలు పడకుండా ఎందుకు, ఎలా తప్పించుకుంటున్నారో అడిగి తెలుసుకున్నారు. జిల్లా బాలల సంరక్షణ మండలి దృష్టికి ఎంతమంది బాల కార్మికుల వివరాలు తీసు కెళ్ళారు. వారి వివరాలను పరిశీలించారు. అపరాధ రుసుములు ద్వారా వసూలు చేసిన ఎంత మొత్తాలు బ్యాంకుల్లో జమ చేశారు, ఆయా బ్యాంకుల్లో ప్రైవేటు, ప్రభుత్వ రంగ బ్యాంకులు ఎన్ని ఉన్నాయో సమా చారం అడిగి తెలుసుకున్నారు. కాల పరిమితి దాటిన మొత్తాలు ఎంతమంది పిల్లల కుటుంబాలకు అందించారు, వారి తల్లిదండ్రులు, బ్యాంక్ అకౌంట్ల వివరాలపై ఆరా తీశారు. బాలకార్మికులుగా పట్టుబడ్డ తరువాత వారి భవిష్యత్‌కు ఎటువంటి చర్యలు చేపడుతున్నారు. వారిని ప్రత్యేక దృష్టితో నిత్యం పరిశీలిం చేందుకు ఎటువంటి చర్యలు చేపట్టారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, విద్యా శాఖలతో పాటు ఇతర శాఖల సమన్వయంతో ఎటువంటి అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు తది తర అంశాలపై సుదీర్ఘ సమీక్ష జరిపారు. అనంతరం రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలు, బాలల హక్కుల పరిరక్షణ, వారి సంక్షేమానికి ఎనలేని కృషి చేస్తూ కొన్ని వేల కోట్లు బడ్జెట్లు కేటాయించి వారిని దేశ ప్రయోజకులుగా తీర్చి దిద్దాలన్న సంకల్పంతో అడుగులు వేస్తున్న ఈ తరుణంలో సున్నా శాతం బాల కార్మిక వ్యవస్థను రూపుమాపేందుకు కృషి చేయాలని సూచించారు. తమ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు నేతృత్వంలో నిర్విరామంగా అన్ని ప్రభుత్వ శాఖలను జాగృత పరుస్తూ అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులకు ఆదేశాలిస్తూ బాల కార్మిక వ్యవస్థను రూపుమాపేందుకు ఎన లేని కృషి చేస్తున్నట్టు తెలిపారు. అనంతరం కార్మిక శాఖ జిల్లా ఇన్చార్జి అధికారి కె.వసంత రావు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు ఆదేశాలు, రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ప్రణాలికాయుతంగా జిల్లాలో ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో బాలకార్మిక వ్యవస్థను రూపుమాపేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ సమీక్షలో జిల్లా బాలల సంరక్షణ అధికారి రమేష్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ కె.బాలకృష్ణ, అసిస్టెంట్ లేబర్ కమిషనర్ టి.సుజాత, ఏ.ఎల్.ఓ.నరేంద్ర, పి.ఓ.ఎన్.ఐ.సి.మనోహర్, సి.డి.పి. ఓ ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

## పర్యటక హబ్‌గా అంజోడ సిల్క్ ఫారం అభివృద్ధికి చర్యలు

### పాడేరు డివిజనల్ అటవీ అధికారి వెంకట సందీప్ రెడ్డి



డుంబ్రిగుడరూరల్, అక్టోబర్ 22, ప్రభాతవార్త

పర్యటక హబ్‌గా అంజోడా సిల్క్ ఫారంను అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పాడేరు డివిజనల్ అధికారి పి.వెంకట సందీప్ రెడ్డి అన్నారు. మంగళవారం మొదటిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మండలంలోని కొర్రయి పంచాయతీ మంజుల సిల్క్ ఫారంను సందర్శించి పరిశీలించారు. అనంతరం సిల్క్ ఫారంలో మొక్కను నాటి నీరు పోసారు. అంజూర సిల్క్ ఫారంలో అభివృద్ధి చేయడంలో ఎంతో భాగస్వామ్యం చేసి కృషిచేసిన రేంజ్ అధికారి పి.శ్రీనివాసలను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పర్యటకులకు ఆకట్టుకునే విధంగా సిల్క్ ఫారంను అభివృద్ధి చేసి వారంలో ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ డిపో ఉమా మహేశ్వరి, రేంజ్ అధికారి పి.శ్రీనివాసరావు, అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.

## వయోజన అక్షరాస్యతా శాతాన్ని పెంచడానికి కృషి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్

పాడేరు, అక్టోబర్22, ప్రభాతవార్త



జిల్లాలో పెద్దఎత్తున వయోజన అక్షరా స్యతా కార్యక్రమాలు నిర్వహించి అక్షరా స్యతా సంఖ్యను పెంచాలని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉల్లాస్ కార్యక్రమం అమలుపై ఆయన కార్యా లయంలో ఐసిడి ఎస్, వయోజన విద్య, పంచాయతీరాజ్, డి.ఆర్.డి.ఏ విద్యా శాఖ అధికారులతో మంగళవారం సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, వివిద పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న నైట్ వాచ్మెన్, వంటవారు, హెల్పర్లకు క్రియాత్మక అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యతలను నేర్పించాలని సూచిం చారు. విద్యావంతులైన విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్లు, స్వయం సహాయ సంఘాలలోని క్లస్టర్ రిసోర్సు పర్సన్లను, సచివాలయం సిబ్బందిని వినియోగించి అక్షరాస్యతా కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశిం చారు. అంగన్వాడీ కేంద్రలు, కమ్యూనిటీ భవనాలలో ప్రతీ రోజు రెండు గంటలు తరగతులు నిర్వహించి వయోజనులకు అక్షరాలు నేర్పించి చదవటం, రాయటం నేర్పించాలని సూచించారు. అదే విధంగా ఎంపిడి ఓలు, వెలుగు ఎంపి యంలు ఉల్లాస్ అక్షరాస్యతా కార్యక్రమంలు అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టి అక్షర్యాత పెంపుకు కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో వయోజన విద్య ఉప సంచాలకులు ఎస్. సుబ్రమణ్యాం వర్మ, సహాయ సంచాలకులు డి.చిన్ని కృష్ణ, జిల్లా పంచాయతీ అధికారి బి.లవరాజు, డి.ఆర్.డి.ఏ పి.డి వి.మురళి, జిల్లా విద్యాశాఖాధికారి బ్రహ్మాజీ రావు, ఐసిడి ఎస్ పి.డి. ఎన్. సూర్యలక్ష్మి, డివిజనల్ పంచాయతీ అధికారి పి.ఎస్.కుమార్, డివిజనల్ పి. ఆర్. ఓ. పి.రాములు, తదితరులు పాల్గొన్నారు.

## చట్టి ప్రధాన రహదారిపై మద్యం దుకాణం వద్దంటూ ఐటీడీఏ పీవోకి గ్రామస్తుల ఫిర్యాదు

చింతూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త

చింతూరు మండలం చట్టి గ్రామం వద్ద నూతన మద్యం దుకాణం అదే గ్రామంలో ప్రధాన రహదారిపై ఏర్పాటు చేసే విధంగా సంబంధిత గుత్తేదారు సిద్ధమవడంతో గ్రామస్తులు దానిని తీవ్రంగా వ్యతిరేకిస్తూ గ్రామంలో ఊరు బయటకు మద్యం దుకాణం ఏర్పాటు చేసుకోవాలని,ప్రధాన రహదారిపై వద్దంటూ చింతూరు ఐటీడీఏ కార్యాలయంలో మంగళవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ప్రధానంగా నిత్యం రద్దీగా ఉండే ప్రధాన రహదారిపై మద్యం దుకాణం ఏర్పాటు చేస్తే నిత్యం ట్రాఫిక్ ఇబ్బంది అవుతుందని,అలాగే నిత్యం ప్రమాదాలకు నిలయంగా మారుతుందని, వారు ఆరోపించారు. అలాగే ప్రధాన రహదారిపై మద్యం దుకాణం ఏర్పాటు చేస్తే చుట్టుపక్కల మొత్తం జనావాసాలు ఉండటంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులకి గురి అవుతారు అని వారు ఆరోపించారు. ఇన్ని సమస్యలు ఎదురయ్యే ప్రధాన రహదారిపై మద్యం దుకాణం ఏర్పాటు చేస్తే గ్రామస్తులు అందరం ఆందోళన చేస్తామని హెచ్చరించారు.సదరు గుత్తేదారు వెంటనే ఈ ఆలోచనను మానుకొని ప్రధాన రహదారిపై ఏర్పాటును నిలుపుకోవాలని హెచ్చరించారు.తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి ప్రధాన రహదారిపై మద్యం దుకాణం ఏర్పాటు నిలిపివేయాలంటూ వారు డిమాండ్ చేశారు.

## ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు, గర్భిణీలకు టీకాల పంపిణీ సర్వేపై ఒక్కరోజు శిక్షణ

గొలుగొండ అక్టోబర్ 22, ప్రభాతవార్త



పిల్లలకు..గర్భిణీలకు టీకాలు పంపిణీ పై గ్రామాల్లో హెడ్ టు హెడ్ సర్వే పై స్థానిక పీహెచ్ సి లో డాక్టర్ శ్యామ్ కుమార్ ఆధ్వర్యంలో ఆరోగ్యశాఖ, అంగన్వాడి సూపర్ వైజర్తో ఒక్కరోజు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా సంయుక్తంగా జరిగే ఈ సర్వేలో అంగన్వాడీ సిబ్బంది,ఆరోగ్యశాఖ ఏఎన్ఎంలు ఇంటింటా తిరుగుతూ గర్భిణీలను, సున్నా నుండి ఐదు సంవత్సరాలలో పిల్లలను గుర్తించాలని అన్నారు. వీరికి అందాల్సిన టీకాలు క్రమం తప్పకుండా అందుతున్నది లేనిది సర్వేలో నమోదు చేసి పూర్తిస్థాయిలో అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇందుకు ముందుగా గ్రామాల్లో హెడ్ టు హెడ్ సర్వే పై అవగాహన కల్పించారు. పూర్తిస్థాయిలో వివరాల సేకరించాలని పిల్లలకు, గర్భిణీలకు అందాల్సిన టీకాలు సకాలంలో అందించేందుకే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశంగా తెలియజేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్ వైజర్ సత్య శ్రీ, హెల్త్ సూపర్ వైజర్ ఫకీరు నాయుడు, హెచ్వి అరుణకుమారి, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## ఫ్యామిలీ డాక్టరులో 51 మందికి వైద్యసేవలు

రాజవొమ్మంగి, అక్టోబరు 22, ప్రభాతవార్త



చెరుకుంపాలెం పంచాయతీ కె.వెలగలపాలెం, పి.వెలగలపాలెం గ్రామాల్లో మంగళవారం జరిగిన ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమంలో డా.నాగార్జున 51 మందికి వైద్యపరీక్షలు చేసి మందులను ఇచ్చారు. ఈకార్యక్రమంలో డా.నాగార్జున, హెచ్.వి చిన్నయ్యమ్మ, ఏ.ఎన్.ఎం శేషారత్నం, హెల్త్ అసిస్టెంట్ ఎస్.పద్దరాజు, 104 డి.ఇ.ఓ శ్రీనివాద్, పైలట్ శివ కనకరాజు, ఆశలు పాల్గొన్నారు. నేడు ఏ. వనకరాయి లో ఫ్యామిలీ డాక్టరు..డా.యామిని ప్రియ అమినాబాద్ పంచాయితీ ఏ. వనకరాయి గ్రామంలో బుధవారం ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమం జరుగుతుందని జడ్డంగి పి.హెచ్.సి డా.యామిని ప్రియ తెలిపారు.

## తాగునీటి పథకాలను వేగంగా పూర్తి చేయండి: కలెక్టర్ దినేష్ కుమార్

పాడేరు,అక్టోబర్22,ప్రభాతవార్త



జల్ జీవన్ మిషన్ పథకంలో మంజూరు చేసిన తాగునీటి పథకాలను త్వరతగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్ ఆదేశించారు. తాగునీటి పథకాల నిర్మాణాలకు ప్రభుత్వం నిధులు విడుదల చేస్తోందని చెప్పారు. నిర్దేశించిన గడువులోగా పథకాలను పూర్తి చేయాలని స్పష్టం చేసారు. మంగళవారం కలెక్టరేట్ వీసి హాలు నుండి 22 మండలాల గ్రామీణ నీటి సరఫరా విభాగం, డి ఆర్ డి ఎ, విద్యాశాఖ, పంచాయతీ రాజ్, నైపుణాభివృద్ధి సంస్థ, డిజాబిల్డ్ వెల్ఫేర్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ తాగునీటి పథకాలను విధిగా క్లోరినేషన్ చేయాలని సూచించారు. తాగునీటి పథకాలు క్లోరినేషన్పై ముఖ్యమంత్రి దృష్టి సారిస్తున్నారని అన్నారు. మంచినీటి ట్యాంకులను ప్రతీ 15 రోజులకు ఒక సారి శుభ్రం చేయాలని చెప్పారు. ట్యాంకుల నిర్వహణపై రిజిష్టర్లు నిర్వహించాలని అన్నారు. జిల్లాలో 44 మొబైల్ ఆధార్ కిట్లు ఉన్నాయని ఈనెల 25 వరకు ఆధార్ క్యాంపులు నిర్వహిస్తారని అన్నారు. దగ్గరలోని సచివాలయంలో ఆధార్ క్యాంపుల నిర్వహణపై ప్రచార కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను చైతన్యవంతం చేయాలని ఆదేశించారు. స్వయం సహాయక సంఘాలకు నిర్దేశించిన బ్యాంకు లింకేజీ లక్ష్యాలను ఈనెలాఖరు నాటికి పూర్తి చేయాలని అన్నారు. స్వయం సహాయ సంఘాలు బ్యాంకు నుండి తీసుకున్న రుణాలు సకాలంలో తిరిగి చెల్లించే విధంగా ఎంపిడి ఓలు, ఎంపి ఎంలు దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. మండలంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను సర్దుబాటు చేయాలని ?? ఓలకు సూచించారు. టీచర్ లేరనే మాట వినబడకూడదన్నారు. విద్యా ప్రమాణాలు మెరుగుపడాలని చెప్పారు. ఉపాధ్యాయుల అటెండెన్సుపై దృష్టి పెట్టాలని విద్యార్థుల పఠనా సామర్థ్యాలు పెరగాలని కథలు చెబితే వినని అన్నారు. ప్రతీ నియోజక వర్గం లో స్కిల్ హబ్లు ఉన్నాయని చెప్పారు. ఇంటింటికి వెళ్లి స్కిల్ సర్వే నిర్వహించాలని చెప్పారు. రంపచోడవరం, పాడేరు కేంద్రాలలో యువతకు నైపుణ్య శిక్షణ అందిస్తామన్నారు. జిల్లాలో ఎంత మంది దివ్యాంగులు ఉన్నారో గుర్తించి సదరం క్యాంపులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సదరం క్యాంపు ఏర్పాటు పై ప్రచార కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రధాన మంత్రి జన సురక్ష బీమా, ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకాలపై ప్రజలను చైతన్యవంతం చేయాలని సూచించారు. బీమా పథకాలు గిరిజనులకు ప్రయోజనం కల్పిస్తాయని ఎంపిడి ఓలు బీమా నమోదులు చేయించాలని స్పష్టం చేసారు. ఈ సమావేశంలో గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇ ఇ జవహర్ కుమార్, డి. ఆర్. డి. ఎ. పి.డి. వి.మురళి, జిల్లా పంచాయితీ అధికారి బి.లవరాజు, డివిజనల్ పంచాయితీ అధికారి పి. ఎస్. కుమార్, జిల్లా విద్యాశాఖాధికారి బ్రహ్మాజీరావు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి రోహిణి, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో శానిటేషన్ పనులు వేగవంతం చేయండి: ఎండిఓ "దెందుకూరి"

నక్కపల్లి, అక్టోబర్ 22, ప్రభాతవార్త



మండలంలోని గ్రామాల్లో ఎటువంటి సీజనల్ వ్యాధులు సంభవించకుండా శానిటేషన్ పనులను పూర్తి చేయాలని ఎండిఓ దెందుకూరి సీతారామ రాజు సూచించారు. మంగళవారం ఇన్చార్జి ఈవోపీఆర్డీ శ్రీనివాసరావు అధ్యక్షతన మండల స్థాయి కార్యదర్శులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రతి గ్రామంలో శానిటేషన్, క్లోరినేషన్ పనులు తక్షణమే చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పలువురు కార్యదర్శులు నర్సింగరావు ఉన్నారు.

## అర్హులైన వారికి పరిహారం అందజేయాలి : ఆర్డీవోకి వినతి

నక్కపల్లి, అక్టోబర్ 22, ప్రభాతవార్త



ఏపీఐఐసీ భూసేకరణలో భాగంగా భూములు కోల్పోయిన రైతులకు పూర్తిస్థాయిలో పరిహారం అందజేయాలని ఆ తర్వాతే ఏ పనులైనా చేపట్టాలని రాష్ట్ర మాజీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీ సం రామకృష్ణ ఆధ్వర్యంలో సర్పంచ్ తల్లా భార్గవ్, ఎంపీటీసీ గంట తిరుపతిరావు, అప్పలస్వామి తో పాటు పలు రైతులు ఆర్డీవో వివి రమణకు వినతి పత్రం అందజేశారు. జిల్లా కలెక్టర్కు విన్నవిస్తానని ఆర్డీఓ రైతులకు చెప్పారు.

## పరిహారం చెల్లింపులపై ఆర్డీవోకు విన్నవించిన "కొప్పిశెట్టి"

నక్కపల్లి, అక్టోబర్ 22, ప్రభాతవార్త



ఏపీఐఐసీ భూసేకరణలో భాగంగా అమలాపురం చందనాడ ప్రాంత రైతులకు పూర్తిస్థాయిలో న్యాయం చేయాలని ఆర్డీవో వివి రమణకు టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ కోరారు. ఈ ప్రాంతానికి చెందిన రైతులు ప్రతినిధులు గంట నరసింగరావు, పెద్దపూడి శంకర్రావు, పెదపూడి శ్రీను, పెద్ద గోవిందు లతో కలిసి ఆర్డీఓను కలిశారు. భూసేకరణలో భాగంగా గ్రామకంఠం రాస్తా వాటితో పాటు అర్హత గలిగిన ప్రతి ఒక్కరికి పరిహారం అందజేయాలని కోరారు. కట్ ఆఫ్ డేట్ పెంచాలని ఆర్డీవోకు విన్నవించుకున్నారు.

## భారత ఆదివాసీ పోరాట యోధుడు కొమరం భీమ్ కు అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం ఘన నివాళి

పాడేరు, అక్టోబర్22, ప్రభాతవార్త



ఆదివాసీల స్వయం పాలన... జల్..జంగిల్... జమీన్ పై ఆదివాసులకే సర్వాధికారాలు.. ఆదివాసీ స్వరాజ్య స్థాపన కోసం.... నైజాం పాలకులతో బ్రిటిష్ సామ్రాజ్యంతో జడుపెరుగని యుద్ధాన్ని నడిపించిన వీరుడు.. జోడెన్ ఘాట్ కొండల్లో అమరుడైన భారత ఆదివాసీ పోరాట యోధుడు కొమరం భీం 123 జయంతి సందర్భంగా మంగళవారం ఆ ఆదివాసీ వీరుడికి జోహార్లు! ఆ మహనీయుని ఆశయాలను కొనసాగిద్దాం అంటూ..అల్లూరి సీతారామ రాజు జిల్లా అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం శాఖ ఆ అధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు కొమరం భీమ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ముఖీ శేషాద్రి, ప్రధాన కార్యదర్శి బోయపల్లి సింహాచలం, అసోసియేట్ అధ్యక్షులు మసాదా ఈశ్వరరావు, కోశాధికారి వంతల రామారావు, కార్యదర్శి సభ్యులు రంజాబు పాల్గొన్నారు.

## సమస్యలపై స్పందన - గ్రామాలలో పర్యటన

### గిరిజన గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తాం - జనసేన అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీర వెంకట్

గూడెంకొత్తవీధి అక్టోబర్ 22 ప్రభాతవార్త



మండలంలో గిరిజన మారుమూల ప్రాంతాలలో కనీస మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని జనసేన అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీర వెంకట్ అన్నారు. మంగళవారం మండలంలో పనసలొద్ది గ్రామస్తుల పిలుపుమేరకు కూటమి నాయకులతో గ్రామంలో పర్యటన చేశారు.గ్రామంలో నెలకొన్న త్రాగునీటి డ్రైనేజీ అంగన్వాడి పెన్షన్ ఇతర సమస్యల గురించి గ్రామస్తులు కూటమి నాయకులకు క్షుణ్ణంగా వివరించారు.గత వైకాపా ప్రభుత్వ హయాంలో తమ గ్రామం అభివృద్ధికి నోచుకోలేదని రహదారి సౌకర్యం లేని కారణంగా అత్యవసర అనారోగ్య పరిస్థితులలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామని కనీస పాఠశాల భవనం లేకపోవడంతో మూడు కిలోమీటర్లు కాలినడకన వెళ్లి చదువుకోవలసిన దుస్థితి తమ పిల్లలకు నెలకొందని కనీస మౌలిక సదుపాయాలు నోచుకోక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామస్తులు వాపోయారు. తమ ప్రభుత్వ హాయంలోనైనా న్యాయం జరుగుతుందనే నమ్మకంతో కూటమి నాయకులకు పిలుపునిచ్చామని గ్రామస్తులు తెలిపారు. సమస్యలు విన్న కూటమి నాయకులు మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న పరిస్థితులను పరిష్కరించే దిశగా కృషి చేస్తామని ఎవరు అధైర్య పడొద్దన్నారు ధైర్యాన్ని కలిపించారు.తమ ప్రభుత్వంపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయమని ప్రజలకు సంక్షేమం అభివృద్ధి అందించడమే కూటమి ప్రభుత్వ ఉద్దేశ్యమన్నారు. గ్రామాలలో స్వయంగా పర్యటన చేస్తుంటే ఏమాత్రం అభివృద్ధి జరిగిందో స్పష్టంగా కనిపిస్తుందని వైకాపా ప్రభుత్వ పాలనకు ప్రజలు బలయ్యారని అభివృద్ధికి నోచుకోకు ఇబ్బందులు ఎదుర్కొన్న పరిస్థితులను ప్రత్యక్షంగా చూస్తున్నామని అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీర వెంకట్ అన్నారు. మండలంలో గ్రామాల్లో సమస్యలు విరయతాండవం చేస్తున్నాయని గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యపడుతుందని గ్రామాల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని పరిష్కారం దిశగా చర్యలు చేపడతామని అన్నారు. సోషల్ మీడియా ఐటీ ఇంచార్జ్ కొయ్యం ఇమాన్యుయల్, మండల కన్వీనర్ గడుతూరి పరమేశ్వరరావు, యూత్ అధ్యక్షులు పాంగి చంటిబాబు, వంతల నాయుడు, జనసేన యువ నాయకులు ఎమ్మెల్యే ఏసుబాబు, మాతే శివ పాల్గొన్నారు.

## బంగారంపేట కాలువకు మోక్షం..

### నిధులు మంజూరు కృషిచేసిన మాజీ జడ్పిటిసి తారక వేణుగోపాల్

గొలుగొండ అక్టోబర్ 22, ప్రభాతవార్త



ఎన్నో ఏళ్లకు బంగారంపేట సాగునీటి కాలువకు మరమ్మత్తులు లేక ఇబ్బందులు పడుతున్న రైతాంగానికి నెట్టకేలకు మాజీ జెడ్పిటిసి చిటికెల తారక వేణుగోపాల్ నిధులు మంజూరు చేయించారు. స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు దృష్టికి కాలవ సమస్యను తీసుకెళ్లి రూ.2లక్షలు మంజూరు చేయించినట్లు తెలిపారు. కాలవ గేట్లు పూర్తిగా శిథిలం అవడంతో ఆయికట్టు నీరు అందక పాత కృష్ణా దేవి పేట, ఏ ఎల్ పురం, నాగాపురం, కొంగ సింగి గ్రామాల రైతులు ఇబ్బందులు పడుతూ వస్తున్నారు. ఈ గ్రామాల పంట పొలాలకు జీవనాధారమైన బంగారుపేట కాలువ పూర్తిగా శిథిలావస్థకు గురు అయినది. గత ప్రభుత్వం హయాంలో రైతులు పోరాడినప్పటికీ వైసిపి ప్రభుత్వం పట్టించుకోలేదు. కూటం ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మాజీ జెడ్పిటిసి చిటికెల తారక వేణుగోపాల్ బంగారు పేట కాలువ సమస్యను స్పీకర్ అయ్యన్నపాత్రుడు దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి రెండు లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా బంగారు పేట కాలువను పూర్వ యధాస్థితిగా సిద్ధం చేయాలని ఇరిగేషన్ శాఖ వారికి స్పీకర్ అయ్యన్న ఆదేశించారు. వెంటనే ఇరిగేషన్ శాఖ జేఈ రుత్తల రవి కిరణ్ మరియు మాజీ జెడ్పిటిసి చిటికెల తారక వేణుగోపాల్ బంగారు పేట కాలవను పరిశీలించి ప్రణాళికను స్పీకర్ అయ్యన్న కు అందజేశారు. బంగారు పేట కాలువ సమస్య తెలిసిన వెంటనే స్పందించి రూ.2 లక్షలు మంజూరు చేసిన స్పీకర్ అయ్యన్నపాత్రుడుకు రైతాంగం హర్షం వ్యక్త పరుస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

## గుమ్మిరేవుల, దుప్పులవాడ గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

### పంట తెగుళ్లపై రైతులు అప్రమత్తంగా ఉండాలి.. సలహా సూచనలకు వ్యవసాయ సిబ్బందికి సంప్రదించండి :ఏవో మధుసూదన్ రావు

గూడెంకొత్తవీధి అక్టోబర్ 22 ప్రభాతవార్త



పంట తెగుళ్లపై రైతులు అప్రమత్తంగా ఉండాలని సలహా సూచనలకు వ్యవసాయ సిబ్బందిని సంప్రదించాలని మండల వ్యవసాయ శాఖ అధికారి మధుసూదన్ రావు అన్నారు.మంగళవారం గుమ్మిరేవుల, దుప్పులవాడలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. రైతులతో మాట్లాడుతూ సేంద్రియ ఎరువుల వాడకంతో పంట అధిక దిగుబడికి అధిక అవకాశాలుంటాయన్నారు. సేంద్రీయ ఎరువుల వాడకం పెంచాలని రైతులకు సూచించారు. వరి,రాగులు,రాజ్మా ఇతర పంటల సాగులపై మెలుకువలపై అవగాహన కల్పించారు.ప్రభుత్వం సబ్సిడీతో ఇస్తున్న వ్యవసాయ యంత్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులు పంటలపై సకాలంలో పిచికారి ఏ సమయంలో ఏఏ మందులు వాడాలనే అంశాలపై శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కల్పించారు.పంటలు తెగుళ్ల బారిన పడకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. పంటలకు తెగుళ్లు సోకిన వెంటనే వ్యవసాయశాఖను సంప్రదించి మెలకువలు పాటించాలని సూచించారు. పంట పొలాలను సందర్శించి పరిశీలించారు. ఆర్ఎఆర్ఎస్ శాస్త్రవేత్త వెంకటేష్, పంచాయితీ సర్పంచులు, కూటమి నాయకులు, సచివాలయ వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## మెగా డి.ఎస్.సికి ముందే ప్రభుత్వం జీఓ నెం.3.ని పునరుద్ధరించాలి

వి.ఆర్.పురం, అక్టోబర్ 22, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ప్రకటించనున్న మెగా డి.ఎస్.సి ప్రకటనకు ముందే జిఒ నెంబర్ 3.ని పునరుద్ధరించాలని, ఆదివాసీ గిరిజన నిరుద్యోగ యువత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం కిష్టారం గ్రామంలో ఆదివాసీ గిరిజన నిరుద్యోగ యువత ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. సమావేశంలో గిరిజన ప్రజా ప్రతినిధులు, ఆదివాసీ యువకులు, నిరుద్యోగులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రముఖులు, మేధావులు, ఉపాధ్యాయులు, ఆదివాసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా పలువురు మాట్లాడారు. అరకు బహిరంగ సభలో సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీ ప్రకారం జిఒ నెంబర్ 3.ని పునరుద్ధరణ చేయాలన్నారు. రాష్ట్రం మొత్తం రిజర్వేషన్లు అమలు చేసినట్లుగా 5.వ షెడ్యూల్ ఏరియాలో అమలు చేయాలన్నారు. అప్పుడే ఏజన్సిలోని ఆదివాసీ నిరుద్యోగులకు అన్యాయం జరుగుతుందన్నారు. ఇది కేవలం నిరుద్యోగ యువత సమస్య కాదని, ఇది జాతి సమస్యని వారు గుర్తు చేశారు. రానున్న రోజుల్లో నిర్వహించే ఉద్యమాలకు ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉండాలని వారు కోరారు. ఇందులో భాగంగా ఈ నెల 28.వ తేదీన ఏజెన్సీలోని అన్ని రెవెన్యూ కార్యాలయాల ముట్టడి కార్యక్రమాన్ని, 30.వ తేదీన చింతూరు ఐటిడిఏ కార్యాలయంలో ముందు నిర్వహించే ధర్నాలో నిరుద్యోగ యువత పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. సమావేశంలో భవిష్యత్ కార్యాచరణను రూపొందించారు. కార్యక్రమంలో నిరుద్యోగులు సోడే. చందు, పులి.అశోక్, కారం.జయరాజ్, గౌతమ్ కుమార్, విశ్వంత్ కుమార్, దుర్గాప్రసాద్, ఆదిత్య, బాబీ, కన్నారావు, శివకుమార్, రాజేష్, ముత్యాల రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ఆధార్ కేంద్రాల పరిశీలన

### ఆధార్ అప్డేట్ జిల్లా మార్పిడి తప్పనిసరి : ఎంపీడీవో ఉమామహేశ్వరరావు

గూడెంకొత్తవీధి అక్టోబర్ 22 ప్రభాతవార్త



మండలంలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఆధార్ క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు అన్నారు. మంగళవారం జీకేవీధి రింతాడ కేంద్రాలుగా నిర్వహిస్తున్న ప్రత్యేక ఆధార్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. ప్రజలకు అసౌకర్యం లేకుండా అప్డేట్ చేసి మార్పులు చేర్పులు సక్రమంగా చేయాలని ఆధార్ ఆపరేటర్లకు సూచించారు. మండలంలో జిల్లాలు మార్పిడి కానీ ఆధార్ కార్డులు అనేకం ఉన్నాయని జిల్లాల మార్పిడి తప్పనిసరిగా చేసుకోవాలన్నారు. ప్రత్యేక ఆధార్ క్యాంపుల నిర్వహణకు ప్రజలు ప్రజాప్రతినిధులు సహకరించాలన్నారు. అనంతరం రింతాడ పంచాయతీ నూతిబంధ గ్రామంలో నీటి కుళాయిల శుభ్రతను పరిశీలించారు. ఎప్పటికప్పుడు వాటర్ ట్యాంకులు శుభ్రం చేయాలని గ్రామాలలో సానిటైజేషన్ చేస్తూ పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి పాపారావు, కార్యదర్శి అరుణ్ కుమార్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రింతాడలో కొమరంభీం జయంతి వేడుకలు

### ఆదివాసి హక్కులపై అవగాహన అవసరం : రింతాడ ఉపసర్పంచ్ సోమేశ్ కుమార్

గూడెంకొత్తవీధి అక్టోబర్ 22 ప్రభాతవార్త



ఆదివాసి హక్కులపై అవగాహన ఎంతో అవసరని రింతాడ ఉపసర్పంచ్ మడపల సోమేశ్ కుమార్ అన్నారు. మంగళవారం రింతాడ పంచాయితీ సచివాలయంలో కొమరం భీం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కొమరం భీంని పురస్కరించుకుని ఆయన త్యాగానికి స్మరించుకుంటూ ప్రజల సమక్షంలో జయంతి వేడుకలు జరుపుకుంటూ తన పోరాటాన్ని ప్రజలకు వివరిస్తూ నేటి ఆదివాసిలకు రాజ్యాంగబద్ధంగా కల్పించిన హక్కులు, చట్టాలు ప్రజలకు వివరించిన రింతాడ ఉపసర్పంచ్ మడపల సోమేశ్ కుమార్.ఆదివాసి హక్కులు చట్టాలు అవగాహన ప్రతి ఒక్కరు కలిగి ఉండి వాటి అమలుకై కాపాడుకునేందుకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొబ్బిలి లక్ష్మి,పంచాయతీ కార్యదర్శి అరుణ్,వార్డ్ సభ్యులు సాగిన జోగి పడాల్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టరు 6500 ఎందుకు వసూలు చేస్తున్నారో చెప్పండి..

### నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్

నర్సీపట్నం, అక్టోబర్ 22,ప్రభాతవార్త



ట్రాక్టర్ ఇసుకు రూ.6500లు ఎందుకు వసూలు చేస్తున్నారని నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ప్రశ్నించారు. మంగళవారం ఆయన మీడియాకు ఒక వీడియోను విడుదల చేశారు. నర్సీపట్నంలో 48వేల టన్నుల దొంగ ఇసుక దొరికిందని, తానే పట్టుకున్నానని, కేసు పెట్టగా దొంగ దొరికితే రూ.18కోట్లు ఫైన్ వేశారని స్పీకర్ చింతకరాయల అయ్యన్నపాత్రుడు అంటున్నారని, అలాంటి దొంగ ఇసుకకు డబ్బులు ఎందుకు వసూలు చేస్తున్నారో చెప్పాలన్నారు. ఇసుకను ట్రాన్స్ పోర్టుతో సంబంధం లేకుండా ఆ కాంట్రాక్టరే ఇక్కడకు తీసుకువచ్చారన్నారు. మరీ ఎందుకు మీరు డబ్బులు వసూలు చేస్తున్నారో చెప్పాలన్నారు. తాను మాజీ ఎమ్మెల్యేనని, ప్రజల తీర్పును మేము గౌరవిస్తామన్నారు. జగన్ ప్రభుత్వంలో అందరికి పార్టీలకు అతీతంగా ఎన్నో సంక్షేమ పథకాలు అందజేశారన్నారు. అయినా కూటమి హామీలు బాగున్నాయనే అత్యాశతో ప్రజలు ఓట్లేసి గెలిపించారని, రానున్న రోజుల్లో ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయన్నారు. తనకు నమస్కారం పెట్టాల్సి వస్తుందనే జగన్ అసెంబ్లీకి రావడం లేదని అయ్యన్న అంటున్నారని, జగన్ నమస్కారం చెప్పేది అయ్యన్నకు కాదని స్పీకర్ కుర్చీకి అన్నారు. ఆ కుర్చీలో ఏవరు కూర్చున్న గౌరవించాల్సిన సమస్కారం అందరికి ఉంటుందన్నారు. తనను కోటవురట్ల మండలం నుంచి వచ్చారని అంటున్నారని, మీరు కూడా అల్లిపూడి నుంచి వచ్చిన విషయాన్ని తెలుసుకోవాలన్నారు. నర్సీపట్నంలో ఉన్నవేల టన్నుల ఇసుక గత ప్రభుత్వ హయాంలో వచ్చిందని, అన్ని చార్జీలు అప్పటి కాంట్రాక్టరే భరించారని, కానీ రూ.6500 లు వసూలు చేసి దోచుకుంటున్నారన్నారు.

## స్పీకర్ అయ్యన్నను కలిసిన సొసైటీ సైంటిస్ట్ పుస్తక రచయిత

నర్సీపట్నం, అక్టోబర్ 22,ప్రభాతవార్త



బుచ్చియ్యపేట మండలం ఎల్.సింగవరం గ్రామానికి చెందిన యువరచయిత కలవలపల్లి శ్రీనివాస్ ఇటీవల సొసైటీ సైంటిస్ట్ పుస్తకాన్ని రచించారు. ఈ మేరకు రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడును మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి సొసైటీ సైంటిస్ట్ పుస్తకాన్ని అందించి అందులో విషయాలను వివరించారు. చిన్న వయస్సులో ఇంత మంచి పుస్తకంను రచించడంపై స్పీకర్ శ్రీనివాసన్ను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ విశాఖపట్నం కృష్ణ కళాశాలకు చెందిన వాణిజ్య శాస్త్ర అధ్యాపకులు జీవీవీఎస్ వి.ప్రసాద్బాబు ఈ పుస్తకానికి ముందుబాటు రాశారన్నారు. పాఠకులకు ఒక్కో పుస్తకాన్ని రూ.200లకు అందిస్తున్నట్లు వివరించారు.

## నర్సీపట్నంలో జిల్లా స్థాయి వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్ పోటీలు

నర్సీపట్నం, అక్టోబర్ 22,ప్రభాతవార్త



స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్ పోటీలు ఆదివారం నర్సీపట్నం ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించారు. ఈ పోటీలలో వివిధ పాఠశాలల నుంచి విద్యార్థులు పాల్గొనడం జరిగింది. దీనిలో ముఖ్యంగా జిల్లా పరిషత్ రోలుగుంటపై స్కూల్ నుంచి ఆరుగురు విద్యార్థులు ఈ పోటీలకు హాజరు కాగా వీరిలో నలుగురు పతకాలు సాధించడం జరిగింది. అలాగే బి. స్నేహకు వెయిట్ లిఫ్టింగ్లో రజత పతకం, పవర్ లిఫ్టింగ్లో కాంస్య పథకం రాగా 61 కేజీ ల విభాగం వెయిట్ లిఫ్టింగ్లో పి.రామ్ చరణ్కి రజత పథకం, 49 కేజీల విభాగం వెయిట్ లిఫ్టింగ్లో సింహాద్రికి రజత పతకం, అరుణ్కి కాంస్య పతకాలు దక్కాయి. మొత్తంగా మూడు రజత, రెండు కాంస్య పతకాలు రోలుగుంట జిల్లా పరిషత్ హైస్కూల్కు రావడం గమనార్హం. మొదటిసారిగా రోలుగుంట జిల్లా పరిషత్ హైస్కూల్ నుంచి విద్యార్థులు వెయిట్ లిఫ్టింగ్లో ఇన్ని పతకాలు సాధించడంలో ఆంగ్ల ఉపాధ్యాయిని నాగజ్యోతి కృషి ఎంతో ఉంది. నాగజ్యోతి స్వయంగా ఎన్నో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించడమే కాకుండా తాను పనిచేస్తున్న పాఠశాల విద్యార్థులు కూడా ఆ స్థాయిలో ఎదగాలని తను సబ్జెక్ట్ పీరియడ్స్ను అదనంగా తన సొంత సమయాన్ని కేటాయించి విద్యార్థులకు ఈ వెయిట్ లిఫ్టింగ్ విభాగంలో ప్రత్యేక శిక్షణ తర్ఫీదును ఇస్తూ విద్యార్థుల్ని ఈ జిల్లా స్థాయి పోటీలకు ప్రప్రథమంగా తీసుకెళ్లి ఈ విజయం సాధించడం జరిగింది. ఉపాధ్యాయిని నాగజ్యోతి. మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు ఇతర సిబ్బంది సహకారంతో ఇదంతా సాధించగలిగానని తెలిపారు. వీరంతా ప్రతి విషయంలోనే తనని ప్రోత్సహిస్తూ ఉంటారని తెలిపారు. ఈ పథకాలు సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు ఉపాధ్యాయురాలు నాగజ్యోతిని అభినందించారు. తాను పోటీలకు వెళ్లడమే కాకుండా తన విద్యార్థులను కూడా ముందు ముందు ఇంకా రాష్ట్ర స్థాయి జాతీయ స్థాయి పోటీలు వరకు తీసుకెళ్లగలనని నమ్మకం ఉందని వాళ్ళని శారీరకంగా మానసికంగా దృఢంగా తయారు చేయగలనని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు.

## ఉచితంగా ఇసుకను అందించాలి

నర్సీపట్నం, అక్టోబర్ 22,ప్రభాతవార్త



నర్సీపట్నం స్టాక్ పాయింట్లో ఉన్న ఇసుకను ఉచితంగా అందించాలని జై భీమ్ రావ్ భారత్ పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు నేతల నాగేశ్వరరావు కోరారు. మంగళవారం ఆర్డీవో కార్యాలయ పరిపాలనాధికారికి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో తెచ్చి నిలవ చేసిన ఇసుక ఉచితంగా ఇవ్వడం మానేసి డబ్బులు తీసుకొని విక్రయించడం ఏంటని ప్రశ్నించారు. నిల్వ చేసిన ఇసుకకు గత ప్రభుత్వం ట్రాన్స్ పోర్టు నిమిత్తం డబ్బులు చెల్లించిందా లేదా, డబ్బులు ఎందుకు– తీసుకుంటున్నారు ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. కూటమి ప్రభుత్వం ఇసుక ఉచితంగా ఇస్తామని చెప్పి ఒక టన్నుకు 1165 రూపాయలు అంటున్నారని, అటువంటప్పుడు ఇసుక ఉచితం ఎలా అవుతుందన్నారు. గత ప్రభుత్వం ఇసుక డబ్బులకి విక్రయించారని కూటమి ప్రభు త్వం చెప్పి కూటమి ప్రభుత్వం కూడా అదే చేయడం ఏంటన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల మేని ఫెస్టిలో ఇసుక ఉచితంగా ఇస్తామని ప్రకటించిన ప్రకారం గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఇసుక ఉచితంగా ఇచ్చి మాట నిలబెట్టుకోవాలని, ఉచితముగా ఇసుక ఇచ్చి సమర్ధవంతంగా ఉచితంగా ఇసుక పథకం పూర్తిగా అమలు చేయాలన్నారు. ఈ విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, ఐటీశాఖ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్కు, జిల్లా కలెక్టర్లకు లేఖలను పంపడం జరిగిందన్నారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీ ప్రకారం ఇసుకను ఉ చితంగా అందజేయాలని కోరారు.

## స్పీకర్ అయ్యన్నను మర్యాదపూర్వకంగా కలిసిన సీఐ గోవిందరావు

నర్సీపట్నం, అక్టోబర్ 22,ప్రభాతవార్త



నర్సీపట్నం పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ గోవిందరావు, ఇటీవల తమ కొత్త బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో, మంగళవారం గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడుని వారి క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంలో, స్పీకర్ నర్సీపట్నం పట్టణంలోని ట్రాఫిక్ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరాన్ని సిఐ గోవిందరావుకి సూచించారు.అదేవిధంగా, గంజాయి సరఫరాపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో ఎలాంటి రాజీ లేకుండా కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని స్పష్టంగా చెప్పారు.

## ఎంఆర్పిఎస్, ఎంఎస్పి, ఎంఇఎఫ్ ఇతర అనుబంధ సంఘాల సమావేశం జయప్రదం చేయండి

నర్సీపట్నం, అక్టోబర్ 22,ప్రభాతవార్త



ఎంఆర్పిఎస్,ఎంఎస్పి,ఎంఇఎఫ్ ఇతర అనుబంధ సంఘాల విశ్రుత స్థాయి అనకాపల్లి జిల్లా సమావేశం జయప్రదం చేయండి తేది:27/10/ 2024 అనగా ఆదివారం సాయంత్రం 4గంటలకు అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజక వర్గం కేంద్రంలో (ఎన్జిఓ కమ్యూనిటీ భవనము నందు) జరుగును ఈ సభకు ముఖ్య అతిథిలుగా ఎంఆర్పిఎస్ జాతీయ అధ్యక్షులు డా.మున్నంగి నాగరాజు ఎంఇఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు మల్లెపూడి సత్యనారాయణ ఎంఆర్పిఎస్, ఎంఎస్పి ఉత్తర కోస్తా జిల్లాల ఇన్చార్జి ముమ్మిడవరపు చిన సుబ్బారావు ఉత్తర ఆంధ్ర ఎంఆర్పిఎస్, ఎంఎస్పి ఇన్చార్జి తోత్తర మూడి శ్రీనువాసరావు,ఎంఇఎఫ్ సీనియర్ నాయకులు సాధూరావు మాదిగ,ఎంఇఎఫ్ ఉత్తర ఆంధ్ర నాయకులు పెట్ల వెంకటరమణ తదితర నాయకులు పాల్గొన్నచున్నారు. ఎంఎస్పి నర్సీపట్నం నియోజకవర్గం ఇంచార్జి మారెడిపూడి సతీష్ మాదిగ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పాల్గొన్న ఎంఆ ర్పిఎస్ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు ఎలకా మల్లిబాబు మాట్లాడుతూ జిల్లాలో అన్ని నీయెజకవర్గల నుండి ప్రతి మండలా గ్రామశాఖ నుండి విశ్రుతస్తాయ్ సమా వేశాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఎంఎస్పి అనకాపల్లి జిల్లా అధ్యక్షులు ఎలుసూరి గాటీలు ఎంఆర్పిఎస్ పాయకరావుపేట నియెజక వర్గ ఇన్చార్జి గంపల చినరాజు ఎంఆర్పిఎస్ నర్సీపట్నం నియోజకవర్గం కన్వీనర్ మారెడిపూడి లోకేష్ ఎంఇ ఎఫ్ నర్సీపట్నం పట్టణ నాయకులు మంజేటి లోవరాజు ఎంఆర్పిఎస్ పట్టణ నాయకులు మంజేటి ప్రసాద్, కూరాకుల రాజుబాబు ఎంఆర్పిఎస్ యువసేన నాయకులు కూరకుల నాగరాజు, కూరాకుల ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

## గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తులను పట్టుకున్న నర్సీపట్నం టౌన్ సిఐ గోవిందరావు

నర్సీపట్నం, అక్టోబర్ 22,ప్రభాతవార్త:



చింతపల్లి ఏజెన్సీ నుండి గంజాయి రవాణా చేస్తున్న ముగ్గురు వ్యక్తులను పట్టుకొని 10 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నామని నర్సీపట్నం టౌన్ సిఐ గోవిందరావు తెలిపారు. డిగ్రీ కళాశాల వద్ద చింతపల్లి మండలానికి చెందిన తెడ్ల కుమారి, పెద్దయ్య మధుసూదన్ అనే భార్యాభర్తలతో పాటు కొర్ర అజయ్ కుమార్ అనే వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించినట్లు ఆయన పేర్కొన్నారు. గంజాయి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## ఆర్టీసీ కాంప్లెక్స్‌ల్లో బాలల హక్కుల పరిరక్షణకు ప్రాధాన్యతనియ్యండి

### రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు సీతారాం



అనకాపల్లి, అక్టోబర్ 22, ప్రభాతవార్త

జిల్లాలో ఉన్న అన్ని ఆర్టీసీ కాంప్లెక్స్‌ల్లో బాలల హక్కుల పరిరక్షణకు, వారి సంక్షేమానికి పెద్ద పీట వేయాల్సిందేనని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం సూచించారు. మంగళవారం అనకాపల్లి జిల్లా పర్యటనలో ఉన్న సీతారాం మొదటిగా అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ను కలెక్టరేట్‌లోని ఛాంబర్లో అనకాపల్లి జిల్లా రెవెన్యూ డివిజనల్ అధికారి షేక్ ఆయిషాతో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలోని బాలల హక్కుల పరిరక్షణకై కమిషన్ తీసుకుంటున్న చర్యలను వివరించారు. అదేవిధంగా జిల్లా యంత్రాంగం చేపట్టాల్సిన చర్యలు కోసం చర్చించారు. తదుపరి పట్టణ ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో గల రీజినల్ మేనేజర్ కార్యాలయంలో జిల్లా ప్రజా రవాణా అధికారి కె.పద్మావతి నేతృత్వంలో జిల్లాలో గల వివిధ ఆర్టీసీ డిపోల మేనేజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో సీతారాం మాట్లాడుతూ సుప్రీం కోర్టు నిబంధనలు అనుసరించి జిల్లాలో ఇప్పటి వరకు ఎన్ని బస్ కాంప్లెక్స్‌ల్లో తల్లిపాలు కేంద్రాలు ఏర్పాటు చేశారు, ఎక్కడెక్కడ ఏర్పాటు చేశారో వివరాలపై ఆరా తీశారు. ప్రతీ రోజూ జిల్లా ప్రధాన కాంప్లెక్స్ నుండి ఎంత మంది ప్రయాణీకులు రాకపోకలు సాగిస్తారు, జిల్లాలో ఎంత మంది విద్యార్థులు బస్‌పాస్‌లు వినియోగిస్తున్నారు. వారిలో బాలురు, బాలికలు ఎంత మంది ఉన్నారు, సంభందిత లెక్కలుపై రికార్డులు సమర్పించాలని సూచించారు. అలాగే కాంప్లెక్స్‌ల్లోనూ, పరిసర ప్రాంతాల్లో బాల కార్మిక వ్యవస్థ లేకుండా యాజమాన్యం తీసుకుంటున్న చర్యలపై రికార్డులు ఏమైనా ఉన్నాయా, జిల్లా ప్రధాన బస్ కాంప్లెక్స్ ఆవరణలో స్త్రీ, శిశు, సంక్షేమ శాఖ సమన్వయంతో బాలల హక్కులు, వారి సంక్షేమానికి సంబంధిత ప్రచార హోర్డింగ్‌లు, అతికించిన వాల్ పోస్టర్లు వివరాలు, వాటిని ఎక్కడెక్కడ అమర్చారో ఆయా వివరాలపై అడిగి తెలుసుకున్నారు. వివిధ డిపోల పరిధిలో విద్యార్థులకు సరిపడినన్ని బస్‌లు నడుపుతున్నారా, ఇంకా కొత్తవి సమకూర్చాలని జిల్లా వ్యాప్తంగా అందిన విజ్ఞప్తులు ఎన్ని, పరిష్కరించినవి, పరిష్కరించాల్సినవి ఎన్ని అన్నదానిపై పూర్తి వివరాలు కమిషన్‌కు సమర్పించాలని ఆదేశాలు జారీ చేశారు. గంజాయితో పాటు ఇతర మాదక ద్రవ్యాల అక్రమ రవాణా జరగకుండా డ్రైవర్లు, కండక్టర్లుకు ఎటువంటి అవగాహన కార్యక్రమాలు ఇంతవరకు చేపట్టారో ఆయా వివరాలను గురించి అడిగి తెలుసుకున్నారు. సీతారాం మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాలు, నియమ నిబంధనలు అనుసరించి ఆర్టీసీ యాజమాన్యం బస్ కాంప్లెక్స్ ల్లో వీలైనన్ని తల్లులు పాలు పట్టే కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలోని స్త్రీ, శిశు సంక్షేమశాఖ ఇతర శాఖల సమన్వయంతో విరివిగా ప్రచార, ప్రసార సాధనాలు వినియోగంలోకి తీసుకొని శత శాతం బాలల హక్కుల పరిరక్షణ జిల్లాగా అనకాపల్లిని తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. బాలల హక్కుల పరిరక్షణలో భాగంగా విద్యార్థుల కోసం అవసరమైన స్కూల్ బస్‌లు ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లా ఐ.సి.డి.ఎస్.ప్రోజెక్ట్ డైరెక్టర్ కే.అనంత లక్ష్మి మాట్లాడుతూ ఆర్టీసీ అధికారుల సమన్వయం, సహాయ సహకారాలతో బాలల హక్కుల పరిరక్షణకు చేయి, చేయి కలిపి చక్కని ఫలితాలు సాధిస్తామని అన్నారు. జిల్లా ప్రజా రవాణా శాఖాధికారి కె.పద్మావతి మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాలు, సూచనలు అనుసరించి జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని డిపోల్లో విరివిగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహణతో పాటు, తమ పరిధిలో లేని అంశాలను రాష్ట్ర ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కార దిశగా ప్రణాళికతో అడుగులు వేస్తామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా బాలల సంరక్షణాధికారి ఎం.రమేష్, ఆర్టీసీ అధికారులు రవిచంద్ర, వి.త్రిమూర్తులు, ఏ.సి. డి.పి.ఓ.పి.ప్రభావతి, పి.ఓ.ఎన్.ఐ.సి కే.ఎల్.మనోహర్, పి.ఓ.ఐ.సి.పి.లక్ష్మి,అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 45 ఏళ్లు పైబడిన మహిళలు రొమ్ము క్యాన్సర్ రోగ నిర్ధారణ పరీక్ష చేయించుకోవాలి..

### రొమ్ము క్యాన్సర్ వైద్య శిబిరానికి విశేష స్పందన : విమ్స్ డైరెక్టర్ డా.కే రాంబాబు

విశాఖపట్నం/ఆరిలోవ, అక్టోబర్ 22, ప్రభాతవార్త



దేశంలో పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో రొమ్ము క్యాన్సర్ కేసులు గణనీయంగా పెరుగుతున్నాయని వాటిని నియంత్రించేందుకు ముందస్తుగా వైద్య పరీక్షలు చేసుకోవాలని విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ డైరెక్టర్ డా.కే. రాంబాబు తెలిపారు. రొమ్ము క్యాన్సర్ అవగాహన నెల సందర్భంగా మంగళవారం విమ్స్ ఆసుపత్రి నందు ఉచిత రొమ్ము క్యాన్సర్ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని ప్రారంభించిన డైరెక్టర్ రాంబాబు మాట్లాడుతూ భారతదేశంలో ప్రతి 28 మంది మహిళల్లో ఒకరు రొమ్ము క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నట్లు పలు పరిశోధనలో తేలింది అన్నారు. డిజిటల్ యుగం జీవనశైలిలో వేగవం తమైన మార్పులు కారణంగా ఈ రొమ్ము క్యాన్సర్ కేసులు గణనీయంగా పెరుగుతున్నాయన్నారు. రొమ్ము క్యాన్సర్ పై అవగాహన లేకపోవడం, భయం, సామాజిక అపోహలు, ఆర్థిక పరిస్థితులు రొమ్ము క్యాన్సర్ కేసులు పెరగడానికి కారణం అవుతున్నాయన్నారు. 12 సం.ల కంటే ముందే రజస్వల అయినవారు, పిల్లలు లేని మహిళలు, ఊబకాయమున్న మహిళలు, మద్యం, పొగాకు సేవించే వారికి రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఉన్నట్లు అధ్యయనాల్లో తేలింది అన్నారు. కాబట్టి రొమ్ము క్యాన్సర్ నియంత్రణ లో భాగంగా 45 ఏళ్లు నిండిన ప్రతి మహిళ డిజిటల్ మామోగ్రామ్ వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు.

### వైద్య శిబిరానికి విశేష స్పందన

విమ్స్ ఆసుపత్రి నందు నిర్వహించిన రొమ్ము క్యాన్సర్ పై ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. సుమారు 50 మంది మహిళలు వచ్చి వైద్య పరీక్షల ద్వారా తమకున్న అనుమానాలను నివృత్తం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆంకాలజీ వైద్యులు డాక్టర్ విద్యాసాగర్, డాక్టర్ భవానీలు మహిళలకు రొమ్ము క్యాన్సర్ పై అవగాహన కల్పించారు.

## ప్రకృతి వ్యవసాయంతో నాణ్యమైన ఉత్పత్తులు

ఆనందపురం అక్టోబర్ 22, ప్రభాతవార్త



ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పంటలను సాగు చేస్తే నాణ్యమైన ఉత్పత్తులు సాధించవచ్చని జిల్లా వ్యవసాయాధికారి కే.అప్పలస్వామి చెప్పారు. మండలంలోని పెద్దిపాలెం, గంభీరం గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పలస్వామి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం యొక్క అవశ్యకత, ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పంటలను పండించే విధానాలను రైతులకు తెలియజేశారు. వ్యవసాయ అధికారి సంధ్య రత్నప్రభ మాట్లాడుతూ రాగి పంటను వెదజల్లే పద్ధతిలో కాకుండా నాట్లు వేసే పద్ధతిలో వేసుకుంటే అధిక దిగుబడులు సాధించడంతో పాటు గిట్టుబాటు ధరలను పొందవచ్చని తెలిపారు. హెచ్ఈఓ శ్రీనాథ్ మాట్లాడుతూ కూరగాయల పంటల సస్యరక్షణ, హైబ్రిడ్ విత్తనాల పథకం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, రైతులు, అగ్రికల్చర్ అసిస్టెంట్ అహ్మద్ గౌస్ పాల్గొన్నారు.

## 'ఉల్లాస్'తో వయోజనులకు ప్రాథమిక విద్య

ఆనందపురం అక్టోబర్ 22, ప్రభాతవార్త



వయోజనులకు ప్రాథమిక విద్యను అందించడానికి ఉల్లాస్ (అండర్ స్టాండింగ్ ఆఫ్ లైఫ్ లాంగ్ లెర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ సొసైటీ) అనే పథకాన్ని అమలు పరచడానికి ప్రభుత్వం నిర్ణయించిందని ఎంఈవో డాక్టర్ జానకి చెప్పారు. ఆనందపురం వెలుగు కార్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2020 జాతీయ విద్యా విధానానికి అనుబంధంగా ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యాశాస్త్రం, జీవన, వృత్తి నైపుణ్యాలు, ప్రాథమిక విద్య నిరంతర విద్యను ప్రజలకు అందించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ పథకం లో 15 ఏళ్లు దాటిన వారికి ప్రాథమిక విద్య, సాంకేతిక విద్య అందించడానికి గ్రామాల్లో వివోఏలు 1652 మంది అభ్యాసకులను ఎంపిక చేస్తారని వారికి శిక్షణ ఇవ్వడానికి ప్రతి పది మందికి ఒక వలంటీర్ ని నియమిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వెలుగు కో-ఆర్డినేటర్ సత్యం నాయుడు, ఈవో పీఆర్డీ సత్యనారాయణ వెలుగు ఏపీఎం ఆదినారాయణ, ఐసిడిఎస్, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

## అధ్వానస్థితిలో తోకాడ స్మశాన వాటిక

గాజువాక,అక్టోబర్22,ప్రభాతవార్త



జీవీఎంసీ 71వ వార్డు ఆటోనగర్ ఇండస్ట్రియల్ ఏరియా పరిధి తోకాడ స్మశాన వాటిక అధ్వానస్థితికి చేరుకుంది. స్మశాన వాటికలో పిచ్చిమొక్కలు పెరిగి,విష సర్పాలు దర్శనమిస్తున్నాయని, దహన సంస్కారాలకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో మరణాలు సంభవిస్తే 70వ వార్డు చట్టివానిపాలెం స్మశాన వాటికకు తీసుకెళ్లి దహనసంస్కారాలు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని స్థానికులు వాపోతున్నారు. జీవీఎంసీ అధికారులు స్పందించి దహన సంస్కారాలు నిర్వహించే షెడ్డుతో పాటు ప్రహరీ గోడను నిర్మించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## మందు బాబులకు జరిమానా

ఆనందపురం అక్టోబర్ 22, ప్రభాతవార్త

మద్యం సేవించి వాహనాలు నడిపిన వారికి భీమిలి కోర్టు మంగళవారం జరిమానా విధించింది. ఆనందపురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల పోలీసులు నిర్వహించిన తనిఖీలలో మద్యం తాగి వాహనాలను నడిపుతూ 15 మంది పట్టుబడ్డారు. ఈ మేరకు వారిని భీమిలి కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి డి.సౌజన్య, ఒక్కొక్కరికి రూ.10,000 వేలు చొప్పున జరిమానా విధించారని ట్రాఫిక్ ఎస్ ఐ పాపారావు తెలిపారు.

## ఆరిలోవలో మహా అన్నదానం

### ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు

ఆరిలోవ, అక్టోబర్ 22, ప్రభాతవార్త



శ్రీ విజయదుర్గాదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు పురస్కరించుకొని స్థానిక 11వ వార్డ్ ఆరిలోవ టిఐసి పాయింట్ వద్ద మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా తూర్పు శాసనసభ్యులు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు హాజరై ఆయన చేతుల మీదుగా అన్నదానం కార్యక్రమం ప్రారంభించారు. అమ్మవారి ప్రసాదం స్వీకరించేందుకు భక్తులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు గాడి సత్యం, ఒమ్మి అప్పలరాజు, మగడ రాజారావు, ఆదాడ సన్యాసిరావు, చంటి, వెంకట్ పాల్గొన్నారు.

## లైఫ్ స్టైల్ కొత్త పండుగ సేకరణ

ఆరిలోవ, అక్టోబర్ 22, ప్రభాతవార్త

లైఫ్ స్టైల్ ఫేషన్ ఈ పండగ వాతావరణానికి తగ్గట్టు వినూత్నమైన ఫేషన్ ఆవిష్కరించిందని . కొత్త ఫాషన్ పండుగ క్షణాలకు సరికొత్త శైలి, అధునాతనతను తీసుకురావడానికి సెట్ చేయబడ్డాయని మీడియా ప్రతినిధి తెలిపారు. లైఫ్ స్టైల్ కొత్త పండగ కలెక్షన్‌లో ప్రతి ఒక్కరికీ ఏదో ఒకటి ఉన్నాయని సంప్రదాయ, చక్కని ఎథ్నిక్ దుస్తుల యొక్క కాలపరిమితి లేని ఆకర్షణ నుండి సమకాలీన పాశ్చాత్య శైలుల సొగసైన గ్లామర్ వరకు, ఈ కలెక్షన్ యొక్క సొగసు, చిక్ ను అప్రయత్నంగా జోడుస్తుందన్నారు. మహిళల పండుగ సేకరణ సంక్లిష్టమైన నమూనాలు, అధివాస్తవిక రంగులతో అలంకరించబడిన సొగసైన జాతి దుస్తుల ఎంపికల శ్రేణిని అందిస్తుందని, పురుషుల కలెక్షన్‌లో సంప్రదాయ క్లాసిక్‌తో ఆధునిక రుచిని అందించవచ్చని వివిధ రేంజ్‌ల కుర్తాలు జాకెట్ లను అందిస్తుందన్నారు. షాపర్‌లు ఈ పండగ సీజన్ లో వినూత్నమైన ఆఫర్స్‌ని కూడా పొందవచ్చన్నారు.

## రాష్ట్ర స్థాయి ఖో-ఖో పోటీలకు శిర్లపాలెం విద్యార్థులు

ఆనందపురం అక్టోబర్ 22, ప్రభాతవార్త



లంకెలపాలెం ఉన్నత పాఠశాలలో మంగళవారం జరిగిన ఖో-ఖో అండర్- 14 విభాగం పోటీలలో ముగ్గురు విద్యార్థు లు ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఎంపికైన శృతిక,హర్షిని, పవిత్రలు నవంబర్ 8 నుంచి 10 వరకు గుంటూరు జిల్లా కారంపూడిలో జరగబోయే రాష్ట స్థాయి పోటీలలో పాల్గొంటారని పాఠశాల పీడీ బి. సత్యం తెలిపారు. క్రీడాకారులను హెచ్ ఎం శారద, గ్రామ పెద్దలు అభినందించారు.

## ఆరిలోవ సీఐను మర్యాదపూర్వకంగా కలిసిన 13వ వార్డు తెదేపా నాయకులు



ఆరిలోవ, అక్టోబర్ 22, ప్రభాతవార్త

ఆరిలోవ పోలీస్ స్టేషన్ లో నూతన సీఐగా బాధ్యతలు చేపట్టిన హెచ్ మల్లేశ్వరరావును మంగళవారం స్థానిక 13వ వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు తురకపూడి బాలస్వామితో పాటు నెల్లి అప్పారావు, ఓశెట్టి గురుమూర్తి, తురకపూడి మోహన్ కృష్ణ, మువ్వల రవి వర్మ, ఘంటాన రమేష్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాల అందజేసి అభినందనలు తెలిపారు. ఆరిలోవలో గంజాయి, మద్యం సేవించిన మందు బాబుల ఆగడాలను అరికట్టాలని సీఐను కోరారు.

## శిథిలావస్థలో ఉన్న భవనాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే గణబాబు

గాజువాక,అక్టోబర్ 22,ప్రభాతవార్త



విశాఖ పశ్చిమ నియోజకవర్గం 59వ వార్డులో శిథిలావస్థలో ఉన్న 'బాల్యం' భవనాన్ని ఎమ్మెల్యే గణబాబు మంగళవారం పరిశీలించారు. భవనం పరిస్థితిని స్థానికులు ఎమ్మెల్యేకు వివరించారు. ఈ ప్రాంతంలో రిటైనింగ్ వాల్, డ్రైనేజీల పరిస్థితిని పరిశీలించారు. వీటి అభివృద్ధికి త్వరలోనే పనులు చేపడతామని అన్నారు. ఎమ్మెల్యే వెంట కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 22న జీవీఎంసీ కార్పొరేటర్ల అధ్యయన యాత్ర వివరాలు



(విశాఖపట్నం - ప్రభాత వార్త):

మహావిశాఖ నగరపాలక సంస్థ కార్పొరేటర్లు అక్టోబర్ 21న అధ్యయన యాత్రకు బయలుదేరి 22 బెంగళూరులో పలు ప్రాంతాలను సందర్శించడం జరిగిందని జీవీఎంసీ కార్యదర్శి బివి రమణ మంగళవారం రాత్రి బెంగళూరు నుండి తెలిపారు. కార్యదర్శి వివరిస్తూ మంగళవారం బెంగళూరు మున్సిపల్ కార్పొరేషన్ స్పెషల్ కమిషనరు శ్రీ సురాల్కర్ వికాస్ కిషోర్, ఐఏఎస్ వారిని గడిప్యూటీ మేయర్, ఫ్లోర్ లీడర్లు, కార్పొరేటర్స్ మొదటిగా స్పెషల్ కమిషనర్ వారిని సత్కరించడం జరిగిందని, ఈ అధ్యయనంలో బెంగళూరు మున్సిపల్ కార్పొరేషన్ యందు నిర్వహిస్తున్న సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, ఆస్తిపన్ను నిర్వహణ, పారిశుద్ధ్య నిర్వహణ, స్టార్మ్ వాటర్ మోనిటరింగ్ ప్రక్రియలో వారు తీసుకుంటున్న జాగ్రత్తలు, ప్రకృతి వైపరీత్యాలు వల్ల రాబోవు విపత్తులు నుండి ముందస్తు కార్యచరణ ప్రణాళిక గురించి తదుపరి అంశాలపై బెంగళూరు మున్సిపల్ కార్పొరేషన్ వారు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేయడం జరిగిందన్నారు. అలాగే జీవీఎంసీ తరఫున చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు అనగా పార్కులు, రోడ్లు, జంక్షన్ల అభివృద్ధి , సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్లు, క్లీనింగ్ మిషన్లు వాటి నిర్వహణ తదితర అంశాల్ని ప్రజెంటేషన్ ఇవ్వడం జరిగినదన్నారు. తదుపరి బి.బి.ఎం.పి ప్రైమరీ కలెక్షన్ పాయింట్ బెంగళూరు మున్సిపల్ కార్పొరేషన్ వారు ఫీల్డ్ విజిట్ కి తీసుకెళ్లడం జరిగినదని ,తడి - పొడి చెత్త వేరువేరుగా విభజించటం పొడి చెత్త ను అక్కడే ప్లాంట్లో వేరు చేసే విధంగా ప్రక్రియను వీక్షించడం ,అలాగే ప్లాస్టిక్ వేరు చేసే యంత్రాలను పరిశీలించడం, కంపెక్టర్ బిన్ను లోడింగ్ అన్లోడింగ్ విధానాన్ని పరిశీలించడం జరిగినదన్నారు. ఈ కార్యక్రమంలో మన జీవీఎంసీ కార్పొరేటర్లు ఫ్లోర్ లీడర్ అందరూ కూడా చురుగ్గా పాల్గొని చాలా విషయాలను అధ్యయనం చేయడం జరిగినదని కార్యదర్శి తెలిపారు..

## అనుమతి లేని కార్యక్రమాలకు భారత్ వికాష్ పరిషత్‌కు భాధ్యత లేదు

జగదాంబ,అక్టోబర్ 22, ప్రభాతవార్త

జాతీయ సామాజిక సాంస్కృతిక సేవా సంస్థ బారత్ వికాస్ పరిషత్ (బివిపి) జాతీయ స్థాయి, ప్రాంతీయ స్థాయి, విశాఖపట్నం ప్రాంత్‌స్థాయిలో ధ్రువీకరణ పత్రంతో అనుమతిని పొంది గత కొన్ని సంవత్సరాలుగా భారత్‌వికాస్‌పరిషత్ నియమనిబంధనలకు అనుగుణంగా పనిచేస్తున్న శాఖలు భారత్‌వికాష్ పరిషత్ విశాఖపట్నం శాఖ, మహిళా సభ్యులతో మాత్రమే ఏర్పాటు అయిన భారత్ వికాస్‌పరిషత్ ఝాన్సీ లక్ష్మీబాయి శాఖ సేవాకార్యక్ర మాలను చేపడుతున్నదని మీ దృష్టికి తీసుకొస్తున్నామని, అటువంటి వాటికి బివిపి భాధ్యతవహించదని తెలిపారు. విశాఖ ప్రాంత వాసులకు తెలియచేయడమేమనగా వేరొక పేరుతో కార్యక్రమాలు చేయడానికి బివిపి రాష్ట్ర కార్యవర్గం అనుమతిలేదని, అనుమతిలేని సంస్థ కార్యక్రమాలకు భారత్ వికాస్‌పరిషత్ విశాఖపట్నంశాఖ, విశాఖపట్నం ప్రాంత్‌కార్యవర్గం, దక్షిణ ప్రాంతీయ కార్యవర్గంభాధ్యతవహించదని దక్షిణ ప్రాంత పరిధి జనరల్ సెక్రటరీ ధూళిపాల పురుషోత్తమశాస్త్రి తెలిపారు.

## ఎమ్మెల్యేకు నాయిబ్రాహ్మణుల సంఘం కృతజ్ఞతలు



జగదాంబ,అక్టోబర్ 22, ప్రభాతవార్త

ప్రధానమంత్రి విశ్వకర్మ యువజన పథకం విశాఖ జిల్లాలోని నాయిబ్రాహ్మణులంతా విశాఖ పశ్చిమ నియోజక వర్గంలో ఉన్న ఇండస్ట్రియల్ యువజన నాయిబ్రాహ్మణ సేవా సంఘం కమిటి విశాఖజిల్లా అధ్యక్షులు నరవపైడిరాజు ఆద్వర్యంలో మంగళ వారం ఎమ్మెల్యే గణబాబును ఆయన కార్యాలయంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ ముఖ్యంగా జిల్లాలోనే కాకుండా నియోజకవర్గంలోని చేతివృత్తిదారులంతా ఈ పథకాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షుడు నరవపైడిరాజు మాట్లాడుతూ 12 వందలమంది ఈ పథకం ఉపయోగించుకుంటున్నారన్నారు. త్వరలోనే రుణాలు వచ్చే ఏర్పాటును ప్రభుత్వం చేస్తున్నందుకు సంతోషం వ్యక్తం చేసారు. చల్లపల్లి అప్పలరాజు మాట్లాడుతు ఎమ్మెల్యే గణబాబు మా చేతివృత్తిదారులను ప్రోత్సహిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ అధ్యక్షులు కిజంగిశ్రీనివాసరావు, పైడా శ్రీనివాసరావు, కందికొండ శ్రీనివాసరావు, పైడాడ శేషు మదుతూరి రమణ తదితరులు పాల్గొన్నారు.

## ధన త్రయోదశి సందర్భంగా అమెజాన్ డాట్‌ఇన్‌లో ప్రత్యేక స్టోర్

విశాఖపట్నం, అక్టోబర్ 22, ప్రభాతవార్త

ఈ ధనత్రయోదశికి సరికొత్త టెక గాడ్జెట్స్ ఆటోమొబైల్స్ గోల్డ్ పండుగ అవసరాలపై ఉత్తమమైన అవసరాలను కోరుకునే కస్టమర్ల కోసం సమగ్రమైన షాపింగ్ గమ్యస్థానాన్ని అమెజాన్ డాట్ ఇన్ అందిస్తోంది నూర శాతం స్టోర్ సాటిలేని ఎంపిక సౌకర్యం ద్వారా షిపింగ్ అనుభవాన్ని అందిస్తోంది అమెజాన్ డాట్ ఇన్ పై శామ్‌సంగ్ గా లక్ష్మీతో మద్దతు చేయబడి విడాతో సహా మద్దతు చేయబడిన ధంతేరస్ స్టోర్‌లో కొత్త ఎలక్ట్రిక్ స్కూటర్స్ ఆధునిక టెక్, ఎథ్నిక్ దుస్తులు గృహోపకరణాలలు శుభపదమైన డెకార్ సౌందర్య ఉత్పత్తులు గోల్డ్ సహా విస్తృత్తమైన కలక్షన్ ఉంది కస్టమర్లు యాపిల్ శామ్‌సంగ్ వన్‌ప్లస్ తనిష్క్ టైటాన్ బిబా, హాకిన్స్ గివా, ఓలా, ప్రత్యేకమైన డీల్స్‌ను అన్వేషించవచ్చు

## విశాఖలో ఫిల్మ్ ఫెస్టివల్ డిసెంబర్ 29న



విశాఖపట్నం, అక్టోబర్ 22, ప్రభాతవార్త

విశాఖలోరెండో సారి ఫిల్ మ్ ఫెస్టివల్ కార్యక్రమం డిసెంబర్ 29న డాబాగార్డెన్స్ దగ్గర ఉన్న అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం కళావేదికలో నిర్వహిస్తున్నట్లు ఇండియన్ ఫిల్మ్ మేకర్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు పులగం రామచంద్రారెడ్డి తెలిపారు. డాబాగార్డెన్స్ ప్రెస్ క్లబ్ లో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖలో డిసెంబర్ లో ఫిల్ మ్ ఫెస్టివల్ జరుగుతుందన్నారు. దేశ, విదేశాల నుంచి సినిమా ప్రముఖులు పాల్గొంటారని వెయ్యి సినిమాలు ప్రదర్శన జరుగుతుందన్నారు. పర్యాయకటక సినిమా రంగం అభివృద్ధిలో భాగంగా సనినీ రంగలో 24విభాగాలలో పనిచేస్తున్న కళాకారులకు ప్రోతా ్సహం కోసం ఫిల్మ్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఇప్పటివరకు 8ఫిల్మ్ ఫెస్టివల్స్ విజయవంతంగా నిర్వహించామన్నారు. జాతీయ అధ్యక్షుడు హెచ్ ఆర్ దిలీప్ కుమార్ మాట్లాడుతూ విశాఖలోరెండోసారి ఫిల్మ్ ఫెస్టివల్ నిర్వహించడం గర్వకారణం అన్నారు. ప్రముఖ నటులు దర్శకులు, సినీ రంగం పెద్దలతో విజేతలకు బహుమతి ప్రదానం చేస్తామనా ్నరు. ఏపీ మా అధ్యక్షుడు మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ మాట్లాడుతూ అసియాలో నే శరవేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖ సినిమా హబ్‌గా మారుతుందన్నారు. ఏపీ మా అసోసియేషన్ కార్యదర్శి కుమార్ నాయక్ మాట్లాడుతూ విశాఖనిర్వహిస్తున్న ఫిల్మ్ ఫెస్టివల్ కు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ప్రాముఖ్యత వుందన్నారు. సినిమా పరిశ్రమలో గల 24 క్రాస్ట్ నిష్ణాతులు ఎంపిక లక్ష్య ంగా ఫిల్మ్ ఫెస్టివల్ ఏర్పాటు చేశామని తెలిపారు ఏపి ఉపాధ్యక్షుడు అనిల్‌బాబు నెట్టి మట్లాడుతూ ఈ ఫిల్మ్ ఫెస్టివల్ విశాఖలోని అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం లో జరుగుతుందన్నారు. ఈసమావేశంలో జర్నలిస్టులు సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, కోసాధికారి ఆశాలత తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన 'రాగమాలిక' సినీ గీతమాలిక

జగదాంబ,అక్టోబర్ 22, ప్రభాతవార్త



రాగమాలిక సాంస్కృతిక సంగీత సంస్థ 16 వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో నిర్వహించిన 165వ మాసపు గీత మాలిక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సంస్థ కార్యదర్శి కె.సత్యనారాయణ నిర్వహణలో గాయకులు మహమ్మద్‌ఖాన్, కె.వి.సత్యనారాయణ, భరద్వాజ్, జి.సత్యనారాయణ,సుబ్బారావు, పార్థసారథి, శ్రీనివాస్, గాయనీమణులు అంజలి, మీనాకుమారి, మాధురి, ఇందిర,సాహిని,శైలజమెరాజ్ తదితరులు పలు సినీ గీతాలను మధురంగా ఆలపించారు. ముందుగా ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రా ఆర్టిస్ట్స్ డైరెక్టర్ సన్‌మూర్తి, రిటైర్డ్ డిసిపి మహమ్మద్‌ఖాన్, చెన్నాతిరుమలరావు, శివసాయి గోపాలరావు, శ్యాంసుందర్‌లు జ్యోతివెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సంగీత ప్రియులు పాల్గొని రాగమాలిక సంస్థ నిర్వహిస్తున్న సంగీత కార్యక్రమాలనుకార్యక్రమాలను ప్రశంసించారు.

## వరద బాధితుల సహాయార్థం చెక్కు అందజేత



మధురవాడ, అక్టోబర్ 22, ప్రభాతవార్త

ఇటీవల వరదబాధితుల సమాయార్థం దేశ, విదేశాల నుంచి వందల కోట్లు నిధులు రావడంపై స్పందించి మేము సైతం అంటూ ఈ పౌర సంక్షేమ సంఘం సభ్యులు మధురవాడ సంఘం అధ్యక్షులు ఆధ్వర్యంలో నాగోతి సూర్య ప్రకాశరావు ద్వారా భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కి అందించడమైనది. ఈకార్యక్రమలో శ్రీపాద వెంకట రమణ, పోలిశెట్టి నాగేశ్వరరావు, వంటాకుల శ్రీనివాసరావు, బయపల్లి సతీష్ కుమార్, యస్ బాబ్జి, టి ఆషా స్వరూప్, డా.యస్ రమేష్, దువ్వి శ్రీనివాసరెడ్డి,ఆశాజ్యోతి డా. బిఎన్‌రావు మామిడి సతీష్ ప్రసాదు రావు, యస్ కె కరీం పాల్గొన్నారు.

## నిజమైన అంబేడ్కర్‌వాది ఆదర్శ ఐఎఎస్ అధికారి ఆర్ శంకరణ్



జగదాంబ,అక్టోబర్ 22, ప్రభాతవార్త

భారత రాజ్యాంగాన్ని అంబేద్కర్ కోణంలో అమలు జరిపిన ఆదర్శవాది ఆర్.శంకరణ్ అని ఆంధ్రాయూనివర్సిటి సైన్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ఎంవిఆర్ రాజు అన్నారు. ఎస్ఆర్ శంకరన్ 90వ జయంతిని పురస్కరించుకుని మంగళవారం విశాఖ పౌర్గంధాలయం విదసం ఐక్యవేదిక నిర్వహించిన కార్యక్రమంలో రిటైర్డ్ పోస్ట్ మాస్టర్ జనరల్ ముత్యాలవెంకటేశ్వర్లు, జివిఎంసి అదనపు కమిషనర్ డివిరమణమూర్తి,సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కె.రామారావు, రెసిడెన్సియల్ సొసైటీ జిల్లా సమన్వయ అధికారి రూపవతి, హైకోర్టు న్యాయవాది పిచ్చుక శ్రీనవాసరావు, పలు దళిత సంఘాల నేతలు శంకరన్‌కు నివాళులర్పించారు. అనంతరంజరిగిన సబలో ముత్యాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎఐఎస్ పూర్తిచేసి విధుల్లో ప్రతి అధికారికి రోల్‌మోడల్ ఐఎఎస్ శంకరన్‌ని, ప్రజల సేవకోసం సంసార జీవితాన్ని త్యాగం చేసి తన తన జీవితాన్ని ప్రజలకు అంకితం ఇచ్చారన్నారు. శంకరన్ సంతకంతో ఎస్సీఎస్టీల అభివృద్ధికి 200 జిఒ జారీ ఏసిన నిజాయిత గల కార్యనిర్వాహకుడు అని కొనియాడారు. డివిరమణమూర్తి, రామారావు, రూపవతి,లాయర్ సలీం..శంకర్‌న నిరాడంబరత, అంకితభావాన్ని వివరించారు. విదసం కన్వీనర్ బూసి వెంకటరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో అంబేద్కర్ మెమోరియల్‌సొసైటీ అధ్యక్షుడు బొడ్డుకళ్యాన్‌రావు, పైరహక్కు సంఘం నాయకులు టిశ్రీరామమూర్తి, మాటూరి శ్రీనివాసరావు, స్టీల్‌ప్లాంట్ అధికారి బత్తుల శ్రీనివాసరావు, సుజాత, సుధాకర్, ఫ్రాన్సిస్, కస్తూరి పాల్గొన్నారు. శంకరణ్ జీవిత విశేషాలపై నిర్వహించిన వ్యాసరచన,డిబేట్, డ్రాయింగ్ పోటీల్లో విజేతలకు ప్రశంసాపత్రాలు అందచేసారు.

## సరోగసి బృందంతో కలిసి నోవా ఐవిఎఫ్ కేంద్రం

### ఐశ్వర్య ఫెర్టిలిటీ కేంద్రాలను విస్తృత తనిఖీలు : జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి జగదీశ్వరరావు



మధురవాడ, అక్టోబర్ 22, ప్రభాతవార్త

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి విశాఖ వారి అధ్యక్షతన 7గురు ఆర్ట్ సరోగసి బృందంతో కలిసి నోవా ఐవిఎఫ్ కేంద్రం (ఆర్ట్ లెవెల్ 2) ఐశ్వర్య ఫెర్టిలిటీ కేంద్రం (ఆర్ట్ లెవెల్-2) లను తనిఖీ చేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. పి జగదీశ్వరరావు కేంద్రముల వారికి పలు సూచనలు చేశారు. ఆపరేష న్ థియేటర్ వార్డ్ స్కానింగ్ మెషిన్ తనిఖీ చేశారు. ఈ పై అసుపత్రులు ఆర్ట్ కేంద్రముల నిర్వహణకు అనుమతులు కలవో లేవో అని డాక్టర్స్ స్టాఫ్ యొక్క విద్యార్హతలు లా ్యబ్ పరికరములు పరిశీలించి తగు సలహాలు ఇచ్చారు. పేదవారికి కూడా ఫీజు తగ్గించి తీసుకోవాలని కోరారు. డా.గీతా వందన, గైనకాలజిస్ట్ బిజిహెచ్ డా. రాధ రేడియోలజిస్ట్ ఎల్ వి రమణి ఎన్‌జీవో కె శివాజీ మానిటరింగ్ కన్సల్టెంట్ డా. బి ఉమామవతి డిపిఎంఒ, బినాగేశ్వరరావు డెమో పాల్గొన్నారు.

## 25న సత్య సుమధుర స్వరాలు

జగదాంబ,అక్టోబర్ 22, ప్రభాతవార్త

సత్యసుమధుర స్వరాలు సంగీతసేవా సంస్థ ఆధ్వర్యంలో ద్వారకానగర్‌లోని పౌరగ్రంథాలయంలో ఈనెల 25వ తేదీ సాయంత్రం 5.45 గంటలకు 'మనిసై పుట్టినవాడు కారాదు మట్టిబొమ్మ' శీర్షికన హిందీ, తెలుగు సినీ గీతాలతో సంగీత విభావరిని నిర్వహించనున్నట్టు సంస్థ నిర్వాహకుడు, గాయకుడు పిబి ఖాన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో లైవ్ ఆర్కెస్ట్రా ఉంటుందని, వ్యాఖ్యాతగా లక్ష్మీస్వరూప వ్యవహరిస్తారన్నారు. సంగీత ప్రియులంతా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## 27నుంచి బహుభాష నృత్యఉచిత శిక్షణ. బాల నృత్య కళాకారులకు ప్రోత్సహం

విశాఖపట్నం, అక్టోబర్ 22, ప్రభాతవార్త

బహు భాష నృత్య ఉచిత శిక్షణ విశాఖ జిల్లాలోని బాల నృత్యకళాకారులను ప్రోత్సహిస్తూ ఈనెల 27వ తేదీ నుంచి రెండు నెలల పాటు బహుభాషా నృత్యాల్లో ఉచిత శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ డైరెక్టర్ ఆర్ జానికి పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర ప్రాంతానికి చెందిన బాలలకు బహుభాషా నృత్యాలలో గత 20ఏళ్ళుగా ప్రత్యేక శిక్షణ ఇచ్చి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ప్రదర్శనలిస్తున్న స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ విశాఖ జిల్లాకు చెందిన బాలలకు మల్టీ లింగ్వల్ డాన్సులపై అవగాహన కలిగిస్తూ వారిని ఈ రంగాల్లో నిష్ణాతులుగా తయారు చేయాలనే ఉద్దేశంతో ఉచిత శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నందన్నారు. ప్రతి ఆదివారం సీతమ్మధార స్కూల్ ఆఫ్ డాన్స్ శిక్షణ కేంద్రంలో మధ్యాహ్నం3గంటల నుంచి 6గంటలకు శిక్షణ తరగతులు నిర్వహించటం జరుగుతుందన్నారు. రెండు మాసాలు పాటు వివిధ రాష్ట్రాలకు చెందిన నృత్యాలపై బాలలకు అవగాహన కలిగిస్తూ వారికి నృత్య ప్రదర్శన అవకాశం కూడా కలిపించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గలవారు విశాఖకు చెందిన బాలలు26వ తేదీలోపు 8522990123ఫోన్లో సంప్రదించి ముందుగా పేర్లనమోదు చేసుకోవాలసి ఉంటుందని జానికీ పేర్కొన్నారు. ప్రతిభా వంతులను ఎంపిక చేసిన ప్రముఖ కార్యక్రమాలలో ప్రదర్శన అవకాశం కల్పించి బహుభాషా నృత్యల్లో చక్కని గుర్తింపు తీసుకువస్తామని తెలిపారు.

## బట్రాజ్ సంఘం సభ్యులకు ఉచిత భీమా



విశాఖపట్నం, అక్టోబర్ 22, ప్రభాతవార్త

విశాఖ బట్రాజ్ సంక్షేమ సంఘం లో వంద మంది సభ్యులకు ఉచిత భీమా సౌకర్యం కల్పించామని సంఘం అధ్యక్షుడు వి హరినాథ్ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. సంఘంలో ఉన్న రెండు వందల మది సభ్యులలో సంఘం ఉపాధ్యక్షుడు సిహెచ్ సివిస్వీ సతీష్ తన సొంత నిధులుతో వంద మంది సభ్యులకు పది లక్షలు ప్రమాదం భీమా చేయించినట్లు ఆయన తెలిపారు సంఘంలో ఒక సభ్యునిగా ఉంటూ సంఘం బలోపేతానికి కృషి చేస్తూ ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సతీష్ కు సంఘం అధ్యక్షుడు హరినాథ్ రాజు, కార్యదర్శి ఓంకారం రాజు జాయింట్ సెక్రటరీ జెవి ఆర్ జీపి వర్మ, పి మోహన్ రాజు పి విజయగౌరీ, సంఘం సభ్యులు కలిసి విశాఖలోని కూర్మనపాలెం లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయనకు పూలమాలలు వేసి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ఎంత పనిచేసావ్ చంటి ప్రి రిలీజ్ ఈవెంట్ -థియేటర్లలో 25న విడుదల



విశాఖపట్నం అక్టోబర్ 22, ప్రభాతవార్త

పిజెకె మూవీ క్రియేషన్స్ బ్యానర్ పై శ్రీనివాస్ ఉలిశెట్టి హీరోగా శాంతిప్రియ హీరోయిన్లు గా ఉదయ్ కుమార్ దర్శకత ్వంలో లడ్డే బ్రదర్స్ నిర్మించిన చిత్రం ఎంత పని చేశావ్ చంటి చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ విశాఖ డాబాగార్డెన్స్ అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో మంగళవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈకార్యక్రమంలో ఏపీ మా అధ్యక్షుడు దాడి సత్యనారాయణ లీడర్ ఎడిటర్ వీవీరమణమూర్తి సువర్ణ భూమి మేనేజర్ మేకా ఆకాష్ సంస్థ ప్రతినిధి శ్రీనివాస్ సన్ రే అధినేత శంకర్ రావు, దర్శకులు యాద్ కుమార్ హీరో ఆర్‌వీవీ సత్యనారాయణ సువర్ణ జబర్దస్త్ ప్రకాష్ సి ఐ ప్రదీప్, నటి రేఖా భోజ్, చిత్ర హీరోయిన్లు తదితరలు , కుటుంబంలో జరిగే సంఘటనలు ఆధారంగా సినిమా తెరకెక్కింది మంచి జరిగితే తట్టుకోలేము అన్నారు. జబర్దస్త్ అప్పారావు కి మరింత పేరు తెచ్చేలా పాత్ర చేశారు. మనిషి లోపల ఇంకోలా వుంటారు. ఏ సర్టిఫికెట్ వున్నా సరే అందరూ చూడదగ్గ సినిమా అన్నారు. సాంకేతిక నిపుణులు కూడా విశాఖ వాసులే అన్నారు. ఐదు కుటుంబాల మద్య జరిగిన సంఘటనలు ఈ సినిమాలో వుంటాయి. భార్యభర్తలు మధ్య అనుమానం బదులు అన్యోన్యత వుండాలి అన్న సందేశంతో సినిమా వుంటుంది అన్నారు. ఈచిత్రంలో హీరో శ్రీనివాస్, ఉలిశెట్టి, దయిరాజ్, నిహారికకేశన్, శాంతిప్రియ, షటాన్ జిలాన్‌ఖాన్ జీ వి త్రినాథ్ , సీత, సూర్య ఆమని పాల్గొన్నారు.

## సేంద్రియ వ్యవసాయం వైపు రైతులు మొగ్గు చూపాలి

నెల్లిమర్ల,అక్టోబరు 22 ప్రభాతవార్త



సేంద్రియ వ్యవసాయం వైపు రైతులు మొగ్గు చూపాలని మండల వ్యవసాయాధికారిణి ఎం.పూర్ణిమ అన్నారు. మండల కేంద్రం నెల్లిమర్లతో పాటు మండలంలోని సారపల్లి గ్రామంల్లోనూ మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయాధికారులు పూర్ణిమ, టి.సంగీత తదితరులు వరి పంట పొలాలను పరిశీలించారు. వరిలో పురుగు, తెగుళ్ల నివారణపై రైతులకు వివరించారు. ఆకుముడత పురుగు నవారణకు కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 400 గ్రాములు, దోమ పోటుకు ఏసపెట్ మందు వ300 మిల్లీలీటర్లు, పాము పొడ తెగులుకు హెక్స కనాజోల్ మందు 400 మిల్లీ లీటర్లు ఎకరాకు మొక్క మొదళ్ల తడిచేలా పిచికారీ చేసుకోవాలని సూచించారు. పంటల యాజమాన్య పద్దతులు గురించి, ఎరువుల యాజమాన్య పద్దతులు గురించి వివరించారు. ప్రభుత్వ వ్యవసాయ పథకాల గురించి రైతులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఏఓలు పూర్ణిమ, సంగీతలతో పాటు ఎఇఓ నాగరాజు, గ్రామ వ్యవసాయ సహాయకులు వేణు, కారుకొండ శ్యామ్, ప్రజా ప్రతినిధులు, పలు పార్టీల నాయకులు పాల్గొన్నారు

## తాగు నీటి సరఫరాపై అప్రమత్తంగా వ్యవహరించాలి

నెల్లిమర్ల,అక్టోబరు 22 ప్రభాతవార్త



గ్రామాల్లో తాగు నీటి సరఫరా వ్యవస్థపై సంబంధిత శాఖకు చెందిన ప్రతి ఉద్యోగి అప్రమత_ంగా వ్యవహరించాలని ఎంపీడీఓ కె.రామకృష్ణరాజు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం పంచాయితీ కార్యదర్శుల తోనూ, సచివాలయాల ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లతోనూ సమావేశమయ్యారు. ఈ సందర్బంగా ప్రతి గ్రామంలోని తాగునీటి వ్యవస్థపై సమగ్ర సమీక్ష చేశారు. నీటిని బోరు బావుల నుంచి ట్యాంకులకు ఎక్కించడం, ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రంచేయడంతో పాటు క్లోరినేషన్ చేయడం, కుళాయిల ద్వారా సురక్షిత నీరు సరఫరా చేయడం తదితర అంశాలపై పలు సూచనలు చేశారు. మురుగు కాల్వల నీరు పైపుల్లోనికి లీకు కాకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని అన్నారు. ఈ సమావేశంలో ఆర్‌డబ్ల్యుఎస్ జెఇ ప్రవీణ్, ఇఓపిఆర్‌డి శంకర్ జగన్నాధం తదితరులు పాల్గొన్నారు

## నిరుద్యోగ యువకులు నైపుణ్య శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

నెల్లిమర్ల,అక్టోబరు 22 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ,నేషనల్ అకాడమీ ఆఫ్ కనస్ట్రక్షన్ ల సంయుక్త ఆద్వర్యంలో విజయనగరంలోని కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయంలో నేక్ శిక్షణా కేంద్రంలో స్కిల్ హబ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి జి.ప్రశాంత్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ స్కిల్ హబ్ ద్వారా 18 నుంచి 45 సంవత్సరాల వయసు, 8వ తరగతి కనీస అర్హత ఉన్న నిరుద్యోగ యువకులకు 2 నుంచి 3 నెలల పాటు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. శిక్షణ పూర్తయిన తర్వాత సర్టిఫికేట్‌లు కూడా అందజేయనున్నట్లు తెలిపారు. అసిస్టెంట్ సర్వేయర్, అసిస్టెంట్ ప్లంబర్ జనరల్, ఫీల్డ్ టెక్నీషియన్ , ఎయిర్ కండిషనర్ తదితర కోర్సుల్లో ఈ శిక్షణ ఉంటుందని ఆయన తెలిపారు.వివరాలకు 9440527678,9398286654 నంబర్లకు సంప్రదించాలని ప్రశాంత్‌కుమార్ తెలిపారు.

## క్షేత్ర స్థాయిలో మహిళా పోలీసులు కీలకంగా పనిచేయాలి : జిల్లా ఎస్పి వకుల్ జిందల్

గజపతినగరం, అక్టోబరు 22 ప్రభాతవార్త



మహిళా పోలీసులు క్షేత్రస్థాయిలో క్రియాశీలకంగా పనిచేయాలని జిల్లా ఎసప్పి వకుల్ జిందల్ అన్నారు తమ వార్షిక తనిఖీల్లో భాగంగా ఎస్పి వకుల్ జిందల్ గజపతినగరం పోలీస్ స్టేషన్‌ను మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. మహిళా సంరక్షణ పోలీసులు దత్తత గ్రామాల పోలీసు సిబ్బందితో మమేకమై క్షేత్ర స్థాయిలో నిర్వహించాల్సిన విధులుపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గ్రామ స్థాయిలో జరుగుతున్న నేరాలు, శాంతి భద్రతల సమస్యలు, బెల్ట్ షాపులు, గంజాయి వినియోగదారులు, విక్రయ దారుల సమాచారాన్ని సేకరించి, సంబంధిత పోలీసు అధికారికి అందించాలన్నారు గ్రామ స్థాయిలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే అంశాల గురించి అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించిన సమాచారాన్ని ముందుగా సేకరించి నేరాల నియంత్రణకు కృషి చేయాలని అన్నారు. సైబర్ మోసాలు, డిజిటల్ అరెస్టు, గంజాయి మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలను, రోడ్డు సేఫ్టీ,మహిళా రక్షణకు సంబంధించి ప్రజలకు క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు.సైబర్ మోసానికి గురయితే 1930 నంబకు లేదా సైబర్ క్రైమ్ పోర్టల్‌కు పిర్యాదు చేసే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. తమ గ్రామ పరిధిలో నివసించే పాత నేరస్తులు, హిస్టరీ షీట్లు కలిగిన వ్యక్తులు, వారు చేస్తున్న వృత్తులు, వారి ప్రస్తుత నడవడిక, జీవన విధానం గురించి పూర్తి సమాచారం తెలుసుకుని అధికారులకు ఎప్పటికప్పుడు తెలయజేయాలని అన్నారు. గ్రామ సా ్థయిలో మహిళా సంరక్షణ పోలీసులు నిర్వహించాల్సిన విధులు చాలా క్రియాశీలకమని, విధుల్లో అశ్రద్ద వద్దని, ప్రజలతో తరచూమమేకమవుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే సమాచారాన్ని ముందుగా సేకరించాలని అన్నారు. గ్రామంలో కక్షలు, గ్రూపు తగాదాలు, నేరస్తుల ప్రస్తుత స్థితిగతులను తెలుసుకోవాలని అన్నారు. పోలీసు స్టేషన్‌లో పనిచేసే పోలీసు సిబ్బందికి కేటాయించిన దత్తత గ్రామాన్ని వారంలో ఒక రోజు సందర్శించి గ్రామంలో పరిస్థితులను అధికారులకు నివేదించాలని అన్నారు ఈ కార్యక్రమంలో బొబ్బిలి డిఎస్పి పి.శ్రీనివాసరావు, సిఐ జిఎవి రమణ,ఎస్‌బి సిఐ ఎవి లీలారావు,ఎస్‌ఐలు లక్ష్మణరావు,యు.మహేష్, రాజేష్ , ఆర్ జయంతి, పోలీసు అధికారులు, దత్తత పోలీసులు పాల్గొన్నారు.ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా ఎస్పి వకుల్ జిందల్ చేతుల మీదుగా వృద్దులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు.

## డయేరియా ప్రబలకుండా పటిష్ట చర్యలు చేపట్టాలి : ఆర్‌డిఓ రామ్మోహనరావు

గజపతినగరం, అక్టోబరు 22 ప్రభాతవార్త



మండలంలోని కెంగువ గ్రామంలో డయేరియా ప్రబలడంతో బొబ్బిలి ఆర్‌డిఓ జెవిఎస్ రామ్మోహనరావు, ఇతర మండల స్థాయి అధికారులు మంగళవారం కెంగువ గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలో అన్ని వీదులు కలియతిరిగి వాటర్ ట్యాంకు పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. గ్రామంలో డయేరియా మరింత ప్రబలకుండా పంచాయితీ, వైద్య, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులను పటిష్ట చర్యలు చేపట్టాలని ఆర్‌డిఓ ఈ సందర్బంగా ఆదేశించారు. గ్రామంలో ప్రతి రోజు బ్లీచింగ్ చల్లాలని, వాటర్ ట్యాంకును క్లోరినేషన్ చేయాలని సూచించారు కొద్దిరోజుల వరకు ట్యాంకర్ల ద్వారా గ్రామంలో మంచి నీటిని సరఫరా చేయాలని మంచి నీటి ట్యాంక్‌నీరు నిలుపుదల చేయాలని సూచించారు. వైద్య శిబిరాన్ని కేసులు తగ్గుముఖం పట్టేవరకు కొనసాగించాలని సూచించారు కాగా గ్రామంలో మంగళవారం మరో రెండు డయేరియా కేసులు నమోదు కావడంతో గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. పెనుమజ్జి గాయత్రి, పెనుమజ్జి సూర్యకళ ప్రస్తుతం గ్రామంలోనే చికిత్స పొందుతున్నారు. వీరిలో స ్వల్ప లక్షణాలు కనిపిస్తున్నాయని వైద్యులు ఆర్‌డిఓకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బి.కళ్యాణి, తహసీల్దార్ బి.రత్నకుమార్,జెడ్‌పిటిసి గార తవుడు, బెల్లాన త్రినాధరావు, మజ్జి గోవింద, లంక గణేష్, వైద్యాధికారి డాక్టర్ సాయి కృష్ణారెడ్డి, ఈఓపిఆర్‌డి సిహెచ్.సుగుణాకరరావు, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు, పంచాయితీ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పక్కా ప్రణాళికతో ఆరోగ్య కార్యక్రమాలు

గరుగుబిల్లి, అక్టోబరు 22 ప్రభాతవార్త



ప్రగతి నివేదికలు పురోగతిచెందేలా పక్కా ప్రణాళికతలో ఆరోగ ్య కార్యక్రమాలను నిర్వహించాలని వైద్యఆరోగ్య శాఖ జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ టి.జగన్మోహనరావు సూచించారు. ఈ మేరకు గరుగుబిల్లి పిహెచ్‌సిని మంగళవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాజరు నమోదు, ఆరోగ్య వివరాల రికార్డులను పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన పలు ఆరోగ్య కార్యక్రమాల నిర్వహణ తీరు ఏ మేరకు ఉందో సంబందిత ప్రగతి నివేదికలను పరిశీలించారు. గర్భిణీ స్త్రీ ల నమోదు , ప్రసవాల సంఖ్య పల్ల నమోదు, టీకాల ప్రగతి, ఓపి, ఐపి తనిఖీ వివరాలు, కుటుంబ నియంత్రణ కేసులు ప్రసవానికి సంబంధించి బర్త్ ప్లాన్, కోల్డ్ చైన్ నిర్వహణ, హై రిస్క్ రక్తహీనత గా గుర్తించిన గర్భిణీలు తదితర వివరాల డేటాపై ఆయన ఆరా తీశారు. పిహెచ్‌సిలో ప్రసవాల సంఖ్యను పెంచేందుకు చర ్యలు చేపట్టాలని అన్నారు. పిహెచ్‌సికి వచ్చిన రోగులతో మాట్లాడి వారి నుంచి మరి కొంత సమాచారాన్ని తెలుసుకున్నారు. పగలు, రాత్రి కూడా సిబ్బంది ప్రజలకు అందుబాటులోఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ సాగర్ వర్మ, డిప్యూటీ స్టాటిస్టికల్ అధికారి శంకర్, సూపర్‌వైజర్‌లు చిన్నమ్మి, రమణమ్మ, ఉదయ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## గుర్లలో దర్యాప్తు నిర్వహించిన ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ విజయానంద్

గుర్ల , అక్టోబరు 22 ప్రభాతవార్త



మండల కేంద్రం గుర్లలో ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ విజయానంద్ మంగళవారం దర్యాప్తు నిర్వహించారు. గడిచిన 13వ తేదీ నుంచి మండలంలో డయేరియా ప్రబలడంతో గుర్ల, కోటగండ్రేడు గ్రామాల్లో మరణాలు సంభవించిన సంగతి తెలిసిందే. ఈ నేపధ్యంలో మండలంలో డయేరియా వ్యాప్తి ,మరణాలపై సమగ్ర దర్యాప్తునకు ప్రభుత్వం చీఫ్ సెక్రటరీ విజయానంద్ ను నియమించడంతో ఆయన గుర్ల ను సందర్శించారు. ముందుగా ఎస్ఎస్ఆర్ పేట వద్ద ఉన్న పంప్ హైౌస్‌ను పరిశీలించిన తర్వాత గుర్ల ప్రాధమిక ఆరోగ్య కేంద్రాన్ని సందరి ్శంచి డయేరియా బాధితులను పరామర్శ చేశారు. అక్కడ వైద్య అధికారులతో మాట్లాడుతూ డయేరియా బాధితులకు సరిపడా మందులు మీ దగ్గర ఉన్నాయా? అని వైద్యాధికారులను ప్రశ్నించారు. స్పందించిన వైద్య అధికారులు వెంటనే తగిన మందులను పంపిణీ చేసినట్లు జిల్లా వైద్యాధికారి తెలిపారు. తర్వాత గ్రామంలో లోనికి వెళ్లిన ఆయన వీధి కుళాయిలను డ్రైనేజీలను పరిశీలించారు. అందులో భాగ్దంగా డయేరియా వ్యాప్తికి గల కారణాలను జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ భాస్కరరావును అడగగా నీటి కలుషితం వల్ల వ్యాప్తి చెందిందని వివరించారు ఈ విషయమై ఆయన స్పందిస్తూ ఇతర ప్రాంతాల నుంచి తాగు నీరు తెచ్చి అందించినప్పుడు , డయేరియా తగ్గుముఖం పట్టాలని అన్నారు. డిఎంహెచ్ఓ సమాదానం ఇస్తూ వ్యక్తిలో ఉన్న రోగ నిరోధక శక్తిని బట్టి 0 నుంచి 5 రోజులులోపు వ్యాధి లక్షణాలు బయట పడతాయని అన్నారు. అనంతరం గ్రామంలోనికి వెళ్లి త్రాగునీరు పైపు లైన్‌ను పరిశీలించారు. మురుగు కాల్వల పక్కన త్రాగునీరు. పైపులు వేయడం సరికాదని గ్రామీణ తాగునీరు సరఫరా అధికారులకు తెలిపారు. ఈయన వెంట జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్, ఆర్‌డిఓ కీర్తి, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు పాల్గొన్నారు.

## ప్రశాంత జీవనానికి ధ్యానం సోపానం వంటిది

రామభద్రపురం, అక్టోబరు 22 ప్రభాతవార్త



ధ్యానం ఒక్కటే ప్రశాంత జీవనానికి సోపానమని బొబ్బిలికి చెందిన ప్రముఖ ధ్యాన గురువు జామి భాస్కరరావు అన్నారు. మండలంలోని ఆరికితోట, రొంపల్లి ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటుచేసిన ఆధ్యాత్మిక, ఆరోగ్య కార్యక్రమాల్లో ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరు ధ్యానాన్ని దిన చర్యగా చేసుకుని, మంచి ఆరోగ్యం పొందాలని అన్నారు. భాస్కరరావు గత కొద్ది కాలంగా దేశంలో వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తూ ద్యానం ఆవశ్యకతను వివరిస్తున్నారు. గుట్కానిషేదం, ఎయిడ్స్, పచ్చకామెర్లు, చక్కెర వ్యాధి లక్షణాలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆయన ప్రచారం చేస్తున్నారు.ఈ కార ్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వేణు, శర్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గన్నారు.

## అధునాతన వ్యవసాయ పద్దతులతో అధిక దిగుబడులు

చీపురుపల్లి, అక్టోబరు 22 ప్రభాతవార్త



మండలంలోని గొల్లల ములగాంలో మండల వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం లో భాగంగా అధునాతన వ్యవసాయ పద్దతుల ద్వారా ఆదునిక వ్యవసాయ పరికరాలతో ఆధునిక వ్యవసాయ పద్తఉలను అవలంబించి సాగు చేసిన వరి పంటను అధికారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గొల్లల ములగాం గ్రామంలో చేపట్టిన ఆధునికవ్యవసాయ పద్దతుల గురించి అధికారులు వివరించారు. అధునాతన పద్దతులను అవలంబిస్తే అధిక దిగుబడి సాధించి అధిక లాభాలు పొందవచ్చని వారు వివరించారు. ఆదునిక వ్యవసాయ విధానాలపై రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గొల్లల ములగాం గ్రామ టిడిపి నాయకుడు గడే సన్యాసప్పలనాయుడు, గంట్యాడ సూర్యనారాయణ,అలమండ నరసింహామూర్తి, శిరిపురపు సత్యనారాయణ,మండల వ్యవసాయ అధికారులు రైతులు పాల్గొన్నారు

## ట్రైబర్ వెల్ఫేర్ వర్క్‌షాపునకు మంత్రి సంధ్యారాణి హాజరు

సాలూరు, అక్టోబరు 22 ప్రభాతవార్త

విజయవాడ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో మంగళవారం ఉదయం జరిగిన ట్రైబల్ వెల్ఫేర్ వర్క్‌షాపులో రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ ్మడి సంధ్యారాణి పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ గతంలో ఐటిడిఎలు నిర్వీర్యం అయిపోయాయని అలాగే సమస్యలతో వచ్చిన గిరిజనులను నిర్లక్ష్య ం చేశారని అన్నారు. ఇప్పుడు టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వంలో ఐటిడిఎల ద్వారా గిరిజన అభివృద్ధి జరుగుతుందని భరోసా ఇచ్చారు. అంతే కాకుండా 2 వేల గిరిజన గ్రామాలకు 1200 కోట్ల రూపాయిలకు కనెక్టివిటీ రహదారులు సిఎం చంద్రబాబునాయుడు మంజూరుచేశారని వివరించారు.హాస్టల్ పిల్లలకు కాస్మో ్మటిక్స్ చార్జీలు, లాండ్రి ఇంకా ఆరోగ్య సమస్యలు రాకుండా ఎఎన్ఎంలను కూడా ఏర్పాటు చేస్తామని అన్నారు. అలాగే ప్రతి ఐటిడిఎ లో జనరల్ బాడీ సమావేశాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఐటిడిఎ అధికారులు పాల్గొన్నారు

## ప్రజా దర్బార్‌లో సమస్యలు పరిష్కారం

కురుపాం, అక్టోబరు 22 ప్రభాతవార్త

ప్రజల సమస్యలు నేరుగా ప్రజల వద్దకు వెళ్లి తెలుసుకుని సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని కురుపాం ఎంఎల్ఎ తోయక జగదీశ్వరి అన్నారు మంగళవారం మండలంలోని మొండెంఖల్ గ్రామంలో నిర్వహించిన ప్రజా దర్బార్‌లో ఆమె పాల్గొన్నారు. వారపు సంత కావడంతో అధిక సంఖ్యలో గిరిజనులు పాల్గొని వారి సమస్యలు తెలియజేశారు. మర్రిపల్లి, గుజ్జువాయి, జి.శివడ ఉదయపురం, కకితాడ, గ్రామల నుంచి ప్రజలు వచ్చి వినతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ కోలా రంజిత్‌కుమార్, జిల్లా పరిషత్ మాజీ కోఆప్షన్ మెంబర్ రంజిత్‌కుమార్ షాహు, టిడిపి మండల కన్వీనర్ కొండయ్య, టిడిపి మహిళా నాయకురాలు వెంపడాపు భారతి,నాయకులు, కార్యకర్తలు, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

## తుఫాన్‌పై అధికారులతో నేడు సమావేశం



గరుగుబిల్లి, అక్టోబరు 22 ప్రభాతవార్త

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా వాతావరణ శాఖతుపాన్ హెచ్చరికల నేపథ్యంలో మంగలవారం మండల తహసీల్దార్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీఓ జి.పైడితల్లి తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఈ నెల 23 నుంచి 26 వరకు తుఫాన్ ప్రభావం కారణంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున మండల స్థాయి అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు విధిగా ఆయా శాఖల అధికారులు సమావేశానికి హాజరుకావాలని ఎంపీడీఓ పైడితల్లి స్పష్టం చేశారు.

## ఎటువంటి ప్రాణ నష్టం, ఆస్థి నష్టం జరగరాదు : జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్

పార్వతీపురం, అక్టోబరు 22 ప్రభాతవార్త




తుఫాన్‌కారణంగా ఈ నెల 23 నుంచి 25 వరకు జిల్లాలో ఈదురు గాలులు , భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ జిల్లా, మండల అధికారులను ఆదేశించారు. అధికారులు అందరూ సమన్వయం తో పనిచేసి ఎక్కడా ఎటువంటి ప్రాణ, ఆస్థి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అన్నారు. వర్షా ప్రభావాన్ని బట్టి పాఠశాలలకు శలవులు ప్రకటించాలని అన్నారు. శిధిలావస్థలో ఉన్న గృహాల్లో నివసించేవారిని, గర్భిణీలు, వృద్దులను వసతి గృహాలకు తరలించాలని అన్నారు. మత్స్యకారులు చేపట వేటకు వెళ్లకుండా చూడాలని, పిడుగులు పడే అవకాశం ఉండే ప్రాంతాల గురించి ప్రజలకు అవగాహన కల్పించి సురక్షిత ప్రాంతాల్లో ఉండేలా చర్యలు చేపట్టాలని అన్నారు. సచివాలయ సిబ్బంది, రెవెన్యూ, పోలీసులు ప్రజలు ఆరుబయట తిరగరాదని తెలియజేయాలని అన్నారు. కొండవాలు ప్రాంతాలు, నదీ పరీవాహక ప్రాంతాల వారు సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. భారీ వర్షాల వలన కల్వర్టులు దెబ్బతినకుండా చూడాలని, నీరు కలుషిత ంకాకుండా చూడాలని, విరిగిన చెట్లు, స్థంభాలనుతక్షణమే తొలగించేందుకు జెసిబిలు, కట్టర్‌లు వంటి వాటిని సిద్దం చేయాలని ఆయా శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జి.కేశవనాయుడు, డ్వామా పిడి కె.రామచంద్రరావు,ఇరిగేషన్ ఇఇ అప్పలనాయుడు, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

## 25న జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం

విజయనగరం, అక్టోబరు 22 ప్రభాతవార్త ప్రతినిధి

జిల్లా పరిషత్ సాధారణ సర్వ సభ్య సమావేశం అక్టోబరు 25న ఉదయం 11 గంటలకు విజయనగరంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరుగుతుందని సిఇఓ బి.వి సత్యనారాయణ తెలిపారు.

## జిల్లాలో పర్యటించిన ప్రత్యేక ప్రధాన కార్యదర్శి విజయానంద్

### గుర్లలో డయేరియా వ్యాప్తిపై సమగ్ర విచారణ

విజయనగరం, అక్టోబరు 22 ప్రభాతవార్త ప్రతినిధి



గుర్ల మండల కేంద్రంలో డయేరియా ప్రబలి పలువురి మృతికి దారితీసిన ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన విచారణ అదికారి ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మంగళవారం జిల్లాలో పర్యటించారు. కలెక్టర్ కార్యాలయంలో ముందుగా జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్, ఇతర జిల్లా అధికారులతో మాట్లాడి తాగునీరు కలుషితం కావడానికి గల కారణాలు, ఆ గ్రామంలో పారిశుద్య పరిస్థితులు, డయేరియా బాధితులకు అందించిన వైద్య సహాయం తదితర అంశాలపూ సమగ్రంగా సమాచారం సేకరించారు. ముఖ్యంగా పంచాయితీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా, వైద్య ఆరోగ్య శాఖల సిబ్బంది క్షేత్రస్థాయిలో ఈ ఘటన జరిగిన వెంటనే చేపట్టిన చర్యలపై ఆరా తీశారు. వైద్య ఆరోగ్య శఖ ద్వారా వివిధ స్థాయిల్లో గుర్ల మండలంలో అందుబాటులోఉన్న వైద్యాధికారులు, సిబ్బంది వివరాలను తెలుసుకుని వారు ఏ విధులు నిర్వహిస్తూన్నారనే సమాచారం డిఎంహెచ్ఓ భాస్కరరావు ద్వారా తెలుసుకున్నారు. గుర్లలో డయేరియా ప్రబలడానికి ముందే ఆ మండలంలో పరిసర గ్రామాల్లో నమోదయిన డయేరియా కేససులు సమాచారం కూడా తెలుసుకున్నారు. గుర్లలో డయేరియా కేలసు బయట పడిన వెంటనే వైద్య ఆరోగ్య శాఖ స్పందించిన తీరు ఆ శాఖ ద్వారా అందించిన వైద్య సహాయం తదితర అంశాలపై ఆరా తీశారు.గుర్లలో మొదటి కేసు ఎప్పుడు బయట పడింది ఆ తదనంతరం ఎంత వ్యవధిలో వైద్య సహాయం అందించిందీ తదితర వివరాలను తెలుసుకున్నారు. తాగునీటి నాణ్యతపై జరిపిన ల్యాబ్ పరీక్షల్లో డయేరియా వ్యాప్తికి కారణమైన బాక్టీరియా ఉన్నట్లు తేలిందని డిఎంహెచ్ఓ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్, జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్ తదితరులు పాల్గొన్నారు.




విజయవాడ పున్నమి ఘాట్‌లో డ్రోన్ షోను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో పాటు తిలకిస్తున్న విజయనగరం శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు

## బొబ్బిలి సిబిఎం బాలికల హైస్కూల్‌పై వైసిపి హయాంలో జరిగిన అక్రమ రిజిస్ట్రేషన్ తక్షణమే రద్దు చెయ్యాలి

### జనసేన పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి బాబు పాలూరు

బొబ్బిలి, అక్టోబర్ 22, ప్రభాతవార్త



బొబ్బిలి మున్సిపాలిటీ, మల్లంపేట రెవిన్యూ పరిధిది సర్వేనెంబర్. 96య. 01.20 సెంట్లు విస్తీర్ణం కలిగిన స్థలం గలదు. సదరు స్థలము కొనుగోలు ద్వారా కెనెడియన్ బాప్టిస్ట్ ఓవర్సీస్ మిషన్ వారు బొబ్బిలి రాజా వి.కె. రంగారావు వారి ద్వారా 1920వ సం.లో పొందియున్నారు. సదరు స్థలంలో 50 సంవత్సరములు పైబడి సి.బి.ఎం స్కూల్ నేటి రోజు వరకు నడపబడుతున్నది. ప్రస్తుతం ఈ సి.బి.ఎం స్కూల్ స్థలం ప్రైవేట్ మార్కెట్ విలువ సుమారు 100 కోట్లు పైబడి ఉంటుంది. కొందరు వ్యక్తులు తమ ఆర్థిక స్వలాభాల కోసం సిబిఎం స్కూల్ స్థలాన్ని ఉద్దేశపూర్వకంగా ఆక్రమించే దిశగా పాఠశాల నడపబడుతున్న విషయాలను గోప్యంగా ఉంచి జిల్లా విద్యా శాఖ అధికారి వారిని, జిల్లా కలెక్టర్ వారికి ఎటువంటి సమాచారం ఇవ్వకుండా ఒక ప్రైవేట్ ఖాళీ స్థలంగా బొబ్బిలి సబ్ రిజిస్టర్ వారి కార్యాలయం నందు కాకుండా చీపురుపల్లి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అతి గోప్యంగా రిజిస్ట్రేషన్ చేశారు. సదరు తప్పుడు రిజిస్ట్రేషన్ ను రద్దుపరుస్తూ సిబిఎం స్కూల్‌కు చెందిన స్థలాన్ని పరిరక్షిస్తూ యధావిధిగా సదరు స్థలంలో సిబిఎం బాలికల ఉన్నత పాఠశాలను కొనసాగించాలని, తప్పుడు రిజిస్ట్రేషన్‌లతో పాఠశాల స్థలాన్ని ఆక్రమించే ప్రయత్నం జరిపిన వైసిపి నాయకులపై మరియు ఇందుకు సహకరించిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకొవాలని ఆర్డీఓని జనసేన పార్టీ తరపున కోరడం జరిగింది. ఇదే విషయాన్ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటి,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, రెవిన్యూ మంత్రి అనగాని సత్య ప్రసాద్, బొబ్బిలి శాసనసభ్యులు బేబీ నాయన, గౌరవ కలెక్టర్ దృష్టిలో కూడా పెట్టడం జరిగిందని, ఈ రెండ్రోజుల్లో రెవిన్యూ స్టాంప్స్ అండ్ డ్యూటీ ఐజిని కూడా కలిసి ఈ అక్రమ రిజిస్ట్రేషన్‌ను రద్దు పరిచేలా విజ్ఞప్తి చేసి మన బొబ్బిలిలో ఒకప్పటి ప్రముఖ పాఠశాల సీబీఎం గర్ల్స్ హైస్కూల్‌కి మళ్లీ పునర్వైభవం వచ్చేలా చర్యలు తీసుకోమని విద్యాశాఖను కోరతామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి మండల అధ్యక్షుడు సంచాన గంగాధర్, జిల్లెల లక్ష్మణరావు, రేవెళ్ల కిరణ్, అల్లు రమేష్, దిబ్బ కళ్యాణ్, పైల సాయిరాం, పిల్ల సతీష్, వీరమహిళ గైనేడి రమ్య పాల్గొన్నారు.

## జిల్లాలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలి

### ప్రభుత్వ వైఫల్యమే డయేరియాకి కారణం -25న జడ్పీ అత్యవసర సమావేశం -హెల్త్ ఎమర్జెన్సీ పై తీర్మానం....డయేరియా బారిన పడిన వారందరికి ఎక్స్ గ్రేషియా ప్రకటించాలి : వైసీపీ జిల్లా అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస రావు (చిన్న శ్రీను)

విజయనగరం, అక్టోబర్ 21 ప్రభాతవార్త ప్రతినిధి



జిల్లాలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలని వైసిపి జిల్లా అధ్యక్షులు మజ్జి శ్రీనివాస రావు ( చిన్న శ్రీను) డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా పరిషత్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రోజు రోజుకూ జిల్లాలో డయేరియా విస్తరిస్తోందనీ నిన్న డయేరియాతో మూడు మరణాలు సంభవించా యన్నారు. డయేరియాను అరికట్టడంలో ప్రభుత్వం విఫలమైందనీ యంత్రాంగంపై ప్రభుత్వానికి పట్టులేదన్నారు. డయేరియాతో ప్రజలు బయటకు రాలేని పరిస్థితులు తలెత్తాయన్నారు. జిల్లాలో వైద్యం, పారిశుద్ధ్యం పడకేసాయనీ ప్రజలకు, ప్రభుత్వానికి సంబంధాలు తెగిపోయాయన్నారు.డయేరియా మరణాలపై ప్రభుత్వంలో ఒక్కొక్కరు ఒక్కోలా చెబుతున్నారనీ ఇవి సహజ మరణాలు కాదని వైసీపీ మొదటి నుంచీ చెబుతోందనీ అధికారులు మాత్రం తప్పుడు లెక్కలు చెబుతున్నారన్నారు. చనిపోయిన వారి కుటుంబాలతో పాటు డయేరియా బాధితులకు కూడా ఆర్థికంగా ఆదుకోవాలన్నారు. వ్యాధి కట్టడకి అవసరమైన చర్యలు తీసుకోవాలనీ వైద్య అత్యవసర పరిస్థితిని ప్రకటించేలా 25న జడ్పీ సర్వసభ్య సమావేశంలో చర్చకు తెచ్చి తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపుతామని అన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు అందరూ హాజరుకావాలని కోరారు. ఇలాంటి సమయంలో టీడీపి నాయకులు రాజకీయాలు మాట్లాడుతున్నారనిఅన్నారు. నాయకులు పాల్గొన్నారు.

## అమరవీరుడు కృష్ణమూర్తి కుటుంబానికి పరామర్శ



శ్రీకాకుళం, అక్టోబర్ 22 ప్రభాతవార్త

జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు పోలీస్ కానిస్టేబుల్ పి.కృష్ణమూర్తి సతీమణి శ్యామల, వారి కుటుంబ సభ్యులను మంగళవారం ఉదయం శ్రీకాకుళం పట్టణంలోని ఆమె నివాస గృహంలో జిల్లా పోలీస్ ట్రైనింగ్ సెంటర్ డిఎస్పీ ప్రసాదరావు పరామర్శించారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కృష్ణమూర్త సతీమణి శ్యామలకు జ్ఞాపిక అందించి ఎటువంటి సమస్య ఉన్నా నిర్భయంగా జిల్లా ఎస్పీకి తెలియజేయాలని అన్ని విధాలుగా జిల్లా పోలీస్‌శాఖ మీకు మీ కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని భరోసా కాల్పించారు.

## ప్రభుత్వ పశువైద్య ఆసుపత్రిలో మందుల కొరత

రాజాం, అక్టోబర్ 22 ప్రభాతవార్త



రాజాం ప్రభుత్వ పశువైద్య ఆసుపత్రిలో మందులు కొరత వెంటాడుతోంది. పశువులకు, మూగ జీవులకు కావల్సిన టీకాలు, మందులు లేకపోవడంతో ఆసుపత్రికి వచ్చిన బాధితులకు సిబ్బంది మందులు లేవని చెప్పడంతో వేరే చోటుకి వెళ్లి కొనుక్కోవల్సిందని చెప్పడంతో ఏమి చేయక సిబ్బంది ఇచ్చిన చీటీలను పట్టుకుని ప్రైవేటుగా కొనుక్కోవల్సిన పరిస్థితి ఏర్పడడంతో బాధితులు లబోదిబో మంటున్నారు. ప్రస్తుతం పని చేస్తున్న పశువైద్య అధికారి సెలవుపై వెళ్లడంతో కాంపౌండర్ల సహాయంతో పనులు నిర్వహిస్తున్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులు స ్పందించి పశువులకు సంబంధించిన మందులను సక్రమంగా అందుబాటులో ఉంచాలని బాధితులు కోరుతున్నారు.

## సత్వర భూసమస్యల పరిష్కారానికి గ్రామ రెవెన్యూ సదస్సులు



నరసన్నపేట, అక్టోబర్ 22 ప్రభాతవార్త

మండలం యారబాడు గ్రామంలో రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి మాట్లాడుతూ గ్రామస్థాయిలో భూసర్వేలు నిర్వహించడం సత్వరమే వాటి పరిష్కారానికి చర్యలు చూపించడం ద్వారా అశ్విత భూ సమస్యలకు చెక్ పెట్టవచ్చని అన్నారు. గతంలో భూములు రీ సర్వే జరిగిన గ్రామాల్లో తప్పుగా నమోదు కాబడిన వాటిని సరి చేయుటకు ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందని, గతంలో భూములు రీ సర్వే జరిగిన సమయంలో భూములు విస్తీర్ణం పరంగా తేడాలో ఉన్నచో వాటికి సంబంధించిన వాటిని సరైన ఆధారాలతో ధరఖాస్తు చేసుకున్నవి కూడా పరిష్కారం అవుతాయని, అలాగే రీసర్వేలో తప్పుగా నమోదు కాబడిన పేర్లను కూడా సరి చేయడం జరుగుతుందని, రీ సర్వేలో ఒకే రెవెన్యూ గ్రామ సంబంధించిన ఒకే వ్యక్తికి ఒక ఖాతా కంటే ఎక్కువ ఖాతాలు ఇచ్చిన వాటిని ఒకే ఖాతాగా మార్పు చేయబడుతుందని అన్నారు. పట్టాదారుడు ఎవరైనా మరణించినచో వారి యొక్క భూమిని వారు వారసులకు సరైన ఆధారాలతో మార్పు చేయబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్, కూటమి జనసేన నాయకులు బలగ ప్రవీణ్‌కుమార్, కార్యకర్తలు, అధికారులు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రాజెక్ట్ పనులు పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలి




### జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశం

శ్రీకాకుళం, అక్టోబర్ 22 ప్రభాతవార్త

జిల్లాలో చేపడుతున్న ఆర్‌అండ్‌బి పనులు సత్వరమే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆర్‌అండ్‌బి ఎస్‌ఈని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. జిల్లాలో నిర్మిస్తున్న వివిధ ప్రాజెక్టుల ప్రస్తుత పరిస్థితిపై సంబంధిత అధికారులతో కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్‌తో కలిసి ఆయన మంగళవారం సమీక్షించారు. బిల్లులు పెండింగ్‌లో ఉంటే ఆ జాబితాను అందజేయాలని ఆర్‌అండ్‌బి ఎస్‌ఈని ఆదేశించారు. కలెక్టరేట్‌లో చేసిన పనులను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కాంట్రాక్టర్ కలెక్టర్‌కు వివరించారు. సమావేశ మందిరం, కలెక్టర్ ఛేషీలకు పలు సూచనలు జారీ చేశారు. గార మండలం వనిత మండల పోలాకి కనెక్టివిటీ హైలెవల్ క్రాసింగ్ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి పోలీసు, ఎంపీడీఓ, తదితర కార్యాలయాలు మార్చాలన్నారు. భూసేకరణకు సంబంధించి పేమెంట్ చేయాల్సి ఉందన్నారు. బ్రిడ్జికి సంబంధించి ఫైల్ గూర్చి ఆర్‌అండ్‌బి ఈఎన్సీతో వెంటనే మాట్లాడారు. కళింగపట్నం-శ్రీకాకుళం-పార్వతీపురం రోడ్డుపైన సమీక్షించారు. రహదారి పనులను సత్వరమే పూర్తి చేయాలని, రహదారికి ఇరువైపులా బ్యూటిఫికేషన్ పనులు గూర్చి ఆయన అడిగి తెలుసుకున్నారు. విజయాదిత్య పార్క్ పనులకు సంబంధించి పార్కింగ్, మరుగుదొడ్లు, సైకిల్ ట్రాకింగ్, ఫుట్‌పాత్, గ్రీనరీల గూర్చి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మున్సిపల్ కార్పోరేషన్ ఇంజనీర్లను ఆయన అడిగి తెలుసుకుని సత్వరమే పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పెద్దపాడు చెరువు డిపిఆర్‌పైన చర్చించారు. ఆర్డీఓ కె.సాయి ప్రత్యూష, ఆర్‌అండ్‌బి ఎస్‌ఈ జాన్ సుధాకర్, ఈఈ, డీఈలు, మున్సిపల్ కార్పోరేషన్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

## భూరీసర్వే ద్వారా భూమి పత్రాలు దిద్దుబాటు

కంచిలి, అక్టోబర్ 22 ప్రభాతవార్త



భూరీసర్వే ద్వారా రైతుల యొక్క భూమిపత్రాలు సరి చేసే కార్యక్రమం జరుగుతుందని కంచిలి తహశీల్దార్ ఎన్.రమేష్‌కుమార్ అన్నారు. మంగళవారం అంపురం, పద్మతుల గ్రామాల్లో కార్యక్రమంపై గ్రామ సభ ద్వారా అవగాహన పరిచారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన భూరీసర్వే కార్యక్రమంలో తప్పొప్పులు జరిగి ఉంటే వీఆర్వోల ద్వారా ధరఖాస్తు చేసుకుంటే అధికారులు పరిశీలించి సరి చేస్తారని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పైల దేవదాసురెడ్డి, జెడ్పీటీసీ ఇప్పిలి లోలాక్షి కృష్ణారావు, తెలుగుదేశం పార్టీ మండల కార్యదర్శి మాదిన రామారావు, సర్పంచ్ ప్రతినిధి మద్ది అప్పారావు, డిప్యూటీ తహశీల్దార్ సంతోష్‌కుమార్, మండల సర్వేయర్లు, వీఆర్వోలు, ఫారెస్ట్ ఆఫీసర్ భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## టొయోటా గ్లాంజా ఫెస్టివల్ లిమిటెడ్ ఎడిషన్ పరిచయం

టెక్కలి, అక్టోబర్ 22 ప్రభాతవార్త

పండుగ స్ఫూర్తిని మరింత పెంచుతూ టొయోటా కిర్లోస్కర్ మోటార్ ఈ రోజు టొయోటా గ్లాంజా యొక్క ఫెస్టివల్ లిమిటెడ్ ఎడిషన్‌ని పరిచయం చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ సందర్భంగా టొయోటా కిర్లోస్కర్ మోటార్ సేల్స్ సర్వీస్ యూజ్డ్ కార్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ శబరి మనోహర్ మాట్లాడుతూ కస్టమర్‌లు ఇప్పుడు ప్రత్యేకమైన డీలర్ ఫిట్టెడ్ టొయోటా జెన్యూన్ యాక్సెసరీ (టిజిఎ) ప్యాకేజీలను ఆస్వాదించవచ్చునన్నారు. ఈ పండుగ కాలంలో గ్లాన్జా యొక్క మెరుగైన శైలి, పనితీరు మరియు సౌలభ్యంతో వారి డ్రైవింగ్ అనుభవాన్ని మెరుగుపర్చడానికి రూపొందించబడిందన్నారు. ఆధునాతన సాంకేతికత, సొగసైన డిజైన్ మరియు అధిక ఇంధన సామర్థ్యం కలిగిన పరిమిత ఎడిషన్ టొయోటా గ్లాన్జా రూ.20,567 విలువైన 13 ప్రత్యేకమైన టిజిఎ ప్యాకేజీతో వస్తుందన్నారు.

## వసపలో వైకాపాను వీడి భాజపాలో చేరిన వందలాది కుటుంబాలు

కొత్తూరు, అక్టోబర్ 22 ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గ భాజపా నాయకుడు సిరిపురం తేజేశ్వరరావు సమక్షంలో వసప పంతులు ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని వసప గ్రామానికి చెందిన సుమారు 200 వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సానుభూతి పర కుటుంబాలు భారతీయ జనతాపార్టీ (బిజెపి)లో చేరినట్లు మండల బిజెపి అధ్యక్షులు చోడవరపు నరసింహమూర్తితో సహా పాతపట్నం నియోజకవర్గం బిజెపి సీనియర్ నాయకులు సిరిపురం తేజేశ్వరరావు వర్గీయులు స్థానిక విలేకర్లకు వెల్లడించారు. ఈ సందర్భంగా వసప గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సానుభూతి పరులు మాట్లాడుతూ దేశంలో ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో, రాష్ట్రంలో దగ్గుబాటి పురదేశ్వరి నాయకత్వంలో, జిల్లాలో బిజెపి జిల్లా అధ్యక్షులు నాయకత్వంలో, పాతపట్నం నియోజకవర్గంలో సిరిపురం తేజేశ్వరరావు నాయకత్వంలో పార్టీ జెడ్‌స్పీడ్‌లో పరుగులు పెడుతుందని వారన్నారు. నరేంద్రమోడీ నాయకత్వానికి ఆకర్షితులమై దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న తీరును చూసి బిజెపి తీర్థం పుచ్చుకున్నామన్నారు. అనంతరం సిరిపురం తేజేశ్వరరావు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో పార్టీ అభివృద్ధికి కార్యకర్తలుగా కదిలి ముందుకు నడుద్దామంటూ పిలుపునిచ్చారు. వైకాపాని వీడి భాజపాలో చేరిన ప్రతి ఒక్కరికి కాషాయం కండువా వేసి సాదరంగా ఆయన పార్టీలోకి ఆహ్వానించారు. సిరిపురం తేజేశ్వరరావుతో పాటు జిల్లా భాజపా ఉపాధ్యక్షులు తాడేల భూపతి, కో కన్వీనర్ పులౌతు ప్రసాదరావు, కొత్తూరు మండల భాజపా అధ్యక్షులు నరసింహమూర్తి, సరాలి సర్పంచ్‌పడాల షణ్ముఖరావు, దాసరి దాలయ్య, పల్ల రమణయ్య, అనిశెట్టి నీలకంఠం పాల్గొన్నారు.

## ఒకే వ్యక్తికి రెండు పెన్షన్లు

### వేర్వేరు నెంబర్లుతో రెండు ఆధార్ కార్డులు, వేర్వేరు పేర్లుతో పెన్షన్లు -ఎంపీడీఓకు ఫిర్యాదు చేసిన వండువ గ్రామస్తులు



వీరఘట్టం, అక్టోబర్ 22 ప్రభాతవార్త

ఒక వ్యక్తికి రెండు పెన్షన్లు... ఇదేంటి ఒక వ్యక్తికి రెండు పెన్షన్లు ఏమిటి అని అనుకుంటున్నారా... అవునండి ఇది నిజమే మరి ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 2006 సంవత్సరం నుంచి రెండు చోట్ల పెన్షన్లు తీసుకుంటూ ప్రభుత్వాన్ని మోసగిస్తూ ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేస్తున్నారంటూ, తక్షణమే దీనిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ స్థానిక ఎంపీడీఓ వెంకటరమణకు మంగళవారం మండలంలోని వండువ గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. వండువ గ్రామానికి చెందిన కొట్టిశ, అరంజ్యోతి తండ్రి చిన్నమనాయుడు పేరుతో పెన్షన్ ఐడి 10112712 ఆధార్ నెంబర్ చివరన 4975 హౌస్ ఓల్డ్ ఐ.డి 7007914633172020 1910135420 నెంబర్‌తో వండువ గ్రామంలో పెన్షన్ పొందుతున్నారన్నారు. అలాగే పాలకొండ మండలం యరకారాయిపురం గ్రామంలో నివాసం ఉంటున్నట్లు అలుగోలు మంగమ్మ భర్త లేదు అప్పలనాయుడు పేరుతో పెన్షన్ ఐడి 10184910 ఆధార్ నెంబర్ 8345 71768584, హౌస్ ఓల్డ్ నెంబర్ 1019059401220210323152142087586 నెంబర్‌తో యరకారయపురంలో మరో పెన్షన్ పొందుతున్నారని వారు ఎంపీడీఓకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. తక్షణమే దర్యాప్తు జరిపి నేటి వరకు ప్రభుత్వం నుంచి మోసం చేసి తీసుకున్న పెన్షన్ సొమ్మును రికవరీ చేయాలని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆధునిక యుగంలో సాంకేతిక పరిజ్ఞానంతో పాలన జరుగుతున్న నేటి రోజుల్లో ఒక వ్యక్తి రెండు ఆధార్ కార్డులు పొందడం అనేది ఆశ్చర్యానికి గురి చేస్తోంది. 18 సంవత్సరాలుగా ఇంతటి పెద్ద తప్పు జరుగుతున్నా కిందిస్థాయి సిబ్బంది గానీ, అధికారులు గానీ గుర్తించకపోవడం విడ్డూరమే మరి. దీనిపై అధికారులు ఏమి చేస్తారో వేచి చూద్దాం మరి!

## తగిన సస్యరక్షణ చర్యలు పాటిస్తే తెగుళ్లు దూరం

ఆముదాలవలస, అక్టోబర్ 22 ప్రభాతవార్త



వరి పంటలకు తగిన సస్యరక్షణ చర్యలు ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో పాటించాలని మండల వ్యవసాయాధికారి మెట్ట మోహనరావు తెలిపారు. ఆమదాలవలస మండలం తోటాడ, అక్కివరం గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు సాగు చేస్తున్న వ్యవసాయ పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించి తగు సూచనలు రైతులకు అందజేశారు. అనంతరం రైతు సేవా కేంద్రం వద్ద గ్రామసభను నిర్వహించారు. వాతావరణంలో మార్పులు చోటు చేసుకోవడం వలన వరి పంటలకు కంకినల్లి, సుడిదోమ వ్యాప్తి చెందుతున్నాయని రైతులు తెలియజేశారు. వీటి నివారణకు కంకినల్లికి ప్రోపినోఫోస్ 400 మిల్లీ లీటర్లు ఎకరానికి, సుడిదోమకు ఎఫిఫేట్ 300 గ్రాములు ఎకరానికి పిచికారి చేయాలని సూచించారు. రైతులకు స్ప్రేయర్లు, టార్పన్లు సబ్సిడీపై ప్రభుత్వం సరఫరా చేయాలని గ్రామసభలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీఏఏ సుధీర్, టీడీపీ నాయకులు తాండ్ర హరి, బెండి రాము, బుడుమూరు సీతారాం, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలు పూర్తిస్థాయిలో అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు



శ్రీకాకుళం, అక్టోబర్ 22 ప్రభాతవార్త

మాదక ద్రవ్యాలను పూర్తిస్థాయిలో అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి పేర్కొన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి పోలాకి, నరసన్నపేట పోలీస్‌స్టేషన్లు, నరసన్నపేట సర్కిల్ కార్యాలయాన్ని తనిఖీలు నిర్వహించారు. ఆయన ప్రతి పోలీస్ స్టేషన్‌లో పచ్చదనానికి ప్రతీకగా మొక్కలు నాటారు. పోలీస్ సిబ్బందితో మాట్లాడుతూ ప్రతి ఒక్కరు నిబద్ధత, క్రమశిక్షణతో ఉద్యోగ నిర్వహణ, విధులు నిర్వహించాలని సూచించారు. పోలీస్‌స్టేషన్లు, సర్కిల్ కార్యాలయంలో రికార్డులు నిర్వహణ, సిబ్బంది విధులు పట్ల సంతృప్తిని వ్యక్త పరిచారు. పెండింగ్‌లో ఉన్న ప్రతి కేసును త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలని సూచించారు. రేంజ్ డిఐజీ వెంటన జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి, నరసన్నపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, పోలాకి ఎస్సై రంజిత్‌కుమార్, సారవకోట ఎస్సై అనిల్‌కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

కోటబొమ్మాళి, అక్టోబర్ 22 ప్రభాతవార్త



ప్రతి ఒక్కరు మొక్కలు నాటడం వలన పర్యావరణం పరిరక్షించబడి ఎక్కువగా ప్రాణవాయువు విడుదలవ్వడమే కాకుండా బాగా వర్షాలు కురిసి భూమి అంతా సస్యశ్యామలమవుతుందని కొత్తపల్లి మాజీ సర్పంచ్ శిమ్మ సింహాచలం అన్నారు. ఆయన మంగళవారం మండలం కొత్తపల్లి గ్రామ ఎస్‌వీఎం పాఠశాలలో తెంబూరు సత్యసాయి వారి సౌజన్యంతో మొక్కలను నాటారు. మొక్కలు లేకపోవడం వల్ల గ్లోబల్ వార్మింగ్ లేదా వాతావరణ అసమతుల్యం ఏర్పడి తద్వారా మానవులకు అనారోగ్యాలు వేగంగా సంక్రమించే అవకాశం ఉంటుందని అంతేకాకుండా భూమిపై ఉండే కాలుష్య నివారణకు మొక్కలు నాటి అవి చెట్లుగా పెరిగితే వచ్చే ఆక్సిజన్ మాత్రమే కాలుష్యాన్ని నివారించడానికి ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ నౌపడ రామారావు, డైరెక్టర్ దుబ్బ శివాజీనాయుడు, సలహాదారుడు, నౌపడ సింహాచలం, ప్రధానోపాధ్యాయులు కర్రి రామగోపాలరావు, సత్యసాయి ప్రతినిధి మౌలి తదితరులు పాల్గొన్నారు.

## భూముల రీసర్వేకు 43 వినతులు



ఇచ్ఛాపురం, అక్టోబర్ 22 ప్రభాతవార్త

భూముల రీసర్వేపై నిర్వహించిన తొలిరోజు గ్రామసభలో 43 వినతులు అందినట్లు తహశీల్దార్ ఎన్.వెంకటరావు తెలిపారు. ముచ్చింద్ర, కేదారిపురం లలో గ్రామసభలు నిర్వహించగా ముచ్చింద్రలో 25, కేదారిపురంలో 18 వినతులు అందాయని చెప్పారు. రెవెన్యూ అధికారులు వీటిని పరిశీలించి నివేదిక తయారు చేస్తారని తెలిపారు.

## టౌన్ మాస్టర్ ప్లాన్‌పై అవగాహన

ఇచ్ఛాపురం, అక్టోబర్ 22 ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధిలో టౌన్ మాస్టర్ ప్లాన్‌పై కౌన్సిలర్లకు అవగాహన కల్పించారు. కౌన్సిల్ హాలులో కమిషనర్ ఎన్.రమేష్ మాస్టర్‌ప్లాన్ వివరాలను వెల్లడించారు. టౌన్‌ప్లానింగ్ అధికారి మాస్టర్‌ప్లాన్‌పై డెమో ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఆశి లీలారాణి, పల్లంటి మధుమూర్తి, బచ్చు జగన్, తాడి ఆదిరెడ్డి, సచివాలయం ప్లానింగ్ సెక్రటరీలు పాల్గొన్నారు.



## భైరిపురంలో రెవెన్యూ సదస్సు

కవిటి, అక్టోబర్ 22 ప్రభాతవార్త

మండలం భైరిపురం గ్రామంలో మంగళవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తహశీల్దార్ మురళీమోహన్ మాట్లాడుతూ చిరంజీవి సదస్సులు వినియోగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామస్తుల నుంచి 80కి పైగా ఫిర్యాదుల స్వీకరించారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## టపాసుల తయారీ అక్రమ నిల్వలపై ప్రత్యేక నిఘా ఉంచాలి



రేగిడి, అక్టోబర్ 22 ప్రభాతవార్త

గ్రామాల్లో టపాసులు, వాటి నిల్వలు, బెల్ట్ షాపులలో మద్యం అమ్మకాలపై సచివలయ పోలీసులు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని ఎస్సై నీలావతి సూచించారు. రేగిడి పోలీస్‌స్టేషన్‌లో సచివాలయ పోలీసులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ గ్రామాల్లో దీపావళికి టపాసులు తయారీ అలాగే అక్రమ అమ్మకాలు, అక్రమ నిల్వలపై నిఘా ఉంచాలన్నారు. శాంతిభద్రతలు లోపించకుండా బెల్ట్‌షాపులు నిర్వహణపై దృష్టి సారించాలన్నారు. నాటుసారా, గంజాయి, కొకైన్ మత్తు పదార్థాలు అక్రమ రవాణాపై సమాచారం అందించాలన్నారు. పేకాటరాయుళ్లపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. గ్రామాల్లో ఎవరైనా తీర్థయాత్రలకు వెళ్లినా ముందుగా పోలీసులకు సమాచారం అందించాలని దొంగతనాలు జరగకుండా ప్రత్యేకంగా ఉంచడం జరుగుతుందని వారికి తెలియపర్చాలని తెలిపారు. చైన్ స్నాచర్స్‌పై ప్రత్యేక నిఘా ఉంచాలని అన్నారు. గ్రామాల్లో కొట్లాటలు జరగకుండా శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా దృష్టి సారించి ఎటువంటి సమస్య గ్రామాల్లో ఉన్నా తమకు వెంటనే సమాచారం అందించాలని తెలిపారు.

శ్రీకాకుళం వార్త



## ఇంటాక్ డైరెక్టర్‌ను కలిసిన శ్రీకాకుళం ప్రతినిధులు



ఆముదాలవలస, అక్టోబర్ 22 ప్రభాతవార్త

ఇంటాక్ శ్రీకాకుళం ప్రతినిధులు లోది ఎస్టేట్, న్యూఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో చాప్టర్ డివిజన్ ఇంటాక్ డైరెక్టర్ జీపీ అరవింద్ శుక్లాను మర్యాదపూర్వకంగా కలిసి శ్రీకాకుళంలో జరిగిన జరగాల్సిన కార్యక్రమాలపై వివరించారు. ఇందులో భాగంగా శ్రీకాకుళం జిల్లా దూసి రైల్వే నిలయంలో తలపెట్టనున్న గాంధీ విగ్రహ ప్రతిపాదన వివరాలతో పాటు, గత మూడు రోజుల ముందు ఈస్ట్‌కోస్ట్ రైల్వే జీఎం పరమేశ్వరన్, విశాఖపట్నం డిఆర్‌ఎంలు వచ్చి పరిశీలించిన విషయాన్ని ఇంటాక్ ప్రతినిధి పొన్నాడ రవికుమార్ ప్రస్తావించారు. శ్రీకాకుళం వివరాలను అడిగి తెలుసుకన్న శుక్ల, శ్రీకాకుళం ఇంటాక్ ప్రతినిధులను అభినందిస్తూ శ్రీకాకుళానికి మంచి టీం ఉందని ఇంటాక్ భవిష్యత్ కార్యాచరణాలపై దృష్టి సారించి విజయపథంపై అడుగులు వేయాలన్నారు. అనంతరం శ్రీకాకుళం ప్రతినిధులు మాట్లాడుతూ శ్రీకాకుళం ఇంటాక్ సభ్యులను వెన్ను తట్టి ప్రోత్సహించిన ఇంటాక్ డైరెక్టర్ అరవింద్ శుక్లాకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇంటాక్ డైరెక్టర్‌ను కలిసిన వారిలో శ్రీకాకుళం ఇంటాక్ ప్రతినిధులు పొన్నాడ రవికుమార్, జలుమూరు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు వేడుకల ఖర్చును సాయం కోసం వెచ్చించిన స్పందన సభ్యులు

సంతబొమ్మాళి, అక్టోబర్ 22 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం బడేకుప్పన్నపేట కార్య స్థానంగా పని చేస్తున్న కేపీ స్పందన ఫౌండేషన్ నేడు కష్టాల్లో ఉండి పూట గడవడం కష్టమైన సూరాడపేటకు చెందిన కొర్లమ్మ కుటుంబానికి, సంతబొమ్మాళికి చెందిన గోపి కుటుంబానికి ఒక నెలకు సరిపడా 2500 రూపాయల విలువ చేసే 25 కిలోల బియ్యంతో పాటు 35 రకాల నిత్యావసర వస్తువులు అందజేశారు. ఇవి నర్సిపురం రామారావు కుమారుడు కార్తీక్ మరియు యర్నాగుల సూర్యప్రకాష్ కుమారుడు వర్షిత్ పుట్టినరోజు కానుకలు, జన్మదిన వేడుకల పేరుతో అనవసర వృథా ఖర్చులు చేయకుండా బాధిత కుటుంబాలకు ఆకలి బాధ తీర్చడంతో పలువురికి ఆదర్శప్రాయంగా నిలుస్తున్నారు. అలాగే ఈ సంస్థ సభ్యులు తమ వివాహ వార్షికోత్సవ మరియు ఇతర వేడుకల వృధా ఖర్చులు తగ్గించి ఈ ఒక్క నెలలోనే ఐదుగురు బాధితులకు రూ.45000 సాయం అందించడం చాలా ఆనందాన్ని ఇచ్చిందని సంస్థ ఫౌండర్ షణ్ముఖరావు, సర్పంచ్ భూషణ్‌రెడ్డి మరియు శివారెడ్డి, సుందర్, సూర్యప్రకాష్, రామారావు మరియు ఇతర సభ్యులు తెలిపారు.

## చాపర గ్రామంలో ఓంశాంతి ఆధ్యాత్మిక కార్యక్రమాలు



మెళియాపుట్టి, అక్టోబర్ 22 ప్రభాతవార్త

మెళియాపుట్టి మండలంలో చాపర గ్రామంలో ఓంశాంతి త్రిలోక భవానిలు ఒత్తిడి నుంచి విముక్తి అనే అంశంపైన ఓం శాంతి అక్కయ్యలు, అన్నయ్యలకు అందరికీ అర్థమయ్యేలా రాజయోగి అన్నయ్య మంజునాథ్ మంచి ఉదాహరణలతో వివరించారు. కార్యక్రమంలో బ్రహ్మకుమారి సుధా బ్రహ్మకుమారి వనజ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు సలాన మోహనరావు, లంబాల వెంకటరావు, భాస్కర్ గౌడ్, పరమేష్‌రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సరఫరాలో మార్పులు

ఆముదాలవలస, అక్టోబర్ 22 ప్రభాతవార్త

ఆముదాలవలస మున్సిపాలిటీ పరిధిలో గల అలమాజీపేట పంప్‌హౌస్ వద్ద తాగునీటి సంపులో మరమ్మతు పనులు నిర్వహించనందున తాగునీటి సరఫరాలో మార్పులు చేసినట్లు మున్సిపల్ కార్యాలయం నుంచి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పంప్‌హౌస్ వద్ద నీటి సంపులో సిల్టు తొలగించు కార్యక్రమంలో భాగంగా మంచినీటి సరఫరాలో మార్పులు చేసినట్లు తెలిపారు. ఈ నెల 23 నుంచి 25 వరకు మూడు రోజుల పాటు ఏరియాల వారీగా రోజు విడిచి రోజు మంచినీటిని సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఈ విషయాన్ని పట్టణవాసులు గ్రహించాలని కమిషనర్ పూజారి బాలాజీ ప్రసాద్ ప్రజలకు కోరారు.

## సైబర్ నేరాల పట్ల జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి

శ్రీకాకుళం, అక్టోబర్ 22 ప్రభాతవార్త



సైబర్ నేరాలు పట్ల జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి మంగళవారం జిల్లా విచ్చేసిన సందర్భంగా శ్రీకాకుళం పట్టణం కేంద్రంగా ప్రకటన జారీ చేశారు. ఈ సందర్భంగా రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి మాట్లాడుతూ సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన జిల్లా ప్రజలకు కొన్ని సూచనలు, జాగ్రత్తలు జారీ చేశారు. మోసగాళ్లు ట్రాయ్‌లో పని చేస్తున్నామని మీ మొబైల్ నెంబర్ అక్రమ కార్యకలాపాలకు సంబంధించినదని, సేవలు నిలిపివేస్తామని చెబుతారు. వాస్తవంగా ట్రాయ్ సేవలను నిలిపి వేయదు. సైబర్ నేరగాళ్లు ఒక పార్శిల్ అక్రమ పదార్థాలు వస్తువులతో ఆర్డర్ పెట్టబడిందని చెల్లింపు చేయాలని డిమాండ్ చేస్తారు. అలాంటి ఫోన్స్‌కు రెస్పాండ్ అవ్వద్దని రిపోర్ట్ చేయాలన్నారు. మీ బంధువులను అరెస్ట్ చేస్తామని చెప్పి డబ్బు చెల్లించమని డిమాండ్ చేస్తారు. చర్య తీసుకునే ముందు మీ బంధువులతో మాట్లాడి ధృవీకరించుకోవాలని సూచించారు. మీడియాలోఓ పెట్టుబడులపై ఎక్కువ లాభాలు వస్తాయని ప్రకటనలు ఉంటాయి. వాస్తవానికి అధిక లాభాల పథకాలు సాధారణంగా జరిగే మోసాలు. సులభమైన పనులకు భారీ బహుమతులు అని చెబుతారు వాస్తవానికి సులభంగా డబ్బు సంపాదించేవి కూడా మోసాలని గుర్తించాలి. మీ పేరుతో క్రెడిట్ కార్డు జారీ చేయబడిందని చెబుతారు. మీ బ్యాంకులో తనిఖీ చేసుకోవాలి. పొరపాటున డబ్బు బదిలీ జరిగిందని మీ వద్ద డబ్బులు తీసుకోవాలని ప్రయత్నిస్తారు. బ్యాంకు లావాదేవీలు ధృవీకరించుకోవాలి. కేవైసీ గడువు ముగిసిందని నవీకరణల కొరకు లింకులు పంపుతారు. వాస్తవంగా బ్యాంకులు వ్యక్తిగతంగా కెవైసీ నవీకరణకు కోరుతాయి. మోసగాళ్లు పన్ను అధికారులు అంటూ మీ బ్యాంకు వివరాలు అడుగుతారు. పనుశాఖ వద్ద మీ బ్యాంకు వివరాలు ఉంటాయనే విషయాన్ని గుర్తించాలి. చర్య తీసుకునే ముందు ప్రతీ సమాచారాన్ని ధృవీకరించుకోవాలి. అనుమానాస్పద లింకులపై క్లిక్ చేయవద్దు. లావాదేవీలను బ్యాంకులతో ధృవీకరించుకోండి. అనుమానాస్పద కాల్స్, నంబర్లను రిపోర్ట్ చేయండి. అధిక లాభాల పథకాల పట్ల జాగ్రత్త వహించండి. మీ వ్యక్తిగత/ బ్యాంక్ వివరాలను పంచుకోవద్దు. సైబర్ క్రైం జరిగిన కొద్ది గంటల్లో సైబర్ క్రైం నెంబర్ 1930కి రిపోర్ట్ చేస్తే తప్పక న్యాయం జరుగుతుందని అన్నారు.

## బసివాడలో భూసమస్యలపై గ్రామసభ

జలుమూరు, అక్టోబర్ 22 ప్రభాతవార్త



మండలంలోని పంచాయతీలో ఉన్న భూములపై రీసర్వేలో భాగంగా ఎవరికి ఎటువంటి సమస్యలు ఉన్న తెలపాలని గ్రామసభలో ఎమ్మార్వో జి.రామారావు పేర్కొన్నారు. రైతులు తమ సమస్యలను వినతులు ద్వారా తక్షణమే తెలియజేయాలని, తక్షణమే సమస్యలను పరిష్కరించగలమని మంగళవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుద్దాల శ్రీనివాసరావు, రీసర్వే డిటీ శంకరరావు, మండల సర్వేయర్ తర్ర నాగేశ్వరరావు, ఆర్ఐ కిరణ్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులు రైతులు వినియోగించుకోవాలి

సారవకోట, అక్టోబర్ 22 ప్రభాతవార్త



రెవెన్యూ సదస్సులు రైతులు వినియోగించుకోవాలని సారవకోట తహశీల్దార్ కె.విజయలక్ష్మి పిలుపునిచ్చారు. మండలం సవర మాలువ గ్రామంలో మంగళవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆమె మాట్లాడుతూ రైతులు తమ భూముల విషయంలో పడుతున్న ఇబ్బందులను సరి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం రైతు సదస్సులు కార్యక్రమాన్ని అమలు చేసిందని ఆమె అన్నారు. భూముల విషయంలో రైతులు సరి చేయించుకోవడానికి రెవెన్యూ సదస్సులలో పత్రాలు సమర్పిస్తే వాటిని పరిశీలించి సరి చేయడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కనకమ్మ, ఎస్.మురళీధర్, రాంబాబు, వీఆర్వో, పలువురు రైతులు, మండల సర్వేయర్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

23-10pg10.qxd:23-10pg10.qxd 1/1/02 5:53 AM Page 1



# వరుస ఓటములు

## రంజీ ట్రోఫీలో ఆంధ్రపై గుజరాత్ విక్టరీ

**ఢిల్లీ:** రంజీ ట్రోఫీ దేశవాళీ క్రికెట్ టోర్నమెంట్‌లో ఆంధ్ర జట్టు వరుస ఓటములును ఎదుర్కొంటోంది. గుజరాత్‌తో జరిగిన మ్యాచ్‌లో రెండో పరాజయం ఎదురైంది. మాజీ ఛాంపియన్ గుజరాత్ జట్టుతో ముగిసిన గ్రూప్-బి రెండో లీగ్ మ్యాచ్‌లో ఆంధ్రా జట్టు ఒక్క వికెట్ తేడాతో ఓటమి పాలైంది. ఆంధ్ర నిర్దేశించిన 144 పరుగుల విజయ లక్ష్యాన్ని గుజరాత్ జట్టు 50.3 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి ఛేదించింది. 131 పరుగుల వద్ద గుజరాత్ 9వ వికెట్‌ను చేజార్చుకోగా, అర్జన్ నాగ్‌వాస్‌వాలా 16 పరుగులు, 1 ఫోర్ చేసి నాటౌట్‌గా గుజరాత్ జట్టును గట్టెక్కించాడు. ఆంధ్ర జట్టు స్పిన్నర్ లలిత్ మోహన్ 76 పరుగులిచ్చి 7 వికెట్లు పడగొట్టి తమ విజయంపై ఆశలు రెకెత్తించాడు. శశికాంత్‌కు ఒక వికెట్ దక్కగా, మరో వికెట్ రనౌట్ రూపంలో వచ్చింది. అంతకు ముందు ఫాలోఆన్ ఆడుతూ ఓవర్ నైట్ స్కోరు 4 వికెట్ల నష్టానికి 203 పరుగుల స్కోరుతో రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన ఆంధ్ర జటుటన 90.5 ఓవర్లలో 297 పరుగులకు ఆటౌట్ అయింది. శ్రీకర్ భరత్ 47 పరుగులు, 3 ఫోర్లు, 2 సిక్స్‌లు, వాసుమ విహారి 32 పరుగులు, 3 ఫోర్లు, 1 సిక్స్‌, నితీశ్‌కుమార్‌రెడ్డి 34 పరుగులు, 6 ఫోర్లు, త్రిపురాణ విజయ్ 30 పరుగులు, 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో రాణించారు. గుజరాత్ బౌలర్లలో అర్జన్ నాగ్‌వాస్‌వాలా 4 వికెట్లు తీయగా, సిదార్ధర్థ్ దేశాయ్ 3 వికెట్లు, రవి బిష్ణోయ్ 3 వికెట్లు పడగొట్టారు.



# హర్మన్ ఒక్కరే

## మహిళల వరల్డ్ కప్ బెస్ట్ టీమ్ ప్రకటించిన ఐసిసి

మహిళల టీ 20 ప్రపంచ కప్-2024 విజేతగా న్యూజిలాండ్ టైటిల్‌ను ఎగరేసుకుపోయింది. ఫైనల్లో దక్షిణాఫ్రికాను 32 పరుగల తేడాతో ఓడించి ఒలి ప్రాపంచ కప్ ట్రోఫీని న్యూజిలాండ్ ముద్దాడింది. ఈ నేపథ్యంలో ఈ మెగా ఈవెంట్‌లో మెరుగైన ప్రదర్శన కనపరచిన ప్లేయర్లతో కూడిన టీమ్ ఆఫ్ ది టోర్నమెంట్‌ను ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ ఇప్పుడు ప్రకటించింది. ఈ టీమ్‌కు దక్షిణాఫ్రికా సారథి లారా వోల్‌వార్టన్ కెప్టెన్‌గా ఎంపిక చేసింది. వోల్‌వార్ట్ తన అద్భుత కెప్టెన్సీ, ప్రదర్శనతో దక్షిణాఫ్రికా ను ఫైనల్‌కు చేర్చింది. 12 మంది సభ్యులు కలిగిన ఈ జట్టులో న్యూజిలాండ్, దక్షిణాఫ్రికాల మహిళల క్రికెట్ టీమ్‌ల నుండి చెరో ముగ్గురుకి అవకాశం లభించింది. అయితే ఈ టీమ్ ఆఫ్ ద టోర్నమెంట్ బెస్ట్ టీమ్‌లో భారత్ నుండి ఒక్కరికే ఛాన్స్ దక్కింది. భారత్ మహిళా జట్టు కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్‌కు ఒక్కరికే చోటు దక్కింది. భారత్ జట్టు సెమీ ఫైనల్స్‌కు చేరడంలో విఫలమైనా 4 ఇన్నింగ్స్‌లలో కలిపి హర్మన్2అర్థ సెంచరీలతో సహా, 133.92 స్ట్రయిక్ రేట్‌తో 150 పరుగులు సాధించింది. ఇక ఈ వరల్డ్ కప్ బెస్ట్ టీమ్‌లో లారా వోల్‌వార్ట్ (కెప్టెన్), తజీమిస్ బ్రిట్స్, నాస్కులు లెకొ ఎమ్‌లాబా (దక్షిణాఫ్రికా), అమేలియా కెర్, రోజ్‌మేరీ మయిర్, ఈడెన్ కార్సన్ (న్యూజిలాండ్), డియండ్రా డాటిన్, ఆఫీ ఫ్లెచర్ (వెస్టిండీస్), డానీ వ్యాట్ (ఇంగ్లండ్), మెగాస్ షూట్ (ఆస్ట్రేలియా), నిగార్‌సుల్తానా (బంగ్లాదేశ్), హర్మన్ ప్రీత్ కౌర్ (భారత్) ఉన్నారు.




## ఆసియా కప్‌లో సెమీస్‌కు

# యువ భారత్

### 10.5 ఓవర్లలో 7 వికెట్ల తేడాతో యుఎఇ చిత్తు

**ఢిల్లీ:** యువ భారత్ ఆటగాళ్లు దుమ్ము రేపుతున్నారు. అవకాశ్నా అందిపుచ్చుకుంటూ అదరగొడుతున్నారు. ఏసీసీ మెన్స్ టీ20 ఎమర్జింగ్ ఆసియా కప్‌లో భారత్ సెమీ ఫైనల్స్‌కు దూసుకెళ్లింది. తమ తొలి మ్యాచ్‌లో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్ భరతం పట్టిన భారత్, మలి మ్యాచ్‌లో ఇప్పుడు యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్ (యుఏఈ) జట్టును చిత్తు చేసింది. ఒమన్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో తిలక్ వర్మ సారథ్యంలోని టీమిండియా 7 వికెట్ల తేడాతో యుఏఈపై విజయదుందిభి మోగించింది. తద్వారా వరుసగా రెండు విజయాలతో గ్రూప్-బిలో 4 పాయింట్లతో సెమంఈస్ బెర్తు ఖరు చేసుకుంది. తొలుత





రసిక్ సలామ్ 3/15, రమణ్ తీప్ సింగ్ 2/7 ధాటికి యుఏఈ 16.5 ఓవర్ల లో 107 పరుగులకు ఆలౌట్ అయింది. రాహుల్ చోప్రా 50 పరుగులతో అర్థ సెంచరీ చేసి ఆకట్టుకోగా, మిగిలిన వారంతా సింగిల్ డిజిట్ స్కోర్లకే పరిమితమయ్యారు. భారత్ యువ బౌలర్ల ధాటికి యు ఏఈలో 8 మంది బ్యాటర్లు రెండెంకల స్కోరు అందుకోలేకపోయాడు. పిచ్ పరిస్థితులను సద్వినియోగం చేసుకుంటూ బౌలర్లున చెలరేగడంతో యుఏఈ బ్యాటర్లు చేష్టఉడిగిపోయారు. ముఖ్యంగా రసిక్ సలామ్ స్వింగ్ బౌలింగ్‌తో ఆకట్టు కున్నాడు. బంతిని ఇరువైపులా స్వింగ్ చేస్తూ ప్రత్యర్థి బ్యాటర్లను మప్పు తిప్పలు పెట్టాడు. ఇక ఈ స్వల్ప లక్ష్యాన్ని టీమిండియా ఆడుతూ పాడుతూ ఛేదించింది. ఓపెనర్ ప్రభ్ సిమ్రన్ సింగ్ 8 పరుగులతో నిరాశపరిచినా, అభిషేక్ శర్మ 24 బంతుల్లో 58 పరుగులు, 6 ఫోర్లు, 4 సిక్స్‌లు, కెప్టెన్ తిలక్ 18 బంతుల్లో 21 పరుగులు, 2 ఫోర్లు, ఒక సిక్స్‌తో లక్ష్యం వైపు సాఫీగా సాగారు. ఈ మధ్య ఫామ్‌లేమితో ఇబ్బంది పడుతున్న అభిషేక్ సాధికారిక ఇన్నింగ్స్‌తో ఆకట్టు కున్నాడు. తన ఇన్నింగ్స్‌లో 6 ఫోర్లు, 4 భారీ సిక్స్‌లతో చెలరేగాడు. సుకుమారన్ బౌలింగ్‌లో తిక్ ఔట్ కావడంతో రెండోవికెట్‌కు 73పరుగుల భాగస్వామ్యానికి బ్రేక్‌పడింది. తిలక్‌ను అనుసరిస్తూఅభిషేక్ పెవిలియన్ చేరినా నేహాల్ వధేరా 6 పరుగులతో నాటౌట్‌గాను, అయూశ్ బదోని 12 పరుగులతో నాటౌట్‌గా నిలిచి 10.5 ఓవర్లలో గెలుపు లాంఛనాన్ని పూర్తి చేశారు. యుఏఈ బౌలర్లు షఫీ రహమాన్, ఫారుఖ్, సుకుమారన్ ఒక్కో వికెట్ తీశారు. మూడు వికెట్లతో రాణించిన రసిక్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ దక్కింది. కాగా తమ ఆఖరి లీగ్ మ్యాచ్‌లో భారత్ ఈ నెల 23న ఒమన్‌తో తలపడనుంది.



# టీమిండియా ప్రక్షాళన

### టెస్ట్‌లో ఘోర ఓటమి ఫలితం

### సిరాజ్, రాహుల్, రిషబ్ ఔట్

### ఆత్మశోధనలో భారత్ క్రికెట్ బోర్డు

**ఢిల్లీ:** ఇటీవల జరిగిన తొలి టెస్టు సిరీస్‌లో టీమిండియా ఘోర పరాభవాన్ని మూటగట్టుకుంది. ఎంతో శ్రమించినా కూడా ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయింది. దీంతో భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు ఆత్మ శోధనలో పడింది. తప్పెక్కెడ జరిగిందో అని విశ్లేషించుకునే పనిలో నిమగ్నమైంది. ఈ నేపథ్యంలో వచ్చే మ్యాచ్‌ల్లో పాల్గొనేందుకు వీలుగా టీమిండియాను ప్రక్షాళన చేసే పనిలో పడినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా ఈ సారి హైదరాబాదీ పేసర్ మహ్మద్ సిరాజ్‌పై వేటు పడనున్నట్లు సమాచారం. విదేశీ పేస్ పిచ్‌లపై రాణించనట్లు స్వదేశీ వికెట్లపై సత్తా చాటలేకపోతున్నందున ఈ నిర్ణయాన్ని తీసుకోనుంది. సొంత గడ్డపై 13 టెస్టులు ఆడిన ఈ స్టార్ క్రికెటర్ కేవలం 19 వికెట్లును మాత్రమే తన ఖాతాలో వేసుకున్నాడు. అయిదే విదేశాల్లో మాత్రం రాణిస్తూ అతను 17 టెస్టుల్లోనూ 61 వికెట్లు తీయడం విశేషం. ?టీవల భారత్ పిచ్‌లు కొంత పేస్‌కు అనుకూలిస్తున్నప్పటికీ సిరాజ్ పెద్దగా రాణించలేకపోతున్నాడు. న్యూజిలాండ్‌తో తొలి టెస్టులో అతడు కేవలం 2 వికెట్లే తీశాడు. అయితే అనుభవం దృష్ట్యా సిరాజన్‌నే సెలక్టర్లు ఎంపిక చేసుకున్నప్పటికీ, ఫామ్ ప్రకారం చూస్తే యంగ్ ప్లేయర్ ఆకాశ్ దీప్‌కు ఈ ఛాన్స్ ఇవ్వాలనే ఆలోచన చేస్తోంది. ఆడిన మూడు టెస్టుల్లో ఆకాశ్ 23.12 సగటుతో 8 వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ మూడు మ్యాచ్‌లూ స్వదేశంలో ఆడినవే కావడం విశేషం. కాగా ఇదే సమయంలో పుణె మ్యాచ్‌లో ఇద్దరు పేసర్లేకే స్థానం ఇవ్వాలనుకుంటే అప్పుడు బుమ్రాకు తోడుగా సిరాజ్ స్థానంలో ఆకాశ్‌ను ఆడించాలనే చర్చ జరుగుతోంది. మరోవైపు బ్యాటింగ్ లైనప్‌లోనూ మార్పులు చేసయునుంది. మెడ నొప్పితో తొలి టెస్టుకు దూరమైన యంగ్ క్రికెటర్ శుభ్‌మన్ గిల్, నెమ్మదిగా కోలుకుని రెండో టెస్టుకు అందుబాటులోకి వస్తున్నాడు. మంచి ఫామ్‌లో ఉన్న అతడికి తీసుకునేందుకు తొలి టెస్టులో 150 పరుగలతో అద్భుత శతకం సాధించిన సర్ఫరాజ్ ఖాన్‌ను వదులుకునే పరిస్థితి ఎంత మాత్రం లేదనే వాదన తెరముందుకు వచ్చింది. ఇక బెంగుళూరులో పేలవ ఫామ్ కనపరచిన స్టార్ క్రికెటర్ కేఎల్ రాహుల్ గురించి కూడా చర్చలు జరుగుతున్నాయి, అయితే పుణె సిరీస్ కోసం రాహుల్‌ను సెలక్టర్లు మరో అవకాశం ఇచ్చే సూచనలు కూడా ఉన్నాయి. తొలి టెస్టులో మోకాలి గాయం వల్ల రోజున్నర పాటు ఆటకు దూరంగా ఉన్న రిషబ్ పంత్, ఆ తర్వాత కష్టపడ బ్యాటింగ్ చేశాడు. కానీ ఆ నొప్పి మాత్రం తనను తీవ్రంగా ఇబ్బంది పెట్టింది. దీంతో రెండో టెస్టుకు అతడిని దూరం పెట్టే అవకాశాలు ఉన్నాయి. ఈ క్రమంలో పంత్ ఆడకపోతే మాత్రం అతడి స్థానంలో శుభ్‌మన్ జట్టులోకి రావడం, రాహుల్, సర్ఫరాజ్ కొనసాగడం ఖాయమని మరో ఆలోచన చేస్తోంది. కానీ పంత్ ఆడేందుక వస్తే మాత్రం రాహుల్‌పై వేటు పడొచ్చని చెబుతున్నారు.

# తొలి టెస్టులో బంగ్లాదేశ్ ఎదురీత

### దక్షిణాఫ్రికాపై 101 పరుగుల వెనుకంజ

**ఢిల్లీ:** దక్షిణాఫ్రికాతో జరుగుతున్న తొలి టెస్టులో స్వంత గడ్డ మీద బంగ్లాదేశ్ ఎదురీదుతోంది. రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో భాగంగా ఢాకా వేదికగా రెండో రోజు ఆట ముగిసే సమయానికి ఆ జట్టు రెండో ఇన్నింగ్స్‌లో 3 వికెట్ల నష్టానికి 101 పరుగులు చేసింది. దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్ స్కోరుకు ఇంకా బంగ్లాదేశ్ 101 పరుగుల వెనుకంజలో ఉంది. బంగ్లా సెకండ్ ఇన్నింగ్స్‌లో షద్మాన్ ఇస్లాం 1 పరుగు, మొమినుల్ హక్ ఒక్క పరుగు కూడా చేయకుండా ఘోరంగా విఫలమయ్యారు. ఇక నజ్ముల్ హసన్ షాంటో 23 పరుగులతో ఔట్ కాగా, మహ్మదుల్ హసన్ జాయ్ 38 పరుగులు, ముష్ఫికర్ రహీం 31 పరుగులతో క్రీజ్‌లో ఉన్నారు. రబాడ సెకండ్ ఇన్నింగ్స్‌లోనూ బంగ్లా బ్యాటర్లను ఇబ్బంది పెట్టాడు. 4 పరుగుల వద్ద రబాడ, షద్మాన్ ఇస్లాం, మొమినుల్ హక్ వికెట్లు పడగొట్టాడు. షాంటో వికెట్ కేశవ్ మహారాజ్‌కు దక్కింది. అంతకు ముందు దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 308 పరుగులకు ఆలౌట్ అయింది. వికెట్ కీపర్ కైల్ వెర్రిన్ సూపర్ సెంచరీతో 114 పరుగులు చేసి దక్షిణాఫ్రికాకు గౌరవప్రదమైన స్కోరును అందించాడు. వెర్రిన్‌కు వియాన్ ముల్డర్ 54 పరుగులు, డీన్ పైడిట్ 32 పరుగులతో సహకరించారు. దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్‌లో టోనీ డి జోర్జి 30 పరుగులు, ర్యాన్ రికెల్టన్ 27 పరుగులు, ట్రిస్టన్ స్టబ్స్ 23 పరుగులతో ఒక మోస్తరు స్కోర్లు చేశారు. బంగ్లా బౌలర్లలో తైజుల్ ఇస్లాం 5 వికెట్లు తీయగా, హసన్ మహమూద్ 3 వికెట్లు, మెహిది హసన్ మిరాజ్ 2 వికెట్లు పడగొట్టారు. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ సఫరీ బౌలర్ల ధాటికి 106 పరుగులకే ఆలౌట్ అయింది. రబాడ 3 వికెట్లు, వియాన్ ముల్డర్ 3 వికెట్లు, కేశవ్ మహారాజ్ 3 వికెట్లు తీసి బంగ్లా ఇన్నింగ్స్‌ను కుప్పకూల్చారు. బంగ్లా ఇన్నింగ్స్‌లో మహ్మదుల్ హసన్ 30 పరుగులు, తైజుల్ ఇస్లాం 16 పరుగులు, మెహిది హసన్ మిరాజ్ 13 పరుగులు, ముష్ఫికర్ రహీం 11 పరుగులు మాత్రమే రెండంకెల స్కోర్లు చేశారు.

# నిరాశపరచిన హ్యుండాయ్ ఐపిఒ

**ముంబై, అక్టోబరు 22:** దేశంలో ఐపిఒల మార్కెట్ పెద్ద బూమ్ కొనసాగుతోంది. ఈ క్రమంలో వచ్చిన ఐపిఒల్లో 95శాతం లాభాల్లోనే లిస్ట్ అయిన విషయం విదితమే. ఈ క్రమంలోనే వచ్చిన ఆటో దిగ్గజ సంస్థ ఐపిఒ మంగళవారం దలాల్ స్ట్రీట్ సూచీల్లో జాబితా చేయబడింది. మొదటి నుంచే పెద్దగా ఇన్వెస్టర్ల నుంచి ఆదరణ కొరవడిన ఐపిఒ చివరికి నిరాశాజనకమైన ప్రయాణాన్ని మొదలుపెట్టింది. దేశంలోనేకాకుండా ప్రపంచంలో రెండవ అతిపెద్ద ఐపిఒగా వచ్చిన హ్యుండాయ్ మోటార్ ఇండియా ఐపిఒ భారతీయ స్టాక్‌మార్కెట్ల లో అడుగుపెట్టింది. అయితే ఇది బెట్టింగ్ వేసిన ఇన్వెస్టర్లకు మాత్రం నిరాశనే మిగిల్చింది. లిస్టింగ్ ముందు గ్రే మార్కెట్లో ప్రీమియం చాలా తక్కువగా ఉండడం ఇన్వెస్టర్లలో అనుమానాలను కలిగించిన విషయం విదితమే. దీంతో ఎన్ఎస్ఇ, బిఎస్ఇలో కంపెనీ షేర్లు ఒక శాతానికి పైగా డిస్కౌంటెడ్ ధర వద్ద జాబితా అయ్యాయి. మ్యూటెడ్ లిస్టింగ్ చాలా మంది ట్రేడర్లను నిరాశకు గురిచేసింది. వాస్తవానికి కంపెనీ ఇష్యూ సమయంలో ఒక్కో షేరును గరిష్టంగా రూ.1,960కి విక్రయించిన విషయం విదితమే. అయితే లిస్టింగ్ సమయంలో ఎన్ఎస్ఇలో ఒక్కో స్టాక్ 1,934 ధర వద్ద జాబితా అవగా, బిఎస్ఇలో ఒక్కో షేరు రూ.1,931 ధరకు అడుగుపెట్టాయి. దీంతో ఇన్వెస్టర్లకు లాభాల మాట పక్కన పెడితే ఒకశాతానికిపైగా లిస్టింగ్ నష్టం మిగిలింది. ఐపిఒ ద్వారా హ్యుండాయ్ సంస్థ రూ.27,870.16 కోట్లు సమీకరించింది. భారత్‌లో ఇప్పటి వరకు పబ్లిక్ ఇష్యూ ద్వారా ఏ సంస్థ కూడా ఇంత మొత్తం సమీకరించలేదని చెప్పొచ్చు. అక్టోబరు 15-17 మధ్య సబ్‌స్క్రిప్షన్ జరగ్గా ధరల శ్రేణి రూ.1865-1960గా పేర్కొంది. ఒక్కో లాట్ కింద 7 షేర్లను ఖరారు చేసింది. ముందు నుంచే సబ్‌స్క్రిప్షన్ అంతలా జరగలేదు. ఇన్వెస్టర్లు పెద్దగా ఆసక్తి చూపించలేదు. గ్రే మార్కెట్లో ప్రీమియం కూడా అంతంతమాత్రంగానే చూయించింది. 5శాతం అటుఇటుగా లిస్టవుతుందని అంచనా వేయగా అదే నిజమైంది. దీంతో అతిపెద్ద ఐపిఒలు తుస్సుమంటున్నాయని మరోసారి రుజువైంది. ఇక కంపెనీ వ్యాపారం గురించి పరిశీలిస్తే మే 1996 లో స్థాపించబడిన హ్యుండాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ హ్యుండాయ్ మోటార్ గ్రూప్‌లో ఒక భాగం. ప్రయాణీకుల వాహనవిక్రయాల ఆధారంగా ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆటో ఒరిజినల్ ఎక్విప్‌మెంట్ తయారీదారుగా ఉంది. కంపెనీ నాలుగు చక్రాల ప్యాసింజర్ వాహనాల తయారీతో పాటు ట్రాన్స్‌మిషన్లు, ఇంజిన్‌ల వంటి భాగాల తయారీ వ్యాపారంలో కొనసాగుతోంది. ప్రస్తుతం కంపెనీకి దేశవ్యాప్తంగా 1,366సేల్స్ పాయింట్లు, 1,550 సర్వీస్ పాయింట్ల నెట్ వర్క్ కలిగి ఉంది.




# ఉద్యోగులను తొలగించడం అవాస్తవం: ఫోన్‌పే

**ముంబై, అక్టోబరు 22:** ఆన్‌లైన్ పేమెంట్ సేవల సంస్థ ఫోన్‌పే తన కస్టమర్ సపోర్ట్ స్టాఫ్‌ను తొలగించినట్లు వచ్చిన వార్తలను కొట్టిపారేసింది. దీనిపై స్పష్టతనిస్తూ ప్రకటన విడుదల చేసింది. కంపెనీలు ఎవరినీ ఉద్యోగం నుంచి తొలగించలేదని పేర్కొంది. అయితే కస్టమర్ సపోర్ట్ విభాగంలోని ఉద్యోగులు తగ్గిపోవడానికి కారణాన్ని తెలియచేసింది. ఫోన్‌పే తన కస్టమర్ సపోర్ట్ స్టాఫ్ కార్యకలాపాల్లో 90శాతం ఏఐ చాట్‌బాట్‌లను వినియోగిస్తోంది. దాంతో గత ఐదేళ్లలో 60శాతం ఉద్యోగులను తొలగించినట్లు పలు మీడియా సంస్థలు ప్రచరించాయి. గతంలో ఈ విభాగంలో ఉన్న 1,100మంది ఉద్యోగులను 400కు తగ్గించినట్లు తెలిపాయి. దీనిపైకంపెనీ తాజాగా స్పందించింది. ఏఐ, ఆటోమేషన్ వల్ల కంపెనీలో ఉద్యోగులను తొలగించినట్లు వచ్చిన వార్తల్లో వాస్తవం లేదు. గడచిన ఐదేళ్ల కాలంలో కస్టమర్ సపోర్ట్ విభాగంలో ఏఐను వాడుతున్నాం. అదేసమయంలో కొత్తగా ఆ విభాగంలో స్టాఫ్‌ను నియమించలేదు. అలాగని ఉన్నవారిని బలవంతంగా తొలగించలేదు. ఐదేళ్ల కిందట ఈ విభాగంలో ఉన్న సిబ్బంది వివిధ కారణాలతో ఉద్యోగం మానేశారు. అయితే కొత్త స్టాఫ్‌ను నియమించకపోవడం వల్ల వీరి సంఖ్య తగ్గినట్లు కనిపింది అని ఫోన్ పే ప్రకటన విడుదల చేసింది. ఏఐ వల్ల ప్రపంచ వ్యాప్తంగా లక్షల సంఖ్యలో ఉద్యోగాలు కోల్పోనున్నారని కొందరు నిపుణులు భావిస్తున్నారు. కస్టమర్ సర్వీస్ విభాగంలో కొత్తగా కొలువులు సృష్టించే అవకాశం ఉండడం లేదు. ఏఐ వల్ల ఈ విభాగంలో పని చేస్తున్న వారు ఇతర రంగాలకు మారాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. అయితే ఏఐకు శిక్షణ ఇచ్చే విభాగంలో సరైన నైపుణ్యాలు కలిగిన ఉద్యోగుల కొరత ఉందని నిపుణులు చెబుతున్నారు. కాబట్టి ఇప్పటికే సర్వీస్ సెక్టార్‌లో పని చేస్తున్న వారు నిరాశపడకుండా తమ రంగంలో ఏఐకు శిక్షణ ఇచ్చే నైపుణ్యాలు నేర్చుకోవాలని సూచిస్తున్నారు. దాంతో ప్రస్తుతం ఉద్యోగం కోల్పోయినా భవిష్యత్తులో మెరుగైన నైపుణ్యాలు సాధన చేస్తే మంచి ఉద్యోగం దొరికే అవకాశం ఉంటుందని చెబుతున్నారు.



# పేటిఎం నికర లాభం రూ.928 కోట్లు

**ముంబై, అక్టోబరు 22:** పేటిఎం బ్రాండ్‌తో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఫిన్‌టెక్ సంస్థ వన్97 కమ్యూనికేషన్స్ త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. సెప్టెంబర్‌తో ముగిసిన రెండో త్రైమాసికంలో కంపెనీ రూ.928.3కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. గతేడాది ఇదేసమయంలో రూ.290.5 కోట్ల నష్టాల్ని నమోదు చేసిన కంపెనీ తాజాగా లాభాల బాటపట్టింది. కంపెనీ కార్యకలాపాల ద్వారా వచ్చే ఆదాయం 34.1శాతం తగ్గి రూ.1,659.5 కోట్లకు చేరింది. పేటిఎం సినిమాలు, ఈవెంట్ల టిక్కెట్ల బుకింగ్ విభాగాన్ని జొమాటోకు విక్రయించడంతో రూ.1,345 కోట్లు లాభం పొందినట్లు కంపెనీ స్వయంగా వెల్లడించింది. దీంతో కంపెనీ తిరిగి లాభాన్ని నమోదు చేసుకుంది. ఆర్థిక సేవల విభాగం నుంచి వచ్చే ఆదాయం 9శాతం పెరిగి రూ.376 కోట్లకు చేరిందని, పేటిఎం వ్యాపారం సేవల నుంచి వచ్చే ఆదాయం ఏకంగా 34శాతం పెరిగి రూ.981 కోట్లుగా నమోదైందని వెల్లడించింది. కంపెనీ ఖర్చులు 17శాతం తగ్గి రూ.1,080 కోట్లకు చేరాయని తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. త్రైమాసిక ఫలితాల నేపథ్యంలో పేటిఎం షేరు బిఎస్ఇలో 4.73 నష్టంతో రూ.692.15 వద్ద ముగిసింది.




# సెబి చీఫ్‌కు కేంద్రం క్లీన్ చిట్!

**న్యూఢిల్లీ, అక్టోబరు 22:** వరుస వివాదాల్లో చిక్కుకున్న సెక్యూరిటీస్ అండ్ ఎక్ఛేంజ్ బోర్డు చైర్‌పర్సన్ మాధబి పురి బుచ్‌కు ఉపశమనం లభించింది. సెబి చీఫ్ హోదాలో ఉంటూ పరస్పర విరుద్ధ ప్రయోజనాలు పొందారంటూ వచ్చిన ఆరోపణల వ్యవహారంలో కేంద్రం ఆమెకు క్లీన్ చిట్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ మేరకు ప్రభుత్వ వర్గాలను ఉటంకిస్తూ ఒక కథనం వెల్లడైంది. ఈ ఆరోపణల వ్యవహారంపై పార్లమెంటరీ ప్రజా పద్దుల కమిటీ ఇటీవల చేపట్టిన దర్యాప్తు ముగిసింది. అయితే మాధబి గానీ, ఆమె కుటుంబసభ్యులు గానీ తప్పు చేసినట్లుగా దర్యాప్తులో ఎలాంటి ఆధారాలు లభించలేదని సదరు వర్గాలు చెప్పినట్లు తెలిసింది. అందువల్ల వారిపై ఎలాంటి చర్యలు తీసుకోబోమని, మాధబి రాజీనామా చేయాల్సిన అవసరం లేదని కేంద్రం పేర్కొన్నట్లు తెలుస్తోంది. అదానీ గ్రూప్‌నకు చెందిన ఆఫ్‌షోర్ కంపెనీల్లో మాధబి పెట్టుబడులు పెట్టారని గతంలో హిండెన్‌బర్గ్ చేసిన పోస్ట్ సంచలనంగా మారిన విషయం విదితమే. ఆ తర్వాత ఆమెపై మరిన్ని ఆరోపణలు వచ్చాయి. సెబి చైర్‌పర్సన్ హోదాలో ఉంటూ పరస్పర విరుద్ధ ప్రయోజనాలు పొందారని, ఐసిఐసిఐ బ్యాంకు నుంచి వేతనం అందుకున్నారని కాంగ్రెస్ ఆరోపించింది. అంతేకాకుండా, తన కన్సల్టెన్సీ సంస్థ అగోరా అడ్వైజరీ ప్రైవేటు లిమిటెడ్‌తో సెబీకి సంబంధాలున్నాయని ఆరోపణలు చేసింది. వీటిపై ఇటీవల ఆమె మౌనంవీడారు. అవన్నీతప్పుడు ఆరోపణలు, దురుద్దేశపూర్వకంగా తమ ప్రతిష్టను దెబ్బతీయడానికి చేసినవని భర్త దావల్ బచ్‌తో కలిసి ఉమ్మడి ప్రకటనలో పేర్కొన్నారు. తనకు 99శాతంవాటా ఉన్న అగోరా అడ్వైజరీ, అగోరా పార్టనర్స్‌లకు సంబంధించిన ఫైల్స్ విషయంలో తాను జోక్యం చేసుకోలేదన్నారు. 2017లో సెబీలో పూర్తి కాల సభ్యురాలిగా చేరినప్పుడే, ఈ కంపెనీల సమాచారం బహిర్గతం చేసినట్లు తెలిపారు.



# వాణిజ్యం

# ఓరియంట్‌లో వాటా కొనుగోలుకు అదానీ రెడీ!

**ముంబై, అక్టోబరు 22:** గౌతమ్ అదానీ నేతృత్వంలోని అదానీ గ్రూప్ సిమెంట్ వ్యాపారం లో తన దూకుడును కొనసాగిస్తోంది. ఇప్పటికే ఈ రంగంలో తన వ్యాపారాన్ని వేగంగా విస్తరి స్తున్న ఈ సంస్థ, తాజాగా మరో కంపెనీలో వాటా కొనుగోలుకు సిద్ధమైంది. ఓరియంట్ సిమెంట్ లిమిటెడ్‌లో (ఒసిఎల్)లో 46.8 శాతం షేర్లు దక్కించుకోనున్నట్లు ప్రకటించింది. 2025 ఆర్థిక సంవత్సరంలో తన మార్కెట్ వాటాను పెంచుకోవాలని అదానీ గ్రూప్ చూస్తోంది. అందులో భాగంగానే సామర్థ్యాన్ని పెంచుకోవడమే లక్ష్యంగా అంబుజా ఈ కొనుగోళ్లు చేపట్టనుంది. ఓరియంట్ సిమెంట్‌లో 46.8శాతం వాటాను తీసుకొనేందుకు రూ.8,100 కోట్లు వెచ్చించనున్నట్లు ప్రకటించింది. ప్రమోటర్ల నుంచి 37.9శాతం, పబ్లిక్ నుంచి అదనంగా 8.9శాతం కొనుగోలు చేయనున్నట్లు అదానీ గ్రూప్ కంపెనీ స్టాక్ ఎక్ఛేంజ్ ఫైలింగ్‌లో తెలిపింది. మరో 26శాతం వాటా కోసం ఆఫర్ ఫర్ సేల్‌కు వెళ్లాలని యోచిస్తోంది. ఈ కొనుగోలుతో 2025 నాటికి యేటా ఉత్పత్తి 100 మిలియన్ టన్నులకు చేరనుందని అంబుజా సిమెంట్ డైరెక్టర్ కరణ్ అదానీ ధీమా వ్యక్తం చేశారు. అంబుజా, ఎసిసి సిమెంట్స్‌లో వాటాల కొనుగోలు ద్వారా సిమెంట్ వ్యాపారంలోకి ప్రవేశించిన అదానీ గ్రూప్ ఇప్పుడు విస్తరణ దిశగా అడుగులు వేస్తోంది. 2028 ఆర్థిక సంవత్సరానికి దేశీయ సిమెంట్ మార్కెట్‌లో తన షేర్‌ను 20శాతానికి పెంచుకోవాలని చూస్తోంది. రుణ రహితంగా ఉండాలని నిర్ణయించుకుంది. 2028 నాటికి యేటా ఉత్పత్తిని 140 మిలియన్ టన్నులకు చేర్చాలని, వృద్ధితో దూసుకెళ్లాలని ప్రణాళికలు రచిస్తోంది. అదానీ గ్రూప్ ఎంట్రీతో సిమెంట్ వ్యాపారంలో ఇప్పటికే ఉన్న అల్ట్రాటెక్ సిమెంట్ గట్టిపోటీని ఎదుర్కొంటోంది.




# భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, అక్టోబరు 22:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మంగళవారం తీవ్ర ఊగిసలాటకు లోనయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని మిశ్రమ సంకేతాలతో ఫ్లాట్‌గా ప్రారంభమైన సూచీలు కాసేపటికే నష్టాల్లోకి జారుకున్నాయి. చివరికి సెన్సెక్స్ 930.55 పాయింట్ల నష్టంతో 80,220.72 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 309పాయింట్లు నష్టపోయి 24,472.10పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.84.08 వద్ద నిలిచింది. మహీంద్రా అండ్ మహీంద్రా, ఎస్‌బిఐ, పవర్ గ్రిడ్, టాటా స్టీల్, ఇండస్ ఇండ్ బ్యాంకు, టాటామోటార్స్, ఎల్‌అండ్‌టి, ఎన్‌టిపిసి, బజాజ్ ఫైనాన్స్, రిలయన్స్ సహా 27 షేర్లు నష్టపోయాయి. ఐసిఐసిఐ బ్యాంకు, నెస్లే ఇండియా, ఇన్ఫోసిస్ వంటి షేర్లు మాత్రమే లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 74.82 డాలర్ల వద్ద ఉండగా, బంగారం ఔన్సు 2,744.90 డాలర్ల వద్ద ట్రేడయింది. అయితే హ్యుండాయ్ మోటార్స్ ఇండియా షేర్లు మంగళవారం లిస్టింగ్‌లో తేలిపోయాయి. ఇన్వెస్టర్లు ఎంతో ఆసక్తితో ఎదురు చూస్తున్న ఈ ఐపిఒ ఒక శాతం డిస్కౌంట్‌తో దలాల్ స్ట్రీట్‌లో ఎంట్రీ ఇచ్చాయి. చివరికి షేరు ధర 6.62 శాతం క్షీణించి 1830.15 రూపాయల వద్ద ముగిసింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.